# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 22, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- V నంబరు -- 1

శక సంవత్సరము - 1927, చైత్రం - 1

## TUESDAY, THE 22nd MARCH, 2005

**12 L.A. III S. VOL-- V No. - 1**

1 - Chaitra , 1927 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : ఇరవై ఐదవ రోజు )**

**మంగళవారము, మార్చి 22, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

**22-3-2005**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

    1. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో సదుపాయాలను గురించి (కొనసాగింపు)

    2. 610 జి.వొ. అమలు గురించి

8. ప్రభుత్వ బిల్లులు

    1. 2004, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు

    2. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) బిల్లు

    3. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (మూడవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

9. ప్రభుత్వ బిల్లులు

    1. 2004, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు

    2. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) బిల్లు

    3. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (మూడవ సవరణ) బిల్లు

(ఆమోదించబడినవి)

10. చట్టబద్ధ తీర్మానము

    1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సును (ఎ.పి. ఆర్డినెన్స్ నెం.2/2005 ) వ్యతిరేకిస్తూ

11. ప్రభుత్వ బిల్లు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

&&&&&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received five notices of Adjournment Motion.

1. Adjournment Motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding misutilization of funds being paid as Mobilisation Advances to the contractors of Irrigation Projects is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding suffering of students due to Government's indifferent attitude in respect of the irregularities committed by Bhoji Reddy and the closure of Indira Seva Sadan Hostels, Hyderabad is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy Garu and others regarding the need to take over the Indira Seva Sadan Trust because of the irregularities committed by Bhoji Reddy and the hardship faced by the boarders is also disallowed.

4. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding supply of polluted water resulting in jaundice and other water born diseases in Chandrayangutta Constituency is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding agitation among the public and traders because of shortcomings in the recently passed Value Added Tax Bill is disallowed and the
6. Final Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding aboliton of dowry is disallowed.

As most of these can be raised during Discussion on Demands and some of them are listed under Rule 304, these can be taken up.

SRI AKBARUDDIN OWAISI: 200 people are in the hospital. 320 people are affected. Again, they are moving 60 people to the Fever Hospital. Because of water pollution, small children are being admitted in the hospitals.

MR.SPEAKER: Under Rule 304, it will be taken up. దేవేందర్ గౌడ్ గారు! మీరిచ్చిన దానిని కూడా it is listed under 304. We can take it up under Rule 304.. నోముల నర్సింహయ్య గారు! మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నకిరేకల్) : పేద పిల్లలు సార్, ప్రజాప్రతినిధులు, ఇక్కడున్న వాళ్లు రెగ్యులేట్ చెయ్యవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్: వెంకట్ రెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, during tea break I will call the concerned Minister and we will sort it out.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): 300 people are hospitalized. It is a very important subject.

MR.SPEAKER: You give me a notice. I will examine that. I am not disputing the importance of it. Since the Adjournment Motion is disallowed, I request you to give me a notice under different Rule. I will examine it.

SRI AKBARUDDIN OWIAISI: At least, you ask the Hon'ble Minister, the District Incharge Minister to go and inspect. They can see the patients. They can also see the water pollution.

MR.SPEAKER: As the Adjournment Motion has been read out and disallowed, taking a clue from this, you can represent to the Hon'ble Minister. You can also give me a notice if you want further discussion in the House.

SRI AKBARUDDIN OWIAISI: This is an issue of importance.

MR.SPEAKER: You give me a notice under different Rule either under Rule 304 or under Short Notice. I will examine it.

SRI AKBARUDDIN OWIAISI: Hardly, 5 to 6 days are left. When will the 304 come?

MR.SPEAKER: As the Hon'ble Ministers are available in the House, if it needs their immediate attention, I will call the Minister and we will sort it out.

SRI AKBARUDDIN OWIAISI: At least, District Incharge Minister can come with us. This can be done at least.

MR.SPEAKER: We will meet in the tea break and sort it out. Now, please take your seat. Question No.2125.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Devender Goud Garu, it is listed. It is already under active consideration. I will take it up.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): రాత్రి పన్నెండు దాకా అయినా పెట్టండి సార్. మేము రెడీగా ఉన్నాము.

MR. SPEAKER: We will take it up in 304.

శ్రీ పి. కేశవ్: ఎప్పుడు ఇస్తారు సార్?

MR. SPEAKER: Whenever your turn comes, it will be taken. Now please take your seats. Question No.2125, Minister for Major Irrigation.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద ఎత్తిపోతల నీటిపారుదల పథకాలు

ప్రశ్న నెం. 151 (2125)

Sri J.Ranga Reddy (Miryalaguda), Sri Nomula Narasimhaiah, Sri T.Veerabhadram(Khammam), Sri M.A.Gafoor (Kurnool), Sri Paturu Ramaiah (Nidumolu), Sri Sunnam Rajaiah(Bhadrachalam), Sri K.Venkatanarasaiah(Madhira), Sri M.Narsimha(Ibrahimpatnam), Sri K. Lakshmana Murthy(Nagur), Sri K.Nagesh (Aleir) and Sri E.Rajender (Kamalapur) - Will the Minister for Lift Irrigation be pleased to state:

a) Whether it is a fact that crops under Lift Irrigation Schemes taken over by the Government as part of old ayacut under Nagarjunasagar Left Canal have failed due to lack of proper maintenance and
b) If so, the action proposed to be taken to repair the above lifts to ensure water supply to the crops?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) No Sir.

Crops under Lift irrigation Schemes have not failed. The Government had released Rs.70.01 lakh during September 2004 and minimum repairs to 40 Lift Irrigation Schemes on NSLC were taken up during October 2004 and all of them are put into operation. The ryots under these Lift Irrigation Schemes have grown crops as late Khariff.

b) Proposals for complete revival of the schemes are being submitted to Government for examination and to hand over the LI Schemes to beneficiary Committees/ Water Users Associations through APSIDC.

(INTERRUPTIONS)

## సభా కార్యక్రమము

శ్రీ పి. కేశవ్: ఈ సెషన్‌లో పెడతానని హామి ఇవ్వండి సార్.

MR. SPEAKER: You have already given notice. It will be taken up under Rule 304.

శ్రీ పి. కేశవ్: ఏమిటి సార్ ఇది?

మిస్టర్ స్పీకర్: నేను చెప్పాను కదా! మీరు ఆల్‌రెడీ ఇచ్చారు. It will be taken up in 304. Whenever your chance comes, it will be taken up. You are seeing the agenda everyday. It will be taken up. Take your seats.

(INTERRUPTIONS)

We have to fix the time. ప్రతి సభ్యుడు గంట గంట మాట్లాడుతానంటే ఎట్లా? 304కి ఒక టైం ఉంది. మాట్లాడే వాళ్లు గంటల తరబడి మాట్లాడతామంటే ఎట్లా? We will take it up. Kindly take your seats. We are in Question Hour now.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): సార్, సార్ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఎజెండా పూర్తి చేస్తే మీకు అవకాశం వస్తుంది. If you go on arguing like this, you are losing your time. Let me finish today's agenda. I will take it up.

SRI P.KESHAV: You take our opinion.

MR.SPEAKER: Why should I take your opinion? No, I am sorry. Opinion is not taken. Take your seats.

శ్రీ జె. రంగారెడ్డి: సార్, వాళ్లను కూర్చోమనండి. నిన్న కూడా ఈ విధంగానే చేసారు.

MR. SPEAKER: One minute Ranga Reddy Garu, let me clarify. Keshav, your 304 is with me. It will be taken up as and when your turn comes. That is the procedure.

(INTERRUPTIONS)

SRI T.DEVENDER GOUD (Medchal): People must know the opinion of the Opposition. You kindly give me a chance.

MR.SPEAKER: We have to fix up the time. I am sorry. You will not get the time on Adjournment Motion.
ఉ.8.40

And the issue is very clear. Please listen to me Mr.Devender Goud Garu. This subject is listed under Rule 304. You have the option of taking it up under Rule 304. Now, please take your seat. Your Adjournment Motion has been disallowed. మీ ప్రయార్టీస్ మీరు చెప్పారు. 304 కావాలన్నారు. That is listed.

(అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : అర్ధరాత్రి దాకా నడిపిద్దాం సభను...

MR.SPEAKER: Yes, you have to cooperate. Agenda will go as per the listed agenda. Agenda will go as per it. Take your seat. I am sorry. We are in question hour. Kindly take your seat.

SRI T.DEVENDER GOUD: You take the opinion of the leaders.

MR.SPEAKER: There is no need for it. The issue is very clear. There is no ambiguity for an opinion. I do not see any ambiguity in this. We have to complete the agenda. ఎస్...రంగారెడ్డిగారూ మాట్లాడండి.

(అంతరాయం )

ఈ అజెండా పూర్తి చేసుకుంటే వస్తుంది. We have to complete the agenda.

(అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : తమరు హామి ఇచ్చారు ఈ సెషన్‌లో ఇన్‌క్లూడ్ చేస్తామని.

MR.SPEAKER: Yesterday also I have said, మీరు 304 ఇచ్చినపుడు it will be taken up. One left over and the fresh 304 is there.

శ్రీ పి. కేశవ్ : ఈ రోజు అర్ధరాత్రి వరకు కూర్చొందాం సార్....

MR.SPEAKER: Unless I complete today, how can I take it up tomorrow. ఇప్పుడు ఇది కావాలంటున్నారు. Again you say, this is not important. That is important. అదే విధంగా గ్రామీణ చేతి వృత్తుల కార్మికులపైన చర్చ కావాలన్నారు షార్ట్ డిస్కషన్ కింద అని. One by one, we have to take up.

శ్రీ పి. కేశవ్ : ప్రజా సమస్యల గురించి అర్ధరాత్రి దాకా కూర్చొందాము.

మిస్టర్ స్పీకర్ : రూరల్ ఆర్టిజాన్స్ మీద మీరు చర్చ కావాలన్నారు. మళ్లీ ఇప్పుడు టెండర్స్ మీద కావాలంటున్నారు. Take your seat. I will find a way out. Let us first finish it.

శ్రీ పి. కేశవ్ : ఈ రోజు బిజినెస్ కన్‌క్లూడ్ చేసి, ఇది తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి కూర్చోండి. Today, we have an Evening Session on this. You have to cooperate. We will finish it. You kindly take your seat. Let us not waste further time. Yes Ranga Reddy Garu, I am trying to complete the agenda.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

శ్రీ పి. కేశవ్ : ప్రజా సమస్యల గురించి ఇక్కడ చర్చించకపోతే, మేము ఎన్నికై వేస్ట్ సార్. ఈ రోజు వర్కింగ్ లంచ్ పెట్టి బిజినెస్ అంతా కంప్లీట్ చేసుకుందాము.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఈవినింగ్ సెషన్ ఉంది. రేపు కూడా ఉంది. Your Adjournment Motion is disallowed. You have to cooperate. We will take it up under Rule 304.

శ్రీ పి. కేశవ్ : మేము కోఆపరేట్ చేస్తాము సార్.....

MR.SPEAKER: You kindly take your seats.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: Your Adjournment Motion is disallowed. Yes, Ranga Reddy Garu.....

(అంతరాయం )

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, వారిని కూర్చోబెట్టండి. ఇంతకు ముందు కూడా వీళ్లు అల్లరి చేస్తే, పోస్ట్‌పోన్ చేసి ఈ రోజు తిరిగి పోస్టు చేశారు. ఈరోజు కూడా అదే అల్లరి. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. వేలాది మంది రైతులకు సంబంధించిన విషయము.......

(అంతరాయం )

శ్రీ పి. కేశవ్ :ఈ ఇష్యూ కూడా టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు అజెండా పూర్తయ్యాక, రేపు రెండు ట్రీనాట్ ఫోర్లు వస్తాయి. ఒకటి కాంగ్రెస్‌ది, ఇంకొకటి తెలుగుదేశానిది. అయితే నిన్నటి 304 కంప్లీట్ కావలసి ఉంది. I request the Hon'ble Members to take their seats. I have made it very clear.

శ్రీ పి. కేశవ్ : మేము మీకు సహకరిస్తాము. ఈరోజంతా కూర్చొందాము.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఎజెండా పూర్తి చేస్తే, రేపు రెండు ట్రీనాట్ ఫోర్లు తీసుకోవచ్చు. Tomorrow, it will come.

శ్రీ పి. కేశవ్ : ఈరోజుది కంప్లీట్ చేయండి సార్. ఈ రోజు అర్ధరాత్రి దాకా కూర్చొందాము.

MR.SPEAKER: Please take your seat. That is what I am trying to tell you. We will complete the left over 304. నిన్నటి త్రీనాట్ ఫోర్ కంప్లీట్ కావాలి. మళ్లీ రేపు రెండు లిస్టు అవుతాయి. ఒకటి కాంగ్రెస్‌ది, రెండోది తెలుగుదేశానిది. Please take yours seats.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): సార్, మీరూ 1989 నుండి సభ్యులుగా ఉన్నారు. అర్థరాత్రి దాకా కూర్చొన్నామా లేదా?

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ : ప్రజల గురించి ఈ రోజు భోజనం మానేద్దాము సార్.

MR.SPEAKER: We will get on to the agenda. Already, we are working today evening. Tomorrow evening we are meeting. Please take your seat. ఈరోజు మొత్తం ఎజెండా పూర్తి చేస్తే బాగుంటుంది. నేను చెప్పాను కదా ! ఈ రోజు 304 పూర్తయితే, రేపు రెండు వస్తాయి. How can I assure you that I will complete 304 when the House has not yet started its business. ఇంకా ఈ రోజు మన ఎజెండానే స్టార్ట్ చేయలేదు. మీరు దయచేసి కూర్చోండి. The agenda has to begin. Please take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీరు అస్యూరెన్స్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : చెప్పాను కదా ! I have made it very clear. ఈరోజు 304 ఉంది. రేపు రెండు వస్తాయి. ...

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

How can I anticipate what will happen two hours from now. మీరు కోఆపరేట్ చేస్తే, ఎజెండా పూర్తవుతుంది. ఇం All the Members have to cooperate to complete the agenda.

శ్రీ పి. కేశవ్ : వర్కింగ్ లంచ్ పెట్టి కంప్లీట్ చేయండి. Now, the Government has to cooperate.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను 304లో టేకప్ చేద్దాము. It will be taken up in that.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, తమరు నిన్న ఒక రూలింగ్, మొన్న ఒక రూలింగ్ ఇచ్చారు. ప్లకార్డ్సు గురించి, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి ఇచ్చారు. ఏ సబ్జెక్టును అడ్జర్న్‌మెంట్ మోషన్ కింద తీసుకుని రావాలి, ఏమిటి అని చాలా స్పష్టీకరించారు. రెండు రోజుల్లో చెప్పినటువంటి హితవును వారు ప్రక్కన పెట్టేసేసి, పాత పద్ధతిలోనే మాట్లాడటం మొదలుపెట్టారు. గవర్నమెంట్ నుండి నేను మనవి చేసేది ఒకటే.....మీరు ఏ సమస్య పైన అయినా సంసిద్ధంకండి చర్చకు, మేము తయారుగా ఉన్నాము. అజెండాలో ఏ సమస్య ప్రస్తావన చేసినా, ఎజెండా ప్రకారం కార్యక్రమాలు నడుపుకుందాము, అంతే కాని, ఎజెండాతో నిమిత్తం లేకుండా ప్రతి రోజు సమావేశం ప్రారంభం అయి కాకుండానే సమయాన్నంతా మీరే కంప్లీట్‌గా అడ్డగోలుగా ఖర్చు పెట్టేసి, టైమ్ అయిపోయింది, మీరు వెళ్లిపోతున్నారు అంటా ఎలా? ఇదేమి పద్ధతండీ? సవ్యంగా నడుచుకుందాము, మీరు దయచేసి ఓపిక పట్టండి మీరు స్పీకర్‌గారితో మాట్లాడి , ఎజెండాలో ఇన్‌క్లూడ్ చేయించుకోండి. ఫలానా సమస్య పైన ప్రభుత్వం వెనక్కి వెళ్లిందని కాకుండా మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. కాని ఒక పద్ధతి, ఒక నియమం లేకుండా మేము వచ్చి ఏది పడితే అది మాట్లాడుతాము, మిగతా

బిజినెస్ ప్రక్కన పెట్టేయండి, మేము చెప్పినట్లే సభ నడవాలంటే అది ఉచితం కాదు అని పదే పదే వారికి చెపుతున్నాను. పదే పదే వారు చెపుతున్నారు, మేమూ అర్థిస్తున్నాము. మీ ప్రక్కనే ఉన్న మిగిలిన ప్రతిపక్ష నాయకులు అంటున్నారు --ప్రజా సమస్యలు చర్చకు రాకుండా పోతున్నాయి , ఇది అన్యాయమని వారు అంటున్నారు. మీరు వారి మంచి మాటను కూడా వినరు. స్పీకర్‌గారి ఆదేశాలు వినరు. ప్రభుత్వం చెప్పే మాటలను చెవికెక్కించుకునేందుకు తయారుగా లేరు. మీ ప్రక్కన ఉన్న మిగిలిన ప్రతిపక్ష నాయకులు చెప్పిన హితవు ప్రకారం నడుచుకోకపోతే ఎట్లా? ఈ పద్ధతిలో మార్పు రాకపోతే సభలో చర్చలు అర్థవంతంగా ఉండవు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం ప్రారంభం )

Mr. Speaker : Please take yours seats. అందరు వెళ్లి కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఒక ముఖ్య సబ్జెక్టు పైన తమరి దృష్టికి తీసుకుని వచ్చాము. ఈ యొక్క శాసనసభలో ఏ అంశాలను ప్రధానంగా మేము చర్చించదలచుకున్నామో తమరి దృష్టికి తీసుకుని వచ్చాము. అందులో అతి ప్రధానమైన టెండర్ల విషయం తమరికి చెప్పాము. టెండర్లో చాలా పెద్ద ఎత్తున్న గందరగోళ పరిస్థితులు ఉన్నాయి, దాని మీద చర్చకు సమయం ఇవ్వమంటే, you were kind enough, తీసుకుంటామని తమరు చెప్పారు. కాని ఇంతవరకు అది పోస్ట్ కాలేదు. దానిని ఈ రోజు కంప్లసరీగా తీసుకుంటామని చెప్పి తమరు ఆ రోజు ప్రామిస్ కూడా చేశారు. అయితే ఇంతవరకు రాలేదు. ఈ రోజు రెండు త్రీనాట్ ఫోర్లు ఉన్నాయి. నా రిక్వెస్టు ఏమిటంటే, నిన్నటి త్రీనాట్ ఫోర్ కంప్లీట్ చేద్దాము. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చొంటాము, ఎప్పుడు లెగమంటే, అప్పుడు ఖచ్చితంగా లేస్తాము. కాని ఈ టెండర్సు విషయమై 304 పోస్టు చేస్తారా లేదా అనే దానిపై మీరు ఒక హామి ఇవ్వాలి. మేము ఎన్నో సందర్భాల్లో వర్కింగ్ లంచ్ పెట్టుకుని ఎజెండా పూర్తి చేశాము. మీకు కూడా తెలుసు. బిజినెస్ కంప్లీట్ చేసుకునే వాళ్లము. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షానికి మొత్తం బడ్జెట్ సెషన్‌లో ఒక్క 304 మాత్రమే వచ్చింది. ఇదెంతో ఘోరమో చూడండి. ఈనాడు రాష్ట్రమంతటా కోడై కూస్తోంది టెండర్ల భాగోతం గురించి. దీని గురించి మొత్తం సమాచారం మా దగ్గర ఉంది. ఏ విధంగా కోట్లాది రూపాయలు మిస్‌యూజ్ అవుతున్నాయో తెలిపే సమాచారం మా దగ్గర ఉంది. అవసరమైన ప్రాజెక్టులను వదిలిపెట్టి, ఎక్కడెక్కడో ఇష్టానుసారం కట్టాలని చూస్తున్నారు. కాబట్టి ఈ సమస్య గురించి మీరు ఒక హామి ఇవ్వండి. రేపు టేకప్ చేస్తామనే హామి ఇవ్వండి. ఈరోజు త్రీనాట్ ఫోర్ కంప్లీట్ చేసుకుందాము. మీకు ఏ విధంగా సహకరించాలో, ఆ విధంగా సహకరిస్తాము. గవర్నమెంట్‌ను పూర్తి సమాచారంతో రమ్మనండి. ఇంత ప్రధానమైన సమస్య మీద సభలో చర్చకు పెట్టాలన్నదే మా రిక్వెస్టు తప్ప ఇంకొకటి కాదు. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రెండు త్రీనాట్ ఫోర్లు ఈ రోజు కంప్లీట్ చేయండి. అంతేగాని, ఈ విధంగా టెండర్ల విషయం సభలో చర్చకు రాకుండా పోస్ట్‌పోన్ చేసుకుంటూ పోవడం దారుణం. ఇంత కంటే మించిన దారుణం ఇంకొకటి ఉండదు.

ఉ. 8.50

MR. SPEAKER: You have already made your point. Let us not waste time any further

డా.ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు) : మీరు అస్యూరెన్స్ ఇవ్వండి సార్.

MR. SPEAKER: He has already stated. As far as 304s are concerned మనకు చాలా స్పష్టమైన లేడౌన్ ప్రిన్సిపుల్ ఉంది. ఏ పార్టీకి ఎప్పుడు ఛాన్స్ వస్తుందో బాగా క్లియర్‌గా ఉంది. రేపు రెండు త్రీ నాట్ ఫోర్లు వస్తాయి. కూర్చోండి....

(అంతరాయం )

రంగారెడ్డిగారూ మాట్లాడండి.

(డా.ఎన్. జనార్ధనరెడ్డి నుండి అంతరాయం )

Daily two 304s have to be taken up. But going by practice జనార్ధనరెడ్డిగారూ When the Chair is speaking దేవేందర్‌గౌడ్‌గారు అడిగారు ఏమి చేస్తారు అని. I am sorry. I am trying to enlighten about it. 304 ను పోస్ట్ చేయడం అనేది basically we have fixed time. టైమ్ లిమిట్ లేకుండా ఒకటే త్రీనాట్ ఫోర్ మీద ఎక్కువ టైమ్ తీసుకుంటే మిగతా త్రీనాట్ ఫోర్లు రావు. మీ ప్రయార్టీ కింద ఉన్న సబ్జెక్టులు త్రీనాట్ ఫోర్ కింద రావాలంటే, ప్రతి త్రీనాట్ ఫోర్‌కు ఖచ్చితంగా టైమ్ పెట్టుకుంటే, అన్నీ పూర్తవుతాయి. We have already decided. ఒక్కొక్క త్రీనాట్ ఫోర్ కింద పది నిమిషాలు మాట్లాడండి అని చెప్పితే, గంటేసి తీసుకుంటున్నారు. inspite of Chair's repeated requests it is going on and on.దాని పర్యవసానం ఏమిటంటే, రెండు పూర్తి చేసుకోవాలనుకుంటే, ఒక్కటి కూడా పూర్తి చేసుకోలేకపోతున్నాము. రేపు రెండు త్రీనాట్ ఫోర్లు లిస్ట్ అవుతాయి. List as per the normal practice ఫస్టు కాంగ్రెస్‌ది వస్తుంది, తరువాత టి. డి.పి.ది అవుతుంది. That is the turn. It is accepted norm. That is why, I am saying ఈరోజు కూడా సభా సమయం వృధా కాకుండా త్వరగా ముగిస్తే అజెండా పూర్తవుతుంది. రెండు త్రీనాట్ ఫోర్లు ఎలా తీసుకోవాలని అనేది I will show you the whole table. Once the 304s are over I have to list another two 304s.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఆల్‌రెడీ ఈ రోజు ఒకటి పోస్టు అయింది.

MR. SPEAKER: You do not tell me about the procedure. I know the procedure how it is being followed. You come to my Chambers and I will show you. Two 304s are listed today. We will complete them and tomorrow I will post two more. Now, Question.-Hour. ఎస్...రంగారెడ్డిగారూ...

(Interruptions)

Once these two 304s are completed the next 304s will be taken up and they will be listed subject to completion. You come to my Chambers. Yesterday also I told you.

(Interruptions)

What more do you want? You come to my Chambers and I will show to you.

SRI P. KESHAV: Take up the agenda, Sir.

MR. SPEAKER: You are not even allowing me to take up the agenda.

శ్రీ పి. కేశవ్ : వర్కింగ్ లంచ్ పెట్టి, హౌజ్ కంటిన్యూ చేయండి సార్ .....

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

MR. SPEAKER: These are all very trivial issues. You come and meet me in my Chambers and I will tell.

(అంతరాయం )

నేను చెప్పాను కదా ! ప్రొసీజర్ ఏమిటో మీకు చెపుతాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట ) : వర్కింగ్ లంచ్ పెట్టి మీరు క్లోజ్ చేస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : ఎస్...........రంగారెడ్డిగారూ...

శ్రీ జె. రంగారెడ్డి : సార్, నాగార్జునసాగర్ ఎడమ కాలువలకు సంబంధించి......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: I said that during Tea break I will tell the whole procedure. We will sit and sort out the issue. I will call you during Tea break.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : టర్న్‌లో ముందు మాది రావాలి సార్ .

మిస్టర్ స్పీకర్ : అందుకే చెప్పాను, You come and meet me in my Chambers. మీరు వచ్చి నన్ను కలవండి. ఏ రకంగా లిస్టు అవుతుందో చెపుతాను. ఇప్పుడు ఈ హౌజ్ టైమ్ వేస్ట్ చేయకండి. You please advise your Members.

శ్రీ జె. రంగారెడ్డి : సార్, ఇంతకు ముందు కూడా వాళ్లు ఇలాగే రభస చేస్తే, క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేశారు. ఈ రోజు తిరిగి వచ్చింది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి అయితే ఎట్లా సార్?.........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: I am very sorry.

శ్రీ పి. కేశవ్ : ప్రొసీజర్ గురించి మేము అడగటం లేదు సార్.

మిస్టర్ స్పీకర్ : మనం ఇలా ఆర్గ్యూ చేసుకుంటూ పోతే You will lose time..ఒకవైపు మీరు ఎజెండా కంప్లీట్ చేయండి అని చెపుతున్నారు. మరో వైపు ఈ రోజు ఎజెండానే స్టార్ట్ చేయనీయడం లేదు. You are not allowing me to take up the agenda.

(అంతరాయం )

ఎస్......రంగారెడ్డిగారూ........

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఏ పార్టీ తరఫున అయినా ఒకరు మాట్లాడి, వారి పార్టీలో ఉన్న మిగతా వాళ్లు దానిని ఆమోదిస్తే పరవాలేదు. దేవేందర్‌గౌడ్‌గారు ఒక సూచన చేశారు, రేపు ఖచ్చితంగా వచ్చేటట్లు చూడండని. తమరు కూడా చెప్పారు. అయితే వెనకున ఉన్న కేశవ్‌గారు ఇవ్వాళే తీసుకోండి అంటున్నారు. అందరి ఆమోదంతో పెట్టుకున్నప్పుడు, వర్కింగ్ లంచ్ పెట్టండి సార్, వర్కింగ్ లంచ్ పెట్టండి సార్ అని ఏమిటి ఆ కేకలు? ఏమి పద్ధతి? ఏమి మర్యాద అది? మీరు చెప్పిన మాటను మీరు గౌరవించండి. బిఎసిలో కూర్చొని ఈ రోజు నాలుగున్నరకు సమావేశం అవుదామని అంగీకరించారా లేదా? అంగీకరించి ఇక్కడకు వచ్చి, అడ్డగోలుగా మాట్లాడటం ఏ మర్యాదండీ?

(అంతరాయం )

MR. SPEAKER: We will go to Question-Hour.

శ్రీ పి. కేశవ్ : రోశయ్యగారికి అంత పట్టింపు ఉంటే, చర్చకు పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ : భోజనాలు పెట్టాలా వద్దా అనే దాని మీద they are trivial issues.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క నిమిషం సార్...

మిస్టర్ స్పీకర్ : ఎస్......నర్సింహయ్యగారూ....

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ప్రధాన ప్రతిపక్షానికి సవినయంగా విజ్ఞప్తి చేసేదేమిటంటే, టెండర్లు గురించి వారు చెపుతున్నారు. పేపరు కట్టింగులతో సహా వచ్చారు. వారు పడుతున్న ఆందోళనను కాదనలేము. కాని ఆ విషయాన్ని ఎప్పుడు చర్చిద్దాము అనే దాని గురించి మీరు మమ్మల్ని పిలవండి. ఏ రూపంలో దానిని అడ్మిట్ చేయాలో డిస్కస్ చేద్దాము. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేయండి. నాగార్జునసాగర్ ఎడమ కాలువల మీద నిర్మించిన ఎత్తిపోతల పథకాల వల్ల రైతాంగం దెబ్బ తింటున్నది. దానికి సంబంధించిన ప్రశ్నకు జవాబు రావాలి. క్వశ్చన్ అవర్ అయిపోగానే మీ ఛాంబర్స్‌లోకి పిలిచి, ఇప్పుడు పెడతారా, రేపు పెడతారో చెప్పండి. టీ బ్రేక్‌లో పిలవండి.

మిస్టర్ స్పీకర్ : నేను ఆల్‌రెడీ పిలిచానండీ.

(శ్రీ వై. రామకృష్ణుడు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు )

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాలువపైన ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సమస్య సార్ ఇది.......

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ వన్ మినిట్ .....ఎస్...రామకృష్ణుడుగారూ...

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు చాలా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఆయనకు తెలిసిన ఒక మాటను పదే పదే రిపీట్ చేస్తూ కేకలు అని, అడ్డగోలు అని అంటున్నారు. మేము చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాము. మొన్న మీ ఛాంబర్స్‌కు వచ్చాము. మాతోపాటు, నోముల నర్సింహయ్యగారు, జనార్దనరెడ్డిగారూ కూడా వచ్చారు. మేము చాలా స్పష్టంగా అడిగాము. ఎట్టి పరిస్థితుల్లోనూ టెండర్ల విషయం సోమవారం చర్చకు రావాలని. సోమవారం త్రీనాట్ ఫోర్ కింద పోస్ట్ చేయాలని అడిగాము. అదే విధంగా రూరల్ ఆర్టిజాన్స్ గురించి షార్ట్ డిస్కషన్ అడిగాము. ఈ రెండు ఇష్యూల గురించి చెప్పాము. అయితే రూరల్ ఆర్టిజాన్స్ విషయమై అందరి consensus ఉంది కాబట్టి తీసుకుంటాము అంటే తీసుకోమని చెప్పాము. అయితే టెండర్ల విషయం గురించి త్రీనాట్ ఫోర్ కింద సోమవారం పోస్ట్ చేయమంటే, సోమవారం రాదు, మంగళవారం పోస్ట్ చేస్తామని తమరు చెప్పారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఎలా ఉన్నాయో దాని గురించి తరువాత మాట్లాడుదాము.

ఉ. 9.00

మీరు మాకు ఎస్యూరెన్స్ యిచ్చారు. ఈ రోజు పోస్ట్ చేస్తామని అన్నారు.

MR. SPEAKER: This is wrong. Let me set the records straight. You have to listen to me. You are well aware of the procedure. After TRS it will be TDP's chance. Today, after TRS it is TDP's chance. ఇది ఈ రోజు కొత్తగా చేసింది కాదు. మొదటి నుండి నడుస్తోంది. టిఆర్‌యస్ వారి 304 పూర్తయిన తరువాత

రెండు అవకాశాలు వస్తాయి. ఒకటి కాంగ్రెస్‌కు, ఒకటి టిడిపికి అవకాశం వస్తుంది. ముందే యిస్తామని చెప్పారన్నారు. అజెండా కంప్లీట్ అవుతే యిస్తామన్నాము. ఈ రోజు పూర్తి కాకపోతే ఆ ఎజండా మరునాటికి క్యారీ అవుట్ అవుతుంది. అదీ ప్రొసీజర్. ఐ యాం సారీ . రంగారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా.

MR. SPEAKER: Congress will get one and the opposition will get one and it is well accepted and going on.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్క నిముషం .

MR. SPEAKER: If the agenda is completed I will post it. Let us not get into too technically. Kindly take your seats. I am sorry. You have made your point. We will sort it in my Chambers. The Question-Hour is very important. You have made out your point. Your point is well taken. I have explained the position. I will sort out the matter in my Chambers during Tea break. You please come. మీరు చెప్పారు. ఎజండా స్టార్ట్ చేయనీయండి.

శ్రీ పై. రామకృష్ణుడు: టెండర్స్ పై డిస్కషన్ విషయంలో గవర్నమెంట్ వెనక్కి పోతోంది. గవర్నమెంట్‌కు ఎందుకు యింత భయం అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. రంగారెడ్డిగారూ, మాట్లాడండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పైన 42 ఎత్తిపోతల పథకాలు వున్నాయి. మిర్యాలగూడ, చలకుర్తి, కోదాడ, ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో 42 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ వున్నాయి. ఈ స్కీమ్స్ ఈనాడు నడిచే పరిస్థితి లేదు. వీటి నిర్వహణను ప్రభుత్వం చేపట్టకపోవడం వలన రైతులు నడుపుకోలేక ఈ లిఫ్ట్స్ మూతపడే పరిస్థితి వచ్చింది. వీటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే వహించి నడపాలని ప్రశ్న వేశాము. మంత్రిగారు తెలివిగా సమాధానం చెప్పారు. వారు యిచ్చిన సమాధానంలో ఎపియస్ఐడిసి ద్వారా సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఆ రకంగా నడిపించాలని ప్రయత్నం చేస్తున్నట్లు వుంది. ఇది చాలా అన్యాయం సర్. నాగార్జున సాగర్ కుడి, ఎడవ కాల్వలపైన లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ వున్నాయి. కుడికాల్వపై వున్న లిఫ్ట్‌లను యన్‌యస్‌పి డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ఎడమ కాల్వపై వున్న లిఫ్ట్‌లకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించదని, రైతులే నడుపుకోవాలని 1996లో జీవో విడుదల చేసి, బాధ్యతల నుండి తప్పుకోవడం జరిగింది. దీనికి ఒక చరిత్ర వుంది. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు, యిరిగేషన్‌కు చాలా ప్రాముఖ్యతనిస్తుందని చెప్పడం జరుగుతోంది కాబట్టి చెబుతున్నాను. ఉన్నటువంటి స్కీమ్సును నడపకుండా వీటిని నిర్లక్ష్యం చేసినట్లయితే చాలా అన్యాయం

జరుగుతుంది. తెలంగాణా ప్రాంతంలోని నల్గొండ జిల్లాలో మొదట ప్రాజెక్ట్ నిర్మాణం జరిగినప్పుడు ఆయకట్టుకు ఎక్కువగా నీరు అందనందున లక్ష ఎకరాల భూమికి లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా నీరు అందించాలని హైదరాబాదు, మద్రాస్ ప్రభుత్వాలు ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది 1954 – 56 మధ్యకాలంలో. ఆ ఒప్పందం ప్రకారం జిల్లా కలెక్టర్, నల్గొండ ద్వారా లక్ష ఎకరాల భూమిని లోకలైజ్ చేయడం జరిగింది. మద్రాస్, హైదరాబాద్ ప్రభుత్వాల ఒప్పందాల ప్రకారం నాగార్జున సాగర్‌లో 47వ మీటింగ్ జరిగినప్పుడు వారు ఒక తీర్మానం చేశారు. నాగార్జున సాగర్ ఎడమకాల్వపైన లక్ష ఎకరాలకు లిఫ్ట్స్ ఏర్పాటు చేసి , కావలసిన తూముల నిర్మాణం చేసి నీరు అందించాలని నిర్ణయం చేసిన తరువాత జీవో నంబర్ 405, తేదీ 5.11.69 విడుదల చేశారు. ఆ జీవో ప్రకారం కోఆపరేటివ్ సెక్టార్‌లో కొన్ని లిఫ్ట్‌లు నిర్మాణం చేశారు. కొన్ని ఐడిసి ద్వారా నిర్మాణం చేశారు. ఈ లిఫ్ట్‌ల నిర్వహణకు సంబంధించి రైతులకు బఅనుభవం లేని సందర్భంలో ఆనాడు పెద్దలు శ్రీ ఇ.యు. రామిరెడ్డి, ఐఎయస్ అధ్యక్షతన కమిటీని వేశారు. ఆయన స్టడీ చేసి ' రైతులు నిర్వహించుకోలేరు. ప్రభుత్వమే నిర్వహించాలి. నిర్వహణకు కావలసిన ఆపరేటస్, వాచ్‌మెన్, రిపెయిర్స్ వీటన్నింటికి సంబంధించి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నడపాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగంగా లిఫ్ట్‌లను గుర్తించి ప్రభుత్వమే నిర్వహించాలి ' అని రామిరెడ్డిగారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీలో చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: గత చరిత్ర అవసరం లేదు. ప్రశ్నలు మాత్రం అడగండి.

శ్రీ జె. రంగారెడ్డి: ఈ రకంగా ప్రభుత్వానికి సిఫార్స్ చేసిన తరువాత , ఆడైరెక్షన్ ప్రకారం 1982 నుండి ఈ లిఫ్ట్‌లు అన్నింటిని ప్రభుత్వమే నడపడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. ప్రశ్నలు మాత్రమే అడగండి. We cannot get into a debate.

శ్రీ జె. రంగారెడ్డి: 1996లో, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారికి ఒక ఆలోచన వచ్చింది. ఈ లిఫ్ట్‌లను ప్రభుత్వం నిర్వహించలేదని, రైతులే నడుపుకోవాలని ఒక జీవో యిస్యూ చేసి రైతులకు నిర్వహణ బాధ్యతలను అప్పచెప్పడం జరిగింది. అప్పటి నుండి యిప్పటివరకు లిఫ్ట్‌ల పరిస్థితి అస్తవ్యస్థంగా తయారై ఒక్క లిఫ్ట్ కూడా నడవకుండా చాలా నష్టం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతానికి , నల్గొండ జిల్లాకు ఒక్క చుక్క నీరు అందడం లేదు. ఆ ప్రాంతపు హక్కులను నిర్లక్ష్యం చేశారు. రైట్ కెనాల్ క్రింద వున్న లిఫ్ట్‌లను ప్రభుత్వమే నడిపిస్తున్న విధంగా లెఫ్ట్ కెనాల్ క్రింద వున్న లిఫ్ట్‌లను కూడా ప్రభుత్వమే నిర్వహించాలి. లెఫ్ట్ కెనాల్‌కు ఒక న్యాయం, రైట్ కెనాల్‌కు ఒక న్యాయం సరికాదు. మొన్న మంత్రిగారు మాట్లాడుతూ ఐడిసి ద్వారా నడిపిస్తామని అన్నారు. ఇది చాలా అన్యాయం . ఈ లిఫ్ట్‌లను నడిపే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు పూర్వాపరాలను చాలా చక్కగా వివరించారు. లిఫ్ట్‌లు నడపడం లేదని సభలో చెప్పడం చాలా బాధాకరంగా వుంది. ఈ సంవత్సరం 165 లిఫ్ట్ యిరిగేషన్ ప్రోగ్రామ్స్ ఏవయితే వున్నాయో అందులో 121 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ ద్వారా 1 లక్షా 12 వేల 996 ఎకరాలకు నీరు అందించడం జరుగుతోంది. 44 స్కీమ్స్ ద్వారా 79,879 ఎకరాలకు నీరు అందించడం జరుగుతోంది. 165 స్కీములకు గాను ఒకటి, రెండు ఈ సంవత్సరం సరిగా నడవలేదనే ఆరోపణ వుంది. మిగతావన్నీ రిపెయిర్స్ చేసి నీరు అందించే కార్యక్రమం చేపట్టాము. అక్టోబర్ 25 నాడు రు. 70 లక్షలు రిలీజ్ చేసి వీటిని రిపెయిర్ చేయడం జరిగింది. అలాగే ఫస్ట్ నవంబర్, 2004 నాడు రు. 17 లక్షల51 వేలు ఆల్వాల్ లిఫ్ట్ యిరిగేషన్‌కు శాంక్షన్ అయింది. డబ్బు యివ్వడం జరిగింది. 14 ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రు. 11 లక్షల 70 వేలతో ఈ సంవత్సరం రిపెయిర్ చేయించడం జరిగింది. యల్ – 32 లిఫ్ట్ యిరిగేషన్ క్రింద రు. 59 లక్షలు స్టేజ్–2 లో అప్‌టు 3.38 కిలోమీటర్ వరకు చేపట్టడం జరిగింది.

ఈ సంవత్సరం సిసి ఛార్జెస్ జనవరి 2005 వరకు సుమారు రు. 2 కోట్ల 88 లక్షలు ఈ మాసంలో రిలీజ్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాలు 1996 తరువాత కొంత కుంటుపడినా ఆయా సంవత్సరాల్లో ప్రభుత్వమే రిపెయిర్స్ పూర్తి చేసి నీటి లభ్యత వున్న మేరకు ఆయా స్కీములను నడిపించడం జరిగింది.
ఉ.9.10

అదే విధంగా గత 3-4 సంవత్సరాల నుంచి నీటి లభ్యత లేనందువల్ల పూర్తిగా ఇరిగేషను పొటెన్షియల్ తీసుకోలేకపోయింది. ఈ సంవత్సరం మాత్రమే దాదాపు 1 లక్షా 92 వేల 842 ఎకరాలకు ఈ ఆయకట్టు కింద లిఫ్ట్ ఇరిగేషను ద్వారా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.పి.ఐ.డి.సి. ద్వారా ప్రభుత్వమే ఈ స్కీమ్సును తీసుకోవడానికి నిర్ణయించింది. వచ్చే రోజులలో రైతుల చైతన్యం మేరకు, కొన్ని ఇతర సంస్థల అభిలాష మేరకు వాటి నిర్వహణ కొరకు ప్రభుత్వం అవకాశాలను పరిశీలిస్తుందని చెప్పాము. ఎ.పి.ఐ.డి.సి. ద్వారా ప్రభుత్వం చేపట్టి నిర్వహిస్తుందని చెబుతున్నాను.

డా. కె. నగేష్ : అధ్యక్షా, మంత్రి గారు చాలా చక్కగా చెప్పారు. రాత పూర్వకంగా ఎ.పి.ఐ.డి.సి. గాని, ప్రభుత్వం గాని నిర్వహిస్తుందని చెప్పలేదు. ఎందుకు అనుమానాలు వస్తాయంటే, రంగారెడ్డి గారు చెప్పింది వాస్తవం. 1996 తర్వాత ఉన్న బకాయిలను కె.సి.ఆర్. గారు సాగరును ముట్టడించిన తర్వాత రూ.11 నుంచి 20 కోట్ల వరకూ ఉన్న బకాయిలను రిపేర్ల కోసం రిలీజు చేశారు. ప్రభుత్వమే దీనిని టేకప్ చేస్తుందని, ఎడమ కాలవ కింద ఎత్తిపోతనలను ప్రభుత్వం ఏ విధంగా నిర్వహిస్తున్నదో అదే విధంగా కుడి కాలవ కింద కూడా నిర్వహిస్తామని గత ప్రభుత్వం చెప్పింది. రైతులకు, కోఆపరేటివ్ సొసైటీలకు అప్పజెబుతామని, సంప్రదింపులని చెబుతున్నారు. దయచేసి, మేము చెప్పేది, దీని వల్ల ఒక లక్ష ఎకరాలకు కాదు గానీ 79 వేల ఎకరాల ఆయకట్టుకు మాత్రం నీరందించే పరిస్థితి ఉంది. దీని వల్ల నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అన్యాయం జరుగుతుంది. తెలంగాణాకు వాటర్ తగ్గిపోతుంది. రైట్ కెనాల్‌కు ఏ విధంగా నిర్వహణ చేస్తున్నారో నల్గొండ జిల్లాలో లిఫ్ట్ స్కీమ్సు అన్నీ కూడా ఆ విధంగా ప్రభుత్వమే టేకప్ చేయాలి. అప్పుడు జీతభత్యాలు, వాళ్ల బిల్లులు సకాలంలో వచ్చి, రిపేర్సు సకాలంలో చేయగలుగుతారు. లేకపోతే ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతుంది.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి): అధ్యక్షా, లెఫ్ట్ కెనాల్‌తో బాటు రైట్ కెనాల్ మీద డిస్కషను జరుగుతోంది. రంగారెడ్డి గారు చెప్పింది కూడా పూర్తి వాస్తవంగా ఉంది. రైట్ కెనాల్‌లో లిఫ్ట్సు అంటే ప్రకాశం, గుంటూరు జిల్లాలలో 92 స్కీమ్సు ఉన్నాయి. పూర్తి సమాచారం మంత్రి గారి వద్ద లేనట్లుంది. మంత్రి గారు ఛాంబరులో ఉన్నపుడు రైతులకు ఎ.పి.ఐ.డి.సి. ద్వారా మెయిన్‌టెయిన్ చేస్తామని చెప్పారు. ఇప్పుడు వచ్చిన ఆన్సరులో అటూ ఇటూ కాకుండా చెబుతున్నారు. స్పష్టత కావాలి. ప్రకాశం జిల్లాలో టెయిల్ ఎండ్‌లో ఉన్నాము కాబట్టి, చెడిపోయిన కొన్ని స్కీమ్సుకి లాస్ట్ ఇయర్ కలెక్టరు గారు మార్కెట్ ఫండ్సు నుంచి డబ్బు తెప్పించారు. సాగరు నుంచి ఇరిగేషను డిపార్టుమెంటు వాళ్లు ఇవ్వలేదు. కలెక్టరు మొబిలైజ్ చేసి, మార్కెట్ ఫండ్సు నుంచి అప్పుడున్న ప్రభుత్వం ద్వారా కొంత డబ్బు ఇప్పించారు. దీనితో రిపేర్సు చేశారు. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. ఇవి కాకుండా 'తెలుగు గ్రామీణ క్రాంతి' స్కీము కింద తీసుకోవడం జరిగింది. ఓవరాల్‌గా వచ్చేసరికి పోలసీ డెసిషన్ తీసుకుని ప్రభుత్వమే కనక టేకప్ చేస్తే, రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. చిన్న చిన్న రిపేర్సు వచ్చినపుడు రైతులలో అనైక్యత, ఇబ్బందులు వస్తాయి. కాబట్టి వెంటనే టేకప్ చేయాలి. ఈ స్కీముని అసలు టెయిల్ ఎండ్ కోసం పెట్టాము. ఉదాహరణకు, మైనర్ ఇరిగేషను సోర్సులున్నాయి. అద్దంకి నియోజకవర్గంలో భావనాసి ట్యాంక్ ఉంది. టెయిల్‌ఎండ్‌లో లిఫ్ట్ ఇరిగేషను సాగరు ఆయకట్టు వాళ్లు 175 హెచ్‌పిలు 3 పెట్టారు టెయిల్ ఎండ్‌కి నీళ్లు అందించడానికి. ఈ వచ్చిన వాటరును టెయిల్‌ఎండ్‌కు డైవర్టు చేసినందు వల్ల మైనరు ఇరిగేషనుకి ఇబ్బంది కలుగుతుంది. దానికి సంబంధించి, ఎలొకేట్ చేయాల్సిన అవసరం ఉంది. తూములు మూసి, నీళ్లు పోకుండా చేస్తున్నారు. పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని సూటిగా కోరేది, కుడి, ఎడమ అనే తేడా లేకుండా లెఫ్ట్ కెనాల్ కింద ఉన్న లిఫ్ట్ ఇరిగేషనులను ప్రభుత్వం డైరెక్టుగా నిర్వహించడానికి సిద్ధంగా ఉందా లేదా? ఇటీవల శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు అన్నీ గవర్నమెంటే టేకప్ చేస్తుందని ఘనంగా ప్రకటించారు. దాని అర్థం ఎ.పి.ఐ.డి.సి. కి ఇచ్చి, గవర్నమెంటు పర్యవేక్షణ చేస్తుందా? ఎ.పి.ఐ.డి.సి. కి ఇచ్చి మళ్లీ దాని కింద రైతు సంఘాలే నడిపే ఆలోచన ఉందా? అది ప్రాక్టికల్‌గా అమలు కాదు. కాబట్టి డైరెక్టుగా ప్రభుత్వం టేకప్ చేస్తుందా? అందుకు సిద్ధంగా ఉందా?

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి (నల్గొండ) : మంత్రి గారిని ఒకటే కోరుతున్నాను అధ్యక్షా. రైట్ కెనాల్‌లో ఏ విధంగా ప్రభుత్వమే మెయిన్‌టైన్ చేసిందో లెఫ్ట్ కెనాల్‌లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్సును కూడా ప్రభుత్వమే చేపడుతుందా? ఎందుకంటే , గతంలో దీని మీద సందేహాలున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చేక రూ.70 లక్షలు పెట్టి, లిఫ్ట్‌లను రిపేరు చేయడం జరిగింది. కాని వారు చెప్పినది ఒకసారి రైతులు మెయింటైన్ చేసుకోవాలని, ఒక సారి కరెంటు బకాయిలు ఉన్నాయని అంటున్నారు. ప్రాజెక్టు కట్టేటప్పుడు ఆ రోజులలో అంతర్భాగంగా ఒక లక్ష ఎకరాలకు లిఫ్ట్ ద్వారా నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. కాని గత ప్రభుత్వంలో 1996లో ఆ లిఫ్ట్‌లు మూత పడ్డాయి. రిపేర్లకు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల జిల్లాలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి. దీనికి ఒక సిస్టం పెట్టి లెఫ్ట్, రైట్ కెనాల్సు కింద ప్రభుత్వ పరంగా పూర్తిగా టేకప్ చేస్తుందని ఖచ్చితంగా హామీ ఇవ్వాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు దీనికిలో క్లారిటీ రావాలన్న మాట అన్నారు. కుడి కాలవ పైన ఉన్న లిఫ్ట్ ఇరిగేషనులను ఏ రకంగా మేనేజ్ చేయబడుతున్నాయో ఎడమ కాలవ కింద ఉన్న స్కీమ్సు కూడా అదే విధంగా ప్రభుత్వం చేపడుతుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 10 వేల లోపు ఆయకట్టు కలిగిన అన్ని లిఫ్ట్ స్కీములను కూడా ఎ.పి.ఐ.డి.సి. ద్వారా చేపట్టాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అధ్యక్షా, ఇది పోస్టుపోస్డ్ క్వశ్చన్. 18వ తేదీన సమావేశం జరిపాము. శాసన సభ్యులు అందరూ వచ్చి తమ అమూల్య సలహాలను ఇచ్చారు. దాని ప్రకారం ఎ.పి.ఐ.డి.సి. ద్వారా 10 వేల లోపు లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సును అన్నిటినీ తీసుకోబోతున్నామని చెప్పాము. ఎ.పి.ఐ.డి.సి. తీసుకున్న తర్వాత గతంలో ప్రభుత్వం ఇతర అంశాల మీద కేంద్రీకరించి, చేపట్టాల్సిన కార్యక్రమాల మీద ఆలోచిస్తుందని ప్రతిపాదనలో ఉందని సమాధానంలో ఉంది. కాని కేటగారికల్‌గా మొన్న సమావేశంలో నిర్ణయించిన మేరకు ప్రస్తుతం ఎ.పి.ఐ.డి.సి. ద్వారా కుడి, ఎడమ అని లేకుండా రాష్ట్రంలో ఉన్న 10 వేల లోపు ఆయకట్టు లన్నీ కూడా ఎ.పి.ఐ.డి.సి. చేపట్టబోతోంది. దానికి కావలసిన రిపేర్సు గాని, రిహాబిలిటేషను ప్రోగ్రాము గాని చేపట్టబడతాయి. ఈ సంవత్సరం సుమారు 1 లక్షా 92 వేల ఎకరాలకు in addition to unauthorised pumpsets కాకుండా ఈ స్కీము ద్వారా ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఐ.డి.సి. ద్వారా ఇంకా అడిషనల్ ఇన్‌ఫర్మేషను ఉంది. To clear the doubts of Hon'ble Members, we have taken up with Rs. 22 crores. ఈ 187 స్కీమ్సులో డైరెక్టుగా పవర్‌లైన్సు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సంవత్సరం ఎ.పి.ఐ.డి.సి. ద్వారా తీసుకుంటున్నాం.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు చెప్పినది బాగుంది. అందుకు వారికి ధన్యవాదాలు. ఇదే అంశాన్ని గతంలో మండవ వెంకటేశ్వర రావు గారు ఉన్నపుడు జానారెడ్డి గారు, నేను మరి కొందరితో కలిసి వెళ్లి మాట్లాడేము. కుడి కాలవ ఎట్లా వుందో ఎడమ కాలవలో కూడా అదే విధంగా చేస్తామన్నారు. సభలో కమిట్ అయ్యారు. అయితే ఎప్పటి లోగా తీసుకుంటారు? మార్చి లోపల తీసుకుంటారా? ఎందుకంటే లిఫ్ట్‌ల్లో మనకు సంబంధించిన ఉద్యోగులు ఒక్కళ్లు కూడా లేరు. ఏ పార్టులు పోతాయో, ఎవరేం చేస్తున్నారో తెలియదు. మనకు కంట్రోల్ లేదు. మార్చిలో తీసుకుంటూరా ఏప్రిల్‌లో తీసుకుంటారా? మీరు హేండోవర్ చేసుకుంటే స్పెసిఫిక్‌గా టైము చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా చెప్పమంటున్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా యాక్షను ప్లాను తయారవుతుంది. వెంటనే తీసుకునే విధంగా చర్యలు చేపడతాము.

శ్రీ నోముల నర్సింహయ్య : టైము చెప్పమనండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : వెంటనే తీసుకునే విధంగా they have drawn up a plan now. In principle ఒప్పుకున్నారు. They will work out అని చెప్పారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : దీనిలో అనుమానాలకు, సంశయాలకు ఆస్కారం లేదు అధ్యక్షా. రూ.22 కోట్లతో సుమారు 187 స్కీమ్సును డైరెక్టు పవర్ లైన్సు ఇచ్చి, 16 గంటల కరెంటు ఇచ్చి చేపడతాము. ఎప్పుడు తీసుకుంటారు అంటే ఎట్లా?
ఉ 9 . 20

## తెల్లరేషన్ కార్డులకు ఆదాయపరిమితి

ప్రశ్న నెం .152 (2333)

శ్రీ సిహెచ్ జగ్గిరెడ్డి (కొత్తపేట), ఎ బుల్లిబాయి రెడ్డి (సంపర), వి సుబ్బారావు (ప్రత్తిపాడు), చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి), జి దేముడు(చింతపల్లి), పి వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ), ఆర్ రవీంద్రకుమార్ (దేవరకొండ), వై. యనమల రామకృష్ణుడు, ఎన్ జనార్ధన రెడ్డి, సిహెచ్ రాజేశ్వర రావు (సిరిసిల్ల) , టి జయప్రకాష్ (తెర్లాం), పి వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్), దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ), పడాల అరుణ(గజపతినగరం), జి సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), కొమిరెడ్డి రాములు (ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ తెల్లరేషను కార్డులు పొందడం కోసం రు . 20,000 లకు వార్షిక ఆదాయ పరిమితిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ అయితే, ఎప్పుడు అమలుచేయడమవుతుంది ?

ఇ సదరు ఆదాయ పరిమితి క్రొత్తగా జారీచేసే కార్డులకు మాత్రమే వరిస్తుందా లేదా పాత కార్డులకు కాడా వర్తిస్తుందా?

**ఆహార పౌరసరఫరాలు,లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (డా జి విజయ రామారావు):**

అ అవునండీ .

ఆ లబ్ధిదారుల సర్వే నిర్వహణ కోసం విధివిధానాలను రూపొందించడమవుతుంది .

ఇ అర్హతకోసం నిర్ణయించే ప్రమాణాలు కార్డుదారులందరికీ వర్తిస్తాయి .

శ్రీ సిహెచ్ జగ్గిరెడ్డి : అధ్యక్షా, ఈ వైట్ రేషన్‌కార్డు వారి ఆదాయ పరిమితి పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడిగిన ప్రశ్నకు మంత్రివర్యులు అవునండీ అన్నారు . వారికి ధన్యవాదాలు . ఈ ఆదాయం పెంచడం వలన మరిన్ని రేషన్‌కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలి . దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా ? గతంలో ఉన్న దానికంటే ఆదాయ పరిమితి పెంచడమే కాక, గతంలో జరిగిన తప్పిదాలు కూలంకషంగా పరిశీలించి వాస్తవమైన లబ్ధిదారులకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని ఈ సభాముఖంగా మనవిచేస్తూ, గతంలో చివరలో కోటివరాలు లో భాగంగా 35 లక్షల రేషన్‌కార్డులు పచ్చచొక్కాలు పంచుకున్న పరిస్థితి ఈ రోజు ఉంది మొన్న ఒక సర్వే ప్రభుత్వం నిర్వహించింది . ఇందులో

ఉన్న స్టాటిస్టిక్స్ ఆ వార్తాపత్రికలు పట్టుకుని వచ్చాను . 6 లక్షల 62 వల మందిలో సర్వే నిర్వహించితే తెల్లరేషన్‌కార్డులు పొందే అర్హత కలిగిన వారు 74 వేల మంది ఉంటే, తెల్ల కార్డులు ఉన్న అర్హులు 28 వేల 522 . బోగస్‌కార్డులు 44 వేలు ఉన్నాయని సర్వేలో తేలింది . నా నియోజకవర్గంలో చూస్తే ఒక మండలంలో 4 వేల కార్డులు పంచితే, దానికి వెలుగు అనే సర్వే ఆధారం చేసుకుని చెప్పాను . అక్కడ అధికారులు గానీ, లేక ప్రజా ప్రతినిధులు గానీ చేసిన తప్పుడు ఆలోచన వలన కావచ్చు, 6 వందల కార్డులు ఎలాట్‌మెంట్ లేకుండా అక్కడే వున్న డూప్లికేట్ ఇస్యూ చేయడానికి సంబంధిత అధికారుల సంతకాలు చేసి పంచిన విధానాన్ని మీ దృష్టికి తెస్తున్నాను . వారిలో చాలామంది అర్హులు ఉన్నారు వారిని మరొకసారి పరిశీలించి బోగస్‌కార్డులు టెర్మినేట్ చేసి అర్హులైన వారికి నేరుగా కార్డులు ఇచ్చే విధానంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ, ఏదైతే సర్వే కండక్ట్ చేస్తున్నారో, ఎప్పటిలోగా ఈ కార్యక్రమం అమలుచేస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రేషన్‌కార్డులకు సంబంధించి దాదాపు 10 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సమస్య ఇది . Selection of beneficiaries of ration cards. మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాము . 11 వేల నుండి 20 వేల కోపు ఆదాయం ఉంటే మాత్రమే ఇవ్వడానికి అవకాశం ఉందా ? 20 వేలు దాటి పెంచడానికి వీలుంటుందా అంటే అవునని అన్నారు . ఎంత పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు అనే దానికి సమాధానం కావాలి . లబ్ధిదారులకు సర్వే నిర్వహణకు రూపొందించిన విధివిధానాలు వివరిస్తారా ? నిర్ణయించిన విధానం, నిబంధనలు, రేషన్‌కార్డుల సెలక్షన్ , అర్హులైన చాలామంది లభిదార్లకు కార్డులు లేవనే విషయం నిశితంగా మీదృష్టికి వచ్చిందా ? పాతకార్డులలో కొన్ని బోగస్‌కార్డులు వున్నాయనే విషయం మీ దృష్టికి వచ్చిందా ? అయితే మీరు తీసుకున్న నిర్ణయం ఏమిటి ? కొన్ని కార్డులు డీలర్ల దగ్గర వున్నాయి వాటిని కూడా మేము కొన్ని పట్టుకున్నాము . బోగస్‌కార్డులు ఎక్కువగా ఉండి ప్రజలకు సంబంధించిన ధనం దుర్వినియోగం జరుగుతున్నది దీనికి సంబంధించి జవాబు ఏమిటి ? జిల్లా, మండల, గ్రామ ఆహార సలహా సంఘ సమావేశాలు సరిగా జరగడం లేదు . మమూలుగా మూడుమాసాలకు ఒకసారి జరగవలసి ఉంది . ఎడ్వయిజరీ కమిటీ సమావేశాలు కూడా జరగడంలేదు కాబట్టి పంపిణీ ఎట్లా జరుగుతుందో కూడా తెలియడంలేదు . దీనిపై సర్వే జరుపని అధికారులపై చర్య తీసుకుంటారా ? ఇప్పుడైనా ఈ ప్రభుత్వం పకడ్బందీగా నిత్యావసర వస్తువులు సక్రమంగా అమలుచేయడానికి చర్యలు తీసుకుంటుందా ? అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను .

డా జి విజయ రామారావు : స్పీకర్ సర్, గౌరవసభ్యులు గతంలో ఇచ్చిన కార్డులలో ఎక్కువమంది బోగస్ వున్నారని అంటున్నారు . గతంలో ఇచ్చి కార్డుల వారందరికీ రేషన్ బియ్యం ఇస్తున్నారా అని జగ్గిరెడ్డిగారు అడుగుతున్నారు . అట్లాగే వెంకట రెడ్డిగారు వార్షిక ఆదాయం వివరాలు , విధివిధానాలు వివరాలు, సర్వే ఎట్లా చేశారనేది ప్రధానంగా వారు లేవనెత్తుతున్నారు . గతంలో 35 లక్షల మందికి ఎన్నికల ముందు కార్డులు ఇచ్చారు . ఎన్నికల ముందు ఎంతమందికి కార్డులు ఇచ్చారో వారందరికీ ఈ రేషన్ బియ్యం ప్రతి కుటుంబానికి ఇస్తున్నాము . ఎవరినీ నిర్లక్ష్యం చేయలేదు . అయితే ప్రస్తుతం వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రు 20 వేలు అంతకంటే తక్కువ ఉన్న పేద కుటుంబాల వారిని , పట్టణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం రు 24 వేలు లేదా దానికంటే తక్కువ ఉన్న కుటుంబాలను , దారిద్ర్య రేఖకు క్రింద బ్రతుకుతున్న కుటుంబాలగా నిర్ధారించి ఈ సబ్సిడీ బియ్యం ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన . అయితే గ్రామీణ ప్రాంతాలలో రు 20 వేల వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలను ఏ విధంగా గుర్తిస్తారు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది . ఈ క్రింద చెప్పబడిన పరిమితికి మించి భూమి కలిగిన వారు . ఒకటిన్నర ఎకరాల మాగాణి భూమి ఉంది, భారీ, మధ్య తరహా నీటిపారుదల వసతి ఉన్నా, రెండున్నర ఎకరాల మాగాణి , ఇతర వనరుల ద్వారా కలిగి ఉన్నవారు, మూడు ఎకరాల మెట్ట భూమి, వాణిజ్యపంటలు పండించగలిగిన కుటుంబం వారు, ఐదు ఐకరాల మెట్టతో ఇతర పంటలను పండించగలిగన కుటుంబం వారు అందరినీ దారిద్ర్య రేఖకు క్రింద బ్రతుకుతున్న కుటుంబాలుగా నిర్ధారించడం ప్రభుత్వం ఆలోచన . ఈ

పట్టికలో ఏ ప్రాంతంలో అయితే నిరంతరంగా, నిర్విరామంగా కరువుకాటకాలు కొనసాగుతున్నాయో, ఆ ప్రాంతాలను మినహాయింపు చేసి వారికి తెల్ల కార్డులు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాము . ఇది కాకుండా ఈ పరిమితి మించి వ్యవసాయదారులు, కిరాణా వర్తకులు, వ్యాపారస్థులు, త్రిచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు ఉన్నవారికి మినహాయింపు ఉండదు . అయితే ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారా దారిద్ర్య నిర్మూల పథకం క్రింద వాహనాలు పొందినవారికి దీనికి అర్హత ఉంటుంది . అలాగే పట్టణ ప్రాంతాలలో, మురికివాడలలో నివసించే పేద కుటుంబాలు, బలహీనవర్గాల కాలనీలు, పోర్టర్లు కూలీలు, రిక్షా నడిపేవారు, బండిలాగేవారు, , ప్లాట్‌ఫారాలపై పూలు పండ్లు అమ్ముకునేవారు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఉన్న కుటుంబాలవారు, ముష్టివారు, ఇండ్లలో పనిచేసేవారు, దారిద్ర్యరేఖకు క్రింద ఉన్న కుంటుంబాలుగా నిర్ధారణ చేయాలని అనుకున్నాము . పట్టణ ప్రాంతాలలో అనర్హులైన వారు అంటే ఆటోలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు మొదలైన వాహనాలు ప్రభుత్వ సంస్థల ద్వారా స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద పొందినవారిని మిన హాయించి, దారిద్ర్య నిర్మూలన పథకం క్రింద వాహనాలు పొందినవారందరూ అనర్హులుగా గుర్తించడం జరుగుతుంది . సంవత్సరానికి రు . 6 వేలు పైబడిన బిల్ కట్టే వారరదరికీ మినహాయింపు ఉంటుంది . ప్రభుత్వ సంఘటిత రంగంలో, అనగా కంపెనీలో పరిశ్రమలు మొదలైన వాటిలో శాశ్వత ప్రాతిపదికపై పనిచేసే వారికి అర్హత ఉంటుంది . ఇక సర్వే ఎట్లా చేస్తారు అంటున్నారు . ఇంకొక విషయం కూడా మీకు నివేదించాలి . కార్డులు ఇచ్చేముందు గ్రామీణ ప్రాంతంలో ప్రతి జిల్లా నుండి ఒక మునిసిపల్ ఏరియాను పైలట్ సర్వే కొరకు ఎంపికచేసి సర్వే చేయడం జరిగింది
ఉ.9.30

సర్వే చేసిన సందర్భంగా బోగస్ కార్డుల సంఖ్య విషయంలోనూ, కార్డులు లేని అర్హులైన లబ్ధిదారుల సంఖ్య విషయంలోనూ, మేము జరిపించిన పైలట్ సర్వేలో ఒక నిర్ధారణకు రావడం జరిగింది. అర్హత కలిగి వుండి, కార్డులు లేని కుటుంబాలు 52,959 అంటే 14.4 శాతం మంది పట్టణ ప్రాంతాలలో వున్నారు. అట్లాగే గ్రామీణ ప్రాంతాలలో 21,365 అంటే 7.3 శాతం కుటుంబాల వారు అర్హత కలిగి వుండి, కార్డులు లేని వారుగా వున్నారు. మొత్తం 11.2 శాతం మంది అర్హత కలిగి కార్డులు లేని వారు వున్నారని ఒక నిర్ధారణకు రావడం జరిగింది.

అట్లాగే అర్హత లేని కుటుంబాల వారు 13,430 మంది పట్టణ ప్రాంతాలలో, 15092 మంది గ్రామీణ ప్రాంతాలలోను, మొత్తం 4.3 శాతం మంది బోగస్ కార్డులు కలిగి వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన కుటుంబాల వారి సంఖ్య, రాష్ట్ర వ్యాప్తంగా వున్న జనాభాకు అప్లయ్ చేసి చూస్తే, 14,12,636 కుటుంబాల వారు అర్హత కలిగి వున్నారు, వారికి కార్డులు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా 5,42,351 కుటుంబాల వారు అర్హత లేని కుటుంబాల వారు కార్డులను కలిగి వున్నారు. అట్లాగే రాష్ట్ర వ్యాప్తంగా 8,45,000 కుటుంబాలకు సంబంధించి వ్యక్తులే లేరు, ఆ కుటుంబాలే లేవు కాని కార్డులు మాత్రం సర్క్యులేషన్‌లో వున్నాయి. ఇవి బోగస్ కార్డులు. ఇవి మా పైలట్ సర్వేలో వున్న అంచనాలు. రేపు మేము సమగ్రంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర సర్వే నిర్వహించి ఎవరైతే అర్హులైన పేద వారున్నారో, దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్న వారు వున్నారో వారికి తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ముఖ్యంగా మొదటి దశలో పట్టణ ప్రాంతాలలో సర్వే చేసి, కార్డులు ఇచ్చే కార్యక్రమానికి సంబంధించి, ఒక మునిసిపల్ ఏరియాను ఎంపిక చేసుకుని సర్వే చేసి కార్డులు ఇవ్వాలనే ఆలోచన. దాని ద్వారా ఎటువంటి ఇబ్బందులు వస్తాయో, వాటిని దృష్టిలో పెట్టుకుని, మిగతా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా ముందుకు వెళ్లాలనే ఆలోచనలో వున్నాము. ఏప్రిల్ మాసంలో పట్టణ ప్రాంతాలలో సర్వే చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను.

శ్రీమతి పి.అరుణ : అధ్యక్షా, రేషన్ కార్డులనేవి పేద, బలహీన వర్గాల వారికి చాలా ముఖ్యమైనవి. చాలా మంది రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. గతంలో కొత్త రేషన్ కార్డులు

ఇచ్చిన వారికి బియ్యం ఇవ్వడం లేదు. మేము అడిగితే ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి కాబట్టి బియ్యం ఇవ్వడానికి వీలు లేదని డీలర్లు చెబుతున్నారు. మీరు ఎప్పటిలోగా బియ్యం సప్లయ్ చేయిస్తారు ?

ఇక రెండో విషయం ఏమిటంటే, సర్వే చేయిస్తామని చెబుతున్నారు. మీరు సర్వే చేయిస్తే ఎప్పటిలోగా సర్వే చేయించి కొత్త రేషన్ కార్డులను ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది ? ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క గ్రామం చొప్పున సర్వే చేసామని మంత్రిగారు చెబుతున్నారు. అయితే ఆ సర్వేను వారు సక్రమంగా చేయలేదు. సంబంధిత ఆర్.ఐ., వి.ఏ.ఒ.లు, ఎక్కడో కూర్చుని, అర్హులైన పేద వారిని తీసివేసారు. మేము ఇమ్మీడియట్‌గా ఎం.ఆర్.ఒ., ఆర్.డి.ఒ.లతో మాట్లాడడం జరిగింది. వారిని కూడా పరిశీలనలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను. గతంలో ఇచ్చిన కొత్త కార్డుల వారికందరికీ బియ్యం ఇవ్వాలి.

మా జిల్లాలో కిరసనాయిలు సమస్య ప్రధాన సమస్య. చిన్న మోటార్లు కలిగిన వారు, ఆకు కూరలు, కూరగాయలు పండించుకునే రైతులు చాలా మంది వున్నారు. వారు కిరసనాయిలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు బ్లాకులో రు.20, 22, పెట్టి కొనుక్కునే పరిస్థితి వుంది. వారికి కొత్తగా ఏమైనా ఇచ్చే ఆలోచన వుందా అని అడుగుతున్నాను.

డా. జి.కుతూహలమ్మ (వేపంజరి)ః అధ్యక్షా, ఈ రేషన్ కార్డులు అనేక చోట్ల గుర్తింపు కార్డులుగా పరిగణిస్తున్నారు. కొన్ని చోట్ల ఒక స్థిరాస్థిలాగ వుంది. రేషన్ కార్డులను కుదువ పెట్టుకుని డబ్బులు తెచ్చుకునే పరిస్థితి వుంది. అందువల్ల బోగస్ రేషన్ కార్డులను ఏరివేసి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేటపుడు ఇళ్లను, ఇళ్ల స్థలాలను మహిళల పేర్ల మీద ఇస్తున్నట్లుగానే మహిళలకు ప్రాధాన్యతనిచ్చి వారి పేరు మీద రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాగే గతంలో ఇచ్చిన రేషన్ కార్డులకు సంబంధించి ఒక్కొక్కరికి 8 కిలోల బియ్యం ఇచ్చేవారు. భార్యాభర్తలు ఇద్దరికి 16 కె.జి.లు ఇచ్చేవారు. కాని వారి పిల్లలు పెద్దవాళ్లయినా వారికి రేషన్ ఇవ్వకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల కొత్త రేషన్ కార్డులు ఇచ్చేటపుడు వారి పిల్లలను కూడా దృష్టిలో పెట్టుకుని వారికిచ్చే కోటాను పెంచాలని కోరుతున్నాను. అట్లాగే రేషన్ కార్డులను ఏరివేసి కొత్తవి ఇచ్చేటపుడు ఇప్పుడు వున్న తెలుపు, గులాబి రంగుల స్థానంలో వేరే రంగులను ప్రవేశపెడతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ.బుల్లబ్బాయి రెడ్డి ః అధ్యక్షా, గత ప్రభుత్వంలో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేటపుడు కిరసనాయిలు కోటా తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం ఏమైనా చేసుకోవడం జరిగిందా ? అట్లాగే సర్వే పూర్తి చేయించి, బోగస్ రేషన్ కార్డులను ఎప్పటిలోగా ఏరివేయిస్తారు, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను ఎప్పటిలోగా ఇప్పిస్తారు ? కిరసనాయిలు విషయానికి వస్తే, పట్టణాలలోని వారికి 20 లీటర్లు, పల్లెటూర్లలో వున్న వారికి 3 లీటర్లు ఇస్తున్నారు. పల్లెటూర్లలో వున్నవారు ఏమి పాపం చేసుకున్నారు ? పట్టణాలలో వున్న వారికి 24 గంటలూ కరెంట్ వుంటుంది కాని పల్లెటూర్లలో వున్న వారికి కరెంట్ కట్ వుంటుంది. పల్లెటూర్లలోనే కిరసనాయిలు తగ్గింపు చేస్తున్నారు. అందువల్ల పల్లెటూళ్లలో వున్న వారికి కిరసనాయిలు కోటాను పెంచే ఆలోచన ఏమైనా వుందా?

శ్రీమతి పి.రాజేశ్వరీ దేవి (నగరం) ః అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత ప్రభుత్వంలో అనేక కొత్త రేషన్ కార్డులు ఇచ్చారు. అట్లా ఇవ్వబడిన వారిలో అర్హులు తక్కువ మంది, అనర్హులు ఎక్కువ మంది వున్నారు. అట్లాగే గతంలో ఇచ్చిన రేషన్ కార్డులలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు వున్నప్పటికీ, వారిని లెక్కలోకి తీసుకోకుండా చాలా తక్కువ పరిమాణంలో, 8 కె.జిలు, 12 కె.జి.లు, బియ్యం ఇవ్వడం జరుగుతోంది. సాధారణంగా పేద వర్గాల వారు తెల్ల రేషన్ కార్డులపై బియ్యాన్ని ఎక్కువగా ఆశిస్తారు. మరి వారి పిల్లల పేర్లను కూడా చేర్చడం జరిగింది కాబట్టి వారికి బియ్యం కోటాను పెంచే విషయం గురించి ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

అలాగే పేదవారు తమ తెల్ల రేషన్ కార్డులను అతి ఖరీదైన గుండె జబ్బు ఆపరేషన్లకు ఉపయోగించుకుంటున్నారు. అయితే ఈ తెల్ల రేషన్ కార్డులు ఎక్కువగా ధనవంతులకే ఉపయోగపడుతున్నాయి. కాని వాస్తవంగా పేద వర్గాల వారికి, గుండె జబ్బులకు సంబంధించిన ఆపరేషన్లు చేయించుకునే నిరుపేద వర్గాల వారికి ఉపయోగపడడం లేదు. అందువల్ల దీనిని పరిశీలించి అర్హులైన కార్డులు లేని వారికందరికీ తెల్ల రేషన్ కార్డులను అందజేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని కొన్ని విషయాలను అడుగుతాను. ఒక కుటుంబంలో వున్న వ్యక్తులు – వారు ఆడ పిల్లలు కాని, మగ పిల్లలు కాని, పెళ్లి చేసుకుని విడిపోయి వుంటే, వారికి మీరు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నారా లేదా ? అట్లాగే ఆటోలను నడుపుకునే వారి విషయంలో, ఫైనాన్స్ పద్ధతిపై కొనుక్కున్న వారికి కూడా మీరు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నారా లేదా ? గిరిజన ప్రాంతాలలో వేలాది కుటుంబాల వారు రేషన్ కార్డులు లేని వారున్నారు. అట్లాగే మీరు ఆదాయ వనరుల పరిమితులను గురించి చెబుతున్నారు. మా గిరిజన ప్రాంతాలలో 10 ఎకరాలు, 15 ఎకరాలు వున్నా కూడా వారి వ్యవసాయం వర్షాధారం గానే జరుగుతున్న కారణంగా వారికి 5 ఎకరాల లోపు భూమి వుండాలనే నిబంధనల నుంచి మినహాయించి వారికి రేషన్ కార్డు సదుపాయం కల్పిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జి.విజయ రామారావు : సర్, ఈనాడు గ్రామాలలో కొనసాగుతున్న కార్డులన్నీ చాలా సంవత్సరాల క్రిందట ఇచ్చినవే. అందువల్ల వాటిలో ప్రస్తుత కుటుంబ సభ్యుల సంఖ్య సరిగా ప్రతిబింబించడం లేదు. ఎందుకంటే, 1986లో ఇచ్చిన రేషన్ కార్డులున్నాయి, 1996లో ఇచ్చిన రేషన్ కార్డులున్నాయి, ఈ మధ్య కాలంలో కూడా ఇచ్చిన రేషన్ కార్డులున్నాయి. అందువల్ల ఇప్పుడున్న కుటుంబ సభ్యుల సంఖ్య ఖచ్చితంగా ప్రతిబింబించడం లేదు. ఆనాడు ఇవ్వబడిన రేషన్ కార్డులలో ఏ కుటుంబ సభ్యుల పేర్లయితే నమోదై వున్నాయో, వారికి పెళ్లిళ్లు జరిగి వెళ్లిపోవడం వల్లనో, లేక చనిపోవడం వల్లనో, స్పష్టత లేకుండా పోయింది.

అటువంటి నిబద్ధత లేని కార్డులను సర్వే సందర్భంగా సమీక్షించి కుటుంబంలో వున్న వ్యక్తులందరికీ రేషన్ సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అట్లాగే మహిళల పేర్లమీద రేషన్ కార్డులు ఇవ్వాలని గౌరవ సభ్యురాలు అన్నారు. గౌరవ సభ్యులందరూ ఒక తీర్మానం చేస్తే మహిళల పేర్ల మీద రేషన్ కార్డులు ఇచ్చేటందుకు ప్రభుత్వానికి ఏ మాత్రమూ అభ్యంతరం లేదు. అట్లాగే కుటుంబంలో వున్న ఒక్కొక్క వ్యక్తికి, ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం 4 కె.జి.ల చొప్పున బియ్యం ఇస్తున్నాము. ఇద్దరు సభ్యులుంటే 8 కిలోలు ఇవ్వడం జరుగుతోంది.

కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు లేనందువల్ల వారికి రేషన్ బియ్యం పంపిణీ జరగడం లేదని అన్నారు. సర్వే చేయించే సందర్భంగా, సభ్యులందరి పేర్లనూ కార్డులలో నమోదు చేయించుకుంటే ఈ సమస్యే వుండదు. అట్లాగే గౌరవ సభ్యులు ఒవైసీ గారు అడిగారు.

మిస్టర్ స్పీకర్ : కార్డులు ఇచ్చినా, వారికి రేషన్ ఇవ్వడం లేదని అంటున్నారు.

డా. జి.విజయ రామారావు : స్పీకర్ సర్, ఖచ్చితంగా జంట నగరాలలో ఏ డివిజన్‌లో, ఏ రేషన్ షాపు డీలర్ దగ్గర, ఎక్కడైనా కార్డులు కలిగి వుండి, అసలైన లబ్దిదారులకు రేషన్ ఇవ్వకుండా వుంటే, గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువస్తే నేను తక్షణమే చర్య తీసుకుంటాను, వారికి ఆ ఇబ్బంది లేదు.

## హైదరాబాదు నగరంలోని వరద ప్రవాహ  కాలువ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం.**153(2168)**

శ్రీ జి.కిషన్ రెడ్డి – గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు నగరంలో వరద ప్రవాహ కాలువలకు చెందిన భూములను కొంతమంది వ్యక్తులు న్యాయ విరుద్ధంగా ఆక్రమించుకొని నిర్మాణాలను చేపడుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ) ట్యాంక్‌బండ్ నుండి అంబర్‌పేట వరకూ మూసి కాలువలో కొంత మంది వ్యక్తులు అపార్ట్‌మెంట్లను, కాలేజీలను నిర్మిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే వరద ప్రవాహ కాలువలకు చెందిన భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

**గౌరవ రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు )ః**

అ) అవునండీ

ఆ) లేదండీ, ఎలాంటి అనుమతులను ఇవ్వలేదు

ఇ) భారీ విస్తీర్ణంలో భూమిని ఆక్రమించిన విషయంలో భూ దురాక్రమణ కేసును పెట్టడమైంది.  చిన్న విస్తీర్ణాలలో భూమిని ఆక్రమించిన విషయంలో పునరావాసానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తున్నది.

ఉ.9.50

శ్రీ జి. కిషన్‌రెడ్డిః  ఇది నేను తమకు విజ్ఞప్తి చేస్తున్నాను.  ఇదే ప్రశ్నను మూడు సార్లు  అసెంబ్లీ సమావేశాల్లో  లేవనెత్తాను. ఇది మూడవసారి.  దీనిలోని సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకోవాలి. రెండుసార్లు మున్సిపల్ మినిస్టర్, ఒకసారి రెవెన్యూ మినిస్టర్ ఆన్సర్ చేశారు.  ఇది మూడవ సారి.  హైదరాబాదు నగరంలో అన్ని వరద కాలువలు ఆక్రమణకు గురవుతున్నాయి.  ప్రభుత్వ సర్వే ప్రకారంగా 70 శాతం కాలువలు దురాక్రమణకు గురయ్యాయి.  మిగిలిన 30 శాతం కాలువలను అయినా రక్షించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆగష్టు 2000లలో కురిసిన వర్షాలకు హైదరాబాదు అంతా వర్షం నీరు ముంచెత్తింది.  వేలాది మంది ఇళ్లు వరదలు వచ్చినప్పుడు 2000 సంవత్సరంలో ఇళ్లంతా మునిగిపోయాయి.  ఈ వరద కాలువలు రోజు రోజుకూ కుంచించుకుపోతున్నాయి.  పేదవారు గుడిసెలు వేసుకున్న విషయం ఒకటయితే, బస్‌డిపో రోడ్డులో అఫ్జల్‌గంజ్ నుండి ఛాదర్‌ఘాట్ వరకూ కుడి వైపు మెయిన్ కాలువ ఉన్న చోట్ల రాతి గోడ కట్టడం జరిగింది.  ఎంత లోపలికి జరిగారో, ఏ విధంగా వర్క్‌షాప్ పెట్టుకున్నారో, ఎంతో మంది గుండాలు, రౌడీలు గుడిసెలు వేసి రోజుకు 100 రూపాయల చొప్పున వారి దగ్గర నుండి వసూలు చేస్తున్నారు.  ప్రభుత్వం ఏ విధంగా అయినా దీని గురించి ఆలోచన చేయాలి.  రెవెన్యూ, యం.సి.హెచ్., హుడా అధికారులతో గతంలో ఈ ఆక్రమణలు అరికట్టడం కోసం కోఆర్డినేషన్ కమిటి ఏర్పాటు చేశారు. అందులో కూడా జరగలేదు.  ఇది నాలుగవసారి ప్రశ్న అడగడం.  మున్సిపల్ మినిస్టర్ ఆదేశాలు ఇచ్చారు.  నాయిని నర్సింహారెడ్డిగారు, నేనూ మంత్రిగారిని పర్సనల్‌గా అక్కడకు తీసుకువెళ్లి చూపించడం జరిగింది.  అప్పుడు మంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు.  కానీ అధికారులు

ఇంప్లిమెంట్ చేయడం లేదు. 2000 సంవత్సరంలో వచ్చిన వరదల కారణంగా కిర్లోస్కర్ కమిటిని వేశారు. ఆ కమిటి నివేదిక ఇచ్చారు. దానిని ఇంతవరకూ ఇంప్లిమెంట్ చేయలేదు. దాని కోసం డబ్బు కూడా అలాట్‌మెంట్ అయింది. రు.2,287 కోట్లు అలాట్ చేశారు. సక్షన్ కోసం రు.171 కోట్లు, ఎర్త్ వర్క్ కోసం రు.98 కోట్లు , రు.17 కోట్లు రిటైనింగ్ వాల్స్ కోసం అలాట్‌మెంట్ చేయడం జరిగింది. ఇంతవరకూ పట్టించుకోలేదు. కాలువలు ఆధునికీకరించడం కోసం రీటైనింగ్ వాల్స్‌ని వెంటనే కట్టించాలి. కోడి ముందా, గుడ్డు ముందా అన్నట్లు ఉంది. గుడిసెలు తొలగించవద్దని కోరుతున్నాను. రిటైనింగ్ వాల్స్‌ని కట్టించమని కోరుతున్నాను. అశోక్‌నగర్‌లో మంత్రిగారు చూశారు. వారు చూసిన తరువాతనే ఒక పెద్ద కాంపౌండ్‌వాల్ లేచింది. మంత్రిగారు చూసిన తరువాతనే పెద్ద కాంపౌండ్ వాల్ కట్టడం జరిగింది. కావాలంటే అసెంబ్లీ అయిన తరువాత మంత్రిగారిని తీసుకువెళ్లి చూపించమంటే, చూపిస్తాను. ఇది హైదరాబద్, ఆ ప్రజలకు సంబంధించిన విషయం. దీని మీద ఏ రకంగా ఆ రోజు గుంటను ఆక్రమించుకున్నారో అసెంబ్లీలో జవాబు చెప్పారు. ఇంతవరకూ కోర్ట్ నుండి స్టే వెకేట్ కావడం లేదు. ఈ పూడికలు, చెత్తలు తీసివేయాలని అంటున్నారు. ఎక్కడా చేయలేదు. ప్రభుత్వం దీనిని ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: కిర్లోస్కర్ కమిటి కొన్ని పనులకు సంబంధించి ఒక ఎస్టిమేట్ ఇచ్చింది. వాస్తవం. నగరపాలక సంస్థకి సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి టోటల్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వగలను. ఎవరయితే కాలువలు ఆక్యుపై చేసిన వారున్నారో వారి సంఖ్య గుర్తించారు. 'వాంబే' పథకం క్రింద కొన్ని ఇళ్లు కట్టించడం జరిగింది. 240 ఇళ్లు షుమారు పూర్తి అయ్యాయి. ఈ కాలువల్లో ఉండే వారిని ఆ స్థలానికి తరలించడం జరుగుతుంది. సభ్యులు కొన్ని స్పెసిఫిక్ ప్లేసెస్ గురించి చెప్పారు. ఇవి ఆక్రమిస్తున్నారన్నారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల నుండి వలస వచ్చే ప్రయత్నం జరుగుతోంది. వారిని నిరోధించడం చాలా కష్టంగా ఉంది. ఈ మధ్య ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను చాలా చోట్ల అధికారులు డిస్మ్యాంటిల్ చేయడం జరుగుతోంది. పట్టణంలో కూడా నడిబొడ్డున జరుగుతున్న ఆక్రమణలకు మేము ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. తప్పకుండా ఇటువంటివి తొలగించాలని చెబుతున్నాను. ఏవయితే స్పెసిఫిక్‌గా కొన్ని ఉన్నాయో, అవి మాకు పంపించినట్లయితే, సంబంధిత రెవెన్యూ వారికి, నగర పాలక సంస్థ అధికారులకు వెంటనే తొలగించే ప్రయత్నం చేయమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: గుడిసెల విషయం చెబుతున్నారు. పేదవారు ఉంటున్నారు. ' వ్యాంబె ' స్కీమ్ పెట్టిన తరువాత వద్దు అనడం లేదు. ఈనాడు పెద్ద పెద్ద వర్క్‌షాప్స్ చేశారు. దానికి ఎలక్ట్రిసిటి ఇస్తున్నారు. ఎలా ఇస్తున్నారని తమ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఏవయినా స్పెసిఫిక్‌గా ఉంటే మంత్రిగారికి పాసాన్ చేయండి. వెంటనే చర్య తీసుకుంటారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: కలెక్టర్‌గారికి, మంత్రిగారికి, చెప్పించాము. అందరికి తెలుసు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అటువంటి నిర్మాణాలు వచ్చిన మాట వారు చెబుతున్నారు. అవన్నీ కూడా డిస్మ్యాంటిల్ చేసే కార్యక్రమం జరుగుతోంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సహకారాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌కి ఇచ్చి దురాక్రమణలను తొలగించే విషయంలో ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

MR. SPEAKER: All the City Ms.L.A., can pass on the information, if any to the Hon'ble Minister for Revenue.

## చిన్నతరహా పరిశ్రమల పునరుద్ధరణ

ప్రశ్న నెం:154(2382)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) – గౌ.న భారీ పరిశ్రమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమలపై ఏదేని అధ్యయనాన్ని నిర్వహించారా?

ఆ) అయితే, సదరు అధ్యయన వివరాలేమిటి?

ఇ) ఖాయిలాపడిన చిన్న తరహా పరిశ్రమలను పునరుద్ధరించడానికి పారిశ్రామిక క్లినిక్ లను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి ( శ్రీ బొత్సా సత్యనారాయణ ):**

అ) అవునండి

ఆ) ఏపిపిసి.,ఏపిఐటిసిఓ,ఎస్ఐఎస్ఐటి,ఎఫ్ఎపిఎస్ఐఎ., ఏపిఎస్ఎస్ఐ కేంద్రం ఒక సర్వేను నిర్వహించాయి. రాష్ట్రంలో మొత్తం 2,376 యూనిట్లను సంప్రదించగా వాటిలో 278 యూనిట్లను పునరుద్ధరించవచ్చునని ఆ సర్వే వెల్లడించింది.

ఖాయిలా పడడానికి క్రింద పేర్కొన్న కారణాలను సర్వేలో గుర్తించడమయింది.

1. డిమాండులేకపోవడం
2. నిర్వహణ మూలధనం కొరత
3. ముడి సరుకు లభించకపోవడం
4. విద్యుత్ కొరత
5. కార్మిక సమస్యలు
6. మార్కెటింగ్ సమస్యలు
7. పరికరాల సమస్యలు
8. మేనేజ్‌మెంట్ సమస్యలు

ఇ) అవునండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, నమస్కారం. ఏ దేశమయినా, ఏ రాష్ట్రమయినా, ఏ ప్రాంతమయినా, పారిశ్రామికపరంగా, వ్యవసాయ పరంగా అభివృద్ధి సాధించలేదంటే మొత్తం అక్కడ ఎటువంటి అభివృద్ధి లేనట్లుగానే భావిస్తాము. 9 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం జీరో. మొత్తం 9 సంవత్సరాల పరిపాలనలో వ్యవసాయ రంగమే వద్దని అన్నారు. పారిశ్రామిక రంగం కేవలం పల్లెటూర్లలో పిండిమిషన్‌లు ఉంటాయి. మాలాంటి వారుంటారు. జొన్న రొట్టెలు, సజ్జ రొట్టెలు తినడానికి పిండి కోసం ఉంటాయి పిండిమిషన్లు తప్ప ఏమీ లేదు. ఎక్కడయినా, రాష్ట్రంలో అక్కడక్కడ ఏదైనా చిన్నదో, పెద్దదో పరిశ్రమ ఉందంటే, అది యజమానుల ఉత్సాహంవల్ల జరుగుతున్నాయి కానీ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఏ మాత్రమూ లేదు. తమ ద్వారా అడిగేదేమంటే, ఈ రాష్ట్రంలో మొత్తం రిజిష్టర్డ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎన్ని ఉన్నాయి. అందులో సిక్ యూనిట్స్ ఎన్ని ఉన్నాయి. పూర్తిగా మూసివేయబడినవి ఎన్ని ఉన్నాయి. What is the policy of the present Government regarding small-scale industries and totally closed industries? ప్రస్తుతం ఇండస్ట్రియల్ పాలసీ ఉందా, ఏమైనా రివైవల్ చేయాలనుకుంటున్నారా? ఏ విధంగా చేయాలని అనుకుంటున్నారు. ఏ స్థాయి ఇండస్ట్రీని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీగా పరిగణించబోతున్నారు. స్టేట్ లెవెల్‌లో క్విక్ అనేది ఒకటి ఉంది. దాని కార్యకలాపాలు ఏమి అయ్యాయో గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. నాలుగైదు సంవత్సరాలలో ఎలాగూ డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగంలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించబడుతుంది. ఈ రాష్ట్రం అలాగే పారిశ్రామిక రంగంలో కూడా

ప్రగతిని సాధించడానికి ఎలాంటి కృషి చేస్తున్నారు, అది ఏ విధంగా చేస్తారో దయచేసి ప్లాన్డ్‌గా చక్కటి విజన్‌లో ఆలోచించి చేయమంటున్నాను. ఈ పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయడానికి ప్రణాళికని ఎప్పుడు చేపడతారని అడుగుతున్నాను.
ఉ.10.00

శ్రీ బొత్సా సత్యనారాయణ :- గౌరవ సభ్యులు చాలా విషయాలు అడగడం జరిగింది. రాష్ట్రంలో రిజిష్టరైన ఎస్.ఎస్.ఐ. యూనిట్లు 6272 ఉన్నాయి. సర్వే జరిపిన తరువాత, 30,797 పరిశ్రమలు మూతపడిన, ఖాయిలా పడినవిగా గుర్తించారు. కోటి రూపాయల కంటే తక్కువగా ఉంటే, ఎస్.ఎస్.ఐ. యూనిట్‌గా పరిగణలోకి తీసుకొంటారు. 359 నెంబరు జి.ఓ. గురించి అడిగారు. దాని ప్రకారంగా, మూత పడిన పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో, వాటికి సేల్స్‌ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వాలని, రివైవల్ ప్యాకేజీలో ముతపడిన తేదీ నుండి రెండు సంవత్సరాల పొడిగింపు, 12% వడ్డీతో, నాలుగు అర్ధ సంవత్సరాలు, ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో చెల్లించడానికి అవకాశం కలుగుతుంది. విద్యుత్‌కి సంబంధించి, మూసివేసే విషయంలో మినిమం ఛార్జీ మాఫీ చేయడం జరుగుతోంది. డబ్బు చెల్లించినట్లైతే, తిరిగి వారికి చెల్లించాలనే విషయం ఆ జి.ఓ. ద్వారా పొందుపరచడం జరుగుతుంది. చెల్లింపుల విషయంలొ బాకీని ప్రభుత్వం చెల్లించడానికి ఒప్పుకొంది. రివైవల్ చేస్తే, ప్రభుత్వం చెల్లించాలనే విధంగా జి.ఓ.లో చెప్పడడం జరిగింది. విద్యుత్ సరఫరా ఆపివేస్తే, రీ కనెక్షన్ తీసుకోడానికి, సెక్యూరిటీ ఛార్జీ చెల్లించవలసిన అవసరం లేదని జి.ఓ.లో పొందుపరచడం జరిగింది. అయితే, ఆ జి.ఓ. పూర్తిగా యింప్లిమెంట్ జరగలేదన్న వాస్తవాన్ని తెలియజేస్తున్నాను. ఇక ముందు అలా జరగకుండా, 1.4.2005 సంవత్సరంలో కొత్త పాలసీని పెడుతున్నాము. దీంట్లో అక్కడ అనౌన్స్ చేయక ముందు, ఈ క్వశ్చన్ ద్వారా ఏమేమి అంశాలు ఉన్నాయో తెలియజేయడానికి ఇప్పుడు వీలు కాదు. కాబట్టి ఆ విషయాలు ఇక్కడ చెప్పలేకపోతున్నాను. 1.4.2005 నుండి క్రొత్త పాలసీ ఖాయిలా పడిన పరిశ్రమలన్నింటిని పునరుద్ధరించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ లక్ష్యం, ధ్యేయం కూడా ఇదే. వ్యవసాయానికి ఏంతైతే ప్రాధాన్యత ఇస్తున్నామో, అదే విధంగా పారిశ్రామిక రంగానికి కుడా, ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చి ఈ రాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చి దిద్దాలని గౌరవ రాజశేఖరరెడ్డి గారి ఆలోచన అని తెలియజేస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, చిన్న పరిశ్రమలకు సంబంధించి, అధ్యయనం చేసిన అంశాలను మంత్రి గారు సమాధానంలో చెప్పారు. 1. డిమాండ్ లేకపోవడం 2. నిర్వహణ మూల ధనం ఎక్కువ 3. ముడిసరుకు లభించకపోవడం 4. విద్యుత్ కొరత 5. కార్మిక సమస్యలు 6. మార్కెటింగ్ సమస్యలు 7. పరికరాల సమస్యలు 8. మేనేజ్‌మెంట్ సమస్యలు అని చెప్పారు. పేషంట్‌కి ఏ రోగం వచ్చిందంటే, క్యాన్సర్ అని చెప్పినట్లు ఉంది. ఆ రోగికి రేడియో థెరపీ వల్ల బాగు చేస్తారా, పార్టుని తీసివేస్తారా, కరెంటు ట్రీట్‌మెంట్ ఇస్తారా, అవి చెప్పాలి. అవి మూత వేశారంటే, మూత వేయడానికి కల కారణాలు చెప్పాలి. వాటిని తెరిపించడానికి తీసుకొంటున్న చర్యల గురించి చెప్పాలి.

శ్రీ బొత్సా సత్యనారాయణ :- అధ్యక్షా, ఇంతకుముందు సమాధానం చెప్పడం జరిగింది. ఈ సమస్యలు వారికి ఉన్నాయని, ఆ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ వారితో సంప్రతింపులు జరుపుతున్నాయని చెప్పాను. 2378 యూనిట్స్‌తో ఈ సంస్థ సంప్రతిస్తే, 278 యూనిట్స్ రివైవ్ చేస్తామని ముందుకు వచ్చారు. రాష్ట్ర సర్వే సంస్థలు ఏవైతే ఉన్నాయో, వాటితో సంప్రతింపులు జరిగాయి. అందులో 60 మంది మాత్రమే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ అడిగారు. కొంత మంది విద్యుత్ రాయితీలు అడిగారు, కొంత మంది సేల్స్ ట్యాక్స్ డెఫర్‌మెంట్‌లు, హాలిడేలు అడగడం జరిగింది. అవన్నీ వారితో కేంద్రీకరించి, నిజంగా వారికి ఇస్తే వారు చేయగల్గుతారా లేదా చూడాలి. నాకు పూర్తి విశ్వాసం ఉంది. 278 యూనిట్స్ ముందుకు వచ్చిన ఈ సం దర్భంలో, వంద సంస్థలు తప్పక పునః ప్రారంభమౌతాయన్న విశ్వాసం నాకు ఉందని తెలియజేస్తున్నాను. ఇవి త్వరలో తెరియడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- మీరు చెప్పే సమాధానం కరెక్టు కాదు. మీరేమైనా సేల్స్‌ట్యాక్స్‌లో రాయితీ ఇస్తారా? ఎలక్ట్రిసిటీ, సబ్సిడీల్లో రాయితీ ఇస్తారా? చెప్పండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ :- అధ్యక్షా, నేను చెప్పడం జరిగింది. నేను చెప్పిన సమాధానం వారు వినలేదేమో. రాయితీలను 359 జి.ఓ. ద్వారా ఇచ్చారు. ఇంత వరకు ఆ జి.ఓ. సక్రమంగా అమలు జరపకపోవడంవల్ల ఇబ్బంది పడ్డారు. ఆ జి.ఓ. ప్రకారంగా పవర్ సబ్సిడీ, సేల్స్‌ట్యాక్స్ ఎరియర్స్ 20 సులభ వాయిదాలపై తీర్చడానికి అవకాశం ఉంది. కొత్తగా పరిశ్రమలు తెరిస్తే రీ కనెక్షన్ ఛార్జీలు వేస్తారు. వాటిని ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ జి.ఓ.ని కరెక్టుగా యింప్లిమెంట్ చేస్తాము. వారికి ఆ సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది. ఇంతకు ముందూ ఇదే చెప్పాను. ఇప్పుడూ ఇదే చెపుతున్నాను. ఈ ప్రభుత్వం పరిశ్రమలను తెరిపించడానికి, కృతనిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను.

## మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల నియామకం

ప్రశ్న నెం.155(2804)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, యనమల రామకృష్ణుడు, జి. సాయన్న, శ్రీ టి.దేవేందర్‌గౌడ్, శ్రీ కళా వెంకటరావు (ఉణుకూరు) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. మునిసిపాలిటీలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తున్నారన్న విషయం వాస్తవమేనా ః

ఆ. అయితే, ఆ నియామకాలు ఎప్పటిలోగా చేస్తారు.

ఇ. ఆ ప్రత్యేక అధికారులు వారి వారి మునిసిపల్ కౌన్సిళ్లలో జవాబుదారిగా వుంటారా ః

ఈ. అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, అన్ని ప్రశ్నలకు సమాధానం 'ఉత్పన్నం కాదు.' అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నలు ఆ విధంగా ఉన్నాయి.

శ్రీ వై.రామకృష్ణుడు :- కానీ ఇక్కడ ఒకటి మాత్రం ఉత్పన్నమౌతోంది. ఈ నెలాఖరుకి, మునిసిపలు ఎలక్టెడ్ బాడీస్ వెళ్లిపోతున్నాయి. ఎప్పటిలోపు ఎలక్టెడ్ మునిసిపలు బాడీస్ టర్మ్ పూర్తి అవుతుంది. ఆ స్థానంలో మీరు ఎవర్ని వెయబోతున్నారు. అలాగే, ఎన్నికలు ఎప్పుడు పెట్టబోతున్నారు. ఎన్నికలు జరపడానికి ఈ టర్మ్ పూర్తి కావడానికి ఈ గ్యాప్‌లో ఏమి చేయబోతున్నారు. ఏ విధంగా మునిసిపాలిటీలను నడపబోతున్నారో చెప్పాలి. ఎలక్టెడ్ బాడీస్ కాలం ఈ నెలలో పూర్తి అయితే, ఎన్నికలు పోస్ట్‌పోన్ చేసే పద్ధతి కనిపిస్తోంది. ఎన్నికలు పోస్టుపోన్ చేయడానికి 74 అమెండ్‌మెంట్‌లో ప్రభుత్వానికి ఏమైనా అధికారం ఉందా. చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, రామకృష్ణుడు గారు చాలా అనుభవం కలిగిన వారు. మునిసిపాలిటీలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తున్నారన్న విషయం వాస్తవమేనా అని స్పష్టంగా ప్రశ్న వేశారు. కానీ, వారు ఇప్పుడు అడుగుతున్న ప్రశ్నలతో దానికి అసలు సంబంధం లేదు. వీటిని సంబంధించి మరో ప్రశ్న వేస్తే సమగ్రంగా సమధానాన్ని ఇస్తాను.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నిన్న మంత్రి గారు మాట్లాడుతూ, 'రాఫ్ట్' పెట్టామని అన్నారు. దీని ద్వారా ప్లానింగ్ చేయబోతున్నామని అన్నారు. రాజ్యాంగంలోని 74వ అమెండ్‌మెంట్ ప్రకారంగా మునిసిపాలిటీలో ప్లానింగ్ తయారుచేయాంటే డెవలప్‌మెంట్ చేయాలంటే, ఆ మునిసిపాలిటీలు తయారుచేసిన తరువాత మునిసిపాలిటీకే అధికారం ఉంది.
ఉ.10.10

మునిసిపాలిటీ వారు తయారు చేసిన తర్వాత మళ్లీ రాజ్యాంగం ప్రకారంగానే డిపిసి ఏర్పాటు చేసి దానిని కన్సాలిడేట్ చేసి ఆ ప్లాన్ ప్రకారం ఎగ్జిక్యూట్ చేయవలసిన అవసరం ఉంటుంది. 74 వ అమెండ్ మెంట్ ప్రకారం 243 దానికి కాంట్రవర్సీగా నిన్న ఒక స్టేట్‌మెంట్ ర్యాంప్ పెట్టాము. జి.ఓ. ఎమ్.ఎస్. నెం 1421 తేదీ, 15-12-04 నిన్న ఆన్సర్‌లో ఉంది. ర్యాంప్‌లో ఆ విధంగా పెట్టి ఇప్పుడు దీనిని బైట వారు మునిసిపాలిటీ ప్లాన్ తయారు చేసి quite contrary to 74th Amendment provisions ఇలా ఉన్నప్పుడు ఎలా తయారు చేస్తారు. ఏ విధంగా తయారు చేస్తారు. మునిసిపల్ అధికారులను ఏ విధంగా బైట వారికి అప్పచెబుతారు?

మిస్టర్ స్పీకర్ : ఇది కాంట్రరీ కాదు. సప్లిమెంటరీ అని చెప్పారు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఇందులో చాలా క్లియర్‌గా ఉంది. ఎలక్షన్స్ గురించి మంత్రి గారు చెప్పాలి. నిన్న రోశయ్య గారు కూడా అన్నారు. రోశయ్య గారు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరుగా నెం . 1 . అదే విధంగా అగ్రికల్చర్ మినిస్టర్, మునిసిపల్ మినిస్టర్ గారు ఎలక్షన్స్‌ని పోస్ట్‌పోన్ చేయడానికి అవకాశం ఉంది.

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్ట్ స్పెషల్ ఆఫీసర్సుకు సంబంధించినది. దానిని గురించి ప్రశ్నలు అడగండి.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. రెండు విషయాలను గురించి నేను మాట్లాడుతున్నాను. దానికి వారు సమాధానం చెప్పాలి. నిన్న వారు హౌస్‌ను మిస్ లీడ్ చేశారు. ఆరు నెలల వరకు అవకాశం ఉంది, అధికారం ఉంది. ఆరు నెలలు పూర్తి అయిన తర్వాత పెట్టుకోవచ్చు అని అన్నారు. ఆర్టికల్ 243 – యు చదవండి.

శ్రీ కె.రోశయ్య : మేము కూడా సభలోనే ఉన్నామండీ. వారు నన్ను కోట్ చేసి చెప్పడం జరిగింది. నేను ఏమి అన్నానో చెప్పడం ఫర్వాలేదు. కానీ వారు దాని భాష్యం సొంతంగా చెబితే ఎలా? నేను అన్నది 74 వ అమెండ్ మెంట్ ప్రకారం ఎన్నికలను నిర్వహించడానికి గడువు ముగిసిన తర్వాత 6 నెలల వరకూ సందర్భాన్ని బట్టి అవకాశం ఉంటుందని చెప్పాను. అంతే గానీ వాయిదా వేస్తానని చెప్పానా? నేను వాయిదా వేస్తాననే మాట వాడలేదు .

శ్రీ వై. రామకృష్ణుడు : వాయిదా వేయడం లేదని అర్థం చేసుకోమంటారా?

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ , నిన్నటి ప్రశ్నలు ఈ రోజు వేయ కూడదు. నిన్నటి ఇష్యూ గురించి మాట్లాడ కూడదు.

శ్రీ వై.రామకృష్ణుడు : నేను రోశయ్య గారు చెప్పిన దానికి జవాబు చెప్పాలి. ఆర్టికల్ 243 – యు ప్రకారం గవర్నమెంట్‌కు ఎలక్షన్స్‌ను పోస్టుపోన్ చేసే అధికారం లేదు.

MR. SPEAKER: That issue does not arise now.

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : 74 సవరణ .... ర్యాష్ట్‌కి సంబంధించినంత వరకూ .........

MR. SPEAKER: I can't help it. Let us leave it please.

శ్రీ కోనేరు రంగా రావు : రామకృష్ణుడు లాంటి వారు వేసిన ప్రశ్నకు సంబంధం లేకుండా నిన్న జరిగినటువంటి చర్చలోని విషయాలను మళ్లీ తీసుకు వచ్చి మాట్లాడటం బాగాలేదు. వారు అడిగిన అనుబంధ ప్రశ్నలకు, వారు వేసిన ప్రశ్నలకు సంబంధం లేదు. అందుచేత వారికి కావలసిన వివరణ కావాలంటే వారు వేరే ప్రశ్న వేసినట్లయితే సమగ్రమైన సమాచారాన్ని వారికి అందజేస్తాను.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. టెర్మ్ ఎప్పటితో పూర్తి అవుతుంది? తర్వాత పరిపాలన ఎలా చేస్తారో చెప్పమనండి?

శ్రీ కోనేరు రంగా రావు : ప్రశ్న మునిసిపల్ టెర్మ్‌కు సంబంధించిది కాదు. అది గౌరవ సభ్యులకు తెలుసు. ఆ టెర్మ్ ఎప్పుడు పూర్తి అవుతుంది అన్నదీ గౌరవ సభ్యులకు తెలుసు. వారు వేసిన ప్రశ్నకు ఇక్కడ వేసిన ప్రశ్నకు సంబంధించింది కాదు. దానికి జవాబు చెప్పవలసిన అవసరం లేదు. ఆ విషయం వారికి కూడా తెలుసు. టెర్మ్ ఎప్పుడు అయిపోతుందో వారికి తెలుసు.

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : చాలా స్పెసిఫిక్ గా అడిగాను. మునిసిపల్ టెర్మ్ , స్పెషల్ ఆఫీసర్సు గురించి అడగడంలో తప్పేమీ లేదు. టెర్మ్ ఎప్పుడు పూర్తి అవుతుంది? టెర్మ్ పూర్తి అయిన తర్వాత ఏ విధంగా చేయబోతున్నారు? రెలెవెంట్ క్వశ్చనే. ఇంత స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సమాధానం చెప్పక పోతే ఎలా?

శ్రీ కోనేరు రంగారావు : వారు అడిగిన దానిలో తప్పు ఉందని అనడం లేదు. అయితే ప్రశ్న దానికి సంబంధించింది కాదు. వారు వేసిన ప్రశ్నకు, ఇక్కడ అడిగిన ప్రశ్నకు సంబంధం లేదు. అసలు సంబంధం లేదు. టెర్మ్ ఎప్పుడు అయిపోతుందని అడుగుతున్నారు.

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : . ఇందులో 4 ప్రశ్నలు ఉన్నాయి. ఆ నాలుగు ప్రశ్నలూ కలిపి చదవండి. ఇది అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినది. ఎలెక్టెడ్ బాడీస్ కు సంబంధించి అడ్మినిస్ట్రేషన్ జరుగుతుంది. ఎలెక్టెడ బాడీస్ టెర్మ్ కంప్లీట్ అవుతుంది. అది కంప్లీట్ అయిన తర్వాత ......

MR. SPEAKER: Your supplementaries do not relate to the main question.

## కర్నూలులో పోలీసు కమీషనరేట్

ప్రశ్న 156(2073)

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి (ఆత్మకూరు)- గౌ. హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) కర్నూలులో పోలీసు కమీషనరేటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఈ ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉన్నది? ఈ కమీషనరేటు ఎప్పటి నుండి నిర్వహణలోకి వస్తుంది?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె. జానా రెడ్డి ) :**

అ ) ప్రశ్న లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, కర్నూలు జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. ఒకప్పుడు ఇది ఆంధ్రకు క్యాపిటల్ సిటీ. ఈ రోజు మనం చూస్తే, పెరుగుతున్న జనాభా మరియు విస్తరణలో జిల్లా కేంద్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసులకు పెద్ద సవాలుగా నిలచింది. ఈ రోజు కర్నూలు జిల్లా చూస్తే అదివరకటి జనాభాతో పోలిస్తే అది మించి పోయింది. అందువల్ల దీనికి కార్పొరేట్ హోదా కూడా కల్పించడం జరిగింది. ముఠా కక్షలతో , ఆర్థిక నేరాలతో, ఆక్రమణలతో ఎన్నో సందర్భాలలో ఇక్కడ పోలీసు వ్యవస్థకు సమస్యగా పరిణమించింది. కాబట్టి ఇక్కడ పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తమరు ఇక్కడ పోలీసు కమీషనరేటును ఏర్పాటు చేయాలి. అంతేగాకుండా దశాబ్దాలుగా ఇక్కడ 3 సర్కిల్స్, 5 పోలీసు స్టేషన్స్ ఉన్నాయి. ఇప్పటికీ అవే ఉన్నాయి. ఒక్కొక్క పోలీసు స్టేషన్‌లో 50, 50 మంది కన్నా ఎక్కువ స్టాఫ్ లేరు. ఎట్టిపరిస్థితులలోనూ సమస్యలను ఎదుర్కోవడంలో ఆ సంఖ్య సరిపోదు. స్టాఫ్ తక్కువగా ఉండటం మూలంగా అక్కడున్న పరిస్థితులలో పోలీసులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకున 12 సంవత్సరాల క్రితం అక్కడ పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాలన్న ఒక ప్రతిపాదన జరిగింది . ఆ ప్రతిపాదన ఎక్కడి దాకా వచ్చింది? ఏమి చేస్తున్నారని తెలుపవలసిందిగా వారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, జవాబులో స్పష్టంగా చెప్పినప్పటికీ మీకు కమీషనరేట్ చేయాలన్న ఉద్దేశ్యం వ్యక్త పరుస్తున్నారు. సమాధానం చాలా పొడుగుగా ఉంటుంది. అయినప్పటిక కమీషనరేట్ చేయడానికికి 10 లక్షల జనాభా కావాలనే నియమ నిబంధనలు ఉన్నాయి. అందుచేత అక్కడ 10 లక్షల జనాభా లేదు. కాబట్టి కర్నూలులో కమీషనరేట్ చేసే ప్రసక్తే లేదు. అయినప్పటికీ జనాభాను దృష్టిలో పెట్టకుని శాంతి భద్రతలను కాపాడటానికి దానిని ప్రభుత్వం అర్బన్ పోలీసు డిస్ట్రిక్ట్‌గా ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉంది, అది పరిశీలనలో ఉంది. అందుకు ప్రతిపాదానల కొరకు ప్రభుత్వం తెలియజేసింది. ప్రతిపాదనలు వచ్చిన తర్వాత పరిశీలించడం జరుగుతుంది. అదే విధంగా కర్నూలు టౌనులో పోలీసు సిబ్బంది కొరత ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. అవసరం అయినప్పుడు సిబ్బందిని పెంచి శాంతి భద్రతలను కాపాడటానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది.
ఉ.10.20

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి:అధ్యక్షా, 10 లక్షల జనాభా వుంటే ఏర్పాటు చేయడం కాదు అని చెబుతున్నారు. కర్నూలు టౌన్ ఎంత పెరిగిపోయింది అంటే చుట్టుప్రక్కల ఉన్న కర్నూలు ఎస్టేట్, తాండ్రపాడు, నన్నూరు, మాములపాడు, మాతా మసీదు, జోలాపురం, నందనపాడు, మునగాలపాడు ఈ రోజు టౌన్‌లోకి వచ్చాయి. వీటిని కూడా జనాభాలోకి తీసుకొంటే దగ్గర, దగ్గర వస్తుంది. మొదట చేస్తామని చెప్పారు, ఎప్పటి లోపల చేస్తారు? 12 సంవత్సరాల క్రిందనే ఈ ప్రతిపాదన వున్నది. 12 సంవత్సరాల నుంచి చేస్తాము, చూస్తాము అంటున్నారు. మాది ఏమి లేదు, ఈ రోజు శాంతిభద్రతలు పరిర్షించాల్సిన బాధ్యత మీదే. Unless and until they increase the staff and improve infrastructure, శాంతిభధ్రతలు ఆగవు. ఈ రోజు అక్కడ మర్డర్సు, ముఠాకక్షలు మీరు తీసుకున్నట్లయితే ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి. 2002లో కర్నూలు టౌన్‌లో సుమారు 28 మర్డర్సు , 2003లో 30 మర్డర్సు జరిగాయి. ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నాయి ఔట్‌పోస్టులు లేవు. ఈ రోజు ఎన్నో సమస్యలతో కొట్టిమిట్టాడుతున్నాము. వీటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే వారు చేస్తాము, చూస్తాము కాకుండా స్పెసిఫిక్‌గా ఫలానా టైమ్ లోపల చేయాలనుకుంటున్నాము అని చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి:అధ్యక్షా, కమీషనరేట్ ఏర్పాటు చేసే ప్రసక్తేలేదు. కాని అర్బన్ జిల్లాగా చేయాలని ఆలోచన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నది. శాంతి భద్రతలు కాపాడడానికి అవసరమైన విధంగా స్టాఫ్‌ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నటువంటి దాంట్లో పెంచి శాంతి భద్రతలు కాపాడడంలో అభ్యంతరం లేదు. అందుకొరకు ఆలోచనలో ఉన్నాము. అర్బన్ పోలీస్ జిల్లా గురించి ప్రతిపాదనలో వున్నది కమీషనరేట్ కాదు. ఈ విషయాన్ని సభ్యుడు గమనించాలి అని తెలియచేస్తూ వారి చెప్పినట్టి విషయాలు దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలు కాపాడడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## లంక గ్రామాలలో రోడ్లు, వంతెనలు

ప్రశ్న నెం .157 (2325)

శ్రీమతి పి. సుజాత (ఆచంట!, డి. నరేంద్రకుమార్, కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), సిహెచ్. సత్యనారాయణమూర్తి (పాలకొల్లు), ఆర్.పి. భంజ్‌దేవ్ (సాలూరు) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) లంక గ్రామాలలో రోడ్లు, వంతెనలు సరిగా లేని విషయం వాస్తవమేనా?

ఆ) అచంట నియోజకవర్గంలోని కనకాయలంక కాజ్‌వే కూలిపోయిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, వాటి సరిస్థితులను మెరుగు పరచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

అ) అవునండీ.
ఆ) అవునండీ
ఇ) పి.ఎం .జిఎస్.వై. 1వ దశ క్రింద కనకాయలంకలో వరదగట్టు నుండి ఫెర్రీ వరకు రోడ్డు పని పూర్తి చేసి కనకాయలంక గ్రామాన్ని కలపడమయింది.

2004లో సంభవించిన వరదలకు పడిన గండిని తాత్కాలికంగా పునరుద్దరించే పనిని ఇప్పటికే పూర్తి చేసి, రోడ్డు రాకపోకలు సజావుగా జరిగేటట్లు చూడడమయింది గండిని శాశ్వతంగా పునరుద్దరించేందుకు అవసరమయిన చర్యను తీసుకో వడ మయింది.

శ్రీమతి పి.సుజాత: అధ్యక్షా, మంత్రిగారు మొదటి రెండు ప్రశ్నలకు అవునండి అని చెప్పడం మంత్రిగారి మంచి మనస్సుకు, లంక గ్రామాల ప్రజలపై వారికి ఉన్న జాలికి ధన్యవాదాలు. ఈ లంక గ్రామాల కోసం క్వొశ్చన్ చాలా రేర్‌గా వస్తుంది. కాబట్టి మీరు నాకు కొంచెము టైమ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. లంక గ్రామాలు అంటే చుట్టూ గోదావరి నీరు వుంటుంది. ఇవన్నీ ఐల్యాండ్సు, ఈ లంకగ్రామాలు ప్రకృతి వరప్రసాదాలు, ప్రకృతి రమణీయతలో పసిడి పచ్చని పైరులకు ఆలవాలుగా గోదావరి తల్లి ఒడిలో ఒదిగిన ఈ లంక గ్రామాలు పదహారణాల అచ్చ తెలుగు పల్లెటూళ్లకు నిదర్శనంగా నిలుస్తాయి. ఇతర నియాజకవర్గాలతోపాటు నా నియోజకవర్గంలో చాలా లంక గ్రామాలున్నాయి. ఇవి వశిష్ట గోదావరి మధ్య వున్నవి. ఇవి వరదలు వచ్చే సమయంలోను సైక్లోన్ వచ్చినప్పుడు, భారీ వర్షాలు కురిసినప్పుడు వ్యవసాయంతోపాటు ఇళ్లను కూడా నష్టపోవటం జరుగుతుంది. అలాగే పశువులు, ఇతంత్రా అన్ని నష్టపోయి నిరాశ్రయులుగా దుర్భరస్థితిలో జీవిస్తున్నారు. ఇక్కడ లంకలలో వేలాదిమంది జనాభా నివశిస్తున్నారు, ఇక్కడ నూటికి నూరు శాతం మంది వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు చాలా కష్టపడి తమలపాకు తోటలు, మొక్కజొన్న, కొబ్బరి, వ్యవసాయం చేస్తారు. కాని ప్రకృతి సహకరించకపోవటం వలన కోట్లాది రుపాయలు నష్టపోవడం జరుగుతున్నది. వాళ్ల జీవనోపాధి కడుదుర్భరంగా వుంటుంది కనుక వీరి పరిస్థితులను పరిశీలించి వారిపై జాలి చూపి వారిని ఆదుకొనే బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఈ లంక గ్రామాల దురదృష్టమేమిటంటే ,అమెరికాను సైతం అర్థగంటలో చేరుకునే రవాణా సౌకర్యాలువున్న, ఎలక్ట్రానిక్ యుగంలో నేటికీ కూడా లంక గ్రామాలు చేరాలంటే ప్రమాదంతో కూడిన పడవ ప్రయాణం తప్పదు. దీనివల్ల ముఖ్యంగా విద్య, వైద్యం, రహదారులు ప్రయాణసౌకర్యాలు ఇప్పటికి కూడా లంక గ్రామాలకు తీరని సమస్యలుగానే మిగిలిపోయాయి. దీనివల్ల చదువుకునే విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే ఆపేయవలసిన దుస్థితి లంక గ్రామాల విద్యార్థులు అనుభవిస్తున్నారు.

1. లంక గ్రామాల ప్రజల జీవన సరిస్థితులను మెరుగుపరచుటకు ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక ప్యాకేజీ రూపొందిస్తున్నారా?
2. ఈ గ్రామాలలో నివసించువారు 100 శాతం కడుబీదవారు శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద వీరికి ప్రత్యేక కోటా కేటాయించి పక్కా గృహాలు మంజూరు ఉద్దేశం ఏమి చేస్తునారు?

3. లంక గ్రామాలకు షెల్టర్సు నిర్మాణం చేసే ప్రతిపాదనలు ఏమైనా వున్నవా? అలాగే వీరి దుర్భర పరిస్థితులను జాలితో అర్ధం చేసుకొని వీరికి ఇన్సూరెన్సు కల్పించాలి? పంచాయితీ స్థాయిలో ఇన్సూరెన్సు కల్పించి వారిని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

4. జనాభాతో నిమత్తం లేకుండా ప్రతి లంక గ్రామమునకు ఒక రేషన్ షాప్ మంజూరు చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

5. ముఖ్యంగా నియోజకవర్గంలోని కనకాయలంకలో కూలిపోయిన కాజ్‌వేను క్రొత్తగా నిర్మాణం చేయుటకు ప్రభుత్వం ఏమైనా నిధులు మంజూరు చేసినదా? ఎప్పటిలోగా నిర్మాణం పూర్తి చేస్తారు?

6) అదే విధంగా ఈ లంకగ్రామల ప్రజలు బౌగోళికంగా పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందినప్పటికి గ్రామస్తుల అవసరాలను తీర్చేది మాత్రం తూర్పు గోదావరి, రాజోలు, తాటపాకా, చాకలిపాలెం మొదలైనవి. చాకలిపాలెం పంటకాలువపై వంతెన వుంది అది ఫుట్‌పాత్‌లాగా కట్టారు. దీనివల్ల సౌకర్యాలు లేవు కాబట్టి ఈ పంట కాలువపై పెద్ద వంతెనను నిర్మించ వలసినదిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

7) అదే విధంగా ముఖ్యంగా నరసాపురం, లంక గ్రామాలను, కోస్తా తీర ప్రాంత ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణనికి నిధులు మంజూరు చేయటం జరిగింది ఆ బ్రిడ్జి పనులు ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తార అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

8) అలాగే ఈ లంక గ్రామాలు తమలపాకు తోటలతో, కొబ్బరి తోటలతో, మొక్కజొన్నతో ,ప్రకృతి రమణీయతను కలిగి చూడటానికి చాలా అందంగా వుంటాయి. టూరిజం మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. టూరిజం సెంటర్‌గా డెవలప్ చేస్తే ఆ విధంగా నైనా లంక గ్రామాల ప్రజలయొక్క జీవన పరిస్థితులు కొంతైనా మెరుగుపడే అవకాశం వుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి అధ్యక్షా, చాల సుదీర్ఘ చాలా ప్రశ్నలు వచ్చాయి ఏది ఏమైనా కాని గోదావరి నదిలో సుమారు 7 లంకలు ఉన్నాయి. ఎలమంచిలి మండలంలో 2 గ్రామాలు, ఆచంట మండలంలో 5 గ్రామాలు ఉన్నాయి. 8 అన్‌కనక్టెడ్ గ్రామాలు ఉన్నాయి. వీటికి ఎస్టిమేట్స్ ఇవి అన్ని ప్రభుత్వం దగ్గర ఉన్నాయి 16.6 కోట్ల రూపాయలు కావలసిన అవసరం వుంది. బడ్జెట్‌ను బట్టి ఇవి కనక్టడ్ ఇవ్వడం జరుగుతోంది. అట్లాగే కనకాయలంక విషయం కూడా చెప్పారు. అది బ్రీచ్ అయిన మాట వాస్తవం . దానిని టెంపరరీ రిస్టోర్ చేయడం జరిగింది. దానిని పర్మినెంటు చేయడానికి తగు ఉత్తర్వులు తొందరలోనే ఇవ్వడం జరుగుతుందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. వారు చెప్పినట్టు చాలా విషయాలు ఉన్నాయి. ఇంకా డిటేల్సు కావలసివస్తే మా ఛాంబరుకు, లేకపోతే ఆఫీసుకు వస్తే మంచిది అని తెలియచేస్తున్నాను.
ఉ.10.30

శ్రీమతి పి. సుజాత: అధ్యక్షా, నేను మంత్రిగారిని చాలా క్వశ్చన్స్ అడిగాను. ఈ సబ్జక్ట్ చాలా రేర్‌గా వస్తుంది. ఒక్కదానికి కూడా సరిగా సమాధానం చెప్పలేదు. కనకాయలంక క్యాజ్‌వే చేస్తామని చెప్పారుగాని ఎప్పటిలోగా స్టార్ట్‌చేస్తారో చెప్పలేదు. ప్రస్తుతానికి తాత్కాలికంగా సిమెంట్ బస్తాలతో వేశారు. దానిపై ఆటోలు వెళ్లటానికి కూడా వీలులేకుండా ఉన్నది. ఎటువంటి సౌకర్యమూ లేదు. మంచి మనసుతో అన్ని ప్రశ్నలకు అవును, అవును అని సమాధానం ఇచ్చారు. నర్సాపూర్‌గురించి అడిగాను.

మీరే మంచి మనసుతో నిధులు విడుదలచేశారు. వర్క్ ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? లంక గ్రామాలకు ప్రత్యేకమైన ప్యాకేజ్ ఏదైనా ఇస్తారా? కనీసం కొన్నింటికైనా సమాధానం చెప్పండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీకి వెయ్యి ఇళ్లు ఇచ్చాము. ఆ వెయ్యి ఇళ్లలో వారి పాత్ర ప్రధానంగా ఉంటుంది. వారు ఒక హౌసింగ్ కాలని ఏర్పాటుచేసుకున్నప్పటికీ అభ్యంతరం లేదు. అదేవిధంగా వారు కోరుకున్నట్లుగా కనకాయలంక క్యాజ్‌వేను ఈ సంవత్సరంలోనే పూర్తిచేస్తాము. సుబ్బారాయుడుగారు చాలా అవస్థపడుతుంటారు. ఇక్కడ చాలా ఇదిగా మాట్లాడుతుంటారు. మైక్ లేకపోయినా వారు మాట్లాడితే మాకు విన్పిస్తుంది. వారి ఏరియాలో ఉన్నదానిని కూడా ఈ సంవత్సరంలోనే పూర్తిచేస్తామని మనవిచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.158(2726) is postponed at the request of the Member. Now Question No.2644, Minister for Forests and Environment.

## కోతుల బెడద

ప్రశ్న నెం. 159(2644)

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి (రామాయంపేట) - గౌరవనీయులైన అటవీశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో పంటలను, పండ్లతోటలను కోతులు పాడుచేస్తూ బెడదగా తయారవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) కోతులు కరవడంతో గాయాలపాలైన వ్యక్తులకు చికిత్సచేసేందుకు టీకామందు లభ్యంగా లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు సమస్య పరిష్కరించేందు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అటవీశాఖామంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు):**

అ) అవునండీ. అయితే కోతులబెడద రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలోనే ఉన్నది.

ఆ) లేదండీ. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ సమకూర్చిన సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని వ్యాధి నిరోధక ఔషధసంస్థలోను, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులలోను టీకామందు లభ్యంగా ఉన్నది.

ఇ) ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈక్రింది చర్యలను తీసుకున్నది:

1. నివేదిక అందినప్పుడల్లా, చేసుకున్న విజ్ఞప్తులను పురస్కరించుకుని కోతులను పట్టుకుని ప్రత్యామ్నాయ ప్రాంతాలకు తరలించేందుకుగాను అటవీశాఖ అనుమతిని ఇస్తున్నది.
2. ఇంతవరకు 6133 కోతులను పట్టుకుని వివిధ అటవీ ప్రాంతాలకు తరలించడం జరిగినది.
3. పట్టుకున్న కోతుల పునరావాసానికి సంబంధించిన పథకాన్ని 2003-04 సంవత్సరం లో కేంద్రప్రభుత్వానికి పంపించడమయినది. వారినుండి మంజూరు అందవలసి ఉన్నది.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రివర్యుల సమాధానంలో ఇది కొన్ని ప్రాంతాలకు మాత్రమే సంబంధించినది అని చెప్పటం జరిగింది. సునామీ కూడా కొన్ని ప్రాంతాలకే సంబంధించినది. సునామీ వచ్చినప్పుడు అన్ని

ప్రాంతాలనుండి స్పందన లభించింది. తెలంగాణా ప్రాంతంనుండి కూడా నిధుల రూపంలో సహాయం అందించటం జరిగింది. అదేవిధంగా ఈ సమస్య కొన్ని ప్రాంతాలకే పరిమితమైనదని అనుకోకుండా దీనిని తీవ్రంగా పరిగణించాలి. ఒకప్పుడు కోతి కనపడితే ఆంజనేయస్వామికి ప్రతిరూపంగా కొలిచేవారు. ఇప్పుడు ఆ కోతులను చూస్తే పారిపోయే పరిస్థితి ఏర్పడింది. 5, 6 జిల్లాలనుండి నాకు లెటర్స్ కూడా రావటం జరిగింది. ఆ లెటర్స్ నావద్దనే ఉన్నాయి. చూడటానికి ఈ సమస్య చిన్నదైనప్పటికీ అనుభవించేవారికి ఈ సమస్య తీవ్రత అర్థమౌతుంది. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లుగా ఉన్నది. కరువుకాటకాలతో అల్లాడుతున్న రైతులు ఆశావహ దృక్పథంతో పంటలు వేసుకుంటున్నారు. విత్తనం వేసే దశనుండి పంట చేతికి వచ్చే దశవరకు రైతులు వివిధ దశల్లో పంటలను కళ్లల్లోపెట్టుకుని కాపాడుతున్నారు. డప్పుకొడుతూ, పటాకాయలు కాలుస్తూ, నిత్యం దీపావళి జరుపుకునే విధంగా రైతులు ఖర్చుపెట్టి ఉన్న కాస్తపాటి పంటను కాపాడుకోవటానకి ఎంతో కష్టపడుతున్నారు. ఈ కోతుల బెడద ఎంతగా ఉందంటే స్కూళ్లకు వెళ్లే చిన్నపిల్లలు అన్నం తినేప్పుడు టీచర్లు బెత్తం పట్టుకుని నిలబడాల్సి వస్తోంది. అన్నం ఎత్తుకుపోకుండా చూడటానికి కాదు, చిన్నపిల్లలను కోతుల బారినుండి రక్షించటానికి. వీటివల్ల రోడ్ల మీద యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. కోతులు రోడ్ల మధ్యనుండి మందలు మందలుగా వెళుతూండటంవలన టూవీలర్స్ చాలామంది గాయాల పాలవుతున్నారు, ఆపదలకు గురవుతున్నారు. ఏవిధంగా చూసినా ఈ సమస్య చాలా తీవ్రమైనది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని అన్ని హాస్పటల్స్‌లో కోతుల బారినపడినవారిని రక్షించటానికై యాంటీరాబిస్ ఇంజెక్షన్లు ఉన్నాయని చెబుతున్నారు. నా నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలో కుక్కకాటుకు గురైె ఒక బర్రె చనిపోవటం జరిగింది. ఆ బర్రెపాలను శివదీక్షలో ఉన్నవారు త్రాగటం జరిగింది. వారికి ఇన్‌జెక్షన్స్ తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడినప్పటికీ అక్కడి హాస్పటల్‌లో ఇంజక్షన్లు లేవు. అన్ని హాస్పటల్స్‌లో ఇన్‌జెక్షన్లు ఉన్నాయని మంత్రిగారు చెప్పిన మాటలు అబద్ధం, అవాస్తవం. రామాయంపేట నియోజకవర్గంలో కోతులను పట్టుకోవటానికి ప్రైవేటు వ్యక్తులు రూ.5 లక్షలు డిమాండ్‌చేయటం జరిగింది. అంత డబ్బును గ్రామపంచాయితీలు భరాయించే స్థితిలో లేవు. దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. ఇప్పుడే పెద్దలు మందాడి సత్యనారాయణరెడ్డిగారు చెప్పారు. హన్మకొండ నియోజకవర్గంలోని అర్వపల్లి అనే గ్రామంలో కోతుల బెడదవల్ల ఊర్లకు ఊర్లే ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలోని దేవురుప్పల మండలంలోని గొల్లపల్లి, మనిహాడ్‌లలో కూడా ఈ సమస్య ఉన్నదని అక్కడి శాసనసభ్యులు శ్రీనివాసరెడ్డిగారు చెప్పారు. ఈవిధంగా ప్రతిఒక్కరు సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నారు. కనుక ఈ సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కోతుల బెడదనుండి ప్రజలను రక్షించవలసినదిగా కోరుతున్నాను. హాస్టల్స్‌లో పిల్లలు పేట్స్‌లో పెట్టుకుని అన్నంపెట్టుకుని తింటుంటే ఆ అన్నం కూడా తీసుకుపోయే పరిస్థితి ఉన్నది. చాలామందిని ఈ కోతులు కరవటం కూడా జరిగినది. కనుక ఈ సమస్యను తీవ్రంగా పరిగణించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: గౌరవసభ్యురాలు అవాస్తవమని అంటున్నారు. అబద్ధాలు, అవాస్తవాలు చెప్పే ఖర్మ నాకు పట్టలేదు. ఉన్నది ఉన్నట్లుగా మేము ఒప్పుకుంటాము. పిచ్చికుక్క కాటుకు ఏదైతే మెడిసిన్ వాడుతున్నామో దానినే కోతులు కరచినప్పుడు కూడా వాడుతుంటారు. అన్ని చోట్లా అది లభ్యంగా ఉన్నది. ఎక్కడ దొరకలేదో స్పెసిఫిక్‌గా చెబితే we will try to take action against that doctor.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట): ఏ హాస్పటల్స్‌లో ఉన్నాయో చెప్పండి.

శ్రీ ఎస్. విజయరామరాజు: అన్ని హాస్పటల్స్‌లో ఉన్నాయి. వైల్డ్ లైఫ్ యానిమల్స్‌వల్లగాని, కోతులవల్లగాని పశువులకు హాని జరిగితే సంబంధిత ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లేక ఫారెస్ట్ ఆఫీసర్‌ద్వారా కాంపెన్‌సేషన్ కూడా మేము ఇస్తున్నాము. లాస్ట్ ఇయర్ అక్టోబర్ 2004లో ఈ మంకీస్ మెనేస్ అరికట్టడం కోసం మేము రూ.6.50 కోట్లు అడగటం జరిగింది. గవర్నమెంట్‌వారు కూడా ఇవ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. ఆ డబ్బు వచ్చిన వెంటనే ఏ ప్రాంతంలో అయితే కోతుల బెడద ఎక్కువగా ఉన్నదని అంటున్నారో అక్కడ కోతులను పట్టుకుని వేరే ప్రత్యామ్నాయ ప్రాంతాలకు తీసుకెళ్లటానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ హాస్పటల్స్‌లో యాంటీర్యాబిస్ వ్యాధి ఇంజక్షన్లు ఉన్నాయని మంత్రిగారు చెప్పటం జరిగింది. గత 10 రోజుల క్రితం ఒక బర్రెను కుక్క కరవటం జరిగింది. ఆ బర్రె నిన్ననే చనిపోవటం జరిగింది. ఆ బర్రె పాలుత్రాగిన కొందరు వ్యక్తులు శివదీక్షలో ఉన్నారు. దాదాపు 100 కుటుంబాలవారు ఇప్పటికీ ఇంజక్షన్లు లేక సతమతమౌతున్నారు. వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో ఇది జరిగింది. అవాస్తవమంటే మంత్రిగారికి కొంచెం కోపం వచ్చినట్లు ఉన్నది. మెదక్ జిల్లాలో అటువంటి పరిస్థితులు ఉన్నాయని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER: There are two issues. కోతులను రీలొకేట్ చేయటంలో గ్రామపంచాయితీలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. మూడు నుండి నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెడితేనే వీటిని రీలొకేట్‌చేయటానికి అవకాశం ఉన్నది. అంత డబ్బు వారివద్ద లేదు కాబట్టి మీ డిపార్ట్‌మెంట్ తరపున వారికి ఏదైనా సహకారం అందిస్తారా? పట్టిన మంకీస్‌ను స్టెరిలైజ్‌చేస్తే ఈ ప్రాబ్లమ్ పెరగకుండా ఉండటానికి అవకాశం ఉన్నది. ఆవిధంగా ఏమైనా ఆలోచిస్తారా?

SRI S. VIJAYA RAMA RAJU: We are seeking funds from the Central Government. Black bugs ప్రాబ్లమ్ కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఉంటే గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు గతంలో దయతో కోటి రూపాయలను మంజూరుచేశారు. ఈ విషయం కూడా వారితో మనవిచేస్తాను. కేంద్రప్రభుత్వంనుండి ఈ డబ్బు వచ్చేలోపు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కోటి రూపాయలో, రెండు కోట్లో ఇస్తే మీరుచెప్పిన పనులు చేపడతాను.

మిస్టర్ స్పీకర్: కోతులను పట్టే బాధ్యత మీరు తీసుకుంటారన్న మాట.

## పి.ఎ.బి.ఆర్. ఆనకట్టకు నికర జలాల కేటాయింపు

ప్రశ్న నెం.160(2869)

శ్రీ ఎస్. శైలజానాథ్ (శింగనమల) – గౌరవనీయులైన భారీ సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పి.ఎ.బి.ఆర్. డ్యామ్‌కు నికరజలాలను కేటాయించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉన్నది?
ఇ) ఈ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను ఎప్పటిలోగా జారీచేయడమవుతున్నది?

**భారీ సాగునీటిశాఖామంత్రి ( శ్రీ పి. లక్ష్మయ్య ):**

అ) అవునండీ. శ్రీశైలం ప్రాజెక్టునుండి కె.సి. కాలువ వ్యవస్థద్వారా 10 టి.ఎమ్.సి.ల నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున హెచ్.ఎల్.సి. వ్యవస్థలో పి.ఎ.బి.ఆర్. డ్యామ్‌కు కె.సి. కాలువ కేటాయింపునుండి 10 టి.ఎమ్.సి.ల నీటిని మళ్లించే ప్రతిపాదన ఉన్నది.
ఆ) అనంతపురం జిల్లాలో తరచు అనావృష్టికి గురయ్యే హిందూపూర్ ప్రాంత త్రాగునీటి అవసరాలను, ఇతర సంబంధిత అవసరాలను తీర్చడానికి పి.ఎ.బి.ఆర్.కు 5 టి.ఎమ్.సి.ల నీటిని ప్రభుత్వం 21-1-2004 తేదీగల సాగునీరు, ఆయకట్టు

ప్రాంత అభివృద్ధి (సాగునీరు.111) శాఖ ఎమ్.ఎస్.నెం.10 జి.ఓ.లో కేటాయించినది. ఎగువ స్థాయి ప్రధాన కాలువవ నీటి ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు ఆధునీకరణ పనులను చేపట్టే ప్రతిపాదన ఉన్నది. ఆధునీకరణ పనులు పూర్తయిన తరువాత మిగిలిన 5 టి.ఎమ్.సి.ల నీటిని కేటాయించటానికి వీలవుతుంది.

ఇ) అంతర్రాష్ట్ర ప్రాజెక్ట్ అయిన టి.బి. వ్యవస్థలో హెచ్.ఎల్.సి. వ్యవస్థ ఒక భాగంగా ఉన్నది. ఈ ప్రతిపాదనకు సమ్మతి కోసం కర్నాటక ప్రభుత్వాన్ని సంప్రదించడమవుతున్నది. అనుమతి త్వరలోనే అందవచ్చును.

ఉ.10.40

శ్రీ ఎస్.శైలజా నాథ్: అధ్యక్షా, ఈ పి ఎ బి ఆర్ డ్యాంకు సంబంధించి రెండు దశాబ్దాలకు మునుపే స్వర్గీయ డా. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక ప్రతిపాదన రావడం, దానికి రు.138కోట్లు ఖర్చు పెట్టి అక్కడ ఒక జలాశయాన్ని కట్టడం జరిగింది. బహుశా ప్రపంచం మొత్తం మీద నీళ్లు లేని జలాశయంగా పిలవబడే కట్టడం వుందంటే అది ఈ పి ఎ బి ఆర్ డ్యామే అధ్యక్షా. దీనికి నీళ్లు ఇవ్వడం కోసం స్వర్గీయ అంజయ్య గారి హయాంలో కెసి కెనాల్ సిస్టంలో 10 టి ఎం సిల వాటర్ సేవ్ చేసి ఇవ్వాలని అన్ని పార్టీల, పక్షాల మధ్య ఒక పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. అనంతపురం జిల్లాలో ప్రతి రోజూ ఏదో ఒక మూలన పి ఎ బి ఆర్‌కు 10 టి ఎం సిల నీరు కేటాయించాలని ఏదో ఒక రకమైన ఆందోళనా కార్యక్రమం జరుగుతూనే వుంటుంది. పది సంవత్సరాల క్రితం పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో ఈ డ్యాం కట్టడం పూర్తయింది. ఈ రోజు మంత్రి గారిచ్చిన సమాధానం కూడా గత ప్రభుత్వంలో ఈ విషయమై ఇచ్చిన విధంగా కాగితాలకే పరిమితం కాకూడదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు ఐదు టి ఎం సిల నీరు పి ఎ బి ఆర్‌కు కేటాయిస్తామని ఒక జిఒ ఇష్యూ అయ్యింది. వారు ఎట్లా ఇస్తారో, ఎక్కడ నుండి ఇస్తారో అన్న వివరాలు లేకుండా హిందూపురం, ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు త్రాగు నీరు, మిగతా అవసరాలకు అని చెప్పారు. హిందూపురం ప్రజలు గత 20, 30 ఏళ్లుగా ప్రతిరోజూ త్రాగునీరు కొంటున్నారు. తెలుగుదేశం పార్టి ఎన్నికల ముందు ఈ జి ఒ ఇష్యూ చేయడం మామూలే. ఎందుకంటే గతంలో కూడా హంద్రీనీవా సుజల స్రవంతి విషయం కూడా మాకు బాగా గుర్తుంది. ఆ పనికి రెండు సార్లు, రెండు చోట్ల పునాదిరాళ్లు వేసిన చరిత్ర మా జిల్లాకు వుంది. ఈ సందర్భంగా మంత్రి గారిని నేను కోరేది ఒకటే. ఇప్పుడు జి ఒ ఇష్యూ చేశారు సరే. జి ఒ ఇష్యూ అయిన మేరకు ఐదు టి ఎం సిల నీరు మీరు చెప్పిన అవసరాల ప్రకారం ఇచ్చారా? ఇవ్వకపోతే ఎప్పటిలోగా ఇస్తారు? ఈ రెండు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, అధ్యక్షా, గతంలో జి ఒ మాత్రం 2004 సంవత్సరంలో ఇచ్చారు. ఈ ఐదు టి ఎం సిలకు సంబంధించి కొంత చరిత్ర వుంది. గౌరవ సభ్యులకు దాని గురించి చెబుతాను. కె సి కెనాల్‌కు శ్రీశైలం నుండి అదనంగా నీటిని సరఫరా చేసే తుంగభద్ర వ్యవస్థ నుండి హెచ్ ఎల్ సి కి నీరు ఇచ్చే ప్రతిపాదన కొత్తది కాదు అధ్యక్షా. ఇది గతంలోనిదే. 1991లోనే అప్పటి ప్రభుత్వం 15.7.1991న తుంగభద్ర బోర్డు ముందు చాలా గట్టిగా వాదించి 10 టి ఎం సిల నీరు కావాలని ఆనాటి మీటింగులో తుంగభద్ర బోర్డు దృష్టికి తీసుకొచ్చింది ఆనాడున్న ప్రభుత్వం. అయితే పది టి ఎం సిలు కాకుండా కేవలం ఐదు టి ఎం సిలకు మించకుండా, అది కూడా కొద్ది కొద్దిగా రెండు టిఎంసి ల, మూడు టిఎంసిల చొప్పున ఒక్కొక్కసారి ఇచ్చేప్రతిపాదనకు అప్పటి తుంగభద్ర బోర్డు ఒప్పుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క 1995-96లో తప్ప 1990 నుండి కొంత కొంత వాటర్ మాత్రమే ఈ తుంగభద్ర డ్యాం నుండి పి ఎ బి ఆర్‌వ్యవస్థకు అక్కడున్న రైట్ కెనాల్ ఎన్‌రూట్ ట్యాంక్స్ నింపడానికి మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. కాని 2004లో ఐదు టి ఎం సిలు కేటాయిస్తూ ప్రభుత్వం జి ఒ ఇష్యూ చేసింది. ఇది హెచ్ ఎల్‌సి కాలువ సామర్థ్యాన్ని పెంచడం కోసం మరమ్మతులు చేపడితే తప్ప దాదాపు ఐదు టి ఎం సిల నీటిని మళ్లించే అవకాశం లేదు కాబట్టి ఈ ప్రభుత్వం రాగానే............

( తెలుగుదేశం సభ్యులు శ్రీ పి. కేశవ్ నుంచి అంతరాయం)

కాగితాల మీద ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన పనులు జరగవు. మీలాగా కాగితాల మీద ఉత్తర్వులు ఇవ్వడం కాదయ్యా! ఈ ప్రభుత్వం పనులు చేయడానికి కృతనిశ్చయంతో వుంది. అందుకే వల్నరబుల్ రీచెస్ వర్క్స్‌కాని స్ట్రెంగ్తెనింగ్ ఆఫ్ కెనాల్ వర్క్స్ కాని చేయడం కోసం సుమారు రు. 43 కోట్లు ఈ మధ్యనే శాంక్షన్ చేయడం జరిగింది. దానితోపాటు కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించి దాని యొక్క సామర్థ్యాన్ని పెంచడం కోసం , మాడర్నైజేషన్ మరియు వైడెనింగ్ కోసం చర్యలు తీసుకోబోతున్నాము. మీకు తెలుసు. సమారు 12 సంవత్సరాల క్రితం ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పెడితే ఈ మధ్య కాలంలోపల కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించలేని వాళ్లు ఈ రోజు ఒక కాగితమిచ్చి ఈ రోజే పూర్తి చెయ్యాలనే మాట మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు. డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో హెచ్ ఎల్‌సి మాడర్నైజేషన్ గురించి కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడుతున్నది. వారిని ఒప్పించవలసిన అవసరమున్నది. వారికి డబ్బు కేటాయించవలసిన అవసరమున్నది. దీనికి ప్రాథమికంగా రు. 43 కోట్లు అక్కడక్కడా నీరు వృథాగా పోకుండా వుండడం కోసం మరియు ఆధనికీకరణ కోసం కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించిన తరువాత ఐదు టి ఎం సిల నీటిని కూడా వాడుకునే అవకాశముందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇదే కాకుండా జిల్లాలో త్రాగునీటికి కట కట వుంది కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినట్లు గతంలో హెచ్ ఎల్ సి పునాదులకే పరిమితమైనట్లు కాకుండా మేము టెండర్ ప్రాసెస్ కూడా పూర్తి చేసి ఈ పథకాన్ని చేపట్ట బోతున్నాము. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం నుంచి 10 టి ఎం సిల నీరు అదనంగా తీసుకురావాలనే ప్రతిపాదన ఏదైతే వుందో ఆ 10 టిఎంసిల నీరు తీసుకొచ్చి ఆ ప్రాంతాన్ని ఆదుకోవాలనే ప్రాతిపదికన మేము కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.శైలజా నాథ్: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు పాత సమాధానమే చెప్పారు. ఒప్పందం ప్రకారం పది టి ఎం సిల నీరు కె సి కెనాల్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగులేటర్ దగ్గర తీసుకొని మిట్టకందాల డీప్ కట్ ద్వారా తీసుకురావాలి అధ్యక్షా. కాని ఈ సారి కొద్ది నీళ్లు డైవర్షన్ గుండా కె సి కెనాల్‌లో వాడుకోవడం జరిగింది. అధికారులు బహుశా మంత్రి గారిని తప్పుదోవ పట్టించారేమో నాకు తెలియదు కాని నేను మా ఎమ్ పి వెంకట్రామి రెడ్డి గారు అనేకసార్లు ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి దగ్గరకు వెళ్లాము. ఎల్ ఎల్ సి నుండి జిందాల్ ఫ్యాక్టరీకి నీరు తీసుకురావడానికి కాదు. బహుశా అధికారులు పర్మిషన్ ఇచ్చారని గుర్తు పెట్టుకోండి అధ్యక్షా. మాకు ఇస్తామన్న మేరకు జిల్లాకు అవసరమైన 10 టి ఎం సిల నీరు డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే మాకు ఇంకెవరి మీదా నమ్మకం లేదు. రైతు శ్రేయోభిలాషి అయిన డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం పై మాకు విశ్వాసం వుంది. కాకపోతే హెచ్ ఎల్ సి ఆధునీకరణ జరిగిన తరువాత ఐదు టి ఎం సిల నీరు ఇస్తామని చెబుతున్నారు. ఆధునీకరణ జరగకముందు ఐదు టి ఎం సి లనీటి విషయం మాత్రం మాట్లాడడం లేదు. నేను స్ట్రైట్‌గా అడిగేది మా జిల్లాకు ఇస్తామన్న ఒప్పందం ప్రకారం.... అది మా కరువు జిల్లాకున్న హక్కు కాబట్టి..... మా కరువు జిల్లాకున్న అర్హత మేరకు 10 టి ఎం సిల నీరు మీరు అనుకున్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఎప్పటిలోగా నికరంగా మా జిల్లాకు నీరు ఇస్తారు? పి ఎ బి ఆర్ ప్రోగ్రాంలో భాగంగా ధర్మవరం కాలువ పనులకు రు. 113 కోట్లు ఖర్చు పెట్టారు. అదేవిధంగా మొన్న ముఖ్యమంత్రి గారు యాడికి కెనాల్ సిస్టం పనిని ప్రారంభించారు. దీనిని రు. 540 కోట్ల పైగా డబ్బులతో చేపట్టబోతున్నారు. ఇవన్నీ చూస్తుంటే మాకు ఆశలు కలుగుతున్నాయి కాని గతంలో టి డి పి ప్రభుత్వంలో జరిగిన ఘోరమైన అన్యాయం తలచుకుంటే భయమేస్తున్నది. పేపర్ల మీద వచ్చిన నీళ్లు కాలువల్లోకి రాలేదు. ఇప్పుడు మాత్రం అలా కాకుండా కాగితాల మీద నుండి నీళ్లు కాల్వల్లోకి రావాలి కాల్వల నుండిపొలాల్లోకి రావాలి. ఎప్పటిలోగా 10 టి ఎం సిల నీరు తీసుకొచ్చి మా పి ఎ బి ఆర్‌ను నింపి రెండు కాల్వలకు వదిలి మా అనంతపురం జిల్లా ప్రజల కష్టాల్ని, దాహార్తిని తీరుస్తారో మంత్రి గారు చెప్పాలని, చాలా స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ 10.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శైలజానాథ్‌గారు మాట్లాడుతూ, ఎప్పటిలోగా పది టిఎంసిల నీరు ఇస్తారో ఖచ్చితంగా టైమ్ చెప్పాలని అడిగారు. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇది ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టు నుంచి పది టిఎంసిల నీటిని మన వాటాను మనం మళ్లించుకునే కార్యక్రమం . కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడమన్నది ఒకటి . రెండోది – కాలువ సామర్థ్యాన్ని పెంచుకోవడం . 1991లోని అప్పటి ప్రభుత్వం ఈ ప్రతిపాదన పెడితే అప్పటి నుంచి ఐదు టిఎంసిల నీటిని ఇచ్చేందుకు ఒప్పించడం జరిగింది. కాని పది సంవత్సరాల కాలంలో కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించడానికి గాని, ఈ కాలువను ఆధునీకరించడానికి గాని, సామర్థ్యాన్ని పెంచడానికి గాని ప్రయత్నాలు జరుగలేదు. అయితే ఈ పది మాసాల కాలంలోనే వల్నరబుల్ రీచెస్‌కు గాని, మేజర్ రిపేర్స్ గాని రూ. 43కోట్లు మొదటిసారిగా కేటాయిస్తున్నాం . కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు సాగిస్తున్నాం . కర్ణాటక ను ఆధునీకరణకు, సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఒప్పించిన తర్వాత వెంటనే ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టి మిగతా ఐదు టిఎంసిలను వాడుకోవడానికి తీసుకోవడం జరుగుతుంది. మూడవది – ఈ మధ్య కాలంలో నీటి నిల్వలు సరైన పరిస్థితుల్లో లేనందున మనకు అవార్డు ప్రకారం ఎలోకేట్ చేసిన దానికంటె తక్కువ ప్రోరేటా ఎలోకేషన్ రావడం వల్ల ఈ నీటిని మళ్లించే కార్యక్రమం సరిగా జరగడం లేదు. ఉదాహరణకు ఈ సంవత్సరం మన వాటా సుమారు 73 టిఎంసిలైతే ప్రోరేటా ఎన్‌టైటిల్‌మెంటు కేవలం 43 టిఎంసిలే . అంటే మొత్తం డ్యాము సామర్థ్యానికి అనుగుణంగా మనకు రావలసిన నీరు రాకపోవడమే దీనికి కారణమని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ ః సార్, మంత్రిగారు తప్పుడు సమాధానం చెబుతున్నారు . He is giving misleading information. Let me submit to the Chair. This is totally misleading information. మంత్రిగారు సత్యదూరమైన విషయాలు చెబుతున్నారు, మీరెలా ఊరుకుంటారు సార్?

MR. SPEAKER : He has submitted the information available with him. If you are not satisfied with that, you can come in another form. You can send a note on that.

SRI P. KESAV : Speaker Sir, the Minister is furnishing misleading information. Please let me submit. Within two minutes , I will submit to you Sir. Kindly allow me to speak.

MR. SPEAKER : No, I am sorry. I cannot deviate on that. Single supplementaries Now. Short Notice Question No. 2738, Minister for Major Irrigation .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః సార్, ఇంతకు ముందే చాలా స్పష్టంగా చెప్పాను, ఇది మూడు అంశాలతో ముడిపడి వుంది. ఒకటి– కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవాలి . రెండు – ఆధునీకరణ చేయడం, మూడు – నీటి లభ్యత వున్నదో లేదో చూసుకోవాలి.

శ్రీ పి. కేశవ్ ః సార్, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. అవకాశం ఇవ్వకపోతే ఎలా?

MR. SPEAKER : I am sorry, send me a note that. Now, Short Notice Question No.2738, Minister for Major Irrigation.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వారికి పునరావాసం

స్వల వ్యవధి ప్రశ్న నెం. 2738 ...

SRI A. INDRAKARAN REDDY (Nirmal) - Will the

a) Whether it is a fact that relief and rehabilitation works for displaced persons under Sriram Sagar Project are pending since last 30 years;
b) Whether it is also a fact that payment of compensation was assured through Lok Adalat to settle the pending cases; and
c) If so, the time by which relief and rehabilitation package will be completed?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) 91 villages were affected due to construction of Sriram Sagar Reservoir as shown below.

| | Adilabad District | Nizamabad District | Total |
|---|---|---|---|
| i) Fully submerged villages | 22 | 16 | 38 |
| ii) Partly submerged villages | 5 | 7 | 12 |
| iii) Agricultural lands affected villages | 13 | 7 | 20 |
| iv) Villages affected by back water | 16 | 5 | 21 |
| Total | 56 | 35 | 91 |

40 Rehabilitation Centres were established with 23 in Adilabad District and 17 in Nizamabad District for rehabilitating the affected villages.

b) No, Sir.
c) The Relief and Rehabilitation works as originally contemplated were already completed. Further R&R package for laying of roads, construction of culverts, chowdies, bathing ghats, temples, mosques, school buildings and mini-water supply schemes at an estimated cost of Rs. 83.30 crores in Balkonda, Bodhan, Nirmal, Mudhole and Metpally Constituencies is under examination. In addition, proposals to provide drinking water facilities from foreshore of SRSP Reservoir to 45 villages at an estimated cost of Rs. 18.50 crores is also under examination.

శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డి ః అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకు స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు 26.7.1963 నాడు అంటే 42 సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి హోదాలో వచ్చి శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న నీలం సంజీవరెడ్డిగారు కూడా ఆ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తెలంగాణాలో వున్న ఏకైక పెద్ద ప్రాజెక్టు ఇది. నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ మొదలైన ఆరు జిల్లాలకు సాగునీరు, తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారా అందించడం జరుగుతోంది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు ముందు పోచంపాడు ప్రాజెక్టు అని పేరు వుండేది, మా నిర్మల్ నియోజకవర్గంలో ని పోచంపాడులో పునరావాసం ఏర్పాటు చేయడం జరిగింది. పోచంపాడు ప్రాజెక్టుగా వున్న దాన్ని తర్వాత శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుగా పేరు మార్చడం జరిగింది. ఈరోజు ఈ ప్రాజెక్టు ద్వారా స్టేజ్-1 క్రింద 9.7 లక్షల ఎకరాలకు నీరు అందించడం జరుగుతోంది. స్టేజ్-2 క్రింద 4.4 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకోవడం జరిగింది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 2లక్షల ఎకరాలకు, ఈవిధంగా దాదాపు 16 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వాలనే కార్యక్రమం తీసుకోవడం జరుగుతోంది. ఇది మంచి కార్యక్రమం . సాగునీరే గాకుండా వరంగల్, కరీంనగర్, జగిత్యాల వంటి పెద్దపెద్ద పట్టణాలకు తాగునీరు కూడా అందించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు మూలంగా ఆదిలాబాదు జిల్లాలో 56 గ్రామాలు, నిజామాబాదు జిల్లాలో 35 గ్రామాలు, మొత్తం 91 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. స్టేజ్-1లో రూ 2600 కోట్లు ఖర్చు

చేయడం జరిగింది. స్టేజ్–2లో రూ. 1000కోట్లు ఖర్చు పెట్టాలని అంచనాలున్నాయి. ఫ్లడ్‌ఫ్లో కెనాలుకు రూ. 3వేలకోట్లు, అంటే దాదాపు రూ. 6600 కోట్లు ఈ ప్రాజెక్టుపై ఖర్చు చేయడం జరుగుతోంది. కాని సహాయ, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 40 సంవత్సరాల క్రితం ఈ గ్రామాలలోని ప్రజలకు చాలా తక్కువ నష్టపరిహారం ఇచ్చారు . అక్కడక్కడ ఫారెస్ట్ ల్యాండ్స్‌ను అక్వైర్ చేసి ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు వాళ్లకు ఆ గ్రామాలలో చెరువులు గాని, త్రాగడానికి మంచినీరు గాని , దోబీ ఘాట్లు గాని ఏర్పాటు చేయలేదు, మందిర్, మసీదులకు సంబంధించిన డబ్బు వాళ్లకు తిరిగి ఇవ్వలేదు. వాళ్లకు ఎలక్ట్రిసిటీ సరిగా లేదు, వాళ్లంతా బావుల మీదే ఆధారపడి బతుకుతున్నారు. ఇక్కడ చెరువుల సౌకర్యం లేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మనం ఇంత డబ్బు ఖర్చు చేస్తున్నా, అందులో ఒక శాతం కూడా పునరావాస కేంద్రాల మీద ఖర్చు పెట్టనటువంటి పరిస్థితిని మనం గుర్తించవలసిన అవసరం వుంది. ఇప్పటి వరకు ఈ గ్రామాలలో ఎటువంటి సౌకర్యాలు లేవు. 1963లో ప్రాజెక్టు ముంపుకు గురికాక ముందే గాదెలపల్లి అనే గ్రామానికి తారు రోడ్డు ఉండేది. ముంపుకు గురై 40 సంవత్సరాలైనా కూడా ఈనాటి వరకు ఆ గ్రామానికి తారు రోడ్డును ఏర్పాటు చేయకపోవడం చాలా విచారకరమైన విషయం . ఈ గ్రామాలలో వున్న వాళ్లందరూ ఆనాడు త్యాగాలు చేయడం వల్లే ఈ ప్రాజెక్టు ద్వారా 16 లక్షల ఎకరాలకు నీరు అందించడం సాధ్యమవుతోంది, అదే విధంగా కొన్ని జిల్లాలకు తాగు నీరు అందించగలుగుతున్నాం . కాని ఎవరైతే త్యాగాలు చేశారో, పాపం ఎవరైతే పూర్తిగా సర్వస్వమూ కోల్పోయారో వారిని మాత్రం మరిచిపోవడం జరిగింది. గత ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పుడున్నటువంటి పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారు తప్పకుండా ఈ పునరావాసానికి సంబంధించరి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, వాళ్లకు సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల లోని గ్రామాలు, అదే విధంగా మీ (స్పీకర్) బాల్కొండ నియోజకవర్గం లోని గ్రామాలు కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వల్ల ముంపుకు గురైన గ్రామాలలో వున్నాయి. అలాగే బోధన్ నియోజకర్గంలో కూడా గ్రామాలు ముంపుకు గురయ్యాయి. మీ ఛేంబర్ లో గత జూన్ 29 నాడు మేజర్ ఇరిగేషన్ మినిస్టర్, సంబంధిత ఇరిగేషన్ డిపార్టుమెంటు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఎల్ఏలం కూడా అటెండ్ అయ్యాం . ముంపుకు గురైన ప్రాంతంలో రూ. 117 కోట్లతో పునరావాస కార్యక్రమాలు తీసుకోవాలని అక్టోబర్‌లో ప్రతిపాదనలు పంపడమైంది.

ఉ.11.00

ఇంతవరకు ఎటువంటి సహాయ సహకారాలు , ప్రతిపాదనలు మంజూరు అయినట్టి గ్రామాలలో లేవు. ఈ పనులు త్వరగా తీసుకోవడానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నాను. 91 గ్రామాలలో జి.ఒ.98, తే.15.4.86 ప్రకారం ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని అప్పుడు చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు 95 మందికి ఇవ్వడం జరిగింది. వారికి ప్రియారిటీ ఇవ్వాలని సభా ముఖంగా కోరుతున్నాను. 1964 నుండి 1980 వరకు భూములు, ఇళ్లు అన్నీ పోగొట్టుకున్నవారు నష్టపరిహారం డ్రై ల్యాండ్‌కు ఎకరానికి రు.300 నుండి రు.500 వరకు ఇచ్చారు. చాలా అన్యాయం. సింగిల్ క్రాప్‌కు రు.1600 నుండి రు.2000, డబుల్ వెట్ క్రాప్‌కు రు.2500 నుండి రు.3500 ఇచ్చారు. వీళ్లు పోగొట్టుకున్న భూములకు తక్కువ ధర ఇచ్చారు. సెక్షన్ 80 ప్రకారం వారికి అప్పీల్ చేసుకోవాలని తెలియక పోవడం వల్ల పూర్తిగా నష్టపోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు గతంలో ఎన్నికల సమయంలో , మోర్తాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ సందర్భంగా కోరడం జరిగింది. లోక్ అదాలత్ ద్వారా కంపెన్సేషన్ తక్కువ ఇచ్చారు. వారికి న్యాయం చేయాలని అన్నాము. మోర్తాడ్ సభలో ఒప్పుకోవడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రిగారు సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. చాలా కష్ట పడి పంట పండిస్తే ఆ సంవత్సరం రు.3500 ఇచ్చారు. గతంలో విజయ భాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీశైలం ప్రాజెక్టులో లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేసి సెటిల్‌మెంట్ చేయండం జరిగింది. క్యాష్ గ్రాంట్ అప్పుడు రు.5 వేల నుండి రు.10 వేలు వరకు ఇవ్వడం జరిగింది. దీనిలో అవకతవకలు జరుగుతున్నాయని హీరామాన్ సింగ్ కమీషన్ అపాయింట్ చేయడం జరిగింది. క్యాష్ గ్రాంట్ క్లోజ్ చేయడం జరిగింది. జిఒ.1030 ప్రకారం తిరిగి ఈ ప్రాంతాలకు నష్టపరిహారం కాని, డబ్బులు కాని మరల చెల్లించడానికి అవకాశం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ గ్రామాలకు చెరువులు లాంటి ఆధారం లేదు.

ముఖ్యమంత్రిగారు ఫ్రీ పవర్ ఇచ్చిన తరువాత రైతులకు చాలా ఆనందంగా ఉంది. రైతులు బోర్‌వెల్ వేసుకొని ఫ్రీ పవర్ తీసుకోవడం వల్ల కొంచెమైనా లాభం జరుగుతుంది. బ్యాక్‌వాటర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆ గ్రామాలకు సౌకర్యం ఏర్పడింది. వీటికి ఫ్రీ పవర్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసిన తరువాత డైరెక్ట్ లైన్ ద్వారా 32 /11 కె.వి. ద్వారా 16 గంటలు కరెంటు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. దీని వల్ల అక్కడున్న రైతాంగానికి చాలా లాభం జరుగుతుంది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ విషయంలో ఆ గ్రామాలకు సబ్ స్టేషన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ టాప్ ప్రియారిటీగా పెట్టుకొని ఇవ్వాలని కోరుతున్నాను. దీనిలో ప్రభుత్వం చొరవ చూపాలి. నిర్మల్, బాల్‌కొండ, ముథోల్ నియోజక వర్గాలలో 91 గ్రామాలు మునిగిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నిర్మల్ దాని ప్రక్కన ఉంది కాబట్టి చుట్టు ప్రక్క గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎల్ఎమ్‌డికి ఎలా ఇస్తున్నారు? గోదావరి నీళ్ల సముద్రంలోకి పోయి వృధా కాకుండా, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఏర్పాటు చేస్తే 45, 50 చెరువులు నింపడానికి ఉపయోగ పడుతుంది. ఆదిలాబాద్ జిల్లా సరస్వతి కెనాల్ లైనింగ్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్ కడెం వరకు, లైనింగ్ కొరకు ఒప్పుకోవడం జరిగింది. అది చెడిపోయి 30 సంవత్సరాలు అయింది. సబ్ డిస్ట్రిబ్యూటర్సు డి1, డి2 వరకు బ్యాలెన్స్ వర్క్స్ ఒప్పుకోవడం జరిగింది. దీనిని పూర్తి చేయాలని ఆ ప్రాంత ప్రజలందరూ కోరుతున్నారు. 91 గ్రామాల వారు పూర్తిగా కష్టాలలో మునిగి ఉన్నారు. ఇప్పటి వరకు వారిని ఆదుకోలేదు. కాబట్టి ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఈ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన వారిని ఆదుకోవడానికి , ఆ భూములు నష్టపరిహారం కోసం ఆనాడు జి.ఒ. 141, తే.9.4.68 అలాగే జిఒ.203 తే.7.5.69 ఒప్పుకొని, అమలులో ఉన్న రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్ ప్యాకేజి క్రింద కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. 40 రీహాబిలిటేషన్ సెంటర్సు తీసుకున్నాము. అందులో 37 మందికి 1988-89లో మిగతా ముగ్గురికి గర్‌చంద ఆదిలాబాద్‌లో, సిద్దాపూర్, జలాల్‌పూర్- నిజామాబాద్‌లో 1993, 94 వరకు పూర్తి అయ్యాయి. వీటిలో 98వేల 36 ఎకరాలు ముంపుకు గురి అయితే దానితోబాటు 11వేల 253 స్ట్రక్చర్స్ ఇన్‌వాల్వ్ అయితే , ప్రభుత్వం ఎక్వైర్ చేసి దాదాపు రు.33.35 కోట్లు కంపెన్సేషన్ ఆనాటివరకు పేమెంట్ చేశారు. రీహాబిలిటేషన్ సెంటర్సులో ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్ యాక్టివిటీస్ క్రింద ఫిబ్రవరి, 2005 వరకు సుమారు రు.36.92 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సెంటర్సులో డ్రింకింగ్ వాటర్ క్రింద ఆ రోజులలో బావులు , కమ్యూనిటీ హాల్సు, స్కూల్ బిల్డింగ్స్, అప్రోచ్ రోడ్సు ఫ్రమ్ మెయిన్ రోడ్, ఇంటర్నల్ రోడ్సు, సైడ్ డ్రెయిన్స్, టెంపుల్సు కూడా కన్సిడర్ చేశారు. దానితోబాటు నిర్వాశితులకు హౌస్ సైట్సుకూడా ఇచ్చారు. దానితోబాటు ఐదు ఎకరాలు మెట్టభూమి కాని రెండెకరాల మాగాణి భూమి కాని వారికి అందచేయడం జరిగింది. ఈ రెండు పథకాల క్రింద భూమి ఇవ్వని పరిస్థితులలో అవైల్ చేసుకోని పరిస్థితులలో క్యాష్ గ్రాంట్ క్రింద రు.5 వేలు ఆ రోజులలో ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు జరిగిన ఈ కార్యక్రమాలకు అనుగుణంగా , అప్పటి కార్యక్రమాలు ఈనాటి అవసరాలకు తీరడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంలో మేము తీసుకునే ఈ కార్యక్రమాలు రు.18.5 కోట్లతో మంచినీటి సరఫరా పథకం 45 గ్రామాలకు తీసుకురాబడుతుందని , చట్ట సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. మిగతా వర్క్సను దృష్టిలో పెట్టుకొని , కావాలని అడుగుతున్న విషయాల మీద సుమారు రు.83 కోట్లతో వేరియస్ డిపార్ట్‌మెంట్సు ద్వారా చేయించే పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. గౌరవ సభ్యులు హీరా మాన్‌సింగ్ కమీషన్ గురించి ప్రస్తావించారు. దీని రిపోర్టు ప్రకారం అధికారుల మీద చర్యలు తీసుకోబడ్డాయి. అయినప్పటికి ఇంకా 700 మంది క్యాష్ కంపెన్సేషన్ ఇవ్వాలని ప్రూవ్ అయింది. వారి ఐడెంటిటీని ప్రూవ్ చేసుకొని గవర్నమెంట్‌కు అప్లికేషన్ పెట్టుకుంటే క్యాష్ గ్రాంట్ ఇవ్వడం జరుగుతుంది.

ఉ 11.10

అధ్యక్షా, న్యాయపరమైన విషయాలు ఇందులో చాలా వున్నాయని మీకు తెలుసు. ఆ రోజులలో తెలిసో, తెలియకో అప్పీలుకు వెళ్లలేదు. అప్పీలుకు పోయిన వారిని అదనంగా చేర్చడం జరిగిందని మీకు కూడా తెలుసు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో సుమారు 5,794 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 15,907 మంది ఇప్పటి వరకూ not availed under section 18 or

under section 204 క్రింద అప్పీలు చేసుకోలేదు కాబట్టి వారికి సానుభూతి పరంగా, సానుభూతితో పరిష్కరించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమములలో భాగంగా వారికి ప్రాధాన్యత ఇచ్చే అంశాన్ని తప్పనిసరిగా తీసుకుంటుంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి, లైనింగ్ గురించి, డి-1, డి-26 బ్యాలెన్స్ వర్క్స్ గురించి కూడా ప్రస్తావించారు. ఇది తప్పనిసరిగా పరిశీలన చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేశాము.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ముఖ్యమైన ఇష్యూలలో ఇది కూడా ఒకటి. దీనిని హౌస్‌లో వున్నవారందరూ శ్రద్ధతో వినవలసి వుంది. ఎందుకంటే 46 వేల కోట్ల రూపాయల వ్యయంతో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి గారు టేకప్ చేస్తున్నారు. ప్రతి ప్రాజెక్టు క్రింద ఉత్పన్నం అయ్యే సమస్యలు వున్నాయి. నలభై సంవత్సరముల క్రితం రిహాబిలిటేషన్‌ను తీసుకువచ్చి నా మెట్‌పల్లి నియోజక వర్గములోని బండిపూర్, కొత్తూర్, కేశాపూర్, రత్నాపూర్, శ్రీరాంపూర్, జంగం, నడికుడ మరియు పక్క గ్రామాలలో చూస్తే ఇంతవరకూ వాళ్లకు ఎటువంటి రిహాబిలిటేషన్ ప్యాకేజీలు రాలేదు. వాళ్లకు బోర్డర్స్ ఫిక్స్ కాలేదు. వీళ్ల భూములను పక్క గ్రామస్తులు దున్నడం, వాళ్ల భూములు వారికి లేకపోవడం, ప్రతి దానికీ వారు కోర్టుల చుట్టూ తిరగడం జరుగుతుంది. కాబట్టి దయచేసి మంత్రిగారు వెంటనే ఈ రిహాబిలిటేషన్ ప్యాకేజీలలో వీరి భూములను వీరికి ఐడెంటిఫై చేయమని, భూములు దొరకకపోతే వీళ్లకు మరలా భూములు ఇప్పిస్తారా అనేది ఒకటి. రెండవదేమిటంటే displaced హోమ్స్‌కి వెళ్లి, ప్రతి ఇంటికీ వెళ్లి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఇంతవరకూ ఎవరికీ ఉద్యోగాలు దొరకలేదు. మా మిత్రులు ఇంద్రకరణ్ రెడ్డి గారు 95 మందికి ఉద్యోగాలు దొరికాయని ఇప్పుడు చెప్పారు. ఇప్పుడు వచ్చిన కొత్త ప్రాజెక్టులలో నలభై ఆరు వేల కోట్ల రూపాయలను స్పెండ్ చేసి ప్రాజెక్టులను నిర్మాణం చేస్తున్నారు. వాటిలో ఈ నలభై సంవత్సరముల క్రితం displace అయిన ఫ్యామిలీస్ నుండి ఉద్యోగాల కొరకు ప్రయారిటీ ఇప్పిస్తారా? బడులు, గుళ్లు, మసీదులు, చర్చ్‌లు మొదలైన వాటిని నిర్మిస్తామని చెప్పారు. మెట్‌పల్లి ప్రాంతములో, నిర్మల్ ప్రాంతములో భక్తి ఎక్కువ. వారు మొట్టమొదట మా దగ్గరకు వస్తూనే గుడికి పైసలు కావాలని చెబుతారు. ఈ గ్రామాలలోని వారు ప్రతి పనికీ హైదరాబాదుకు వస్తూ వుంటారు. కాబట్టి దయచేసి ఈ ప్యాకేజీలను త్వరగా పూర్తి చెయ్యాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. లోక్ అదాలత్ గురించి మీరు చెప్పారు. వెంటనే లోక్ అదాలత్‌ను తీసుకురావాలి. ఒకవేళ మీరు దీనికి మార్గదర్శకం ఇచ్చినట్లయితే ఇప్పుడు లోక్ అదాలత్ పెట్టి యస్ఆర్‌యస్‌పి., నిర్వాసితులకు వెంటనే డబ్బులు ఇప్పించాలని కోరుతున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టులను టేకప్ చేస్తారనే నమ్మకం వారికి వస్తుంది. ఆఖరుగా మీకు మనవి చేసేది ఏమిటంటే మా గ్రామస్తులు ప్రతిసారీ, ప్రతి చిన్న విషయానికి హైదరాబాద్‌కు, లేకపోతే పోచంపాడుకు వెళుతున్నారు. బాలకొండ, బోధన్, నిర్మల్, మెదక్, మెట్‌పల్లి నియోజక వర్గాల హెడ్ క్వార్టర్స్‌లో ఒక ఓయస్‌డి.,ని అపాయింట్ చేసి వారి సమస్యల పరిష్కారం కోసం అక్కడ మీరు ఏదైనా ఏర్పాటు చేస్తారా? ఈ నెల 28వ తారీఖు నాడు మీ దగ్గరకు, మీ సెక్రటరీ గారి దగ్గరకు తరువాత ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి వారిని కలిసేందుకు ఈ నిర్వాసితులకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని, ఈ అసెంబ్లీ సెషన్ లోపల వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ బి. సుదర్శన్ రెడ్డి (బోధన్): అధ్యక్షా, నా నియోజక వర్గములో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాలకు, పదిహేడు సంవత్సరముల నుండి గృహాలను పోగొట్టుకున్న వారు, భూములను పోగొట్టుకున్న వారికి మరలా వారికి పక్కా ఇళ్లను కూడా ఇవ్వలేదు. ఒక్క ఇంచా గ్రామంలో 450 ఇళ్లు పోయినప్పటికీ ఇంతవరకూ వారికి అక్కడ నష్టపరిహారం ఇవ్వలేదు. అదే విధంగా ఇళ్లను ఇంతవరకూ ఇవ్వలేదు. రోడ్స్ వేయిస్తామని మినిస్టరు గారు అన్నారు. మా దగ్గర గత ఏడు సంవత్సరముల నుండీ ఫార్మేషన్ రోడ్స్ ఇచ్చారు గాని మెటల్ రోడ్స్ ఇవ్వలేదు. కొన్ని చోట్ల గ్రామాలలో డ్రెయినేజీ ఇవ్వలేదు. ఆ గ్రామాలు చిన్న గ్రామాలు కాదు. ఒక్కొక్క గ్రామంలో సుమారు ఐదు వేల వరకూ జనాభా వుంది. అదే విధంగా తుంబిని, నిజాంపూర్ గ్రామాలలో కేవలం ఒక్క కమ్యూనిటీ హాల్ ఇస్తే, అక్కడ స్కూల్ లేనందున ఆ కమ్యూనిటీ హాల్‌ను కూడా స్కూల్‌కు ఇచ్చారు. వీకర్ సెక్షన్ కాలనీలలో డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు లేవు. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తరువాత యాభై లక్షల రూపాయలతో కనస్ట్రెంట్ రోడ్‌ను ఇవ్వడం జరిగింది. ఆ రోడ్డు అయితే అయినది కాని ఇంటర్నల్ రోడ్స్ కానందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కావున తప్పనిసరిగా ఇంటర్నల్ రోడ్స్‌ను ఇప్పించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ కట్టారు. రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లు కట్టినప్పటికీ పనులు పూర్తి కానందున చివరి ఛానెల్స్‌కు వాటర్ పోవడం లేదు. అక్కడ కనీస సౌకర్యాలు కూడా చేయడం లేదు. అదే విధంగా ఇంచా గ్రామానికి గత పది సంవత్సరాలుగా ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే నడుస్తుంది. అక్కడి ఛానల్స్ బాగుండనందున, మనం డ్రా చేస్తున్న వాటర్‌లో ముప్ఫయి శాతం మరలా గోదావరిలోకి వెళుతుంది. కావున ఈ సౌకర్యాలు కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణరావు పటేల్ (ముథోల్) : అధ్యక్షా, మీద్వారా మనవి చేసేది ఏమిటంటే ముంపుకు గురైన గ్రామాల గురించి మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మా ప్రాంతములో సర్వస్వం కోల్పోయిన గ్రామాలు వున్నాయి. ఈ రోజు వరకు కూడా మా నియోజక వర్గములోని సుమారు పది గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం కూడా లేదు. ముంపుకు గురైన గ్రామాలలో త్రాగునీటి సమస్య, ఇంటర్నల్ రోడ్స్, స్కూల్ బిల్డింగ్స్, దోభీ ఘాట్స్ వంటి సౌకర్యాలను ఇప్పటికీ అందించలేదు. అదే మాదిరిగా ఈ బ్యాక్ వాటర్‌తో మా దగ్గర వున్న పెయిన్ పల్లి, పెంచికలపాడు రెండు గ్రామాలకు రోడ్డు సర్వే అయినప్పటికీ, ఇంతవరకూ ఎటువంటి సాయం అందించలేదు. 1030 జీవో ప్రకారం మా దగ్గర వున్న గడిచాన గ్రామానికి డబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ బ్యాక్ వాటర్‌తో రెండు గ్రామాల వారు బయటకు వెళ్లే పరిస్థితిలో లేనందున వారిని తప్పకుండా ఆదుకోవాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే గతంలో అక్కడ ప్రాజెక్టులను నిర్మించేటప్పుడు వారికి ప్రభుత్వ భూమిని ఇస్తామని చెప్పారు కాని ప్రభుత్వ భూమిని ఇవ్వలేదు. ఆ ప్రాంతము గురించి మీకు కూడా తెలుసు. గోదావరికి అటు పక్కన మీరు వున్నారు. మీరు అక్కడకు వచ్చినప్పుడు వారందరూ సర్వస్వం కోల్పోయామని చెప్పి మీకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. మీ పైన వారందరూ ఆశలు పెట్టుకున్నారు. ఈ సభ ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా ప్రాంతము గోదావరికి పక్కనే వున్నది. నీళ్ల పక్కనే పెట్టుకొని వారందరూ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. మొన్ననే ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను నలభై కోట్ల రూపాయలతో మాకు మంజూరు చేశారు. లోక్ అదాలత్ ద్వారా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం అక్కడి రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలి. ఇప్పుడు చెప్పే విషయం మీకు, మాకు అందరికీ తెలుసు. రెండు సంవత్సరముల క్రితం బొమ్మ చక్రవర్తి గౌడ్ అనే వ్యక్తి వచ్చి, రైతులను ఏ విధంగా మభ్య పెట్టాడో, రాస్తారోకోలు, ధర్నాలు కూడా నిర్వహించి వారి ఆశలు నిరాశ చేయడం జరిగింది. ముంపుకు గురైన ప్రాంత ప్రజలను మంత్రి గారు, ముఖ్య మంత్రి గారు తప్పకుండా ఆదుకుంటారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీ కొమిరెడ్డి రాములు గారు, శ్రీ సుదర్శన్ రెడ్డి గారు, శ్రీ నారాయణరావు పటేల్ గారు కొన్ని అంశాలను ప్రస్తావించారు. వీటికి దాదాపుగా మొదట్లో నేను చెప్పిన సమాధానంలోనే చాలా విషయాలు పొందుపరచబడ్డాయి. అయినప్పటికీ కూడా కొమిరెడ్డి రాములు గారు ఈ ల్యాండ్ కాంపెన్‌సేషన్ గురించి ప్రస్తావించారు. స్పెసిఫిక్ రిపోర్ట్స్, స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్, స్పెసిఫిక్ పీపుల్ గనుక ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే ఇది ఏ తరహాలో వుంది? సెక్షన్ 18, సెక్షన్ 28 క్రింద వుందా? లేకపోతే ఈ 700 మంది ఎవరైతే అన్-ఐడెంటిఫైడ్ కాంపెన్‌సేషన్‌లో వున్నారా? మాన్‌సింగ్ రిపోర్టు ద్వారా ఇవన్నీ పరిశీలించి తప్పనిసరిగా సాయం చేసే ప్రయత్నం చేస్తాము. అదే విధంగా డిస్‌ప్లేస్ పర్సన్స్‌కి ఉద్యోగాల విషయం గురించి ప్రస్తావించారు. వేరియస్ గవర్నమెంట్ ప్రోగ్రామ్స్ వున్నాయి. వీటన్నింటిలో కూడా ప్రయారిటీ ఇచ్చి, ఆ ప్రాంతములోని వారిని ఆదుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం ఇతర శాఖలతో సంప్రదించి ఆ కార్యక్రమమును చేద్దాము. అదే విధంగా ఈ నెల 28వ తారీఖున అపాయింట్‌మెంట్ ఇప్పించగలుగుతారా? నిర్వాసితులు వస్తే కలుస్తారా అనే మాట అడిగారు. తప్పనిసరిగా they are welcome, sir. I will definitely hear their grievances and whatever is possible from the Government side, definitely we will take care of it.
ఉ. 11.20

అధ్యక్షా, సుదర్శన రెడ్డి గారు రోడ్ ఫార్మేషన్‌కి సంబంధించి మాట్లాడారు. ఇది పదిహేడు, ఇరవై సంవత్సరాల క్రింద తీసుకున్న కార్యక్రమాలు. ఆనాటి కార్యక్రమాలకి, ఈనాటి అవసరాలకు చాలా తేడా ఉంది. ఇంకా ఎక్కువ అవసరాలు కావాలని ఆందోళన కాని.. ఆ రోజు ఆర్ అండ్ ఆర్ ప్రాక్టీస్‌లో ఫార్మేషన్ అఫ్ రోడ్డు మాత్రమే ఉంది. అవి చేసారు. ఈ విషయాలు ప్రభుత్వంలో దృష్టిలో ఉంచుకునే, సుమారు 83 కోట్ల రూపాయల ప్రతిపాదనలు వేరియస్ డిపార్ట్‌మెంట్స్ ద్వారా చేయించడానికి ఈ శాఖ సమాయత్తం అయి ఉంది. అన్ని శాఖలను కూడా పిలిచి, ఈ ప్రభుత్వం త్వరలో తుది నిర్ణయం తీసుకుంటుంది. అదే విధంగా రెండు లిఫ్ట్ ఇరిగేషన్ విషయాలలో లాస్ట్ ఛానెల్స్ రిపేర్స్ కావాలంటున్నారు. ఆ ప్రతిపాదనలను సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారుల నుండి తెప్పించుకుంటాము. అదే విధంగా నారాయణ రావు గారు, ఫార్మర్స్ విషయంలో, దోభీఘాట్స్ విషయంలో, ముంపుకు గురైన గ్రామాల విషయంలో ప్రయారిటీ ఇవ్వాలని అన్నారు. నేను మొదలే చెప్పాను. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలలో నిర్వాసితులకు ఉపయోగపడే కార్యక్రమాలన్నింటికీ ప్రాధాన్యత ఇచ్చి అన్ని శాఖలకు ఆదేశాలిచ్చి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Otherwise, you can convene a meeting with the concerned Members and డిస్‌ప్లేసిడ్ సభ్యులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: తప్పకుండా అధ్యక్షా, ఈ విషయాలన్నింటినీ పొందుపరచి, ఇంకా మిగతా విషయాల గురించి సభ్యులు అడుగుతున్నారు. తప్పనిసరిగా మరో సమావేశానికి నేను పిలుస్తాను.

## రాష్ట్రంలో నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ పాఠశాలల మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 2734-యు

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి, సిహెచ్. సత్యనారాయణ మూర్తి, కె. అచ్చన్నాయుడు, ఎల్. లలిత కుమారి (పలమనేరు), జి సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో క్రొత్త నర్సింగ్ కళాశాళలను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందా?

ఆ. అయితే, అనుమతులను ఖరారు చేయడంలో విధివిధానాలు ఏమిటి?

ఇ. గత 10 నెలల కాలంలో మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ పాఠశాలల సంఖ్య ఎంత?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య)**

అ. అవునండీ.

ఆ. దరఖాస్తు అందిన తరువాత స్థలం ప్లాను, మౌలిక సదుపాయాలు, ఫ్యాక్టరీ సభ్యుల లభ్యత, నర్సింగ్ పాఠశాల/నర్సింగ్ కళాశాలలను అనుబంధించిన వరుసగా 160/200 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో చికిత్సా సదుపాయాలకు

సంబంధించి, వైద్య విద్యాశాఖ డైరెక్టరు తనిఖీ నిర్వహిస్తరు. తనిఖీ నివేదిక ఆధారంగా, నర్సింగ్ పాఠశాల/నర్సింగ్ కళాశాలను నెలకొల్పడానికి ఆవశ్యకతా ధృవపత్రాలను జారీ చేయడమవుతుంది. దరిమిల్లా న్యూఢిల్లీలోని ఇండియన్ నర్సింగ్ కౌన్సిలు/ఎన్.టి.ఆర్ 2రోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వారు తగు రీతిగా తనిఖీ చేసిన తరువాత, వరుసగా నర్సింగ్ పాఠశాల/నర్సింగ్ కళాశాలలను ప్రారంభించడానికి అనుమతిని పొందవలసి ఉంటుంది.

ఇ. 1. నర్సింగ్ పాఠశాలలు 02

2. నర్సింగ్ కళాశాలలు 51

డా.ఎన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం అసంపూర్తిగా ఉంది. ఈ కాలేజెస్ అన్నింటికీ పర్మిషన్, రూల్స్ అన్నింటినీ అతిక్రమించి -- in violation of the entire rules, they have sanctioned the colleges vide G.O.Ms.No. 145, dated. 18.5.98. అదే విధంగా there is a notification in the gazette. I will just go through the rules.

Rule10 -- The requirement of physical facilities by the colleges or institutions. "The physical facilities in terms of land, buildings, classroom facilities, laboratory facilities, recruitment of personnel and equipment shall be in accordance with the statutes of the University of Health Sciences and Indian Nursing Council from time to time. In respect of clinical facilities, no permission to a private college or an institution shall be accorded unless it is affiliated to the hospital having a minimum of two hundred beds within a radius of 25 kilometres. The hospital shall have the departments of Medicine, Surgery, Paediatrics, Maternity, E.N.T., Radiology, Orthopaedics, Optholomogy, Oncology, Psychiatry, Casuality and Clinical Laboratory for training and teaching purposes for qualified teaching staff. " అని చెప్పారు. దీంట్లోనే ఒక వేళ ఒకే హాస్టల్ లేకపోతే not more than 3 hospitals అని మెన్షన్ చేసారు. దీంట్లో అప్లికేషన్ ఫర్ ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ ఎట్లా తీసుకోవాలో చెబుతూ రూల్ 15 సార్. This is very important. The Government have constituted a Committee for examination and consideration of the applications received for establishing private Nursing Schools, Physiotherapy Institutions and Paramedical Institutions vide G.O.Ms.No.267, M.H & F.W., Department, dated 14th July, 1997 under the chairmanship of Justice P. Ramchandra Raju and Justice Radhakrishna Rao. జస్టిస్ పి. రామచంద్ర రాజు అన్నారు. తరువాత రాధాకృష్ణ రావు గారు వచ్చారు. మంత్రి గారిని ఇక్కడ శ్రద్ధగా వినమని చెబుతున్నాను. The said Committee shall also invite applications for establishing private colleges or institutions of Nursing in imparting B.Sc. (Nursing) courses. The Government will issue essentiality certificate to only such applicant institutions, which are recommended by the Committee. ఇక్కడ కమిటీ ఉందా? మంత్రి గారు చెప్పినట్లుగా మొత్తం 62 నర్సింగ్ స్కూల్స్‌కి కాని 51 నర్సింగ్ కాలేజెస్‌కి గాని ఈ కమిటీ ఏమైనా రికమండ్ చేసిందా అని అడుగుతున్నాను. మారుమూల ప్రాంతాలలో వెనుకబడిన కులాలలో, పేద మధ్య తరగతి కుటుంబీకులు ఈ విషయంలో చాలా మంది ఇటువైపు ఆసక్తి చూపుతున్నారు. నర్సింగ్ ప్రొఫెషన్‌లో చాలా మందికి జాబ్స్ దొరికే పరిస్థితి ఉంది. అందుకోసం చాలా మంది అప్లై చేసుకుంటున్నారు. గతంలో కూడా అప్లై చేసుకున్నారు. అప్పుడు జస్టిస్ రాధా కృష్ణా రావు కమిటీ వారు కొన్ని అప్లికేషన్స్, ఎగ్జామిన్ చేసి, ఇన్స్‌పెక్షన్ చేసిన తరువాత అవన్నీ గవర్నమెంట్ దగ్గరకు వచ్చాయి. అవి ఎన్నో చోట్ల ఉన్నాయని మంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఎన్ని అటువంటివి వచ్చాయి? మీరు కన్సిడర్ ఎందుకు చెయ్యలేదు? వాటిని ఎక్కడ పెట్టారు? కొత్తగా మీరు అప్లికేషన్స్ పిలిచినప్పుడు జస్టిస్ కమిటీని కన్స్‌టిట్యూట్ చెయ్యవలసిన అవసరం ఉందా లేదా? రూల్స్‌కి వ్యతిరేకంగా మనం శాంక్షన్ చెయ్యలేము కదా! This is the Nursing Act. రూల్స్‌కి భిన్నంగా చేసారు. తరువాత ఓన్లీ ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ రికమండ్ చేసే బాధ్యత గవర్నమెంట్ మీద ఉంటుంది. Indian Nursing Council మాత్రమే పర్మిషన్ ఇవ్వాలి. మనం ఇక్కడ చూస్తే, మొత్తం డైరెక్ట్‌గా పర్మిషన్ ఇచ్చారు. ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్స్ ఇవ్వలేదు. I will just go through it. "After careful consideration of the matter and in exercise of powers conferred under sub rule 2 of Rule 15 of Andhra Pradesh Private Nursing Colleges of Nursing and Grant of Permission to private colleges or institutions and admissions into B.Sc. (Nursing) course Rules, 1997 made under Section 99 of Andhra Pradesh

Education Act, 1982, the Government hereby accord permission to the following Education Society to establish the institution as mentioned below and to start Degree Courses in B.Sc. (Nursing) of four years duration, with an intake capacity of fifty and clinical attachment specified below from the academic year 2005-06, subject to obtaining affiliation to N.T.R., University of Health Sciences, Vijayawada, Andhra Pradesh అని చెప్పారు. దాంట్లో క్లియర్‌గా నర్సింగ్ కౌన్సిల్ వాళ్లు కూడా క్లియర్‌గా చెప్పారు. Last date for submission of proposals along with requisite fee, documents and Essentiality Certificate of the State Government అని అడిగారు. డైరెక్ట్‌గా పర్మిషనే ఇచ్చేసారు. అది కూడా ఒకొటి, రెండు కాదు, 62 స్కూల్స్‌కి ఇచ్చారు, 51 కాలేజెస్‌కి ఇచ్చారు. ఎక్కడైనా ఈ ఫెసిలిటీస్ సరిగ్గా ఉన్నాయా, మీరు విధివిధానాలు ఏమి పాటించారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అది ఒకసారి మీరు (మంత్రి గారు) చెప్పండి. నేను మళ్లీ అడుగుతాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ మంజూరు కాబటినటువంటివన్నీ కూడా నిబంధనలకు లోబడి ఒక విధానం ప్రకారం ఇవ్వడం జరిగింది. జస్టిస్ గోగినేని రాధాకృష్ణా రావు గారి కమీషన్ G.O.Ms.No. 318, dated 29.9.2000 లో కాన్స్‌టిట్యూట్ అయ్యింది. అంతకు ముందు వేరే కమిటీ ఉందన్నారు. నేను లేటెస్ట్ చెబుతున్నాను. వారు రాజీనామా చేసిన తరువాత ఆ కమిటీతో నిమిత్తం లేకుండా డి.యం.ఇకి ఎందుకంటే మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఉన్నతమైన అధికారి డి.యం.ఇ కాబట్టి ఈ షరతులన్నీ కూడా దరఖాస్తుదారులకు లోబడి ఉన్నాయా లేదా మీరు ఎగ్జామిన్ చెయ్యండని, G.O.Ms.No. 153, dated 9.6.2004 లో ఒక ప్రత్యేకమైన జి.ఒ జారీ చెయ్యడం జరిగింది. తద్వారా DMEకి సంక్రమించినటువంటి అధికారులను పురస్కరించుకొని తగు పరిశీలనలు చేసారు.

ఉ 11.30

వారు చెప్పిన రాధాకృష్ణా రావు గారి కమిషన్ వారు పరిశీలన చేసి కొన్ని మాత్రమే మంజూరు చేశారు. వారు దరఖాస్తులు ఇన్‌స్పెక్షన్ చేసి మంజూరు ఇవ్వాలి. మరి కొన్ని దరఖాస్తులు అలాగే ఉన్నాయి అన్నారు. వారి కాలంలోనే మంజూరు చేశారు. కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఇన్‌స్పెక్షన్ అయ్యి కొన్ని, అసలు ఇన్‌స్పెక్షన్ కాకుండా ఉన్న దరఖాస్తులు కొన్ని ఉండి వాటిని అన్నిటినీ డి.ఎమ్.ఇ కి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. వాటిని కూడా కలుపుకుని కొత్త దరఖాస్తులు కూడా తీసుకుని వీటిని అన్నిటినీ నిబంధనలకు అనుగుణంగా పరిశీలన చేసిన తరువాతే ఈ కళాశాలలు మంజూరు చేయడం జరిగింది. వారికి కూడా తెలుసు. మామూలుగా 600 మంది జనాభాకు ఒక నర్స్ కావాలి. ఆ రకంగా ఈ రాష్ట్రంలో 1,27,000 మంది కావాలి. ఇప్పుడు మనకు 89725 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 37275 మంది నర్సెస్ అదనంగా కావలసి ఉంది. అంతే కాకుండా ఎంప్లాయ్‌మెంట్ ఆపర్ట్యునిటీస్ కూడా మిగిలిన వాటి కంటే కూడా ఈ రంగంలో అధికంగా ఉన్నారు. బయట దేశాలకు వెళుతున్నారు. అందుచేత వీరికి అవకాశం ఉన్న చోట ఉపాధి దొరికే దానికి మార్గం ఉన్న చోట వారికి ఇవ్వాలి. అయితే ఇచ్చే పర్మిషన్ నిబంధనలకు లోబడి ఇవ్వాలి తప్ప మరోటి లేదు. ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ ఎఫిలియేషన్ కావాలని అలాగే నేను చదివిన ఆన్సర్‌లో subsequently, permissions from Indian Nursing Council, New Delhi and NTR University of Health Sciences has to be obtained for starting school for nursing or college for nursing respectively, after due inspection by them. వారు ఇచ్చే పద్ధతిలో వారు ఇన్‌పక్షన్ చేసి ఇస్తారు. కనుక వాటికి ఎక్కడా వయొలేషన్ లేదు రూల్సు ప్రకారమే ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ గజెట్ నోటిఫికేషన్‌లో వీళ్లు ఏమైనా రూల్స్‌లో మార్చారా? రూల్సు మార్చకుండా ఉంటే వారు ఒకవేళ ఇటువంటి పర్మిషన్స్ ఇస్తే చట్ట ప్రకారంగా చెల్లదు కదా. ఒకటి జస్టిస్ కమిటీ వేసి పారదర్శకత ఉండాలి అని చెప్పినప్పుడు మొత్తం పైరవీలకే ఆస్కారం ఇచ్చి రికమెండేషన్ లేనిదే, డబ్బు లేనిదే అప్లికేషన్స్ కూడా ఇవ్వని పరిస్థితి ఉంటే మనం ఎటుపోతున్నాము? పారదర్శకత తీసుకురావలసిన బాధ్యత ఈ ముఖ్యమంత్రి గారికికానీ , మంత్రి గారికి కానీ ఉంది. ఈ శాఖ ముఖ్యమంత్రి గారి దగ్గరే ఉంది. మార్కాపురంలో ఉంది. వారు ఇచ్చారు. అక్కడ 200 బెడెడ్ హాస్పిటల్ ఉంది. 51 కాలేజీలు,

62 స్కూల్స్ ఎక్కడెక్కడ ఇచ్చారో చెప్పమనండి సభ్యులకు అప్పుడే తెలిసి పోతుంది. ఎక్కడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని దగ్గర టీచింగ్ ఫెసిలిటీ లేని దగ్గర సబ్‌స్టాండర్డ్ స్టూడెంట్స్ మొత్తం బయటకు పోతున్నారు నర్సింగ్ చదివి. సబ్‌స్టాండర్డ్‌గా ఉండి ఇప్పుడు వారు బయట దేశాలకు వెళుతున్నారు. పాస్ సర్టిఫికెట్ ఇచ్చారు. వాటిని పరిశీలస్తే స్టాండర్డ్ ప్రకారం ఎట్లా ఇచ్చారో తెలుస్తుంది.

నేను ఒక్కటే దీనిలో అడుగుతున్నాను. నిబంధనలకు వ్యతిరేకంగా చట్టాన్ని అధిగమించి ఇచ్చారని చెబుతున్నాను. మంత్రి గారు చట్ట ప్రకారం ఇచ్చామని అంటున్నారు. దీనికి ఒక జుడిషియల్ ఎంక్వయిరీ వేయమని చెప్పండి. మొత్తం ఏ విధంగా రూల్సును అనుసరించి ఇచ్చారో బయట పడుతుంది.

(శ్రీ పి. శశిధర రెడ్డి గారిచే అంతరాయం)

For example, I am telling you Sir. ఆయనకు మైకు ఇవ్వండి సర్. ఆయన చెప్పిన తరువాత నేను చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్ రెడ్డి గారూ వారి ఉద్దేశ్యం ఏమంటే ఒక సభ్యుడు మాట్లాడుతుంటే ఇంటర్‌ఫియర్ అవుతుంటే ఎలా ఉంటుందో that is what every Member will feel.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- నేను ప్రొద్దుటి నుంచి కామ్‌గా కూర్చున్నాను. మీరు కూడా చూశారు నన్ను. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. సర్ ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ నెంబరు 6.12-3బి., కె.బి లే అవుట్, తిరుపతి, చిత్తూరు జిల్లా, దానికి క్లినికల్ అటాచ్‌మెంట్ ఎస్‌విఆర్‌ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, తిరుపతి, అదే విధంగా శ్రీనికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎన్.హెచ్ రోడ్ తిరుపతి, చిత్తూరు డిస్ట్రిక్ట్ దానికి కూడా క్లినికల్ అటాచ్‌మెంట్ ఎస్.వి.ఆర్.ఆర్ గవర్నమెంట్ జనంల్ హాస్పిటల్ తిరుపతి , శ్రీ పద్మావతి ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ అది కూడా తిరుపతి ఎస్‌విఆర్‌ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ తిరుపతి. ఆల్‌రెడీ ఎస్.వి.విఆర్‌కు గవర్నమెంట్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ నడుస్తున్నాయి సార్. ఈ విధంగా ఏదీ ఆలోచించ కుండా ఆశ్రిత పక్షపాతం కావలసిన డబ్బులు తీసుకుని ఈ రోజు కేవలం నర్సింగ్ కాలేజీలు ఇచ్చే పరిస్థితి వస్తే రాష్ట్రంలో ఏమిటి సర్?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మళ్లీ సబ్జెక్ట్ డీవియేట్ అవుతోంది. మినిస్టర్ గారు చెబుతారు. let the Minister give his reply.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- మీ సంగతి దేశం మొత్తం తెలుసులే.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న పూర్తి చేయండి.

(అంతరాయం)

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి:- మీ సంగతి మొత్తం అందరికీ తెలుసులే. ఎందుకు మాట్లాడతారు? అదే విధంగా ప్రకాశం జిల్లాలో, ఖమ్మం, తెనాలి, నెల్లూరు, ఒంగోలు జిల్లాలోలో మొత్తం ఇవన్నీ కూడా ఇచ్చినవే. ఎక్కడా కూడా ఒక్క దానికి కూడా సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. క్లినికల్ ఎటాచ్‌మెంట్ లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇచ్చారు. దీని మీద జుడీషియరీ ఎంక్వయిరీ కావాలి లేకపోతే హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. లేకపోతే జుడీషియరీ ఎంక్వయిరీ తప్పకుండా వేయాలి.

SRI AKBARUDDIN OWAISI : Sir, through you, I would like to bring to the notice of the Government that the entire education system in the State is in turmoil. Let it be medical education or technical education or any other education, it is facing lot of problems.

With regard to nursing education, there are two aspects involved in it. One is the clinical aspect and the other is the teaching aspect. We are facing a lot many problems with regard to both the aspects. Sir, through you I would like to seek some clarifications from the Minister.

Firstly, How many teachers are needed for an intake of 50 students of BSc. Nursing Course? Secondly, How many teachers are needed for an intake of 50 students of MSc. Nursing Course? Thirdly, how many MSc. Nursing colleges are there throughout our State? Lastly, the Government has recently given permission for 62 new nursing schools and 51 new nursing colleges. As was rightly pointed out by my friend Sri Janardhana Reddy, permissions to these institutions have been extended without looking various infrastructure including teaching faculty. Sir, I hope that the Minister will clarify these things.

శ్రీ కె. రోశయ్య:- సర్ యాక్చ్యువల్‌గా అక్బరుద్దీన్ గారు అడిగిన ప్రశ్న స్టాఫింగ్ ప్యాటర్న్ గురించి అడుగుతున్నారు. ఇది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజెస్‌కు ఎలా అయితే చూస్తుందో నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా ఆ గైడ్‌లైన్స్‌కు లోబడి వారు అప్రూవల్ ఇవ్వడం జరుగుతుంది. But still ఇప్పుడు నా దగ్గర సమాచారం రెడీగా లేదు.

ఉ. 11.40

ఒక్క మాట మనవిచేస్తున్నాను. ఇవి సదుద్దేశంతో, మన పిల్లలకు ఉపాధి అవకాశాలు పెంచడం కోసం యిచ్చినవి. జనార్దనరెడ్డి కార్యక్రమం ఆరోపణలు చేయడం . అధ్యక్షా, రోజూ చేసే చౌకబారు ఆరోపణలే.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా,

శ్రీ కె. రోశయ్య: కూర్చోండి, కూర్చోండి. జనార్దనరెడ్డిగారూ, కొంచెం ఆవేశం తగ్గించుకుని కూర్చుంటే నేను ఒక జవాబు చెబుతాను. వారు యిందాక ఏమి యిచ్చారన్నారు. పేర్లు చదువుతే బహుశా వ్రాసుకోవడం కష్టం కనుక సభాపతి గారి ద్వారా పేపర్ పంపుతున్నాను. ఎన్ని నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ స్కూల్స్ యిచ్చామనేది పేపర్ పంపుతున్నాను. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా, ఫలానా వాటికి అనుచితంగా పర్మిషన్ యివ్వడం జరిగిందని అనుకుంటే పంపించండి. తప్పకుండా పునఃపరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటాము. పర్మిషన్ యివ్వడంతోనే సరిపోదు. పీరియాడికల్‌గా ఉన్నతాధికారులు నర్సింగ్ కళాశాలలను, నర్సింగ్ స్కూల్స్‌ను యిన్‌స్పెక్ట్ చేసి , వారు కూడా రిపోర్ట్ సబ్‌మిట్ చేయవలసి వుంటుంది. ఎక్కడైనా పొరబాటు వుంటే రెక్టిఫై చేసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, వారు జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని కోరారు. చాలా సంతోషం . వారు చాలా సందర్భాల్లో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వద్దంటూ వుంటారు. ఇప్పుడు కేవలం మేము యిచ్చిన వాటికే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలా? అంతకుముందు మీరు యిచ్చిన 223 ఇంజనీరింగ్ కళాశాలలకు , అదే విధంగా బి.ఫార్మసీ, పాలిటెక్నిక్ కళాశాలలు 140 య్యో ఎన్నో యిచ్చారు. వాటికి కూడా వేయమంటారా జనార్దనరెడ్డి గారూ .

( ' ఎస్ వేయండి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కేకలు )

మరొక అవకాశం కూడా యిస్తున్నాను. మీరు పార్టీలో కూర్చొని మాట్లాడుకొని చెప్పండి. వీరి వరస ఎలా వుందంటే, ఎక్కడైనా సీరియస్ ఎలిగేషన్ వుండి విచారిస్తామంటే గగ్గోలు పెడతారు. ' మా పైన విచారణ చేయిస్తున్నారు. మమ్మల్ని వేధిస్తున్నారు. జైల్లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు' అంటారు. మరికొన్ని సందర్భాల్లో వూరికే ' వేయండి, వేయండి ' అంటారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరమని నేను అనుకోవడం లేదు, అక్కరలేదు. ఇదివరలో యిచ్చినవి గాని, మేము ఈ పది మాసాలలో యిచ్చిన

నర్సింగ్, ఇతర ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌ను సవ్యంగా నడిపించడానికి, పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ కళాశాలలలో ఫ్యాకల్టీ సరిగా వుండేటట్లు, ల్యాబ్స్ సరిగా వుండేటట్లు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా వుండేటట్లు నిరంతరం జాగరూకతతో చూడాలి. మెడికల్ ఎడ్యుకేషన్ విషయంలో మంజూరు కాబడిన మెడికల్ కళాశాలలకు ఫ్యాకల్టీ, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎలా వున్నాయో , వారు కాగితాలపై చూపిన విధంగా బెడ్స్ వున్నాయో లేదో మొదలైనవి ఒక్క రోజుతో కాదు, నిరంతరం పరిశీలన చేస్తూ మెరుగుపర్చుకోవలసిన అవసరం వుంది. నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ స్కూల్స్ విషయంలో మెరుగుపర్చడానికి, లోపాలు ఎక్కడైనా వుంటే , ఆ లోపాలను దృష్టిలో వుంచుకొని తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంది. మరొక మాట కూడా వారు అడగకుండానే నేను చెబుతున్నాను. అధ్యక్షా, యికపైన నర్సింగ్ కళాశాలలు గాని, నర్సింగ్ స్కూల్స్ గాని యివ్వడానికి , యిప్పుడు మెడికల్ కళాశాలలు యివ్వడానికి గాని జస్టిస్ పాండురంగారావు గారి నేతృత్వంలో ఒక కమిటీ వుంది. ఆ కమిటీ వారికే వీటిని గురించి పరిశీలన చేసి ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి బాధ్యతను అప్పగించాలని అనుకుంటున్నాము. ప్రత్యేకమైన కమిటీలు అక్కరలేదు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మా మిత్రుడు రోశయ్య గారికి ఎప్పుడు నేను చెప్పినా , చౌకబారు అనే అంటారు ఆయన. నేను నిర్దిష్టంగా నిరూపించడానికి సిద్ధంగా వున్నాను. ఆధారాలతో సహా నేను మాట్లాడుతున్నాను. మీరు ఎవరెవరికి యిచ్చారు? ఆ సంస్థలు ఎవరివి? ఎన్నింటికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా, స్టాఫ్ లేకుండా యిచ్చారనేది నేను నిరూపించడానికి సిద్ధంగా వున్నాను. నేను నిరూపించలేకపోతే రాజీనామా చేస్తాను. రోశయ్యగారూ, మీరు రాజీనామా చేస్తారా, చెప్పండి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. నేను రోశయ్య గారికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో యిచ్చిన జీవోయంయస్ నంబర్ 401, తేదీ 29.9.97 ప్రకారం ఏయే జిల్లాలలో పారామెడికల్ యిన్‌స్టిట్యూషన్స్ ఆవశ్యకత వుంది? ఏయే జిల్లాలలో ఎన్ని అవసరం ? ఎక్కడ ఎన్ని అవసరం అనే దానికి సంబంధించి గతంలో క్యాబినెట్ సబ్ కమిటీ వేసి టైమ్ టు టైమ్ పరిశీలించిన తరువాత, క్యాబినెట్‌లో చర్చించిన తరువాత , ఎక్కడ యివ్వాలనేది నిర్ణయం తీసుకున్న తరువాత కాని గతంలో శాంక్షన్ చేయలేదు. వీరు వేగ్‌గా , పైరవీకారులుగా యింట్లో కూర్చొని చేస్తూ , చౌకబారుగా వ్యవహరిస్తూ నన్ను అనడం భావ్యం కాదు రోశయ్యా. ఇది మంచిది కాదు. ప్రతి దానికి అడ్డగోలుగా మాట్లాడతారు మీరు. అది మార్చుకోండి.

శ్రీ కె. రోశయ్య: చౌకబారు అంటే వేరే వుద్దేశంతో కాదు అధ్యక్షా. ఆయన యిప్పుడు మాట్లాడడం చూశారు కదా. ' నేను రాజీనామా చేస్తాను.లేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా?' ఇది ఏ స్థాయో వారే ఆలోచించుకోవాలి. ప్రభుత్వం ఇటీవలి కాలంలో యిచ్చిన నర్సింగ్ కళాశాలలు , నర్సింగ్ స్కూల్స్ వివరాలు చెప్పి వీటికి అనుసరించిన విధానం చెప్పాను. డియంఇ గారు మెడికల్ ఎడ్యుకేషన్‌లో యింపార్టెంట్ పొజిషన్‌లో వున్న అధికారి . వారి స్క్రూటినీ తరువాత పద్ధతి ప్రకారం యిచ్చాము. అది ఫైనల్ కాదు. ఎన్‌టిఆర్ యూనివర్సిటీ ఎఫిలియేషన్ కావాలి. నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అప్రూవల్ కావాలి. వీటికి లోబడే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. నేను యింకొక మాట చెప్పాను. ఎక్కడైనా తప్పిదం జరిగినట్లు, లోపాలు వున్నట్లు సమాచారం వుంటే విచారణ జరిపిస్తామని, సరిదిద్దుతామని చెప్పాను. అందువల్ల దయచేసి నేను మరొకసారి కోరుతున్నాను. జనార్ధనరెడ్డిగారు బై ప్రొఫెషన్ డాక్టర్. వారికి నాలెడ్జ్ ఎక్కువ వుంటుంది, నేను కాదనడం లేదు. నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ స్కూల్స్‌కు సంబంధించి వారికి వున్న నాలెడ్జ్ నాకు వుందని క్లెయిమ్ చేయడానికి నేను తయారుగా లేను. మీరు మంచి సలహా చెబుతే ముందు మెరుగుపరచడానికి సిద్ధంగా వున్నాము. జస్టిస్ పాండురంగారావు గారి నేతృత్వంలో మెడికల్ కళాశాలలను ప్రైవేట్ రంగంలో యిచ్చే సందర్భంలో పరిశీలన కొరకు ఒక కమిటీ పెట్టాము. నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ స్కూల్స్‌ను ఆ పరిధిలో వారికి అప్పగిస్తామని చెప్పాను. పరిస్థితులను మెరుగుపర్చడానికి శతవిధాలా గట్టిగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి: ఒకటే రెక్వెస్ట్ చేస్తున్నాము సర్. 62 నర్సింగ్ స్కూల్స్, 51 నర్సింగ్ కాలేజెస్ వీటికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ అక్కరలేదని ఒప్పుకుంటున్నాము. జస్టిస్ పాండురంగారావు కమిటీకి అప్పగించండి. వారు పరిశీలించిన తరువాత,

శాటిస్‌ఫై అవుతే పర్మిషన్ యివ్వండి. ఎస్సెన్షియాలిటీ సర్టిఫికేట్ యివ్వలేదు. స్టెయిట్ ఎపే పర్మిషన్ యిచ్చారు. గవర్నమెంట్‌కు అధికారం వుందా, లేదా అంటే ఏమీ అనడం లేదు.

ఉ.11.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, యాక్చ్యువల్‌గా పాండురంగారావు కమిటీకి ఈ బాధ్యతను ప్రాస్పెక్టివ్‌గా రాబోయే వాటి గురించి అప్పజెప్పుదామా అని ఆలోచిస్తున్నాము. లేదూ, వీటి గురించి కూడా అప్పజెప్పాలంటే, వాటిని ఎప్పటి నుండి అప్పగించాలి, మొదటి నుండి అప్పగించడమా, ఇది సరైన పద్ధతేనా, దీని వల్ల ప్రయోజనం కల్గుతుందా లేదా అనేది ఒకటి. రెండోది, మీరు కావాలంటే, మెడికల్ డిపార్టుమెంట్‌లో ఉన్నటువంటి ఉన్నతాధికారులతో ఎవరి చేతనైనా ఎగ్జామిన్ చేయించి, తగినటువంటి కరెక్టు స్టెప్స్ తీసుకోవాలంటే, నాకెలాంటి అభ్యంతరం లేదు.

(డా.ఎన్. జనార్ధనరెడ్డి నుండి అంతరాయం )

Hon'ble Speaker : That's enough. Now Tea Break for ten minutes.

(Then the House adjourned at 11.51 a.m. for Tea Break )

**(The House met at 12.09 p.m. after Tea Break, with Sri C.Narsi Reddy, Panel Chairman in the Chair)**

CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the Audit Report on the Andhra Pradesh Financial Corporation for the year 2003-2004, as required under Section 37(7) of State Financial Corporation's Act, 2000.

మ.12.10

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో సదుపాయాలను గురించి

(కొనసాగింపు)

ఈ రోజు జీరో అవర్‌ని స్పీకరు గారు రేపటికి పోస్టుపోన్ చేశారు. 304 పైన నిన్న ఓవైసీ గారి ఉపన్యాసం అర్ధాంతరంగా ముగిసింది. ఇప్పుడు వారు మాట్లాడతారు.

SRI AKBARUDDIN OWAISI: Chairman Sir, yesterday all the Members have expressed the same view regarding the state of affairs of the Government Hospitals in our State. A Statement was given by the Hon'ble Minister for Finance on behalf of the Hon'ble Chief Minister. We all know that the Government hospitals are in a very pathetic state. There are no proper facilities in the Government hospitals and it has been an ever-green topic on and off in all the Sessions, in all the Assemblies and also in Parliament. It is an established fact that the facilities in Government hospitals are in-adequate and even if adequate in some hospitals, there has been rampant mis-appropriation and corruption at every stage. Middle and poorer classes of society are put to hardship and are at the receiving end. A large number of Clinics and Nursing Homes coming up every corner and doing flourishing business is a real example to say that more number of people are dependent on the hospitals in the private sector rather than in Government sector.

Sir, as per National Health Programme and WHO which say that one bed should be allotted for 1000 people as per Census. The Andhra Pradesh State is having nearly 8 crores of population and for that 8 crores, according to WHO and as per National Health Programme, our State should have at least 80,000 beds, but presently as per Economic Survey of 2004-05 we have 30,000 beds and as per the statement given by the Hon'ble Minister for Finance we have 31,795 only. I really don't know whether the figure in this statement is right or the Economic Survey which says is right. In paragraph 2 of the statement of the Hon'ble Minister, it has been stated that there are 1570 Primary Health Centers, 164 Community Health Centres, 181 Hospitals, 12522 Sub Centers, 130 dispensaries and 45 Mobile Medical Units in our State. In the statement he gave these figures and in the Economic Survey of 2004-05 at page No.86 it has been stated that primary health care is being provided through 1490 PHCs, 268 hospitals/dispensaries and community Health Centres and Mobile units and 12522 Sub Centers in rural and tribal areas. Doctor strength was increased by 385 in the last five years in Primary Health Centers and 470 Primary Health Centers are now providing round the clock service.

Through you, I would like to know, when a statement is being given in this august House, it should be right. There is one figure in the Economic Survey and another figure in the Statement which is right. This has also been given by the Government and this is also a Government Note. Which statement we believe. This really shows the seriousness of the Government towards the pathetic state of the hospitals in the State of Andhra Pradesh. We have not been provided with proper figures.

As regards Staff Nurses, the Hon'ble Minister in his statement said that there are 8930 Doctors and 9708 Nurses working in these hospitals. Fine Sir. I would like to know when the Hon'ble Minister is going to raise and give his reply to all the Members' querries, he should come on record and say as to how much is the sanctioned strength of doctors and how many doctors are working and what are the present vacancies. Secondly, in respect of Nursing staff, where this figture has come? I am sorry to say. According to the information which I have, it does not say anything. I might be wrong, but I may be corrected if I am wrong. According to the last year's, the total posts which came in the leading News paper, I don't have enough of time to go through this.

Budget Estimates - I was going through it about Nurses. Yes. I could find that 8000 Nurses are working and they are there. But I want to know what is the total sanctioned posts and how many are appointed and what are the vacancies. As per the information which I have, the total number of posts of doctors in Andhra Pradesh is 6906 and out of these, 3000 are vacant. These are the figures of December. The total strength of Nurses are 8609 and presently 6809 are working and the vacant posts are 1800. Para-medical staff out of total 25,825, presently working are 18,629 and the vacant posts are 7197. According to the WHO and as per National Health Programme, there should be one Staff Nurse for 5000 population. For 8 crores of population we need 16,000 Staff Nurses. But we have only 8000. In that also, the functioning beds in AP hospitals are 30,000. This the Economic Survey says. The Hon'ble Minister says that they are 31,000. As per bed ratio, we need 30,000 according to the Economic Survey. We need 12600 posts and we have only 8000 posts. We have to look into this.

Why I am raising this Sir because if we have to run a Hospital, we have to have proper doctors, proper nursing staff and technical staff with the equipment, then only we can really do justice to the people who are coming with diseases for treatment. For 8900 posts there are 1800 posts which are vacant according to my knowledge. According to Medical Council Norms one Staff Nurse should be there for each bed in Incentive Care and in Emergency Unit for one patient, one Nurse should be there. One Staff Nurse is required for ten beds in non-Emergency Wing. Can we show a single hospital in the entire State which sticks to this pattern and the norms. It is not the hospital fault. I would like to go on record. It is the fault of the system and the fault of the Government. The system is not working properly. Seriousness is not there. When we really look into this, then there would not have been any problem.

Primary Health Centers - Economic Survey says something and we are something. Economic Survey at page 86 says that we have 268 hospitals, dispensaries, Community Health Centres and Mobile Units. Mr. Rosaiah in his Statement says that we have 1570. Where he gets this figure. I would like to know. The Hon'ble Minister says that we have 164 Community Health Centres, 181 hospitals, 130 dispensaries and 45 Mobile Medical Units and the total is 520. 252 is extra. What Mr. Rosaiah statement is showing and what this Economic Survey shows. How is this Sir? When a Statement is given in this House, it has a sanctity and the sanctity of the Statement should be maintained. It is not so. It is so sad. According to the News Paper, they say we have 228. As per Ecoomic Survey we have 226 and Mr. Rosaiah's statement shows nil. We don't have. I don't know. When he raises, he has to say the correct figure. The teaching hospitals 35 + 3 Nims, MNJ and Swims. Economic Survey says 38. This is the only thing which is right. Mr. Rosaiah has not spelt out about these teaching hospitals and total bed functioning. News papers say that it is 25,000. Economic Survey says 30,000 and Mr. Rosaiah's statement shows 31,795. I would like to know the correct figure.

మ.12.20

Sir, in the year 2004-05, the budget allocated was Rs. 1658.5826 crores. The revised budget was Rs.1678.79 crores. Extra allocation was given and that extra allocation was 20.1753 crores. For 3906 doctors, 6800 Nurses and 8000 Para-medical staff - this is very important point - I need a

clarification - the total salary from this Budget allocation was Rs.1100.00 crores. For Salaries? it is not that I am just saying. I have studied this for the last three days. Rs.1100.00 crores is goving for salaries in the last year Budget. Rs.578 crores were given for equipment, maintenance and miscellaneous and only Rs.80.00 crores for medicine. The Hon'ble Minister in his statement says that they are going to appoint 1000 new doctors and 12,000 Nurses. He has also mentioned that the budget has been enhanced by 8.7 per cent ie., Rs. 146.00 crores and that the Health sector has been steadily increasing. It is not at all increased. It is not at all an increase. Last year we have spent 1100 crores on salary. Now he says that there will be appointment of new doctors, nurses and para medical staff. If he is going to make new appointments, through this Book I am saying, Rs.1400 crores will be going only for payment of salary. Only for salary. For the drugs in the last year Rs.100.00 crores were allocated, but only Rs.84 crores were given and for this year, the Hon'ble Minister in his statement says for drugs Rs.146 crores are allocated. What does this Book say Sir - it is only Rs.114 crores and his statement says Rs.146.00 croes. How it is possible? This statement does not have any weight. If we have really go through the allocation for this year - Rs. 1400 crores will go for salaries. What maintenance will be done. Let him be realistic in his statement. The Finance Minister says that the Government is laying a special emphasis on improving the quality of medical care by achievement of cleanliness, certain standard of sanitation, proper maintenance of medical record. Where is the money to do all this? When the Government says from 1st April, they want to implement VAT. When the VAT is implemented, life saving drugs are going to 100 per cent more costlier.

(INTERRUPTIONS)

I am not making any personal allegation. No counter-allegation. I am not targeting anybody. Please give me chance.

After the VAT the medicine for cancer, the medicine for HIV parients are going to be more - 100 per cent more costlier. The money which has been allocated will not be sufficient to purchase even half of the medicine what has been purchased during the previous year. This is a fact. Rs.1400/- crores will go for salaries and for strengthening existing infrascture and to render free medical care to the poorest of the poor the total amount comes to Rs.1654/- crores. The total budget allocation is Rs.1824/- crores. The balance amount is only Rs.170/- crores. In that, we have to do the misllaneous expenditure, the maintenance of equipment and also we will have to purchase drugs. How it is possible? It is not possible.

Lastly I want to seek a clarification. I have told before. I don't know who were the people who prepared the Congress Manifesto. They should be brought in this House. They should be asked. Free Power - breach of primise. It has been converted. And User Charges - about User Charges - the Hon'ble Chief Minister has scapped User charges in Government Hospitals on May 15th. We welcomed it. But are you not taking any money as User charges now? I want to go on record. The User charges are being again implemented. Without thinking free power was declared for farmers and you have gone back. Farmers' suicides continue. Still continuing. In the statement given by the Health Secretary on November 15th, he says that non-white card holders will have to pay Rs.300/- for CT Scan in Government Hospitals. Head line is 'User Charges returned'. Why? Operating cost has now been escalated. I personally feel that this would hit the people due to nominal fees. Principal Secretary for Health Sri I.V. Subba Rao told Deccan Chronicle on Medical Education. Sri K.Bhaskar Rao told Deccan Chronicle. What is this? If there is any seriousness, proper budget allocation should be made. Proper planning should be made. How many doctors are needed? The real state of Osmania Hospital is known to everybody. Gandhi Hospital Mortuary - how is the Mortuary? I have the paper cutting.

ఒ.12.30

The news item appeared in the 'Vartha' news paper. I have so many paper cuttings with me. But Speaker Sir, you are not giving me time. Sir, in the mortuaries rats are taking out the flesh from the dead bodies. The Hon'ble Chief Minister had again and again mentioned a new Medical College would be opened in Cadapa. We would like to know as to wherefrom the Budget allocation would be made for the Rajiv Gandhi Institute. The Hon'ble Chief Minister has spoken about filling up of the vacancies of 1,000 doctors. Of the said 1,000, 250 doctors would be absorbed for Cadapa Medical College. That

means only 750 doctors would be taken. Speaker Sir, this is not fair. A real seriousness should be there. I hope the Hon'ble Minister does not get irritated. Our Party feels that your Government is not your Government. It is our Government also. We are also part of the Government. We had worked hard to get you to power. We should all strive and see as to what best can be done. Thank you sir.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): ప్రతి రోజు తెలుగుదేశం పార్టీ వారు 304 మీద చెబుతున్నారు. దయచేసి టైమ్ పెట్టి చెప్పమనండి. ఒకొక్కరు అరగంట, 40 ని.లు మాట్లాడితే ఏ విధంగా అవుతుంది? నేను కిషన్ రెడ్డిగారి గురించి మాట్లాడడం లేదు. జనరల్‌గా చెబుతున్నాను. ఇది అవ్వాలి. ఇంకొక 304 కూడా ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): హెల్త్ నాకు చాలా ఇష్టమైన సబ్జక్ట్. నేను ఎప్పుడు మాట్లాడినా కిరణ్‌కుమార్‌రెడ్డిగారు అడ్డువస్తారు. రాష్ట్రంలో వైద్య విభాగం తీవ్ర అనారోగ్యంతో ఉంది. అందుకుగాను ప్రభుత్వాన్ని వెంటనే కోరేదేమంటే, ఆరోగ్యశాఖామంత్రిగా ఒక డాక్టర్‌ని పెట్టాలి. వైద్య విభాగంలోని అనారోగ్యాన్ని తీయాలంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ఒక డాక్టర్ వైద్య శాఖామాత్యులుగా కావలసి ఉంది. ఈ రంగానికి సంబంధించి 2005-06 ముసాయిదాలో రు.1,753 కోట్లు కేటాయించారు. అందులో రు.146 కోట్లు పెంచినట్లు ప్రకటించారు. ఈ పెంచిన బడ్జట్ గత సంవత్సరంతో పోల్చి చూస్తే, బడ్జట్ పెరిగింది. ఇదంతా మేజర్ బడ్జట్. ప్రభుత్వ జీతభత్యాలకు ఈ రోజు సరిపోయే పరిస్థితి ఉంది. ఈ రోజు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు, ఫ్యామిలీ వెల్ఫేర్, ఏ.పి.హెల్త్ అండ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, ఫ్యామిలీ ప్లానింగ్ మొదలైన అనేక ప్రధానమైన డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. సరైన కోఆర్డినేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. పిహెచ్‌సిఎస్, డియంఇ, వైద్య విధాన పరిషత్తులలోకానీ ఈ రోజు 2,250 పైచిలుకు డాక్టర్ పోస్టులకు ఖాళీలు ఉన్నాయి. అందులో డి.యం.ఇలో 220, డి.హెచ్.ఎస్‌లో 1000 డాక్టర్ పోస్టులు భర్తీ చేయడం కోసం ప్రభుత్వం అంగీకరించిందని చెప్పింది. అందులో క్రైటీరియా డియంఇ., కి, డిహెచ్ఎస్‌కి సంబంధించి చూస్తే, క్రైటీరియా ఒకటే. డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ చేయాలనుకున్నారు. డాక్టర్ లేకుండా ఫెసిలిటీస్ ఎలా ఉంటాయి? డిహెచ్ఎస్‌లలో డియంఇలలో ఒక్ క్రైటీరియా ఉంది. ఇది ఏ విధంగా కోఆర్డినేషన్ ? డిహెచ్ఎస్‌లలో ఇంకొక 100 పోస్టులకు నోటిఫికేషన్ వస్తే, 2000 అప్లికేషన్స్ వచ్చాయి. ప్రభుత్వం డాక్టర్ పోస్టులకు అడ్వైర్‌టైజ్‌మెంట్ చేసింది. అందులో అప్లికేషన్స్ 50 శాతం కూడా పెట్టుకోవడం లేదు. అప్లికేషన్స్ పెట్టుకున్న తరువాత సెలెక్షన్ 35 శాతం కూడా రావడం లేదు. అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చినా కూడా రావడానికి సిద్ధంగా లేరు. ఎందుకు చేరడం లేదు. ఆలోచన చేయాలి. ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది డాక్టర్లు పట్టాలు తీసుకుంటున్నారు. డాక్టర్ పట్టా పొందిన తరువాత తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలలో చెరుతున్నారు. దానికి ఆలోచన చేయాలి. ఎందుకు చేరడం లేదు. కారణం? వారికి డాక్టర్‌కి సంబంధించిన ప్రోత్సాహం మనం కల్పిస్తున్నామా అనేది ఈ రోజు ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎందుకు అనేది పరిశీలన చేయాలి. గత ప్రభుత్వం ఒక టాస్క్‌ఫోర్స్ పెట్టింది. ఒక రెకమెండేషన్ ఇచ్చింది.అందులో డాక్టర్‌కి సంబంధించిన పే స్కేల్స్, సిజిహెచ్ఎస్.,డాక్టర్‌తో సమానంగా పే స్కేల్స్ ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ సూచనలు ఇచ్చింది. దానిని ఏమైనా ఇంప్లిమెంట్ చేస్తున్నారా? డాక్టర్ లేకుంటే హాస్పిటల్ ఉండదు. డాక్టర్ అవసరం ఉంది. ప్రధానంగా ఈ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శాలలు, ఉప కేంద్రాలు, డిస్పెన్సరీలు, సంచార వైద్య శాలలు మొత్తం అన్నీ కలిపి 14,612 సెంటర్స్ ఉన్నాయి. వీటికి ఎంత మంది డాక్టర్లు, ప్యారా మెడికల్ స్టాఫ్, కావాలి. దానిని ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. మెడికల్ కాలేజీలలో 270 సీట్లు రద్దు కావడం జరిగింది. ఎందుకు రద్దు అయ్యాయి. ఛాలెంజ్‌కి సంబంధించింది. 270 మెడికల్ సీట్లు మన రాష్ట్రంలో రద్దు చేసినా, మెడికల్ కౌన్సిల్ దీని పునరుద్ధరణ కోసం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదనే ఆలోచన ప్రభుత్వం చేయాలి. ఫ్యామిలీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ టార్గెట్ గత సంవత్సరంతో పోలిస్తే తగ్గుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేసి ఈ టార్గెట్ పెంచడానికి ప్రయత్నం చేయాలి. చిన్న పిల్లలకు సంబంధించి ఇమ్యునైజేషన్, మలేరియా, టి.బి.కంట్రోల్, లెప్రసీ మొదలైన వాటికి సంబంధించి ప్రికాషన్స్ చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఈనాడు హాస్పటల్స్‌లో మందులు లేవు. ఈ రోజు మందులకు సంబంధించి చూస్తే, గత ప్రభుత్వం రు.100 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుతం రు.146 కోట్లు కేటాయించమని మంత్రిగారు చెప్పారు. ఇందులో మందుల కొనుగోలు విషయంలో పెద్ద

ఎత్తున భాగోతం జరుగుతోంది. నిబంధనల ప్రకారంగా కంపెనీ నుండి కొనవలసి ఉంటే, అవినీతికి పాల్పడే డిస్ట్రిబ్యూటర్స్ నుండి కోట్లాది రూపాయల మందులు నాసి రకంవి కొంటున్నాము. వాటిని ఎవరికి ఇస్తున్నామంటే, పేద ప్రజలకు ఇస్తున్నాము. కొంటున్న మందుల నాణ్యత పరిశీలించాలి. నాణ్యత మందులు కొనుగోలు చేయాలి. ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించడం లేదు. డిపార్ట్‌మెంట్‌లో పెద్ద లాబీ ఉంది. ఏ కంపెనీ నుండి కొంటారో లిస్ట్ ప్రిపేర్ చేసేలోపు మెడిసిన్స్ కొంటున్నారు. ఈ ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించాలి. ఆంధ్రప్రదేశ్ మెడిసిన్స్ తయారిలో మూడవ స్థానంలో ఉంది.

మ. 12.40

మన రాష్ట్రానికి సంబంధించిన కంపెనీల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కంపెనీలో తయారయ్యే నాసిరకం మందులను కొనుగోలు చేస్తున్నారు. ఆ కంపెనీల పేర్లు కేవలం లెటర్‌ప్యాడ్స్‌పైన మాత్రమే ఉంటాయి. ఈ విషయాన్ని కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, యోగ వివిధ వైద్యాలకు సంబంధించి, భారతీయ మెడిసిన్స్‌కి, ఒక శాఖ ఉంది. పనికి రాని ఆఫీసర్‌ని అక్కడ వేశారు. ఇండియన్ మెడిసిన్ అంటే ప్రభుత్వానికి ఖాతరు లేదు. ఏ ప్రభుత్వానికి ఇంట్రస్ట్ లేదు. మొత్తం మెడికల్ డిపార్ట్‌మెంట్ అంతా అలోపతికి సంబంధించిన విభాగాలే డామినేట్ చేస్తున్నాయి. ఈ ఇండియన్ మెడిసిన్‌కి సంబంధించిన మెడిసిన్స్‌కి ఏ రకమైన ప్రోత్సాహం లేదు. బడ్జెటులో నిధులను చాలా తక్కువగా కేటాయిస్తున్నారు. ఆసుపత్రుల్లో డాక్టర్లు ఉండరు. డైరెక్టరు ఉన్నారు. కానీ ఆయన ఎప్పుడు ఉంటారో తెలియదు. ఉన్నా ఎవరైనా వెళితే మాట్లాడే పరిస్థితి ఉండదు. ముఖ్యమంత్రి గారు ఈ శాఖలో ఏ ఏ ఖాళీలు ఉన్నాయని అడిగితే కూడా రిపోర్టు పంపలేదు. చార్మినార్ దగ్గర ఆయుర్వేద ఆసుపత్రి, టీచింగ్ వైద్యశాల కూడా ఉంది. ఇది నిజాం కాలం నాటిది. దాంట్లో 140 బెడ్స్ ఉంటే, 40 బెడ్స్ ఎటు తీసుకువెళ్లారో కూడా తెలియదు. వంద బెడ్స్ ఉన్న ఈ ఆసుపత్రిని షిఫ్ట్ చేస్తామని అంటున్నారు. ఆ ఆసుపత్రి ఎక్కడకి వెళుతుంది. పాత పట్టణంలో ఉన్న ఎంతోమంది మైనారిటీ సోదరులు ఆ ఆసుపత్రికి వస్తారు. మా హస్పటల్‌కి పేషంట్స్ రాకపోతే, మేము ఎవరిపై ఎక్స్‌పరిమెంట్స్ చేయాలా అని మెడిసిన్ చదివే విద్యార్థులు అడుగుతున్నారు. ఈ ఆసుపత్రిని ఎక్కడికి షిఫ్ట్ చేస్తున్నారో చెప్పాలి. దీనికి సరైన క్లారిటీ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కమీషనర్ గారు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటి రికమండేషన్స్‌ని,యింప్లిమెంట్ చేస్తారా, లేదా? ప్రభుత్వం చెప్పాలి. ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. అవి ఏ విధంగా ఉన్నాయో రోజూపేపర్‌లో చూస్తున్నాము. కనీస వసతులు లేని ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. డాక్టర్లు లేరు, రోగులు లేరు. ఏ రకంగా ఉన్నాయో ప్రభుత్వమే ఆలోచించాలి. ముఖ్యమంత్రి గారు, ఇంతకు ముందు మంత్రి గారు, చిన్న పిల్లలకు సంబంధించిన ఓపెన్ హార్ట్ ఆపరేషన్స్ చేయిస్తామని చెప్పారు. మంచి పని చేస్తున్నారు. గత ప్రభుత్వం చిన్న పిల్లలకు ఓపెన్‌హార్టు సర్జరీలు చేయలేదు. మేము చేస్తున్నామని చెప్పారు. ఒక విషయంపై ఉద్యమం జరిగింది. ఒక సమస్య బయటకు వచ్చింది. 8 నెలల క్రితం ప్రినిసపాల్ సెక్రెటరీ గారు ఇచ్చిన నోట్ ప్రకారంగా, ప్రతి మెడికల్ కాలేజీలో రెండు కోట్లు ఇస్తే, ఆంధ్ర ప్రదేశ్‌లో పది మెడికల్ కాలేజీలు ఉన్నాయి. రూ.20 కోట్లు ఇచ్చినట్లైతే అక్కడ చిన్న పిల్లలకు సంబంధించిన, హార్టు సర్జరీస్ చేయడానికి, మౌలిక వసతులు కల్పిస్తామని అంటున్నారు.......

బెల్......బెల్.....

అధ్యక్షా, ముగిస్తాను. ఇది చిన్న పిల్లలకు సంబంధించిన విషయం. బర్త్‌లో 8 శాతం మంది గుండె జబ్బులతో పుడుతున్నారని ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారు ముఖ్యమంత్రి గార్కి రిపోర్టు ఇచ్చారు. లక్షమంది చిన్న పిల్లలు ఈ రోజు గుండె జబ్బులతో బాధ పడుతున్నారు. వీరి గురించి, ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్ రూ.8కోట్లు పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరిన్ని కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. డబ్బు ఉన్న వారు ఏదో రకంగా ఆపరేషన్ చేయించుకొంటారు. పేద పిల్లల ఆపరేషన్స్

ప్రభుత్వం చేయాలి.  మీరు 12 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికే గుండె ఆపరేషన్స్ చేయిస్తామని అంటున్నారు.  ఆ పై వయస్సు వారికి చేయడంలేదు.

ఛైర్మన్ :- దీనిపై జవాబు రాదండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- 0 to 16 సంవత్సరాల చిన్న పిల్లలకు గుండె  ఆపరేషన్ నిమిత్తం అయ్యే ఖర్చుని ప్రభుత్వం భరించాలని కోరుతున్నాను.  రాష్ట్రంలో గుండె ఆపరేషన్ నిమిత్తం ఇంకా 50వేల మంది ఉన్నారు.  బడ్జెటులో  ఒక్కో మెడికల్ కాలేజీకి రెండు కోట్ల రూపాయల చొప్పున ఇవ్వాలి.

యూజర్ ఛార్జీలు  గతంలో వసూలు చేస్తున్నప్పుడు, మీరు దాన్ని రద్దు చేసి  ఆ మొత్తం సొమ్ముని రీఇంబర్స్ చేస్తామని చెప్పారు.  యూజర్ ఛార్జీలను సరైన సమయంలో ఇవ్వడం లేదు. గతంలో క్వార్టర్లీ మెయింటెనెన్స్ ఛార్జీలు ఉండేవి. ఇప్పుడు అవి ఇవ్వడం లేదు.  నేను సిటిలోని కోఠి ఇ.ఎన్.టి. ఆసుపత్రిని విజిట్ చేశాను.  అక్కడ బల్బులు కూడా లేవు.  రీ ప్లేస్ ఎందుకు చేయలేదని అడిగితే, డబ్బు లేదని చెప్పారు. మెయింటెనెన్స్ ఛార్జీలు ఇవ్వకపోవడం వల్ల బాత్‌రూమ్స్ కుడా క్లీన్‌గా ఉండడం లేదు.  కనీస సౌకర్యాలను కల్పించలేకపోతున్నారు.  ఆసుపత్రుల్లో మందులు, ప్యారామెడికల్ సిబ్బంది, తదితర సౌకర్యాలు మెరుగుపరచడానికి చర్యలుతీసుకోవాలి.  ఆసుపత్రుల్లో అడ్వయిజరీ కమిటీలు ఉన్నాయి.  అవి సమావేశం కావడం లేదు.  అన్ని రాజకీయ పార్టీలతో కలిపి, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో అడ్వయిజరీ కమిటీలను వేస్తే, మీటింగ్స్ జరిపి, ఉన్న లోటుపాట్లను సరిదిద్దడానికి, ప్రభుత్వానికి తెలియజేయడానికి  అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్  :- మీరు ముగించండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- ప్రపంచ బ్యాంకు చెప్పింది, మిగతా సబ్సిడీలను తగ్గించినప్పటికీ, వైద్య, విద్యా లపై ఖర్చు చేయాలని ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకు చెప్పింది.  మెడికల్ డిపార్ట్‌మెంట్ గత పది నెలలుగా అనాథగా పెట్టారు.  రాబోయే రోజుల్లోనైనా ఈ శాఖకు నిధులు ఇచ్చి, పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

( మైక్ కట్ చేయబడింది.)

ఉస్మానియా ఆసుపత్రిలో  సి.టి. స్కాన్ లేదు.  లేటెస్టు యిక్విప్‌మెంట్‌ని పెట్టాలి.  రోగులు మందులను బయట నుండి కొనుక్కొంటుంటే ప్రభుత్వ ఆసుపత్రులు ఎందుకు?  ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 12.50

శ్రీ కె. రోశయ్య :  అధ్యక్షా,  ఇది 304 నిబంధనకు సంబంధించిన చర్చ అయినప్పటికీ కూడా బహుశా మెడికల్ అండ్ హెల్త్  డిమాండు మీద చర్చ అయితే కావాలని కోరుకుంటున్నాము.  ఆ తరహాలో అనేక మంది వారి వారి అమూల్యమైన సలహాలు ఇచ్చారు.  వారందరికీ నేను  ధన్యవాదాలు చెబుతున్నాను.  బహుశా డిమాండు మీద  కూడా చర్చ వస్తుంది. రావాలి.  ఇది సమగ్రమైన చర్చ అని నేను  భావిస్తున్నాను.   కొన్ని కొన్ని సూచనలు వారు ఇచ్చారు.  వాటిని మనసులో పెట్టుకుని ఉన్నటువంటి పరిస్థితిని  మెరుగు పరచే ప్రయత్నం చేస్తాను.  మెడికల్  అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంత వరకు బాగుంది, చాలా బ్రహ్మాండంగా  ఉంది.   ఇది అంతా స్వర్గలోకంలోలా ఉందని చెప్పే సాహసం, ధైర్యం నాకు  లేదు.   ఉన్నటువంటి పరిస్థితులను యథాతథంగా , కొంచెం ఒక నాలుగు మాటలు ఎక్కువగానో, తగ్గించో  చెప్పి ఉండవచ్చు.  పరిస్థితిని మాత్రం మెరుగు పరచే అవసరం  ఉంది. ఆ విధంగా  రెండు మాటలు చెబుతాను.   మనకు  అవసరాలు  కోకొల్లలు ఉన్నాయి.   కానీ  నిధులు తగిన

రీతిలో లేవు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు మిత్రులు అక్బరుద్దీన్, మిగిలిన వారు గాని చాలా గట్టిగా చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను.

2004-05వ సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్సులో రూ 1678 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది సరిపోతుంది. జీతాలు పోను, ఎక్విప్‌మెంట్ చూసుకునేందుకు గాని, అదనపు ఎక్విప్‌మెంటు కొనడానికి గాని, సరళంగా మందులు సరఫరా చేయడానికి గాని, హాస్పిటల్ మెయిన్టెనెన్సు బాగు పరచుకునేందుకు గాని ఈ డబ్బు సరిపోతుందని చెప్పడం లేదు. ఉన్నటువంటి పరిస్థితులలో మన వద్ద ఉన్నటువంటి శాసన సభ్యులందరికీ ఎంత డబ్బు ఉన్నదనేది అందరకూ తెలుసు. దీనిలో బ్యాంకు ఎకౌంటు ఒకటి, సెకెండ్ హెడ్ అకౌంటు ఒకటి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఉన్నటు వంటి నిధి ఇది. ఈ నిధులలో మెడికల్ అండ్ హెల్తుకి ఎంత కేటాయించాలి, ఎడ్యుకేషనుకు ఎంత కేటాయించాలి, ఇండస్ట్రీస్‌కు ఎంత కేటాయిం చాలి, పవర్ సెక్టారుకు ఎంత కేటాయించాలి, వెల్ఫేర్ మెజర్సుకు ఎంత కేటాయించాలి అన్నది చూడాలి. మెడికల్ అండ్ హెల్తుకి అదనంగా కావలసి ఉంది. అయితే , దానిని ఎక్కడ కట్ చేసి మెడికల్ అండ్ హెల్తుకి తీసుకువచ్చి చేయడానికి వీలుగా ఉంటుంది అనేదాన్ని గురించి నేనొక్కడినే కాదు, అందరూ జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అని మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం 2005-06 సంవత్సరం ఒకటవ తారీకు ప్రారంభం అయిన తర్వాత రాబోయే సంవత్సరంలో రూ. 1824 కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇది ఫైనల్ అని కాదు. ఉన్న పరిస్థితిలో రూ. 1824 కోట్లు కేటాయించడం జరిగింది. మిత్రులు అక్బరుద్దీన్ చెప్పినట్లుగా 1000 మంది కొత్త డాక్టర్సును రెగ్యులర్‌గా రిక్రూట్ చేయాలని అనుకుంటున్నాం . 1200 మంది నర్సులను రిక్రూట్ చేయాలని అనుకుంటున్నాం. అవసరం ఉంది కాబట్టి రిక్రూట్ చేయాలని అనుకుంటున్నాం . వారికి ఇచ్చే పే మరియు అలవెన్సులు అన్నీ కులిపి చాలా భాగం జీతాలకిందే పోతుంది. అది ఎక్కడ నుంచి వస్తుంది ? అందుకే , రాబోయే ఆర్థిక సంవత్సరంలో వెసులు బాటును బట్టి , అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డిపార్ట్‌మెంట్‌కు ఇతోధికంగా ప్రాధాన్యం ఇవ్వడానికిగాను మేము తప్పకుండా ప్రయత్నం చేస్తాం . ఒక మాట . బహుశా అందరూ అంగీకరిస్తారు అనుకుంటాను. ప్రభుత్వానికి ఎటువంటి అరమరికలు లేవు . మీ వద్ద దాచవలసింది ఏమీ లేదు. ఇక్కడ సభలో చాలా మంది డాక్టర్సు అన్ని పార్టీలకు చెందిన వారూ ఉన్నారు. ఏ పార్టీకి చెందిన వారు అన్నది లేకుండా డాక్టర్సును అందరినీ ఒకరోజు సమావేశపరచడానికి, అలాగే అన్ని పొలిటికల్ పార్టీల తరపునా శాసన సభలో అన్ని పార్టీల వారిని, ఈ శాసన సభ ముగియగానే ఎక్కువ సమయాన్ని తీసుకోకుండా వారందరితో ఒక డే లాంగ్ సెషన్ పెట్టుకుందాం . అప్పుడు అనేక విషయాల మీద వారందరూ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. ఉదాహరణకు ప్రైవేటు హాస్పటల్స్ అన్నవి మష్రూమ్ గ్రోత్‌లా పెరుగుతున్నాయి. వీటిని నియంత్రించ వలసిన అవసరం ఉంది. ఈ నియంత్రణ కోసం 2002 సంవత్సరంలో ఒక చట్టం చేశారు . కానీ నిబంధనలు రూపొందించలేదు. అందువల్ల ఆ చట్టం అమలు లోకి రాలేదు. చట్టానికి నిబంధనలు రూపొందించడంలో మీ అందరి సలహాలను తీసుకోవడానికి మేము తయారుగా ఉన్నాం. ఏ రకమైన నిబంధనలు పెట్టాలి అన్న విషయమై మీ సలహాల అవసరం ఉంది. మందులు ప్రొక్యూర్ మెంట్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుసతున్నదన్న మాట అందరు సభ్యులూ చెబుతున్నారు. దీనిని నియంత్రించవలసిన అవసరం ఉంది. ఎలా నియంత్రించాలో, ఏ సిస్టం ద్వారా మార్చాలో , ఇక్కడున్నటువంటి పరిస్థితుల గురించి ఎగ్జిస్టింగ్ సిస్టం గురించి నిన్న మిత్రులు అందరూ చెప్పారు. హెల్త్ అండ్ మెడికల్, ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ కార్పొరేషన్ ఉంది. వాళ్ల ద్వారా మీరు చేయండని వారు సూచన చేశారు. దానిని గురించి పునరాలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్‌ను ఎఫెక్టివ్‌గా చేసి , ఖజానాకు తూట్లు పడకుండా ఒక్క రూపాయి తక్కువ వస్తే, ఆ రూపాయి పెట్టి మరొక ట్యాబ్‌లెట్ కొని ఒక రోగికి అందించే విధంగా ఆలోచనలు చేయాలని అనుకుంటున్నాం.

అలాగే గ్రామీణ ప్రాంతాలలో 100 కి 75 మంది ఇప్పటికీ ఉంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య సౌకర్యాలు ఏ మాత్రం కూడా తృప్తిగా లేవనే వారి మాటతో నేను నూటికి నూరు పాళ్లూ ఏకీభ విస్తాను. మనకు పిహెచ్‌సిలు 1570 , 164 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. నెంబర్ వన్ అక్కడ డాక్టర్స్ లేరు. పేరా మెడికల్ స్టాఫ్ లేరు. మెడికల్ ఎక్విప్‌మెంట్ లేదు. చాలా చోట్ల ఎక్స్‌రే మెషిన్స్ కూడా లేవు. ఇన్ని లోపాలున్నాయి. గత పది సంవత్సరాల కాలంలో 55 ప్రైయిమరీ హెల్త్ సెంటర్స్‌ను 30 పడకల హాస్పటల్స్‌గా మారుస్తూ, అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ హాస్పటల్స్ అప్ గ్రేడ్ చేయడం అన్నది కాగితం మీద జరిగింది తప్ప , హాస్పటల్స్‌లో అదనపు స్టాఫ్ గానీ, ఎక్విప్‌మెంట్ గానీ, పోస్టులను శాంక్షన్ చేయడం గానీ, పదేళ్లుగా జరగలేదు. నాకు బాగా గుర్తు. 1994 వ సంవత్సరంలో నేను మెడికల్ అండ్ హెల్త్ శాఖను కూడా చూస్తున్న సందర్భంలో మిత్రులు రామి రెడ్డిగారు అనపర్తి నియోజక వర్గం నుంచి ఎన్నికయిన వారు ఉన్నారు. వారు 30 పడకల హాస్పటల్‌ను అప్ గ్రేడ్ చేస్తూ, ఆ బిల్డింగ్‌ని నా చేత ఇనాగరేట్ చేయించారు. వారు నాతో మాట్లాడుతూ, మీరు ఇనాగరేట్ చేసిన బిల్డింగ్ అలాగే ఉంది తప్ప , అక్కడ అదనంగా ఒక్క డాక్టరు గానీ, నర్స్ గానీ రాలేదు. పిహెచ్‌సిలు సవ్యంగా లేవు. ఈ విధంగా ఒక్క అనపర్తే కాదు రాష్ట్రంలో 55 అప్ గ్రేడ్ చేసిన హాస్పటల్స్‌లో దాదాపు అన్నింటి పరిస్థితీ ఇలాగే ఉంది. అందువల్ల రూరల్ సర్వీసెస్‌ను కొంచెం ఇంప్రూవ్ చేయడానికి అందరి సభ్యుల నుంచి సూచనలు కావాలి.

అలాగే డైట్ కూడా చాలీ చాలకుండా ఇవ్వడం జరుగుతోంది అంటున్నారు. ఇప్పుడు ఇస్తున్న దానిలో అయినా సరైన సూపర్‌విజన్ చేయడం గానీ, ఎంతమంది రోగులు ఉన్నారు, ఎంత మందికి డైట్ ఇస్తున్నారు, సంఖ్య ఎంత ఏమిటి అన్న సరైన నిఘా, పర్యవేక్షణ లేకుండా కాగితం చూసి డైట్ చార్జీలు పే చేయడం జరుగుతోంది. అలాగే హాస్పటల్స్‌లో నామ మాత్రంగా అడ్వయిజరీ డెవలెప్‌మెంట్ కమిటీలు ఉన్నాయి. వాటిని వామ్ చేయవలసిన అవసరం ఉంది. వామ్ చేసి , ఇంతకు ముందు కిషన్ రెడ్డి గారు చెప్పిన సూచనలు , సలహాలు మీతో మాట్లాడిన తర్వాత వాటిని ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేయడానికి ఏమిచేయాలి? ఊరికే ఎడ్వయిజరీ కమిటీ డెసిషన్ ఉంటే సరిపోతుందా, డెవలెప్‌మెంట్ కావాలంటే దీనిలో డాక్టర్సు కొంత చొరవ తీసుకుని హాస్పటల్స్‌ను డెవలెప్ చేయడాకి ఎలా చేయాలన్న దానిని గురించి ఆలోచన చేయాలి. ఇవన్నీ కాకుండా 1987 వ సంవత్సరంలో అంటే 1987 తర్వాత రిక్రూట్ అయినటువంటి డాక్టర్స్‌కి బ్యాన్ ఆఫ్ ప్రైవేట్ ప్రాక్టీసెస్ పెట్టారు. కాంపెన్‌సేటరీ అలవెన్సు ఏమీ ఇవ్వలేదు. నాన్ ప్రాక్టీస్ ఎలవెన్సు ఏమీ ఇవ్వకుండా ఉన్నారు. డాక్టర్సు కమ్యూనిటీ నుంచి ఏమంటున్నారంటే మీరు బ్యాన్ అయితే పెట్టారు అలవెన్సు మాత్రం ఇవ్వడం లేదు అని. దాని మీద భిన్నాభిప్రాయాలున్నాయి. వీటిపైన కూడా నేను మిత్రులందరితో కూర్చుని మాట్లాడాలని, అందరి సలహాలు తీసుకోవాలని అనుకుంటున్నాను. ఎన్ని తేడాలు ఉన్నా ఈ విషయాలను గురించి మాత్రం మరచి పోవద్దని అందరికీ మనవి చేస్తున్నాను. అలాగే మన స్టేట్ ఫర్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌లో మొత్తం దేశంలోనే టాప్ లో ఉంది. అనేకమైన బల్క్ డ్రగ్స్ ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు కూడా మనం చేస్తున్నాం . దేశంలో డ్రగ్స్ ఎక్స్‌పోర్టులో ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ టాప్ పొజిషన్ లో ఉంది.

హాస్పటల్స్‌కు సంబంధించి చాలా కాలంగా చాలా ప్రిస్టేజియస్ హాస్పటల్స్ మనకు ఉన్నాయి. అవి ' నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పటల్, ఎమ్ఎమ్‌జె, కేన్సర్ హాస్పటల్, సరోజినీ దేవీ ఐ హాస్పటల్, టిబి హాస్పటల్, మెంటల్లీ రిటార్టెడ్ హాస్పటల్ ' . అలాగే ప్రైవేట్ హాస్పటల్స్ చూస్తే, ' అపోలో, కేర్, కింగ్స్, గ్లోబల్, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూషన్, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ హాస్పటల్ అలాగే పుట్టపర్తిలో సత్య సాయి బాబా నేతృత్వంలో ఒక బ్రహ్మాండమైన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఉన్నాయి. ఇంకా అనేక వస్తున్నాయి. అయితే ప్రైవేట్ హాస్టటల్స్ బాగా వస్తున్నాయి. అక్కడ ఉన్న చార్జెస్‌ను దృష్టిలో పెట్టుకుంటే కామన్ మెన్ , లోయర్ మిడిల్ క్లాస్ వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు. మనం ఎంతో కాలంగా ప్రయత్నం చేస్తున్నాం . ఇందులో ఎక్విప్‌మెంట్ ఇంపోర్టు చేసుకోవడంలో కొన్ని కండిషన్సుకు లోబడి ప్రతి 30 పర్సెంట్ వరకూ ఔట్ పేషెంట్‌కు ఫ్రీగా ట్రీట్ చేస్తామని , 10 పర్సెంట్ ఔట్ పేషెంట్‌గా తీసుకుంటామని అన్నారు. అయితే ఇన్నేళ్లు గా ఒక్క నాడు

కూడా ఇచ్చిన హామీ మేరకు దానిని సరిగా అమలు చేస్తున్నారా లేదా, రిటన్ కమిట్‌మెంట్ మేరకు 30 పర్సెంట్ ఫ్రీ మెడికల్ ట్రీట్‌మెంట్ ఇచ్చారా లేదా అన్నది చూసిన పాపాన పోలేదు.

మ.1.00

అప్పుడు కూడా ఆలోచన చేశాము, ఆలోచన కూడా మిగిలిపోతావున్నది. తరువాత ఆలోచన జరుగుతా వస్తున్నది. నేను లేదని అనను ఒక స్థిరమైన మెకానిజాన్ని ఏర్పాటు చేసుకోలేనందువల్ల ఇబ్బంది వస్తుంది. దీని విషయంలో ప్రయివేటు హాస్పటల్సుని మనం కంట్రోల్ చేయాలి. కంట్రోల్ అనే పదం కొంచెము వారికి అనంగీకారంగా వున్నది. వాటిని ఎట్లా రెగ్యులేట్ చేయాలి? వాటిని ఎలా నడిపించాలి ప్రభుత్వానికి వాటికి మధ్య ఉండవలసిన సంబంధాలు ఏమిటి? ఇవన్నీ కూడా ఆలోచించే నిమిత్తమే మిత్రులు అందరితోను కూడా మాట్లాడాలని నేను అనుకుంటున్నాను. మనకు ఉన్న హాస్పటల్ ఎక్విప్‌మెంటు ఇన్‌అడెక్వేట్‌గా మాట చెప్పారు. నిజమే ఇవాళ ఎక్విప్‌మెంటు చాలా కాస్టుగా తయారు అయినది. అయినప్పటికి మనకు ఉన్న 10 టీచింగ్ హాస్పటల్సులో గాంధీ హాస్పటల్, విజయవాడలో ఉన్న హాస్పటల్ మినహా 8లో కూడా సి.టి.స్కాన్ ఫెసిలిటి వున్నది. మిగిలిన రెండింటిలో కూడా తప్పనిసరిగా 2005లో ఏర్పాటు చేసేదానికి కూడా ఆలోచన చేస్తున్నాము. దానికి కావలసిన ప్రయత్నం కూడా చేశాము అనే మాట మనవిచేస్తున్నాను. ఇన్ని సమస్యలు ఉన్న ఈ సమస్యలు ఒకవైపు సర్దుబాటు చేసుకుంటూ ముందుకు వెళ్తూ ప్రభుత్వం ప్రజలకు వైద్యం ఆరోగ్యం అందుబాటులో ఉంచేదానికి కావలసిన అనేకమైన ప్రయత్నాలు చేస్తున్నాము. మనందరికి తెలుసు ఏప్రియల్ 7వ తేదీన వరల్డు హెల్త్ డేగా సెలబ్రేట్ చేసుకుంటూ వుంటాము. ఈ సంవత్సరం ఏప్రియల్ 7 నుంచి 15 రోజులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకోవాలని కేవలం వరల్డు హెల్త్ డే సెలబ్రేట్ చేయడమే కాకుండా ఆరోగ్య సంబంధమైన విధానాలలో ఎలా మనం ముందుకు వెళ్లాలి, ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలి అనే మాట తప్పనిసరిగా ఆలోచన చేస్తున్నాము. డాక్టర్సు స్ట్రెంథ్ ఎంత ఉండాలి, మనకు ఎంతమంది ఉన్నారు అనే మాట అందరు కూడా మనవిచేశారు. ఇన్‌ఎడిక్వేట్ మాట వాస్తవము. అన్ని క్యాటగిరిస్‌లో కలిపి డాక్టర్సు శాంక్షన్డు స్ట్రెంథ్ 7,110, పనిచేస్తున్న వారు 6.027 వేకెంటుగా 1083 ఉన్నాయి. నర్సెస్ 8,609, పనిచేస్తున్నవారు 7,979 వేకెంట్ 630 ఉన్నాయి. అక్బర్‌రుద్దీన్ ఒక మాట చెప్పారు. ఎకనామిక్ సర్వే ఒక డేటాగా వుంది , మంత్రిగారు చేస్తున్న స్టేట్‌మెంటులో ఇంకోకరంగా వున్నది. ఇంకో డాక్యుమెంటులో ఇంకో రకంగా వున్నది. నేను స్టాటిక్‌గా ఇదే అని చెప్పలేదు. The Economic Survey was conducted on the data supplied some time ago. పరిస్థితులు మారుతుంటాయి. అయితే ఇంత మేజర్‌గా చేంజస్ ఎందుకు ఉన్నాయి అనే మాట చెప్పారు. నేను తప్పకుండా మరొకసారి చూస్తాను. మెడికల్ కాలేజిస్‌కు సంబంధించి విడిగా చూస్తే ప్రొఫెసర్సు శాంక్షన్డు పోస్టులు667. ఇంకా వేకెంటుగాఉన్నాయి 51 అసోసియేట్ ప్రొఫెసర్సు 383 ఉంటే 92 వేకెంటుగా ఉన్నాయి. అసిస్టెంటు ప్రొఫెసర్సు 2363 శాంక్షన్డు స్ట్రెంథ్‌కి144 వేకెన్సీలు ఉన్నాయి. అలాగే డైరక్టర్ ఆఫ్ హెల్త్, కమీషనరేట్, ఎపి వైద్య విధాన పరిషత్తు, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఇవి అన్ని కలిపి డాక్టర్సు కాకుండా ప్యారామెడికల్ స్టాఫ్ కూడా కలిపి శాంక్షన్డు స్ట్రెంథ్ డైరక్టర్ ఆఫ్ హెల్త్‌లో 29,323, వేకెన్సీలు 9,171 ఉన్నాయి. కమీషనర్ ఆఫ్ వైద్య విధాన పరిషత్తు 11,859 శాంక్షన్డు స్ట్రెంథ్, వేకెన్సీలు 3345, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషనలో శాంక్షన్డు స్ట్రెంథ్ 13,527 వేకెన్సీలు 3,121 ఉన్నాయి. అలాగే డ్రగ్సుకు సంబంధించి మెయినటెనెన్సులో 2004-05లో అంటే కేవలం డ్రగ్సు కాకుండా మెయిన్‌టెనెన్సుతోకలిపి 2004-05లో490.99 లక్షల ఖర్చు పెట్టాము. 2005-06లో 532.89 లక్షలు ప్రొవైడ్ చేసినాము. ఇది సరిపోతుందని వాదించేదానికి తయారుగా లేను. అయినా అడిషనల్ రిక్వైర్‌మెంటు ఉన్నది. ఆ రిక్వైర్‌మెంటుని during the course of the year ఎలా సర్దుబాటు చేయాలి అనేది తప్పకుండా ప్రయత్నం చేస్తాను అని మనవిచేస్తున్నాను. పి.జి. అడ్మిషన్సు మిత్రులు ప్రస్తావన చేశారు. Service candidates are given admission in P.G Course - clinical -15% and non-clinical-30%. ఇది గవర్నమెంటు సర్వీస్‌లో జాయిన్‌కావాడానికి ఒకరకమైనటువంటి ఎంకరేజ్‌మెంటుగా పని చేస్తుంది. నేను ఇందాకే చెప్పాను ఎన్ని ఇబ్బందులు ఉన్నా లోటుపాట్లు ఉన్నా కూడా ఈ దేశంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది ప్రజానీకంలో లైఫ్ ఎక్స్‌పెటన్సీ పెరిగింది 1947లో ఫిమేల్ 32.7 ఉన్నది మేల్ 32.4 ఉన్నది . 2001 సెన్‌సెస్ ప్రకారంగా ఫిమేల్ లైఫ్ ఎక్స్‌పెటన్సీ 63.4కు పెరిగింది, మేల్ 62.4 పెరిగింది ఈ

పెరుగుదల వుంది కాబట్టి బాగుంది అనే మాట వాదన కాదు. ఉన్నటువంటి ఇబ్బందులు ఉన్నా కొంత పురోగతినిసాధిస్తున్నాము. అనే మాట మాత్రము మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు బాధ్యతలు తీసుకొన్న తరువాత హాస్పటల్ సూపరెంటెండెంట్సుకి అందరికి కూడా మేనేజ్‌మెంటు సమన్యాయంగా ఉండాలి క్లీన్లీస్ బాగా ఉండాలని స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. అదే కాకుండా రెండు ఏరియాల్లో ఫోకస్ చూపించాలని పేషెంట్సుతో, ఫ్రెండ్లీగా ఉండాలని ప్రొసిజర్సు సింప్లైఫై చేసి ఇబ్బందులు ఉన్నా పరిస్థితులను కల్పించాలని, అలాగే ఇన్‌టెన్‌సివ్ డ్రైవ్ మీరు చెప్పిన ఏప్రియల్ 7, వరల్డు హెల్త్ డే నుంచి ఒక 15 రోజులు అంటే ఏప్రియల్ 22 వరకు ఇన్‌సెంటీవ్ డ్రైవ్ పెట్టాలని ఆలోచిస్తున్నాము అనే మాట వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. మిత్రులతో సలహాలు తీసుకొని సాధ్యమైనంత త్వరలో అంటే సెషన్ డేస్‌లోపిలవడానికి అభ్యంతరం లేదు కాని ఒక వైపున సెషన్ జరుగుతావుంటే మరొకవైపు కాన్‌సెంట్రేషన్ మిత్రులు కూర్చోడానికి ఆలోచించే దానికి వ్యవధి చాలదు అనే ఉద్దేశ్యంతో సెషన్ ముగిసిన తరువాత, వారం, పదిరోజుల ముందే మీకు ఇన్‌ఫార్మ్‌చేసి మిమ్ములను అందరిని పిల్చి మీ సలహాలు తీసుకొని మీ సలహాలకు అనుగుణమైనటువంటి విధానాన్ని రూపొందించి ఈ డిపార్టుమెంటుని ఇతోధికంగా మెరుగుపర్చేదానికి ప్రయత్నం చేస్తాను అనే మాట మనవిచేస్తున్నాను. ఈ లోపాలు సరిదిద్దుకుంటే భవిష్యత్తులో కొంచెమొ ఆశాజనకమైన పద్దతుల్లో వెళ్తామని మనవిచేస్తున్నాను.

డా.సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట): అధ్యక్షా, ఈరోజు ముఖ్యంగా గుండెజబ్బులు ఉన్న పిల్లల తల్లిదండ్రులు అందరు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికి రుణపడి ఉన్నారు. వైద్యోనారాయణోహరి అన్నారు. వైద్యులు దేవునితో సమానం ముఖ్యమంత్రిగారు ముందుగా వైద్య వృత్తిని చేసి ఈ చిన్న పిల్లలకు కన్‌జన్‌టల్ హార్ట్ డిసీజస్ ఉన్నాయి, ఒక వైద్యునిగా ఆయన స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిన వెంటనే చర్యలు తీసుకొన చిన్న పిల్లలు రేపటి భావి పౌరులుగా ఎదగాల్సిన ఎందరో చిన్నారులు పుట్టకతోనే కన్‌జన్‌టల్ డిసీజస్‌తో బాధపడుతూ చిన్న వయస్సులోనే నేల రాలిపోతున్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని దాదాపు 945 చిన్నారులకు 8 కోట్ల రూపాయలు ఖర్చుతో ఈ గుండె జబ్బు నివారణకై శస్త్ర చికిత్స చేయించడం జరిగింది.
మ.1.10

గత ప్రభుత్వం "వైద్యో నారాయణో **హరి**" బదులుగా " వైద్యో నారాయణో **హరీ**" అనిపించారు. గ్రామీణప్రాంతాలలో పనిచేయాలంటే వైద్యులు వెళ్లటంలేదు. రెగ్యులర్ పోస్ట్‌లలో కాకుండా వైద్యులను కాంట్రాక్ట్ బేసిస్‌మీద నియమించటంవలన చాలామంది ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లటానికి సుముఖత చూపటంలేదు. అందువలన అక్కడి ప్రజలకు సక్రమమైన వైద్య సేవలు అందటంలేదు. గత ప్రభుత్వంచేసిన కొన్ని విధానపరమైన తప్పిదాలవల్ల ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు సక్రమంగా లేవు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు చొరవ తీసుకుని పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని గవర్నమెంట్ జనరల్ హాస్పటల్స్‌లో వైద్యసౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో ఉన్నారు. అటువంటి సంకల్పం పూనిన రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి రాష్ట్ర ప్రజలందరి తరపున కృతజ్ఞతలు. గ్రామీణ ప్రాంతాల్లో యాక్సిడెంట్స్ జరిగినప్పుడు, తీవ్ర రక్తస్రావం జరిగినప్పుడు వెంటనే బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్‌చేసే సౌకర్యం కల్పించాలి. 35,000 మందికి ఒక పి.హెచ్.సి. ఉండవలసిన అవసరం ఉండగా 35,000 కాదు 1,60,000 జనాభాకు ఒక పి.హెచ్.సి. ఉంటోంది. ఈస్ట్‌గోదావరి జిల్లాలోని ఆలమూరు కాన్‌స్టిట్యుయెన్సీలో 1,60,000 మందికి ఒక పి.హెచ్.సి. ఉన్నది. ఏజన్సీ ప్రాంతంలో 20,000 జనాభాకు ఒక పి.హెచ్.సి. ఉండాలి. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణివల్ల ఈరోజు చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పి.హెచ్.సి.లలో అరకొర వైద్యసదుపాయాలు ఉన్న విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ డబ్బును కేటాయించారు. హెల్త్ అనేది చాలా ఇంపార్టెంట్, ఎవ్వరూ కాదనలేరు. Sound mind in sound body. Sound body can do the sound work. ఫిజికల్‌గా, మెంటల్‌గా, సోషల్‌గా బాగ ఉన్నప్పుడే మనం healthyగా ఉంటాము. ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యవల్ల, దాదాపుగా 26 మేజర్ ప్రాజెక్ట్‌లు కట్టడానికి ప్రతినపూనడంవల్ల రాష్ట్రం హరితాంధ్రప్రదేశ్

అవుతుందని అంటున్నారు. దానితో హెల్త్ ఆంధ్రప్రదేశ్ కూడా వచ్చే అవకాశం ఉన్నది. ఫుడ్, న్యూట్రిషన్, ఎన్విరాన్‌మెంట్‌లకు హెల్త్‌తో సంబంధం ఉన్నది కాబట్టి రాజశేఖరరెడ్డిగారు పేదరికం పోగొట్టటానికేకాక ఆరోగ్యాలను పరిరక్షించటానికి కూడా ఎన్నో చర్యలు చేపడుతూ రాష్ట్రాన్ని హెల్త్ ఆంధ్రప్రదేశ్‌గా చేసే కృతనిశ్చయంతో ఉన్నందుకు వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్): అధ్యక్షా, ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం ప్రజలయొక్క ఆరోగ్య రక్షణ. 9 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనా కాలంలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను పూర్తిగా నిర్వీర్యంచేసి కేవలం 9 నెలల లోపే చక్కదిద్దాలని కిషన్‌రెడ్డిగారు అంటే అది ఏవిధంగా సాధ్యం? స్వతహాగా డాక్టర్ అయినటువంటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి అన్ని విషయాలు తెలుసు. మనిషికి అతి ముఖ్యమైనది కంటిచూపు. సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం దాదాపుగా 50,000 కంటి ఆపరేషన్స్ అవుతాయి. అక్కడ ఆప్టీషియన్స్, పారామెడికల్ స్టాఫ్ సరిగాలేరు. 8 మంది ఆప్టీషియన్స్ ఉండవలసిన చోట ఇద్దరు మాత్రమే ఉన్నారు. నర్సెస్ అయితే లేనేలేరు. పేదవారు కార్పొరేట్ హాస్పటల్స్‌కు పోలేరు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేదప్రజలకు ఆరోగ్యాన్ని వారి ముంగిటికి తీసుకుపోవలసిన అవసరం ఉన్నది. గ్రామాల్లో ఉండే పి.హెచ్.సి.లు, సబ్‌సెంటర్లలో మందుల కొరత తీవ్రంగా ఉన్నది. హైదరాబాద్ మరియు ఇతర ప్రధాన పట్టణాల్లో ఉండే ప్రజలకే ఈ వైద్య సౌకర్యం ఉందిగాని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి వైద్య సౌకర్యం అనుకున్న రీతిలో దొరకటంలేదు.

పుండు ఒకచోట ఉంటే మందు మరొకచోట పెడుతున్నారు. 1987లో అప్పటి ప్రభుత్వం జి.ఓ.374 ఇష్యూ చేయటం జరిగింది. దీని ప్రకారం దాదాపు 9,000 మంది డాక్టర్స్ అప్పుడు అపాయింట్ అయి ఉంటే దాదాపు 5,500 మంది లీవ్‌పెట్టి వెళ్లిపోయారు. దీనికి ప్రధాన కారణం ఏమంటే ప్రాక్టీసింగ్ చేయని డాక్టర్స్‌కు కూడా ఈయొక్క ఎలవెన్స్ తీసేస్తున్నారు. దీనివలన దాదాపు 68% డాక్టర్స్ వారి వైద్య వృత్తిని చేయలేకపోతున్నారు. ఈ జి.ఓ.374ను తక్షణం రద్దుచేస్తే డాక్టర్స్ గ్రామీణ ప్రాంతాలకు కూడా వెళ్లి వైద్యం చేయటానికి వీలుంటుంది. తద్వారా అందరికీ వైద్యం అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నడిబొడ్డులో కొన్ని కోట్ల ఖర్చుతో కట్టినటువంటి గాంధీ హాస్పటల్‌లో ఎమ్.ఆర్.ఐ., సి.టి. స్కానింగ్‌లు అందుబాటులో లేవు. దీనికొరకు ఉస్మానియా ఆసుపత్రికి పంపిస్తున్నారు. ఆ రోజు వ్యాన్‌లో చోటు లేకపోతే మరుసటి రోజు, మరుసటి రోజుకూడా లేకపోతే ఆ మరుసటి రోజు వెళ్లాల్సి వస్తోంది. రోగులకు దీనివలన చాలా ఇబ్బంది అవుతోంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ హాస్పటల్‌లో ఈ ఫెసిలిటీస్ తప్పనిసరిగా కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, నేను జీరో అవర్‌లో కూడా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. మావద్ద ఉన్న ఎమ్.జి.ఎమ్. హాస్పటల్ 4 జిల్లాలకు వైద్య సేవలు అందిస్తోంది. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్‌లనుండి ఈ హాస్పటల్‌కు రోగులు వస్తూంటారు. 690 పడకలతో ఉన్న దీనిని 1000 పడకలకు పెంచుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జి.ఓ. ఇవ్వటం జరిగింది. దానికి ఫండ్స్ కేటాయింపు విషయమైన మన ముఖ్యమంత్రిగారు జిల్లాకు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకువెళ్లగా సుమారు రు.100 కోట్లు మంజూరుచేస్తున్నానని ఎనౌన్స్‌చేశారు. ఇప్పటికి మూడు, నాలుగు నెలలు అవుతోంది. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరుచేయబడలేదు. దయచేసి మంజూరుచేయించాలని రోశయ్యగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. కేన్సర్ యూనిట్ మూతపడి దాదాపు 8 నెలలు అవుతోంది. కేన్సర్ యూనిట్ పూర్తిగా మూతపడిపోయింది. దయచేసి దానిని కూడా ఓపెన్ చేయించాలి. డాక్టర్స్ కూడా లేరు. ఎక్స్‌రే క్లినిక్‌లో 5 మెషీన్స్ ఉన్నాయి. 5 మెషీన్స్ కూడా మూతపడ్డాయి. ఏవీ కూడా పనిచేయటంలేదు. ఎక్స్‌రేకోసం బయటకు వ్రాయటం జరుగుతోంది. దయచేసి అది బాగుచేయించాలని కోరుతున్నాను. కుక్కకాటుకు మందులు లేక సుమారు 8 నెలలు అయినది. ఒక్క ఇంజక్షన్ కూడా ఎమ్.జి.ఎమ్.కు సప్లై చేయబడలేదు. చాలామంది బీదవారు ఇబ్బందులుపడుతున్నారు. దయచేసి వాటిని సప్లైచేయించాలి. పారిశుద్యం పూర్తిగా లోపించినది. దీనిపై కూడా శ్రద్ధ వహించాలి. అదేవిధంగా హాస్పటల్ పూర్తిగా అవినీతిమయం

అయిపోయినది. దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. గతంలో దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావటం జరిగింది. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఎమ్.జి.ఎమ్.కు సి.టి. స్కాన్ సమకూర్చే విషయం చాలా రోజులనుండి పెండింగ్‌లో ఉన్నది. ఇది గతంలో ఎప్పుడో మంజూరు అయినది. ఇప్పటివరకు ఫిక్స్‌చేయులేదు. స్కానింగ్ యంత్రం నడుస్తోంది. అయితే గతంలో సుమారు రోజుకు 20 మందికి స్కానింగ్ తీసేవారు. ఈరోజు 5 మందికి కూడా స్కానింగ్ తీసే పరిస్థితిలో లేదు. దానిని కూడా బాగుచేయించాలి. ముఖ్యమంత్రిగారు ఎమ్.జి.ఎమ్. హాస్పటల్‌ను స్వయంగా సందర్శించి హామీ ఇవ్వటం జరిగింది. గతంలో 8 నెలల క్రితం ఎమ్.జి.ఎమ్. పరిస్థితి ఏవిధంగా ఉన్నది, ఇప్పుడు ఏవిధంగా ఉన్నదనేది రోశయ్యగారు ఒక నివేదిక తెప్పించుకుని పరిశీలించాలి. గతంలో అక్కడకు రోజు 1100 మంది పేషెంట్స్ వస్తే ఈనాడు రోజుకు 350 నుండి 400 మంది మాత్రమే వస్తున్నారు. దీనికి కారణం ఏమిటి? రాష్ట్రంలోని అన్ని హాస్పటల్స్‌లోనూ ఇదే పరిస్థితి ఉన్నది. ప్రత్యేక శ్రద్ధతీసుకుని ఈ హాస్పటల్‌ను బాగుచేయించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మ.1.20

అధ్యక్షా, ఇనుగుర్తిలోని పి.హెచ్.సికి టెండర్స్ పిలిచి సంవత్సర కాలం అయ్యింది. ఇంతవరకు ఆ పనులు మొదలుపెట్టలేదు. వాటిని ఇప్పటికైనా మొదలుపెట్టాలని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్: ఇది 304 అని మీకందరికి తెలుసు. 304 మీద రోజంతా మాట్లాడతామంటే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మీరు గడియారం వైపు చూస్తే ఎలా? వైద్యసౌకర్యాల గురించి దయచేసి చూడండి. నేను ఉపన్యాసాలు మాట్లాడను. మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీదనే క్లారిఫికేషన్స్ అడుగుతాను. సి.టి. స్కాన్స్ గాంధి ఆస్పత్రిలో తప్ప అన్ని చోట్ల ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. కాని ఇది వాస్తవం కాదు. నాకు తెలిసినంతవరకు వరంగల్, కర్నూల్, కింగ్ జార్జ్, విజయవాడ ఈ హాస్పిటల్స్ అన్నింటిలో లేదు.మరి ఈ మధ్య కాలంలో పెట్టారేమో నాకు తెలియదు. ఉస్మానియాలో మాత్రం ఒకటే ఉంది. రెండవది కావాలని డిమాండ్ ఉంది. అదే విధంగా యం.ఆర్.ఐ స్కాన్ నిమ్స్‌లో తప్ప ఎక్కడా లేదు. నిమ్స్‌కి రిఫరల్ చేసి పంపిస్తే, వారు చెయ్యడం లేదు. ఎందుకంటే అది పెద్ద కార్పొరేట్ హాస్పిటల్. కాబట్టి మీరు ఉస్మానియాలో ఇంకొకటి ఇచ్చే విషయం ఆలోచించండి. ఇక యాంటీరేబీస్ వాక్సిన్‌కి సంబంధించి ఒకొక్క వాక్సీన్ ఒకొక్క పేషెంట్‌కి 90 రూపాయలు అయ్యేవి. అయితే, డబ్ల్యు.హెచ్.ఒ దీనిని బ్యాన్ చేసారు కాబట్టి ఇప్పుడు టిశ్యూ కల్చర్‌తో చేస్తున్నారు. గతంలో కోటి రూపాయలు దీని కోసం ఇచ్చేవారు. ఇప్పుడు ఈ టిష్యూ కల్చర్ వల్ల వంద కోట్లు అవుతుంది. కాని, బడ్జెట్ ఏమో పదికోట్లే పెట్టారు. బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. కుక్కలు కరవడం వల్ల సరియైన మందు అందుబాటులో లేక చాలామంది చనిపోతున్నారు. అందుకే నేను చెప్పేదేమిటంటే, మనకు ప్రివెంటీవ్ మెడిసిన్‌కి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. వంద కోట్లు కేటాయించి దాని ద్వారానే ఈ వాక్సిన్‌ను టిష్యూ కల్చర్ ద్వారా తయారు చేయించవలసిన అవసరం ఉంది. ఇక స్పారా మెడికల్ సిబ్బందికి సంబంధించి విష జ్వరాలు, వాంతులు మొదలైన వాటికి వీళ్లు వైద్యం చేసే పరిస్థితి ఉంది. జి.ఒ. 259 మరియు ఇతర జిఒలు 2001-2002 లో తెచ్చిన రెండు జిఒల ప్రకారం వీరిని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడు వేల మంది విషయంలో రోస్టర్ ఫాలో అయ్యారు, ఎంప్లాయిమెంట్ ద్వారానే వచ్చారు. డి.ఎస్.సి ద్వారా కూడా వీళ్లు సెలక్ట్ అయ్యారు. వీరు కాంట్రాక్ట్ ఉద్యోగుల్లా కాదు. వీళ్లను వాళ్లతో ముడిపెట్టవలసిన అవసరం లేదు. గతంలో రెగ్యులరైజ్ చేసిన సాంప్రదాయాలు ఉన్నాయి. ఇప్పుడు వీరిని తొలగిస్తామన్న కారణంగా అభద్రతా భావానికి లోనై వారు సర్వీసు కూడా చెయ్యలేకుండా ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వీరి సంగతి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక ఖాళీ పోస్టులకు సంబంధించి మందుల కొనుగోలుకి సంబంధించి అన్నింటికి ఒకటే రామబాణమని పెద్దలు రోశయ్య గారు చెబుతున్నారు. కాని ఇది మంచిది కాదు. అందుకే, అందరు ఫ్లోర్ లీడర్సు ఎం.ఎల్.ఏలను డాక్టర్లను పిలిచి తక్షణమే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాల పై తనిఖీ

చెయ్యవలసిన అవసరం ఉంది. ఇక 304 జి.ఒ విషయానికి సంబంధించి దానిని తీసివెయ్యాలి. డాక్టర్ ప్రాక్టీసు చేసుకోడానికి ఎలవ్ చెయ్యాలి. వారు ప్రభుత్వ సర్వీసుకి ఎటువంటి భంగం కలగకుండా ప్రైవేట్ ప్రాక్టీసుకి ఎలవ్ చెయ్యాలి. ఇక నిమ్స్ సంగతి ఒకసారి ఆలోచించాలి. ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్ నుండి పోయినా సరే ఆపరేషన్లు చేయడం లేదు. నా నియోజక వర్గంలోని మంగాపురం, ఆమనగల్లు తదితర గ్రామాల నుండి పేషెంట్లను పంపినప్పటికీ ఆపరేషన్ చేయనందు వల్ల దాదాపు అయిదారు మంది చనిపోయారు. దీనిని ఎలా నియంత్రిస్తారు? ఇకపోతే ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బాగు చెయ్యాలంటేడబ్బు మరింత ఇవ్వాలి. బడ్జెట్ అలకేషన్ లేకుండా సౌకర్యాలు కాని సేవలు కాని మెరుగు పడవు. ఇక సి.టి. స్కాను, యం.ఆర్.ఐ స్కాను తదితర ఎక్విప్‌మెంట్స్ సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని చూడడానికి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రతి రెండు మాసాలకు ఒకసారి రెవ్యూ చెయ్యవలసిన అవసరం ఉంది. ఇంతవరకు వీటి గురించి రెవ్యూ చేసిన దిక్కే లేదు. మేమందరం సహకరిస్తాము. ప్రభుత్వం ఆస్పత్రులలో సరైన సేవలు అందించడానికి అవసరమైన సౌకర్యాల కల్పించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ప్యారా మెడికల్ సిబ్బంది ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటున్నారు కాబట్టి ఏ రకంగా గొడవ జరిగినప్పటికీ ప్రభుత్వం మీద ఆ బాధ్యత ఉంటుంది. కాబట్టిఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా క్లారిఫికేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడేషన్ చేసిన విషయాల గురించి చెప్పారు. వాస్తవానికి మా దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న ముప్పై పడకల్ సివిల్ హాస్పిటల్‌ను యాభై పడకల హాస్పిటల్‌గా మార్చి దాదాపు రెండు సంవత్సరాలు అయ్యింది. పేరుకే అది యాభై బెడెడ్ హాస్పిటల్ తప్ప అక్కడ బెడ్స్ లేవు. అక్కడ డాక్టర్స్ కూడా లేరు. కనీసం సివిల్ సర్జన్ పోస్టు కూడా ఇంతవరకు ఫిలప్ చెయ్యలేదు. కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని అక్కడ యాభై పడకల బెడ్స్ కల్పిండంలోనూ సివిల్ సర్జన్ పోస్టును ఫిలప్ చెయ్యడంలోనూ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఉస్మానియా హాస్పిటల్‌కి సంబంధించి యాభై లక్షల రూపాయల సిక్‌నెస్ ఫండ్ ఉండేది దానిని ఖర్చు పెట్టారా లేదా? ఖర్చు పెడితే, దేనికి ఖర్చు పెట్టారో చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వ హాస్పటల్స్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన సెక్యూరిటీని పెట్టి డాక్టర్లపై ఎలాంటి దాడులు, గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు యం. సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ తిరుపతి దేవునికి కళ్లు, చెవులు లేవని చెప్పారు. అదే విధంగా ఇక్కడున్న మన ఎం.ఎల్.ఏలకు కాని మంత్రులకు గాని సర్కారు దవాఖానలను చూడడానికి కళ్లు, చెవులు లేకుండా పోయాయి. ఈనాడు సర్కార్ దవాఖానాలో చాలా అధ్వాన్నకరమైన పరిస్థితులున్నాయి. అందువల్ల, నేను ప్రజాప్రతినిధులందరినీ కోరేదేమిటంటే, మనం కూడా సర్కార్ దవాఖానాలకు వెళ్తే అవి కొంతవరకు ఇంప్రూవ్ అవుతాయి. ఇదే విషయాన్ని గతంలో నా భార్య జ్యోతక్క అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి చెప్పడం జరిగింది. నేను చెప్పేది క్లారిఫికేషన్ అనుకోండి, సలహా అనుకోండి. మనందరరం కూడా we are not showing interest in the Government Hospitals. కాబట్టి మనందరం సర్కార్ దవాకానాలకు వెళ్లాలి. ఇక కార్పొరేట్ హాస్పిటల్స్ విషయానికి వస్తే గతంలో ఇందిరా గాంధి గారు బ్యాంకులను ఏ విధంగా నేషనలైజ్ చేసి మంచి పేరు తెచ్చుకున్నారో అదే విధంగా ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ అన్నింటినీ నేషనలైజ్ చేసి మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు పేరు తెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస రావు (చేర్యాల): అధ్యక్షా, ఇండియన్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ఆయుర్వేద, యునాని మరియు హోమియా పతి ఈ మూడు విభాగాలకు కలిపి ప్రభుత్వం నలభై ఎనిమిది పోస్టుల కోసం జి.ఒ ఇచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాము. అంతకు ముందు కాంట్రాక్ట్ బేసిస్ మీద 120 మంది డాక్టర్లు ఉద్యోగాలలో ఉన్నారు. వాటిని వేకెన్సీలలో

చూపించలేదు. కొత్తగా పిలిచిన దానిలో కూడా పిలవ లేదు. అంటే, వారిని ప్రభుత్వం అబ్జార్బ్ చేస్తుందా లేక మళ్లీ నోటిఫికేషన్ పిలుస్తుందా చెప్పాలని కోరుతున్నాను.

SMT. CHRISTINE LAZARUS (Nominated): Thank you very much, Sir. According to the C.P.W.D. rules, all Government buildings must be built barrier-free. Through you I request the Hon'ble Minister to see that all the hospital buildings have barrier-free accessibility, particularly for the disabled and other services. Thank you Sir.
మ 1.30

డా. ఎస్. శైలజానాథ్ : సార్, బేసిక్‌గా నేను ఒక గవర్నమెంటు డాక్టర్‌గా పని చేసి , గవర్నమెంటు డాక్టర్ల సంఘ నాయకునిగా వుండి ఇక్కడికి వచ్చాను. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండి ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి పూనుకుంది. దాంట్లో భాగంగానే మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో వున్న డాక్టర్ల యొక్క మోరల్ వ్యాల్యూస్‌ను, మోరల్ స్ట్రెంగ్తును దెబ్బతీసింది. అంతేకాదు రుణాలు ఇచ్చే సంస్థల యొక్క షరతులకు లోబడి ప్రభుత్వ వైద్య రంగాన్ని వదిలించుకోవాలనుకుంది. పిహెచ్‌సి లను కూడా ప్రైవేటైజ్ చేయడం కోసం గతంలో వాటిని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలనే ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం అంటే కంటిన్యుయస్ ప్రాసెస్ కాబట్టి ఈ ప్రభుత్వం కూడా అదే ఆలోచనలో వుందా? దెబ్బతిన్న డాక్టర్ల మనోబలాన్ని, మనో ధైర్యాన్ని పునరుద్ధరించడం కోసం వారికి ఒక మంచి పే స్కేల్స్‌తో జీతాలు ఇచ్చి వాళ్ల ప్రమోషన్లకు, వాళ్ల పై చదువులకు మంచి అవకాశాలు కల్పించి, ప్రైవేటు ప్రాక్టీసు మొత్తం బ్యాన్ చేసి, వాళ్లకు రూ. 25వేలో, 30 వేలో నెలకు జీతం ఫిక్స్ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చే అవకాశం ఏమైనా వుందా? స్పెసిఫిక్‌గా చెప్పాలి. విజన్-2020 క్రింద గత ప్రభుత్వం అవలంబిస్తున్న హెల్త్ పాలసీని ఏమైనా మార్చుకునే ఆలోచన వుంటే తెలియజేయాలి . లేకపోతే వదిలించుకునే ప్రభుత్వ రంగాల జాబితాలో ఈ వైద్య రంగం కూడా ఏదో ఒక రోజు చేరిపోతుందని తెలియజేస్తూ, నేను అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొత్తకొత్త సలహాలు ఇచ్చారు. ప్రతి సందేహానికి నేను జవాబు చెప్పడానికి రెడీమేడ్‌గా నా దగ్గర సమాచారం లేదు . ఎందుకంటే ఇది 304 కాబట్టి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాం , దీని మీద నిన్నటి నుంచి చర్చ జరుగుతోంది కాబట్టి మరి కొంత సమాచారం సేకరించి గౌరవ సభ్యులు చెప్పారు. గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్యగారు, అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసే డాక్టర్స్, అలాగే కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసే పేరామెడికల్ స్టాఫ్ గురించి చెప్పారు. ఇది అంత హర్షనీయమైన అంశమని నేను కూడా అనుకోవడం లేదు. వెయ్యి మంది డాక్టర్స్‌ను రిక్రూట్ చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం, కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేయడానికి కాదు, రెగ్యులర్‌గా ప్రొసీజరల్‌గా రిక్రూట్‌మెంట్ చేయడానికే నిర్ణయం తీసుకున్నాం . ఇంతవరకు వున్న వారిని ఏమి చేయాలి, వారిని ఎలా సర్దుబాటు చేయాలో ఆలోచించుదాం రేపు . ఏడు వేల మంది పేరామెడికల్ స్టాఫ్ కూడా ఎజిటేట్ చేస్తున్నారు. గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, వాళ్లు కూడా రెగ్యులర్ ఎపాయింటీస్ లాగే అన్ని టెస్ట్‌లు వ్రాసి వచ్చారని చెబుతున్నారు. వాళ్ల పట్ల ప్రభుత్వానికి సంపూర్ణమైన సానుభూతి వుంది. కాంట్రాక్ట్ పద్ధతి మీద పని చేసే వాళ్లను రెగ్యులరైజ్ చేయడానికి ఒక సిస్టం అడాప్ట్ చేయవలసి వుంటుంది. ఎందుకంటే ఒక దాంట్లో ఒక రకంగా, మరొక దాంట్లో ఇంకొక రకంగా చేస్తే సమస్యలు వస్తాయి, కష్టమవుతుంది. దాన్ని కూడా సానుభూతితో ఆలోచన చేద్దామని మనవి చేస్తున్నాను.

మరొక విషయమేమంటే, హడ్కో లోనుతో టీచింగ్ హాస్పిటల్స్‌ను ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం, వరంగల్ లోని ఎంజిఎం హాస్పిటల్‌ను అప్‌గ్రెడేషన్ చేసే విషయం కూడా దాంట్లో వుంటుంది. యూజర్ ఛార్జెస్‌ను మళ్లీ రివైవ్ చేస్తారనే మాట మిత్రులు అక్బరుద్దీన్‌గారు అడిగారు. అది కరెక్ట్ కాదు. సి.టి. స్కాన్‌కు సంబంధించి నాన్ వైట్ కార్డ్ హోల్డర్స్ ఎవరైతే

వున్నారో వారి దగ్గర నుంచి మాత్రం రూ. 300లు వసూలు చేస్తారు, not from White Card holders. ఇది కాస్ట్‌లీ ఈక్విప్‌మెంట్ అనే విషయం వారికి కూడా తెలుసు . పేదవాళ్లను, సంపద వున్న వాళ్లను ఒకటిగా చూడాలని బహుశా మిత్రులు అక్బరుద్దీన్‌గారు కూడా అనుకోరని నేను భావిస్తున్నాను. ఇప్పుడున్న విధానం ఇది. ఇకపోతే బడ్జెటు పెంచాలనే మరొక సూచన చేశారు . ప్రభుత్వానికి కూడా ఆవిధమైన ఆలోచన ఉన్నప్పటికీ అనేక మైన పరిమితులున్నాయి, ఈ పరిమితుల వల్ల ఇంకా పెంచడానికి ఆస్కారం లేక బడ్జెటులో ఇంతమాత్రం ప్రొవైడ్ చేయడం జరిగింది. During the course of the year, depending on the necessity, తప్పనిసరిగా మరికొంత అదనంగా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం .

మ.1.40

## 2. 610 జి.వొ. అమలు గురించి

శ్రీ మందాడి సత్యనారాయణ (హన్మకొండ): అధ్యక్షా, కోట్లాది మంది ప్రజల ఈ సభ వైపు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఏళ్ల తరబడిగా .......

ఛైర్మన్: సత్యనారాయణగారు, మీరు ఈ రోజు మొదలు పెట్టారు. ఇప్పుడు టైమ్ అయిపోయింది, రేపు కంటిన్యూ చేద్దాము.

Now, the House is adjourned to meet again at 4.30 p.m.

(The House then adjourned at 1.42 p.m. to meet again at 4.30 p.m. on the same day.)

## THE HOUSE REASSEMBLED AT 4.30 P.M.
## {SRI B. VEDAVYAS IN THE CHAIR}

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2004, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు

CHAIRMAN: All the three Government Bills relating to Excise will be taken up together.

SRI N. RAGHUVEERA REDDY: (Deputizing the Hon'ble Chief Minister): Sir, I beg to move:

" That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2004 (L.A. Bill No.15/2004) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

### 2. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ ( రెండవ సవరణ) బిల్లు

SRI N. RAGHUVEERA REDDY: (Deputizing the Hon'ble Chief Minister): Sir, I beg to move:

" That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2005 (L.A. Bill No.4/2005) be taken into consideration. "

CHAIRMAN Motion moved.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (మూడవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

SRI N. RAGHUVEERA REDDY: (Deputizing the Hon'ble Chief Minister): Sir, I beg to move:

" That the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005 (L.A. Bill No. 5/2005) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ మూడు బిల్స్ కూడా చాలా చిన్నవి. ఈ మూడింటిని కలిపి మువ్ చేయడం జరిగింది. సభలో కూడా మూడింటిని కలిపి సభ్యులు మాట్లాడితే బాగుంటుంది.

ఛైర్మన్ : సభ్యులు మూడింటినీ కలిపే మాట్లాడతారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, వీటిని గురించి మినిష్టరు గారు ఏమైనా ఎక్స్‌ప్లెయిన్ చేస్తారా?

ఛైర్మన్ : మినిష్టరు గారూ, ఎక్స్‌ప్లెయిన్ చేయండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, బిల్ నెంబరు 15 ఆఫ్ 2004 కి సంబంధించి 1989లో ఏవైనా ఎక్సైజ్ నేరాలు జరిగితే ఈ కాంపౌండబుల్ అఫెన్సెస్ ఏవైతే వున్నాయో, పది వేల రూపాయల వరకూ అపరాధ రుసుమును వసూలు చేస్తూ వుండేవారు. మరలా దానిలో ఈ కాంపౌండబుల్ అఫెన్సెస్ తీవ్రమైనటువంటివి అయినా కూడా పది వేల రూపాయలు అనేది ఈ రోజులలో, ఈ మధ్య కాలంలో వచ్చిన మార్పుల వల్ల దీనిని పెంచాలని ప్రభుత్వం భావించినది. దానిని లక్ష రూపాయల వరకూ that is the maximum. B penalty compoundable offences ను ఎక్సైజ్ ఆఫీసర్స్ నిర్ణయించే విధంగా అది ఒక అవకాశం. రెండవ బిల్లుకు సంబంధించి ఇది 1988లోని ఇండియన్ లిక్కర్ పైన వున్నటువంటి డ్యూటీ ఎనభై రూపాయలుగా వుండేది. అది ఇక్కడ మాక్జిమంగా, గరిష్ట స్థాయికి చేరుకుంది. మరలా దానిని ఎన్‌హేన్స్ చేయాలంటే అవకాశం లేదు. కాబట్టి ఆ డ్యూటీని నూట ఇరవై రూపాయల వరకూ పెంచాలని ప్రభుత్వం భావించినది. అదే విధంగా బీరు పైన కూడా ఒక లీటరుకి ఐదు రూపాయల వరకే గరిష్ట పరిమితి వుంది. అది కూడా 1988వ సంవత్సరములో నిర్ణయించినది. దానిని కూడా ఈ రోజున పదిహేను రూపాయల గరిష్ట పరిమితిని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినది. మూడవ బిల్లుకు సంబంధించి ఇవాళ ఈ మొలాసిస్ తరువాత ఊట వాష్ అని ఏదైతే అంటామో, వీటి వలన ఈ ఇలిసిట్ లిక్కర్ అనేది ఎక్కువగా తయారవుతుంది. దానిని నివారించడం కోసం వీటిని ఎక్సైజ్ చట్టములోకి, ఆ పరిధిలోకి తీసుకొని రావాలని, excise duty తగ్గించాలనే దాని కోసం, ఈ చట్టము వలన నాటు సారాయి రావడాన్ని నిరోధించాలని కూడా ఈ రెండింటిని ఈ చట్ట పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావించినది. నా రిక్వెస్ట్ ఏమిటంటే పెద్దగా దీనిలో డిస్కస్ చేయవలసింది లేదు. ఈ మూడింటినీ సభ్యులు ఆమోదించాలని చెప్పి నేను కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం) : అధ్యక్షా, ఈ రోజున అబ్కారీ చట్టమునకు సంబంధించి ఒకేసారి మూడు బిల్లులను తీసుకు రావడం జరిగింది. 1947వ సంవత్సరములో వున్న అబ్కారీ చట్టమును చూసినట్లయితే వున్నటువంటి 1వ క్లాజు ప్రకారం డీలర్స్‌కి సంబంధించి గాని, షాపులు వున్న వారికి సంబంధించి గాని వారి వలన ఏదైనా పొరపాటు జరిగినట్లయితే

షాపును మూసివేయడం గాని, వారిని సస్పెండ్ చేయడం గాని, పదివేల రూపాయల జరిమానాను విధించి తిరిగి కొనసాగించేటట్లు చేసే అవకాశాలు గతంలో వుండేవి. ఈ విధమైనటువంటి చర్య తీసుకొనే అధికారం జిల్లా కలెక్టరుకు గాని, లేదా ఎక్సైజ్ శాఖ అధికారికి గాని వుండేది. ఈ రోజు వరకూ వున్నటువంటి పది వేల రూపాయలను తిరిగి కొత్తగా మీరు లక్ష రూపాయల వరకూ పెంచడం జరిగింది. ఈ సందర్భముగా మేము ప్రభుత్వాన్ని కోరేది, చెప్పేదేమిటంటే అపరాధం అంటే తప్పు చేసిన వారికి కేవలం పనిష్మెంట్ క్రింద వున్నటువంటి పదివేల రూపాయలను లక్ష రూపాయలుగా చేసినంత మాత్రాన నేరం చేయకుండా వుంటారనేది సరైనటువంటి విధానం కాదు. మేము మా పార్టీ పరంగా చెప్పేది ఏమిటంటే ఏ విధంగా ఈ నేరం చేయకుండా వుండడానికి అవకాశం వున్నది అనే ఆలోచనను ప్రభుత్వం చేయాలి తప్ప, పదివేల రూపాయలను లక్ష రూపాయలకు, లక్ష రూపాయలను రెండు లక్షల రూపాయలకు పెంచినంత మాత్రాన నేరాలు తగ్గుతాయని గాని, దాని వలన మంచి ఫలితాలు వస్తాయనేది, ఇది మంచి పద్ధతి కాదు. సరైనటువంటి విధానం కాదు. ఈ రోజున మీరు సరిగా చేయాలని అనుకున్నప్పుడు దొరికినటువంటి వ్యాపారులు పదివేల రూపాయల నుండి లక్ష రూపాయలు జరిమానా కట్టి, మరలా తప్పులు చేసి నెలకో, ఆరు నెలలకో పట్టుబడతాడు. జరిగినంత కాలం వ్యాపారం జరుగుతుంది. పట్టుబడినపుడే మనం జరిమానాను కట్టించుకొనే పరిస్థితి వస్తుంది. కావున డబ్బుల రూపంలో కాకుండా వాళ్లకు వచ్చినటువంటి బిజినెస్‌ను ఒక నెల గాని, మూడు నెలలు గాని వ్యాపారం చేసుకోడానికి అవకాశం లేకుండా చేసినట్లయితే కొంతవరకూ దానిని అరికట్టడానికి అవకాశం వుంటుంది అనేది మా ఆలోచన. ఆ విధంగా చేసినట్లయితే బాగుంటుంది.

సా. 4.40

అధ్యక్షా, కేవలం పది వేలను లక్ష రూపాయలు చేసినా నేరాలు తగ్గడం, షాపుహోల్డర్స్ చేసే పొరపాట్లు తగ్గుతాయని అనుకోవడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తప్పుడు ఆలోచనలు చేయకుండా, ఖచ్చితమైన నిబంధనలు పెట్టి వీలైనంతవరకు తప్పు చేయడానికి అవకాశం లేకుండా చెయ్యాలని కోరుతున్నాను. ఈ విధంగా లక్ష రూపాయలకు పెంచడం వల్ల అధికారులతో కుమ్మక్కు అవడం వల్ల, అధికారుల దగ్గర నుండి ఎక్కువ హెరాస్‌మెంట్ లైసెన్స్‌హోల్డర్స్‌కి రావడానికి అవకాశం ఉంటుంది. లక్ష రూపాయల వరకు విధించడానికి అవకాశం ఉంది కనుక డబ్బై రూపాయలు, యాభై రూపాయలు చేస్తాము, మమ్మల్ని కూడా వేరే రూపాంగా మాకు లబ్ధి చేకూర్చేలా చెయ్యండని, అధికారుల నుండి లైసెన్స్ హోల్డర్స్ మీద డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ విధంగా కాక మేము చెప్పే విధంగా నెలో, మూడు నెలల పాటు ఆ షాపును పూర్తిగా సస్పెండ్ చెసి వ్యాపారం జరగకుండా ఉండేలా చెయ్యాలని మా ఆలోచన. ప్రభుత్వం ఆ ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా రెండవది, 2005 ఆబ్కారి చట్టం రెండవ సవరణకు వచ్చేసరికి ముఖ్యంగా ఈనాడు బీరుకి లీటరుకి 5 రూపాయలున్నటువంటి దానిని 15 రూపాయలకు పెంచుతున్నారు. అదే విధంగా ఇండియన్ లిక్కర్ 80 రూపాయలున్న దానిని 120 రూపాయలకు పెంచడం జరిగింది మీరు చెప్పిన లెక్కల ప్రకారం. ఈ విధంగా మనం చూస్తే బీరుకి 300 టైమ్స్ మనం రేటు పెంచుతున్నాము. అదే విధంగా ఇండియన్ లిక్కర్ 50 శాతం ఉన్నటువంటి రేటు కన్నా అధనంగా పెరుగుతుంది. మీది గాంధేయ వాదమని, గాంధి గారి సిద్ధాంతో ఉన్నటువంటి ప్రభుత్వమని రాష్ట్రంలో కాని దేశంలో కాని గాంధి గారి సిద్ధాంతాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నటువంటి ప్రభుత్వమని చెబుతున్నారు. ఈ మధ్యనే రీసెంట్‌గా దండీ యాత్ర 75 సంవత్సరాలైనటువంటి దానిని పురస్కరించుకొని దండీయాత్ర కూడా చేస్తున్నారు.

అధ్యక్షా, దశల వారీగా ఎక్సైజ్ విధానాన్ని రద్దుపరుస్తామని ఎన్నికల ముందు చెప్పడం జరిగింది. ఎన్నికలు అయిన తరువాత దశల వారీగా ఈ ఆబ్కారీ వ్యవస్థను పూర్తిగా రద్దుపరుస్తారని మేము కూడా అనుకున్నాము. రాష్ట్రంలో ఒక్క చుక్క మందు దొరకకుండా చేస్తుంది ఈ ప్రభుత్వమని మేము ఆశిస్తే, దశల వారీగా రేట్లు పెంచడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. ఎన్నికల ముందు దశల వారీగా పూర్తిగా మందు అనేది లేకుండా చేస్తామని అప్పుడు చెప్పడం జరిగింది. ఈరోజు మరి బిల్లులో 5 రూపాయల నుండి ...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిచే అంతరాయం)

మీరు అంత తొందర పడకండి. మీరు అంత భయపడక్కరలేదు. నేను బిల్లు గురించే మాట్లాడుతున్నాను. మీరు చేస్తుంది తప్పా, కరెక్టా? ఈరోజున 5 రూపాయలది 15 రూపాయలు చేసారంటే కరెక్టా?

ఛైర్మన్: సుబ్బారాయుడు గారు! బిల్లు గురించి మాట్లాడండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, సుబ్బారాయుడు గారు సీనియర్ మెంబర్. ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడమనండి. మనకు ఇంకా చాలా సమయం ఉంది. వారు ఉపన్యాసం చెప్పాలనుకుంటే, బడ్జెట్ పై, డిమాండ్స్‌పై, అప్రాప్రియేషన్ పై మాట్లాడే అవకాశం ఉంటుంది కదా! ఇప్పుడు బిల్లు పరిధిలో మాట్లాడమనండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, నేను డీవియేట్ కావడం లేదు. నేను చెప్పేదేమిటంటే, ఈరోజున బీర్‌కి బల్క్‌కి లీటర్‌కి 5 రూపాయలు ఈనాటి వరకు ఉంది. దానిని 15 రూపాయలకు పెంచుతున్నారు. ఇండియన్ లిక్కర్ 80 రూపాయలు ఉంది. దానిని 120 రూపాయలకు పెంచుతున్నారు. ఇది సామాన్య ప్రజానీకం మీద భారం పడెయ్యడం కాదా? వాళ్లలో నూటికి 90 శాతం మంది సామాన్యులు, కూలిపని చేసుకునే వాళ్లు . మీరు ఒకసారి ఆలోచించాలి. మీరు ఎన్నికల ముందు పూర్తిగా మద్యపాన నిషేధం ఫేజ్డ్ మ్యానర్‌లో చేస్తామని చెప్పారు. రేట్లు ఈ విధంగా ఆకాశానికి అంటించేలా చేస్తే ఎట్లా? ఎన్ని రూపాయలు అయినా సరే, కాయకష్టం చేసుకునే వాళ్లు తాగడం మానరు. మీరు పెట్టినటువంటి రేటుతో కాయకష్టం చేసుకునే వాడు ఒక్క పైసా కూడా ఇంటికి పట్టుకొని వెళ్లకుండా, ఇక్కడే సరిపెట్టుకుంటాడని, అది ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు మీరు ఏదైతే చెప్పారో, దానిని నిలబెట్టుకోవాలని, మీరు ఏదైతే పెరచుతామన్నారో దానిని పెంచకుండా ఈ విధంగానే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఆబ్కారి మూడవ చట్టం, 2005లో కూడా 1982 తరువాత సెక్షన్ 2 క్లాజ్ 22 తరువాత కొత్తగా క్లాజ్ 22(a) మరియు 22(b) మరియు క్లాజ్ 31 తరువాత కొత్త క్లాజ్ 32 మీరు బిల్లులో పెట్టారు. క్లాజ్ 22(a) ప్రకారం మొలాసిస్ మరియు వాష్‌ను కొత్తగా యాడ్ చేసి నిర్వచనం చెప్పారు. క్లాజ్ 22(b) ప్రకారం మొలాసిస్ అనే పదం పెట్టారు. క్లాజ్ 32 ప్రకారం వాష్ అనే పదానికి వివరణ ఇచ్చారు. ఈ సవరణ ప్రకారం మొలాసిస్ , నల్ల బెల్లం ఏవైతే ఉన్నాయో, దీని మీద ఇంకా ఎక్కువ హెరాస్‌మెంట్ సామాన్య ప్రజల మీద చేసే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే మనకు తెలుసు, ఇప్పటికే ఎక్సైజ్ అధికారులు కొన్ని చోట్ల నాటుసారా తయారు చేసినా, తయారు చేయకపోయినా డీలర్స్ చేతిలో ఉండి, వ్యాపారం చేసిన వాళ్లని, చెయ్యని వాళ్లను కూడా ఈరోజున హింసలు పెడుతున్న పరిస్థితి మనకు తెలుసు. నల్ల బెల్లంతో సారా కాస్తున్నారు, ఊట సారా కాస్తున్నారు, ఆ విధంగా చేస్తున్నారు, ఈ విధంగా చేస్తున్నారు అని తీవ్రమైన దాడులు ఈ పది, పదకొండు నెలల కాలంలో చాలా ఎక్కువగా చేసి, సామాన్య ప్రజానీకాన్ని కూడా చట్టంలో వాటికి అవకాశం లేకపోయినా కేసులు పెట్టి హింసిస్తున్న పరిస్థితి మనకు తెలుసు. మా నియోజక వర్గంలో కూడా ముత్యాలపల్లి గ్రామంలో ఒక మనిషిని ఎక్సైజ్ అధికారులు తరిమి కొట్టి చంపేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. దానికి ఆనాడు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఆర్.డి.ఒ ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, గ్రామస్తులు ఆనాడు పెద్ద ఎత్తున ఎజిటేషన్ చేసినా కూడా ఇప్పటికీ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఈ నల్ల బెల్లంను, మొలాసిస్‌ను ఈరోజున ఈ చట్టంలోకి తేవడం మూలంగా అధికారులు ఎక్కువగా, సామాన్య ప్రజలను హింసించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఆలోచించి ఇప్పటివరకు ఉన్నటువంటి విధానాన్ని ...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఈ మూడవ చట్టాన్ని ఒకసారి సరిచూసుకోవాలి. అందులో మొలాసిస్, వాష్ ఉన్నాయి. నల్లబెల్లం లేదు. నల్లబెల్లం పై క్యాబినెట్ సబ్‌కమిటీ వేసినప్పుడు రోశయ్య గారు మేమంతా ఉన్నాము. నల్లబెల్లంను మేము ఒప్పుకోలేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, వీటిల్లో సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికి ఎక్కువ అవకాశాలున్నాయి కనుక దీనిని కూడా ఒకసారి పునరాలోచన చెయ్యాలి. ఎందుకంటే, ఇంతవరకూ లేని ఇబ్బంది కొత్తగా ఇప్పుడు ఏమి వస్తుందని నా యొక్క ఉద్దేశ్యం. ఇన్ని సంవత్సరాల కాలంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగినప్పుడు ఈనాడు ఈ ప్రభుత్వానికి కొత్తగా ఇబ్బంది రావడానికి అవసరం లేదు కనుక దీనిని కూడా ఉపసంహరించుకుంటే సామాన్య ప్రజానీకానికి న్యాయం చేసిన వారమవుతామని నా ఆలోచన. ప్రభుత్వం దీనిని మంచిగా ఆలోచించి, మేము బిల్లు పెట్టాం, మాకు థంపింగ్ మెజారిటీతో పాస్ చేసుకోగలం అనే ఆలోచనతో కాకుండా మంచిగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు మీరు అక్కడ కూర్చున్నారంటే ఎవరి వల్ల కూర్చున్నారు? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే ఎవరి వల్ల వచ్చింది అని ఆలోచన చేసి మీరు పెట్టినటువంటి ఈ మూడు బిల్లులపై ప్రభుత్వం సరైన విధంగా ఆలోచన చేసి, న్యాయపరంగా ప్రజలకు అన్యాయం కలిగేటువంటి విషయంలో పూర్తిగా ప్రజానీకానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు బిల్లు ప్రవేశపెడుతూ మనవి చేసినట్లు, ఆబ్కారీ చట్టాన్ని మరింత పటిష్టపరచడానికి, చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని ఎవరైతే నేరాలను తిరిగి కొనసాగించడం జరుగుతుందో, అటువంటి నేరాలను అరికట్టడానికి కొన్ని మార్పులను సూచించడం జరిగింది. ముఖ్యంగా ఈ బిల్లు ఏదైతే ఉందో, ఇంతవరకు నేరం చేసిన పరిస్థితులలో కాంపౌండింగ్ కేవలం పది వేల రూపాయల వరకు మాత్రమే పెనాల్టీ వేసే అవకాశం ఉంది. దాని వల్ల వేయబడే పెనాల్టి మొత్తం, కొద్ది మొత్తం కావడంతో తిరిగి తిరిగి మళ్లీ నేరం చేసేటువంటి అవకాశం ఏర్పడడంతో ఈ పది వేల రూపాయల కాంపౌండింగ్ ఫీజును లక్ష రూపాయల వరకు పెంచే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్పులు చేయడం ఒక విధంగా నేరాల్ని అరికట్టడానికి దోహదపడుతుంది. వేరే ఏ విధమైన ఆలోచనా లేదు. కాబట్టి ఈ బిల్లును అందరూ సమర్థించి, పాస్ చెయ్యాలని మనవిచేస్తూ న్నాను.
సా 4.50

దానితోబాటు లిక్కర్, బీర్ పై ఉన్న సుంకాన్ని కొద్ది మొత్తంలో పెంచడానికి ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. ఇది ఇతర రాష్ట్రాలలో పోల్చిచూసినప్పుడు మన రాష్ట్రంలో ఇప్పటికీ తక్కువగానే ఉంది. ఇండియన్ లిక్కర్ బల్క్ లీటరుపై రు.80 లు ఉన్నదానిని రు.180 ల వరకు పెంచడం జరిగింది. It is only 50 percent of theexcise duty, రు.500 లు ఉన్న దానిని రు.15.00 లకు పెంచడం జరిగింది. ఇది ఏవిధంగా వినియోగదారులపైన భారం వేయాలనే ఆలోచన కాకుండా, ఇతర రాష్ట్రాలలో ఉన్న డ్యూటీని మనం పరిగణనలోకి తీసుకుని మనం అవకాశం ఉన్న మేరకు ఈ ఆదాయం పెంచుకునే ఆలోచనతో ఈ విధంగా చేయడం జరిగింది. దానితోబాటు నాటు సారా తయారు చేయడానికి మొలాసిస్ లేక వాష్ ఏదైతే ఊట ఉన్నదో రాష్ట్రంలో పల్లెపల్లెల్లో నాటుసారా అతిగా తయారు చేయడం మీకు తెలియని విషయం కాదు.

ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలులో భాగంగా సారాపై నిషేధం విధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు రాష్ట్రంలో దీనిపైన నిషేధం ఉంది అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సారా నిషేధం కొనసాగుతుంది తప్ప వేరే కాదు. తదుపరి ప్రభుత్వాలు ఆనాడు 1994లో వాగ్ధానాలు చేయడం జరిగింది. వాగ్ధానాలు చేశారు కానీ వారు నిలుపుకోలేకపోయారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయడమే తమ ధ్యేయంగా పెట్టుకుని ప్రజలకు చెప్పారు. కేవలం ఒక సంవత్సర కాలంలో 1994 లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పర్మిట్స్ జారీ

చేస్తే ఆ తరువాత ప్రభుత్వంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారు ఈ పర్మిట్స్ వల్ల కూడా విస్కీ, బ్రాందీ వినియోగంలోకి వస్తాయని కాబట్టి ఆ పర్మిట్స్ కూడా రద్దు చేస్తాము అన్నారు. హెల్త్ పర్మిట్స్ కూడా రద్దు చేస్తాము అన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసిన ఘనత తెలుగు దేశం పార్టీది ఔనా, కాదా? ఈనాడు విస్కీ, బ్రాందీ ఏదైతే ఉన్నదో ఐ.ఎమ్.ఎఫ్.ఎల్ పై నిషేధం విధించక ముందు ఫ్రీ లైసెన్సు ఉన్ననాడు కేవలం ఒకగ్రామానికి ఒక లైసెన్స్ షాపు ఉండేది. ఒక లైసెన్సు షాపు ఉన్న దగ్గర పదుల సంఖ్యలో అన్‌లైసెన్స్డ్ షాపులను ప్రారంభించి బెల్ట్ షాపుల రూపంలో ఈసమాజాన్ని మద్యం పరంగా ప్రోత్సహించిన పార్టీ ఈ టి.డి.పి ఔనా, కాదా? మీరు ఏదైనా చెప్పండి మద్యపాన నిషేధం గురించి మాట్లాడే నైతిక హక్కు టి.డి.పి కి లేదు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ మేము దశల వారీగా తగ్గించగలిగాము. చట్టాలు మార్చినంత మాత్రాన ఇది సాధ్యం కాదు. ముందుగా పేదవాడు వినియోగించుకునే సారాపై నిషేధం విధించాలి. పేదవాడు దినం అంతా కష్టపడి ఆర్జించిన కూలీ-నాలీని ఈ రోజున దీనికి ఖర్చు పెట్టుకుని దుర్వ్యసనానికి లోను కాకుండా ఉండాలనే ఆలోచనతో సారాపై నిషేధం విధించారు. ఈనాడు రాష్ట్రంలో కేవలం సారాపై నిషేధం మాత్రం కొనసాగుతుంది అది కాంగ్రెస్ పార్టీ విధించిన నిషేధం మాత్రం కొనసాగుతుంది అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ మద్యపానం సంపూర్ణంగా నిషేధించాలనే ఆలోచన మీకు ఉన్నట్లయితే 1996 లో చంద్రబాబు నాయుడు గారు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత హెల్త్ పర్మిట్స్ రద్దు చేయడం జరిగింది. మళ్లీ కొద్ది కాలంలోనే ఈ హెల్త్ పర్మిట్స్ సరళీకరించారు. విస్కీ, బ్రాందీ పై సవరించడం మావల్ల కావడం లేదు అని వారు ఒప్పుకున్నారు. కాబట్టి మళ్లీ విస్కీ, బ్రాందీని తిరిగి పునఃప్రవేశ పెడుతున్నాము అని చెప్పిన పార్టీ టి.డి.పి ఔనా, కాదా? లైసెన్సు విధానం పేరిట జోక్యం చేసుకోవడానికి వీలు కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లు ఇది కేవలం ఆబ్కారీ చట్టంలో ఉన్నటువంటి లొసుగులను ఆసరాగా తీసుకుని నేరాలు పదే పదే చేసే అవకాశం ఉంది. అటువంటి నేరాలు కొనసాగకుండా ఉండడానికి మాత్రమే ఈ చట్టంలో మార్పు చేయడం జరిగింది. రు.10 వేల నుంచి లక్ష రూపాయలు కాంపౌండింగ్ పెంచడం కానీ ముఖ్యంగా ఈ మొలాసిస్ బెల్లపు ఊట ద్వారా గ్రామాలలో విచ్చలవిడిగా సారా తయారుచేసే అవకాశం ఏర్పడుతుంది. బెల్లం ఊట గ్రామీణ ప్రాంతంలో అతిగా వినియోగించుకుని అక్రమసారా తయారుచేయడాన్ని నిలువరించడానికి, దానిని అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపట్టింది. దయచేసి ఇప్పుడు ప్రవేశ పెట్టిన ఈ మూడు బిల్లులను అన్ని రాజకీయ పార్టీల వారు కూడా ఏకాభిప్రాయంతో ఆమోదిస్తారన్న అభిప్రాయం వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ బిల్లులకు సంబంధించి ప్రవేశ పెట్టింది వ్యవసాయ మంత్రి గారు. విషయం మద్యానికి సంబంధించినది. అసలు వ్యవసాయాన్ని దోపిడీ చేస్తున్నది ఈ మద్యం. ఇప్పుడు ప్రవేశ పెట్టిన మొదటి బిల్లులో నాల్గవ అంశం ఒకసారి పరిశీలన చేస్తే అసలు మంత్రి గారు ఈ బిల్లుకు సంబంధించి సభ ముందు ఇంట్రడక్షన్‌లో దీని ఉద్దేశ్యాలు చెప్పవలసి ఉండె. ఇప్పటికైనా తమరి ద్వారా కోరేది 'The Schedule was last amended in the year 1988. The excise duty that can be levied in respect of beer and Indian Liquor under the Schedule has already reached maximum ' అని చెప్పి అంటున్నారు. నాకు అర్థం కానిది Value Added Tax క్రిందకు ఇది వస్తుందా, లేదా? మంత్రి గారు తెలియజేయాలి. ఒకవేళ ఏప్రిల్ 1st నుంచి వ్యాట్ లోకి వెళుతున్నాము అనుకుంటే వ్యాట్‌కు సంబంధించి మనం అన్నిటికీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎమౌంట్‌లోకి వస్తుంది. లిక్కర్ వ్యాట్‌లో ఉన్నదా, లేదా? ఉంటే మళ్లీ ఇది అవసరమా? నాకు తెలియక అడుగుతున్నాను. క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులో ఇంకో మాట కూడా ఉంది. ఎంత స్టేజ్‌కి జరిగిందీ అంటే " 1988 సంవత్సరంలో చివరిసారిగా ఈ అనుసూచి సవరించబడింది. ఈ అనుసూచి గురించి బీరు మరియు భారతీయ మద్యం విషయంలో విధించదగు ఆబ్కారీ సుంకము, ఇదివరకే గరిష్ట పరిమితికి చేరి ఉంది." అంత చేరినప్పటికీ కూడా ఇంకా తాగుతూనే ఉన్నారు అని ఈ మోతాదులో చేసే తక్కువ తాగుతారని ఆలోచించి ప్రభుత్వం కాలిక్యులేట్ చేసిందా? ఇంత గరిష్ట స్థాయికి పెంచిన దానిని రెడ్యూస్ చేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. 1988 లో అనుకున్న తరువాత ఇంకా ఎంత పెంచితే తక్కువ అని మీరు అనుకుంటున్నారు. ఇప్పుడు పేదవాడి జేబులు ఖాళీ అవుతున్నాయి. ఇలు, సంసారం గుల్ల అవుతోంది. ఎంత పెంచితే ఎంత తగ్గుతారని మీరు ఎక్స్‌పెక్ట్ చేసున్నారు. దానిని వివరించవలసిన అవసరం ఉంది. అసలు పెంచిన దానిని

మేము కాదనడం లేదు. అసలు బీరు కానీ, లిక్కర్ కానీ సామాన్యుడు కొనుక్కునే ధర ఉండాలని చీప్ లిక్కర్ ప్రవేశ పెట్టారు. దేవేందర్ గౌడ్ గారికి తెలుసు. మీరు చీప్ లిక్కర్ ప్రవేశ పెట్టింది ఎందుకు? గొట్టాలతో తాగించడానికి మీరు తక్కువ ధర వేసి తాగిస్తున్నారని చెబుతున్నారు. మీరు ఎంత పెంచుకుంటే అంత పెంచుకోండి. Sky is the limit. కానీ మీరు ప్రజలను తాగుబోతులను మాత్రం చేయకండి. మీరు తాగుబోతులను తయారు చేయడానికి అతి తక్కువ ధరకు మద్యం అందించారు. మీరు తాగమని చెప్పే కార్యక్రమానికి పోవద్దు అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఇచ్చిన ఇంకో బిల్లు ఉంది. బిల్ నెంబర్ –5. దీనికి సంబంధించి పెద్దలు మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే ఇది న్యాయస్థానానికి సంబంధించిన కేసులలో కొన్ని హర్డిల్స్ ఉన్నాయి. హర్డిల్స్ వచ్చాయి కాబట్టి నిర్వహణను రద్దు చేయడం కోసం, లీగల్ హర్డిల్స్ బయటకు రావడం కోసం తప్పనిసరి పరిస్థితులలో ఇది చేర్చాలనుకుంటున్నాము అంటున్నారు. అధ్యక్షా, మంత్రి గారు చాలా మాట్లాడగల వారు. చాలా విజ్ఞానవంతులు. ఏమి హర్డిల్స్ వచ్చాయి? లేక ఏ ఇబ్బంది వచ్చింది? దీనికి సంబంధించిన విషయాలు చెప్పగలిగి ఉంటే బాగుండేది. అలా చెప్పకపోవడం వల్ల ప్రయోజనంగా లేదు. అవి చెబితే మేము కూడా అర్థం చేసుకుంటాము. ప్రభుత్వానికి ఈ ఇబ్బంది ఉందీ అనుకోవడానికి వీలు ఉంది.

సా. 5.00

బిల్ నంబర్ 15, ఇది అయితే మరీ విచిత్రంగా వుంది సర్. అది ఏమంటే రు. 10 వేలు జుర్మానా వేస్తున్నారట. ఆయొక్క రు.10వ వేల జుర్మానా లక్ష రూపాయలు చేయాలట. త్రాగే వానికి, తప్పు చేసేవానికి జుర్మానా తగ్గించడం వల్లో, పెంచడంవల్లో ప్రయోజనం వుంటుందని అనుకుంటున్నారా మీరు? మీరు రు. 10 వేలు జుర్మానా వేస్తే మీ డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం వారి పరిశీలన మేరకు రిపీటెడ్‌గా జరిగిన కేసులు ఏమయినా వున్నాయా? రు. 10 వేలు జుర్మానా వేశాము, ఫలానా జిల్లాలో సేమ్ అఫెండర్స్ వస్తున్నారు అనేది పరిశీలనలో తేలిందా? లేదా రు. 10 వేలు కట్టి వెళ్లిపోతున్నారు , మరలా రావడం లేదు అనేది వుందా? అలా సరిపోదు, రు. 10 వేలు కాదు, ఎక్కువ బరువు పెడతాము అంటున్నారా? మా దగ్గర వ్యవసాయం చేసే రైతులు చక్కగా చేయడానికి బరువులు పెడతారు. చక్కగా రాకపోతే యింకా ఎక్కువ బరువు పెడతారు. ఆ ఆలోచనతో రు. 10 వేలు జుర్మానా విధించడం వల్ల కంట్రోల్ కావడం లేదు. లక్ష రూపాయలు చేస్తే కంట్రోల్ అవుతుంది అనే ఆలోచన వుందా? అధికారులు మంత్రిగారిని గైడ్ చేయవలసిన అవసరం వుంది. కానీ వారు గైడ్ చేయనట్లుగా వుంది. లక్ష రూపాయలకు పెంచడంవల్ల తగ్గుతుందనేది కాదు. ఈ నేరం జరుగుతుంది సర్. నేరం జరగడానికి అనేక రకాలు కాన్‌స్టిట్యూషనల్‌గా వున్న విషయాలు వుంటున్నాయి. వాటికి సంబంధించి నేరాలు జరుగుతున్నాయి. కాన్‌స్టిట్యూషనల్‌గా వున్నవాటిని అధిగమించడం కోసం , వోవర్‌కం చేయడం కోసం ప్రయత్నం వుంది. ఆ పరివర్తన రావడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు? ఎ టు జడ్ అన్ని రోగాలకు జిందా తిలిస్మాత్ అన్నట్లుగా , జుర్మానా వేస్తాము అనే పద్ధతి ఎట్లా కరెక్ట్? ఈనాడు లిక్కర్, నాటు సారాయి ఏరులై పారుతోంది. మా దగ్గర తెలంగాణా జిల్లాలలో కల్లు ఎక్కువ. ఏప్రిల్, మే నెలల్లో రోజూ సాయంత్రం కల్లు తెస్తారు. దాన్ని వాటిక అంటారు. ఎక్సయిజ్ అధికారులకు యిది వాటిక. నల్లబెల్లం యింతమంది అమ్ముతున్నారు కాబట్టి, మాకు ఇంత, దీనికి యింత అని దానికి కొన్ని సెక్షన్స్ వుంటాయి. అవి యివాళ వచ్చిన సెక్షన్స్ అనను. వారసత్వంగా వచ్చిన సెక్షన్. సెక్షన్స్ వారీగా డబ్బు రాబట్టుకొని, గుంజుకొని తింటున్నారు. కాబట్టే రు.10 వేలు జుర్మానా వేసినా లెక్క చేయడంలేదు. ఇది ఎందుకు జరుగుతోంది? దీని మూలం ఏమిటి? దీన్ని పూర్తిగా తగ్గించడానికి మీ చర్యలు ఏమిటి? మన గవర్నమెంట్ ఏమి పని చేయాలి? అధికార పక్షం ఒక్కటే గవర్నమెంట్ కాదు. అధికార పక్షం, ప్రతిపక్షాలు, మొత్తం 294 మంది శాసనసభ్యులు అందరూ బాధ్యులే జరిగే ప్రతి నేరానికి. అయితే పాలక పక్షం బాధ్యత వహించి తగు విధంగా ప్రవర్తించవలసి వుంటుంది. మీ ప్రతిపాదన ఏమిటి? ఈ రకంగా ఎందుకు జరుగుతోంది? ఎక్సయిజ్‌కు సంబంధించి హైదరాబాదులో కల్తీ మద్యం పేరుతో అన్నీ వూడబీకారు. ఏదయినా తగ్గించాలి, యిబ్బందులు లేకుండా తీసివేయాలంటే మా దగ్గర ఏమంటారంటే “ అన్నిటికీ అదే మందు ” అని చెబుతూ వుంటారు. మీరు కల్తీ వుంది అని చెబుతున్నారు. ఈనాడు కార్మికులు వున్నారు. కుక్కడపల్లి గ్రామం నుండి వచ్చిన కార్మికులు మా ఎక్సయిజ్ కమిషనర్ దగ్గరకు చాలాసార్లు పోయినారు. టియఫ్‌టి అయినా యిప్పించండి అంటారు. టియఫ్‌టి అయినా కల్తీ

కలుపుతావు కదా. మేము కల్తీ కలపము అంటారు. వారు యిక్కడ ముంజలు అమ్ముతున్నారు హైదరాబాదులో. వారు రోజుకు రు. 200, రు. 300 దాకా సంపాదించుకుంటున్నారు. కల్లు పెద్దలకు అమ్మితే లక్షలు, కోట్లు వస్తున్నాయనుకుంటే కల్లు కూడా పాలు, కూరగాయల లాగా తెచ్చి అమ్మడానికి అనుమతించండి. అందుకు చేత కాదు. నేను యింతకుముందు కూడా చాలా సార్లు చెప్పాను. చేతాడుతో బావినుండి నీరు తోడాలి. చేతాడు తక్కువై నీరు అందలేదు. మూరెడు చేతాడు వేసుతే సరిపోయే బదులు బావిని పూడ్చిపెడతారా సర్? ఎక్కడ కల్తీ కలుపుతున్నారని హైదరాబాదులోని షాపులను మూసివేశారు? గీత కార్మికులకు రిహాబిలిటేషన్ ఏది? వారికి రిహాబిలిటేషన్ కల్పించలేదు. గీత కార్మికులకు కల్లు అమ్ముకోవడానికి పర్మిషన్ యివ్వడం లేదు. ఈ బిల్స్ తెచ్చి ఎక్సయిజ్‌కు సంబంధించి ఇండియన్ లిక్కర్, బీర్ మీద రేటు వస్తుందా, జుర్మానా వస్తుందా అంటే న్యాయం జరగదు. మూలంలోకి వెళ్లవలసిన అవసరం వుందని తమ ద్వారా చెబుతున్నాను. మంత్రిగారు బిల్లుల పరిశీలన మరలా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టం 68 లోని 21వ పరిచ్ఛేదం, ఉప పరిచ్ఛేదానికి సంబంధించి , నాలుగవ బిల్లు, దీనిలో ప్రధానంగా ఆబ్కారీ సుంకం విధించదగ్గ వస్తువులపై , అందులో నిర్దిష్టపరచిన విధంగా ఆ రేటుకు మించకుండా, వున్న రేటు ప్రకారం ఆబ్కారీ సుంకం విధించవచ్చు. బీరు మరియు భారతీయ మద్యానికి సంబంధించి ఆబ్కారీ సుంకం పెంచడానికి ఈ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికి వుద్దేశించబడిన బిల్లుగా నేను భావిస్తున్నాను. అందుకోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని అభిప్రాయపడుతున్నాను. అట్లాగే నంబర్ ఐదు బిల్లులో ,లోతుగా అధ్యయనం చేసినట్లయితే బెల్లం, చెరకు, మడ్డి, మొలాసిస్ ద్వారా గుడుంబా తయారవుతుంది. ఎక్కడ చూసినా గుడుంబా బ్రహ్మాండంగా ప్రవహిస్తూ వుంది. ఈనాడు ఎక్కువలో ఎక్కువగా లంబాడీ తాండాలలో గుడుంబా తయారవుతున్న పరిస్థితి వుంది. అబ్కారీ అధికారులకు అవగాహన లేకుండా యిది తయారు కాదు. తెలిసే జరుగుతోంది. వీరు దాడులు చేస్తూ వుంటారు. వీరు దాడి చేసేది వారికి తెలుసు. ఎట్లా కాపాడుకోవాలో కూడా వారికి తెలుసు. అబ్కారీ అధికారులు దాడి చేస్తే ఉస్మాబాద్ ప్రాంతంలో ఒకరు చనిపోయారు. అడ్డం వచ్చిన ఎద్దు చనిపోయింది. ఇటువంటివి ఎందుకు జరుగుతున్నాయనేది ప్రభుత్వం ఆలోచించడం లేదు. నల్ల బెల్లం మీరు ఎంత ఆపినా ఆగే పరిస్థితి లేదు. యంత్రాంగం ఏమి చేసినా ఎందుకు ఆపలేకపోతోంది? చట్టం పకడ్బందీగానే తెస్తున్నారు. చెరకు మడ్డి, మొలాసిస్, వాష్ ఈ పదార్థాలను చేస్తాము. టోటల్‌గా మీకు అమలుపరచే యంత్రాంగం ఎక్కడ వుంది? ఇటువంటి తుప్పు పట్టిన యంత్రాంగం, నీరసించిపోయిన యంత్రాంగం, పనిచేయని యంత్రాంగం, నిద్రపోతున్న యంత్రాంగం, మత్తుతో వున్న యంత్రాంగం ఏమిపని చేస్తుంది? జుర్మానా బ్రహ్మాండంగా పెంచి , మార్పు చేసి దీని ద్వారా బాగు చేస్తామనే పద్ధతిలో చేస్తున్నారంటే, పేదల జీవితాలతో మరింత చెలగాటం ఆడే పరిస్థితి వస్తుంది. జేబులు నింపుకునే పరిస్థితికి తోడ్పడుతుంది. దీన్ని మరొకసారి పరిశీలనచేస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం . చాలా చోట్ల బెల్లం పైన జుర్మానా వేసి కేసులు పెడితే వ్యాపారస్థులు జైలుకు వెళ్లి , తిరిగివచ్చిన తరువాత మళ్లీ అదే పని చేస్తున్నారు. ఇది చాలా కామన్. జుర్మానా విధిస్తారు, పోతాము , వస్తాము, కడతాము అనే పద్ధతిలో ఇది ఆగడం లేదు. ఇది ఎందుకు ఆగడం లేదు? చట్టవిహితమైనా లేక చట్ట వ్యతిరేకమైనా ఈ గుడుంబా ప్రవహిస్తూ వుంటే పేదలు త్రాగుతున్నారు. విపరీతంగా త్రాగి ప్రజలు చనిపోతున్నారు. ఇది త్రాగడంవల్ల పేగులు తుప్పుపట్టి ప్రజలు చనిపోతున్న పరిస్థితి వుంది. అందువల్ల దీనిపైన ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుతున్నాను. బిల్ నంబర్ 15లో చూసినట్లయితే 63వ పరిచ్ఛేదం క్రింద దాఖలు చేసిన అప్పీళ్లలోని కొన్ని కేసులలో 47వ పరిచ్ఛేదం క్రింద విధించబడు రాజీ రుసుము, అపరాధ తీవ్రతకు అనుగుణంగా లేదని , మరియు లైసెన్స్ లేక అనుమతి రద్దు లేదా నిలుపుదలకు బదులుగా రాజీ రుసుముగా చట్టంలో నిర్దిష్టపరచినట్టి రు. 10వేలు మించని మొత్తము చాలా తక్కువగా వున్నదని, అందువలన తిరిగి నేరములు చేయుటకు అవకాశములను కలిగించుచున్నదని అభిప్రాయపడడం జరిగింది అన్నారు.

సా.5.10

నేను అడుగుతున్నాను అధ్యక్షా, పది వేల రూ.ల నుండి లక్ష రూపాయలకు పెనాల్టీ పెంచుతామంటున్నారు నేరాలు తగ్గుతాయనే ఉద్దేశ్యంతో. అసలు ఉన్న చట్టాన్ని సక్రమంగా అమలుచేస్తే, నేరాలు అవే తగ్గుతాయి. నేను ఈ చట్టసభలో ఒక సభ్యుడిగా చాలా ఆవేదన పడుతున్నాను. మన చట్టాలు బాగుంటాయి కాగితాల మీద, కాని అమలు చేయడంలోనే విఫలం అవుతున్నాము. ఈ చట్టాలు కేవలం పేద వాళ్లపై ప్రయోగం చేయబడుతున్నాయి. కాని పలుకుబడి గల వాళ్లు, డబ్బు ఉన్న వారి మీద తక్కువగా చేయబడుతున్నాయి. పైరవీలు చేసుకుని నేరం నుండి బయటపడే పరిస్థితి ఉంది. అందువల్ల చట్టాలు ఉన్న వారికి చుట్టాలుగా మారే అవకాశం ఉందని ఈ సందర్భంగా నేను అభిప్రాయపడుతున్నా. అందువల్ల ఈ ఎక్సైజ్ బిల్లులు కేవలం ఆదాయం పెంచుకోవడానికే తీసుకుని వచ్చారని అభిప్రాయపడుతున్నాము. వీటి వల్ల పెద్ద ప్రయోజనం జరుగుతుందని, ఏదో లాభం కల్గుతుందని, ప్రజా ప్రయోజనకరంగా ఉందని మేము భావించడం లేదు. కాబట్టి వీటి విషయంలో ప్రభుత్వం పునరాలోచిస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. రంగరాజు (విశాఖపట్టణం-2) : అధ్యక్షా, మీరు నాకు ఈ ఛాన్స్ ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. సెక్షన్ 47లో అంతకు ముందు చెప్పినట్లుగా పది వేల రూ.లు జరిమానా కాకుండా, నేరాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో లక్ష రూ.లకు దానిని పెంచుతూ అమెండ్‌మెంట్‌ను ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఎప్పుడో 1989 సం.లో పది వేల రూ.ల జరిమానా విధిస్తూ చట్టాన్ని తీసుకుని వచ్చారు. అయితే ఆ పది వేల రూ.లు ఈ రోజు ఉన్న వాల్యూ ప్రకారం తక్కువగా ఉండటంతో, నేరాలు అధికమయ్యాయి, వాటిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో లక్ష రూ.లకు పెంచుతూ ప్రస్తుతం ప్రభుత్వం అమెండ్‌మెంట్ తీసుకొని వచ్చింది. డబ్బు సంపాదన కోసమే నేరం చేస్తున్నారు కాబట్టి, ఆ డబ్బు సంపాదనకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతో ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకుని రావడం జరిగింది. చాలా మంచి ఉద్దేశ్యంతో చేశారు. ఎందుకంటే ఈ రోజున రకరకాలు నేరాలు ఉన్నాయి. బిల్లులో మ్యాగ్జిమమ్ లక్ష అన్నారు. తరువాత వాళ్ల పరిధిలో అది తగ్గవచ్చు.

ఇంతకు ముందు గౌ.సభ్యులు సుబ్బారాయుడుగారు కూడా మాట్లాడారు దీని మీద. మరి ఎందుకో వారు ఈ లక్ష రూపాయల విషయంలో అంత సుముఖంగా లేకపోవడం విచారకరంగా ఉంది. రెండవ విషయానికి వస్తే, బిల్లు నంబరు 4కు వస్తే, వారు ఏమన్నారంటే, ఈ ఫైన్‌ను పెంచడం వల్ల లిక్కర్ రేటు పెరుగుతుంది, కాబట్టి అతి సామాన్యులకు అందుబాటులో ఉండదని చెప్పారు. కాని ఒకప్పుడు వీరు సామాన్యులకు మద్యం అందుబాటులో ఉండకూడదనే ఉద్దేశ్యంతో నిషేధం విధించామని గతంలో చెప్పుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాం నాటి పరిస్థితులను కూడా మేము ఇందులో చెప్పాము. కారణం ఏమిటంటే, 36 సి కింద 400 షాపులను పెట్టి, తరువాత బడి-గుడి అని వాళ్లే పెట్టి, వాళ్లతోనే తీయించారు. తీయించిన తరువాత, 2001లో వచ్చిన చట్టం ప్రకారం వారు లూజ్ సేల్స్ అమ్మితే, తొమ్మిది, పది లక్షల వరకు సీజ్ చేయగా, తెలుగుదేశానికి చెందిన ఒక మంత్రిగారు, తెలుగుదేశం ఎం.ఎల్.ఏ.లు తీసుకుని వచ్చిన లెక్కలు పెట్టుకుని, 36 సి ని వారు 2001లో పునరుద్ధరించడం జరిగింది. ఆ విధంగా రోడ్డు రోడ్డు మీద తాగించాలనే ఆలోచనతో, బెల్టు షాపులు పెట్టడం కానివ్వండి, రోడ్ల మీద కిళ్లీ బడ్డీ కొట్టుల్లో అమ్మించి తాగించే ఆలోచన కాని చేసిన ఆ ప్రభుత్వం గురించి మరచిపోయి, ఈరోజున గౌ.సభ్యులు సుబ్బారాయుడుగారు మాట్లాడటం చాలా శోచనీయం....

శ్రీ పి. కేశవ్ : మేము మ్యానిఫెస్టోలో చెప్పలేదు.

శ్రీ ఎస్. రంగరాజు : ఆనాడు సంపూర్ణ మద్యనిషేధం అన్నారు. ఇంతకు ముందే మా సోదరులు చెప్పిన విధంగా డాక్టర్ పర్మిట్ ఇచ్చినా మేము మద్యం అమ్మము అని చెప్పిన వారు, ఆ తరువాత ప్రతి రోడ్డు మీద అమ్మే విధంగా చేయించిన వారు ఈ రోజు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఇంకొక ముఖ్యమైన విషయం కూడా ఇందులో ఉంది. 36 సి కింద

400 షాపులను వాళ్ల ఎం.ఎల్.ఏ.లు సంతకాలు ఉంటే, పర్మిట్లు ఇవ్వడం జరిగింది. అంతకంటే ఘోరంగా మా గవర్నమెంట్ ఎన్నడూ చేయదు...........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇక రెండవ విషయానికి వద్దాం. నల్లబెల్లం తయారుచేసే రైతుల్ని ఉరి తీయాలని వాళ్లు నిషేధం పెట్టినపుడు, అప్పుడు మా రామకృష్ణగారు ఉద్యమం తీశారు. .......

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) : సార్, చిన్న క్లారిఫికేషన్ ....

ఛైర్మన్ : రంగరాజుగారిని పూర్తి చేయనీయండి....

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : చిన్న సబ్మిషన్ సార్ .....

ఛైర్మన్ : వన్ మినిట్ రంగరాజుగారు, అయ్యన్నపాత్రుడుగారు చెప్పండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, రంగరాజుగారు మాట్లాడుతూ, తెలుగుదేశం హయాంలో లిక్కర్ షాపులు ఇష్టం వచ్చినట్లు వ్యాపారం నిర్వహించాయన్నారు. అధ్యక్షా, వారిది ఏ బిజినెస్? లిక్కర్ బిజినెస్. ...

(అంతరాయం )

నేను కాదనడం లేదు. నిజంగా మాకు ఆ ఇంటెన్షనే ఉంటే, ఆనాడు విశాఖపట్టణం టౌన్ మొత్తం ఉన్న ఆయన షాపులు ఉండేవా? తెలుగుదేశం హయాంలో ఆయన లిక్కర్ వ్యాపారం చేసుకున్నారు. విశాఖపట్టణం టౌన్‌లోని అన్ని లిక్కర్ షాపులు ఆయన కంట్రోలోనే ఉన్నాయి.

శ్రీ ఎస్. రంగరాజు :అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా విశాఖపట్టణం నాదయితే, నర్సీపట్నం ఆయనది .

(అంతరాయం )

నల్లబెల్లం తయారుచేసే రైతులందరినీ ఉరి తీయాలని, ప్రొహిబిట్ చేయాలని, బ్యాన్ చేయాలని ఆనాడు మీరు ఉంటే, మా రామకృష్ణగారు దానిని వ్యతిరేకిస్తూ ఉద్యమం నడిపినట్లుగా నేను ముందు నుండి చెపుతున్నాను. అయితే ఈ రోజు మీరు నల్లబెల్లం గురించి చెప్పడం మంచి పద్ధతి కాదు. క్యాబినెట్ సబ్ కమిటీలో కూడా చర్చించి, నల్లబెల్లం తయారీదార్లకు రాయితీలు ఇవ్వడంతో ఈ రోజు రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. కాబట్టి ఏదో మాట్లాడాలని మాట్లాడటం కాదు. నేను ఈ సందర్భంగా చెపుతున్నాను-- ఈ చట్ట సభలో లిక్కర్ బిజినెస్ చేసే ప్రతిజిల్లా నుండి వచ్చిన ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. వారి పేర్లు చెపితే బాగుండదు. కాబట్టి అవన్నీ బయట పెట్టుకోవడం బాగుండదు........

(అంతరాయం )

ఛైర్మన్ : రంగరాజుగారు పూర్తి చేయండి.

శ్రీ ఎస్. రంగరాజు : సాధారణంగా సారాను కంట్రోలు చేయాలంటే మొలాసిస్ మీద కంట్రోలు పెట్టాలి. మొలాసిస్ నుండి వచ్చే సారాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో మొలాసిస్ మీద ఒక గట్టి పట్టు సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకుని రావడం జరిగింది. రేపు పది మందికి ఉపయోగపడే విధంగా , మీలాగా ఆఖరికి తోపుడు బళ్ల మీద కూడా బ్రాందీలు అమ్మించిన విధంగా కాకుండా, ఈ బిల్లులను తీసుకుని రావడం జరిగింది. కాబట్టి వాటిని ఆమోదించవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను.
సా.5.20

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ ఏమిటంటే ఈ సోదరుడు విశాఖ పట్నం అంటే, ఆ సోదరుడు నర్సీపట్నం అంటున్నాడు. ఒకరు 7 జిల్లాలంటే, మరొకరు 3 జిల్లా లంటున్నారు. ఒక మాట ఏమిటంటే, మా ప్రాంతంలో ఒకటి చెబుతారు. ఇద్దరు పంచాయతీ పెట్టుకుని తెగ తిట్టుకుని ఊళ్లో ఉన్న పెద్ద మనుషులందరి పేర్లూ చెప్పేరట. అట్లా ఉంది మన సభలో చర్చ తీరు.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్) : సార్, మా గిరిజనులకు ఒక దయ్యం పడుతుంది. అది కోడిని గాని, కోడి గుడ్డును గాని దానం చేస్తే వెళ్లిపోతుంది. కాని ఈ అబ్కారీ చట్టం మాత్రం దాని కంటే కఠినంగా మా గిరిజనులను పట్టుకుంది. కోడికి, గుడ్డుకి బదులు నెలల తరబడి జైలులో ఉండాల్సిన పరిస్థితి. నర్సింహులు గారు, వెంకట రెడ్డి గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తాను. రెండు సూచనలు సభ ద్వారా చేస్తాను.

గిరిజనులు రాత్రి, పగలు కష్టపడి, సారా తాగే అలవాటున్న వాళ్లు. అది ఒక్కటే వారికి ఎంటర్‌టైన్‌మెంటు. సినిమాలు గానీ, మరేమీ గానీ వారికి లేవు. ఒక్కటే నేను కోరేది. వాటిలో వాడే హానికరమైన పదార్థాలను అరికడితే చాలు. నల్లబెల్లం, మొలాసిస్, స్పిరిట్, నాగా సారా లాంటి హానికరమైన వస్తువులను బ్యాన్ చేస్తే చాలు. వీటిని బ్యాన్ చేసి, గిరిజనులు కల్లు పెట్టుకుని తాగే అవకాశం కల్పించాలి. జీవన్ రెడ్డి గారు ఎక్సైజు మంత్రి గా ఉన్నపుడు వారిని తీసుకువెళ్లి చూపించాను. ఇప్పకల్లు చాలా నాణ్యమైన కల్లు. బీరు లాంటిది కాదు. చాలా ఉత్సాహపరచి గిరిజనులకు శక్తినిచ్చే సారా. వారు ఎక్సైజు మంత్రిగా ఉన్నపుడు గిరిజనుడు గిరిజనేతర ఏరియాలో కల్లు పెట్టుకుని సారా తాగవచ్చునని, 5 లీటర్ల వరకూ అతని వద్ద ఉంచుకోవచ్చునని, 50 కేజీల ఇప్పపువ్వు ఉంచుకోవచ్చునని ఆ మహనీయుడు మంచి అవకాశం కల్పించాడు. గిరిజనులకు తాగే అలవాటు ఉంది కాబట్టి వారు పెట్టుకుని తాగే అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఇలాంటి ప్రతి గిరిజన గ్రామంలో, ఏజెన్సీ ఏరియాల లో ఎక్సైజు వాళ్లు వచ్చి, ఒక్క ఖాళీ సీసా ఉన్నా, కుంచెడు గాని కేజీ గాని పువ్వు ఉన్నా, సారా తాగినా వాళ్లను జైలు పంపిస్తున్నారు. పది వేల రూపాయలు కట్టలేని నా గిరిజన సోదరులు, నా గిరిజన తమ్ముళ్లు నెలల తరబడి జైళ్లలో ఉంటున్నారు. పది వేలు కూడా కట్టలేని వారికి మీరు లక్ష రూపాయలు కాంపౌండు వేస్తే నా గతి ఏం కావాలి? నా గిరిజనులు భారతదేశం వదలి పెట్టి ఎక్కడికి పోవాలి? ప్రభుత్వం ఆలోచించాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఇంత పెద్ద అఫెన్సు, జుల్మానా వేశారో దానిని తగ్గించాలి. కల్లు అమ్ముకుంటే వాళ్ల మీద కేసు పెట్టండి గాని, సారా తాగి ఖాళీ సీసాలు ఉన్న వాళ్ల మీద కేసులు పెడుతున్నారు. కాబట్టి గిరిజన సోదరులకు వీటి ద్వారా ఎగ్జంప్షను చేయాల్సిన అవసరం ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా ధన్యవాదాలు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉదయం మనం హాస్పిటల్స్ పని తీరు మీద చర్చించుకున్నాం. సరైన ఫెసిలిటీస్ లేవని అనుకున్నాం. పని తీరు బాగా లేదని చర్చించుకుంటే మరొక వైపు ఈ అబ్కారీ మీద చర్చ వచ్చింది. ఇది జనాలకు ఎంత బాగా తాగిస్తే అంత బాగా ఆరోగ్యం పాడై, ఆసుపత్రులకు పోయి, డబ్బు ఖర్చు చేసే పరిస్థితి. ఇది చాలా కాంట్రాడిక్ట్ వ్యవస్థగా నడుస్తోంది అధ్యక్షా. అబ్కారీ విషయంలో గ్రామీణ ప్రాంతాలలో గోవిందనాయక్ గారు చెప్పారు. సారా దొరకని గ్రామం లేదు.

హైదరాబాదు నగరంలో మన అసెంబ్లీ వెనక స్లమ్సులో ఈ టైములో సారా అమ్ముతూ ఉంటారు. మొలాసిస్ విషయంలో రేట్సు పెంచడం రూ. 80 నుంచి 105 వరకూ చేయడం, బీరు రూ.5 నుంచి 15 చేయడం ఇది ఇష్యూ కాదు. సమగ్రమైన ఆబ్కారీ విధానం దేశంలో ప్రవేశ పెట్టి, దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తారని ఆశించాము తప్ప ఈ రకంగా ప్రభుత్వానికి అనుకూలంగా ఆదాయం పెంచుకోవడం కోసం ఈ ప్రభుత్వం చట్టంలో మార్పు చేయడం కోసం ఈ బిల్లు పెడతారని నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. గత అసెంబ్లీ ఎలెక్షన్సు మేనిఫెస్టోలో చెప్పారు. మేనిఫెస్టోలో దశలవారీగా మద్యపాన నిషేధాన్ని పెట్టి, బెల్టు షాపులను రద్దు చేస్తామని చెప్పి, మరొకవైపు ఈ ఆబ్కారీ బిల్లు వస్తోందంటే నేను అదే అనుకున్నాను, దశలవారీగా మద్యపాన నిషేధం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని. దీనికి రూ.200 కోట్లు కేటాయిస్తామన్నారు, నిన్న మొన్న. ఈ బిల్లులో ఎక్కడా అది లేదు. ప్రభుత్వం ఇప్పటికే ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు సంబంధించి ఆరోగ్యం కాపాడటానికి ఏ రకమైన చట్టాలు తేవాలో చూడాలి తప్ప, లక్ష రూపాయలు ఫైను వేసి ఆదాయం పెంచుకోవడమే ఆర్థిక మంత్రి రోశయ్యగారు చేస్తున్న కార్యక్రమంలో భాగం. ధరలు పెంచి మద్యపాని నిషేధాన్ని ఏ విధంగానైనా ప్రజలు పాటించి, తాగడం తగ్గించే పని చేస్తే మా పార్టీ తరపున సహకరిస్తాము. దీని ఉద్దేశ్యం అది కాదు. ధరలు పెంచి రెవెన్యూ పెంచుకోవడం కోసమే చూస్తున్నారు. ధరలు పెంచి, ప్రజలను డిస్కరేజ్ చేసే విధంగా ఏ రకమైన ప్రొవిజన్సూ ఇవ్వనందుకు బాధ పడుతున్నాము. దానిలో ఈ రకమైన చర్య తీసుకోవాలి. ఇచ్చిన హామీలను అమలు చేసి, ఆ దిశగా ప్రయత్నం చేయాలి.

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు) : అధ్యక్షా, బిల్లు నెంబరు 15లో కాంపౌండు ఫీజుని రూ.10 వేల నుంచి రూ.1 లక్ష వరకూ పెంచడం, దాని మీద కొందరు సభ్యులు కొన్ని అనుమానాలు వ్యక్తం చేయడం మనం చూశాం. అయితే ఎక్సైజ్‌లో నేరాలు రకరకాలుగా ఉంటాయి. ముఖ్యంగా మనకు ఇప్పుడు సారా మీద నిషేధం ఉంది. స్వదేశీ, విదేశీ, అనగా ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్ మనం దుకాణాల ద్వారా అమ్ముతున్నాం. అయితే మనకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే లిక్కర్, దీనిని డ్యూటీ పెయిడ్ లిక్కర్ అంటారు. కొంతమంది డ్యూటీ చెల్లించకుండా ఉండే మద్యాన్ని పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా రవాణా చేసి, స్మగ్లింగ్ చేసి అమ్ముతూ ఉంటారు. అటువంటి నేరగాళ్లకు భయం ఉండాలంటే క్రైంలో డిటరెన్స్ ఉండాలంటే లక్ష రూపాయలు పెట్టడం చాలా మంచిది.

సా 5 . 30

ఇది కాకుండా మూడవ రకం కొంతమంది స్పిరిట్ లారీలలో రవాణా అవుతుంటే, ఆ స్పిరిట్‌ను డబ్బాలలో పట్టి కలరింగ్, ఫ్లేవరింగ్ ఏజెంట్స్ కలిపి బాటిల్స్ తయారుచేసి అమ్ముతుంటారు . అటువంటి వాళ్లకు భయం ఉండాలంటే, మళ్లీ మళ్లీ అటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలంటే రు 1లక్ష కాంపౌండింగ్ ఫీజు పెంచడం అనేది సబబుగా ఉంటుంది . అలాగే నాటు సారాయిని తెచ్చి రంగులు కలిపి బ్రాందీ రూపంలో అమ్ముతుంటారు . ఇందులో ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ ఉంటే ఫస్ట్ మనకు డ్యూటీ పెయిడ్ చేసినది మనకు లైసెన్సు ఉన్నవాళ్లు అమ్ముతుంటారు . డ్యూటీ పే చేయకుండా అమ్మేది సెకండ్స్ అంటారు . స్పిరిట్‌తో అక్రమంగా తయారుచేసి అమ్మేది థర్డ్, నాటుసారాయి ఫోర్త్ అంటారు . థర్డ్, ఫోర్త్ లాంటి మద్యాలు తయారుచేసి సరఫరాచేసి అమ్మేవారికి భయం ఉండాలంటే రు . 1లక్ష జరిమానా ఉండడం చాలా మంచి విషయం . 1989 నుండి జరిమానా పెంచలేదు కాబట్టి పెంచడం, ఈ బిల్లు ప్రవేశపెట్టడం అందరికీ సర్వదా ఆమోదయోగ్యం . ఈ బిల్ నెం . 4 లో డ్యూటీ విషయం పొరుగు రాష్ట్రాలలో మనకు ఎంతసేపు మన రాష్ట్రంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఈ నాలుగు రాష్ట్రాలలో లిక్కర్ రేట్లు ఎలావున్నాయనేది చూసుకుంటూ డ్యూటీ నిర్ణయిస్తాము . తమిళనాడులో డ్యూటీ రు . 110 ఉంది, కర్ణాటకలో రు 195 ఉంది, మన దగ్గర చాలా తక్కువ రేటు రు 80 మాత్రమే ఉంది కాబట్టి మనవాళ్లు పొరుగురాష్ట్రాలతో సమానంగా ఉండడానికి రు 120 చేశారు . అలాగే బీర్ కూడా చాలా రోజుల నుండి బీర్ రేటు పెంచలేదు . అందువలన రు . 5 నుండి రు 15గా పెంచడం జరిగింది . దీనివలన పొరుగు రాష్ట్రాలలో ఉండే హోల్‌సేల్ రేటు, రీటెయిల్ రేట్లతో సమానంగా మన రాష్ట్రంలో కూడా ఉంటే ఇక్కడ నుండి

అక్కడికి, అక్కడ నుండి ఇక్కడకు స్మగ్లింగ్ జరగకుండా ఎక్కడ తయారయినవి అక్కడే సరఫరా చేసి, అక్రమ రవాణా నుండి నష్టం కాకుండా చేయవచ్చు. ఆ రకమైన దృక్పథంతో డ్యూటీ పెంచడం జరిగింది. ఎక్సయిజ్ యాక్ట్‌లో మనకు సెక్షన్ 34 అని ఉంది. అందులో ఒక క్లాజులో అఫెన్సెస్ అండ్ పెనాల్టీస్ అనే ఈక్లాజులో ఉంది. ఈ సారా తయారుచేయడానికి బ్రాందీ, విస్కీ, తయారుచేయడానికి ఇంకా ఏదన్నా మద్యం తయారుచేయడానికి పాత్రలు, మెటీరియల్ ఉపయోగించితే వారికి కూడా పెనాల్టీ వేసి జైలుశిక్ష ఈ సెక్షన్ ప్రకారం విధించడం జరుగుతుంది. కోర్టులో మెటీరియల్ అనేదానికి ఈ పదం క్రింద ఎక్సయిజ్ శాఖవారు నల్లబెల్లం అని తీసుకుని కేసు బుక్‌చేశారు. మెటీరియల్ అంటే నల్లబెల్లం కాదు, నీరు కూడా కావచ్చు, కాబట్టి చట్టంలో మార్పు తేవాలని హైకోర్టు డివిజన్ ఫుల్‌బెంచ్ తీర్పు ఇచ్చారు. ఆ తీర్పు ఆధారంగా చేసుకుని ఈ మెటీరియల్ అనేదానికి ఎమెండ్‌మెంట్ తీసుకుని వచ్చారు. ఈ సవరణలో మొలాసిస్ ముడిపదార్థం అంటే ఏదన్నా కావచ్చు. సారా బ్రాంది తయారుచేయడానికి కాని, కేవలం నల్లబెల్లం అని ఎందుకు అనుకోవాలి, అని నల్లబెల్లం వ్యాపారులు చాలామంది కోర్టులో ఈ కేసుమీద ప్రొలాంగ్ లిటిగేషన్ తేవడం వలన ఈ సెక్షన్‌కు ముడిపదార్థం అనే సవరణ తేవడం జరిగింది. ఈ ప్రకారం నల్లబెల్లం, మొలాసిస్, దీనిని నీటితో కలిపితే బెల్లం వూట, వాష్ అంటారు, లేకపోతే వర్ట్ బెల్లంతో తయారుచేసిన వూట పెట్టి నాటుసారా తయారు చేస్తారు కాబట్టి నల్లబెల్లం నిషేధించడానికి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం కూడా నల్లబెల్లం నిషేధించడానికి ఒప్పుకోలేదు. ఈ ప్రభుత్వం కూడా క్యాబినెట్ సబ్ కమిటీ వేసి నల్లబెల్లం రైతుల ఇంటరెస్ట్ దృష్ట్యా నల్లబెల్లం నిషేధించడానికి ఒప్పుకోలేదు కాబట్టి ఈ బెల్లం వూటను ముడిపదార్థంగా అంగీకరించి అది తయారుచేసేవారిని శిక్షించాలని చెప్పడం జరిగింది. కాబట్టి ఈ మూడు బిల్లులు కూడా మంచి దృక్పథంతో నేరాలు తగ్గించాలనే ఉద్దేశ్యంతో రెవిన్యూ దొంగలచేతికి పోకుండా, స్మగ్లర్ల చేతికి పోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టింది కాబట్టి దీనిని పాస్‌చేయడం సర్వదా ఆమోదయోగ్యమని నేను తెలియజేసుకుంటూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : స్పీకర్ సర్, గౌరవసభ్యులు కొత్తపల్లి సుబ్బారాయుడుగారు, జీవన్‌రెడ్డిగారు, నోముల నర్సింహయ్యగారు, చాడా వెంకటరెడ్డిగారు, రంగారెడ్డిగారు, గోవింద నాయక్‌గారు, కిషన్ రెడ్డిగారు, సాంబయ్యగారు వారి అభిప్రాయాలు తెలియజేశారు. వారిక ఉన్న అప్రెహెన్షన్ తెలియజేశారు. గౌరవసభ్యులకు మనవిచేసేది ఈ రు. 10 వేల నుండి రు. 1లక్ష పెంచడం అనేది నేరాలను అరికట్టడం తప్ప ఇంకొకటి కాదు. రిపీటెడ్ గా ఎవరయితే నేరాలు చేస్తున్నారో, వారికి భయం ఉండాలి, చట్టం మీద గౌరవం పెరగాలని దీనిని ఒక లక్షకు పెంచడం జరిగింది. దీనిని వ్యతిరేకించడం అంటే నేరస్థులకు మనం సపోర్ట్ చేసినవాళ్లం అవుతాము. దయచేసి నేరుగా ఎవరూ భాషద్వారా చెప్పకపోయినా, నేను రిక్వెస్ట్ చేసేది దీనికి యునానిమిటీగా ఉండాలని, ఈ ఒక లక్ష పెంచడం నేరాలను అరికట్టడానికే అనేది తమద్వారా మనవిచేస్తున్నాను. రెండవది డ్యూటీ పెంచారని అన్నారు. డ్యూటీ అనేది ఇండియన్ లిక్కర్ ఏదైతే ఉందో అది రు. 80 మ్యాగ్జిమం లిమిటేషన్‌కు చేరింది. పెంచడంలేదు. పెంచడానికి అవకాశం ఉంటే దానిని రు 120 వరకు పెట్టుకోవడం జరిగింది. మ్యాగ్జిమం రు. 80. బీర్ అనేది రు. 5 ఉంది. కొత్త పాలసీలో లాగర్ బీర్ మీద రు. 5, స్ట్రాంగ్ బీర్ మీద రు. 7 నుండి రు. 15 చేయడంలేదు. ఇంతకుముందు అవకాశం ఉంది కాబట్టి చట్టరీత్యా, చట్టసభ ఆమోదం అవసరం కాబట్టి దీనికి రు. 15 వరకు అవకాశం పెట్టుకోవడం జరిగింది. దీనివలన వందల వేల కోట్ల రూపాయలు వచ్చేది ఏమీ లేదు కానీ దీనిని క్లాసిఫై చేయడం జరిగింది. మొలాసిస్ వాష్ అనేది అడిగారు. కేవలం ఈ రోజు కాపుసారా, నాటుసారా ఏదైతే తయారవుతోందో, దానికి ఇది ఉపయోగ పడకూడదు. అనేక సందర్భాలలో డిపార్ట్‌మెంట్ వాళ్లు అక్రమ ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నదానిని సీజ్ చేసి కోర్టుకు వేసినపుడు, ఆ విధంగా చేయడానికి లేదు. కారణం ఏమిటంటే, ఎక్సయిజ్ చట్టం పరిధిలోకి రాదు కాబట్టి తాకడానికి లేదు అన్నారు. అందువలన కేవలం అక్రమసారా తయారుచేసే వారి చేతుల్లోకి పోకుండా ఉండడానికి మాత్రమే ఇది తీసుకుని రావడం జరిగింది. ఇంతకుముందు సభ్యులు అప్రెహెన్సివ్‌గా చెప్పారు. నల్లబెల్లం అని ముందు వచ్చింది గానీ క్యాబినెట్ సబ్ కమిటీ

ఖచ్చితంగా నల్లబెల్లం ఉండవద్దని నిర్ణయం తీసుకున్నారు . డ్యూటీ పెంచుతున్నారు కదా ఇది వ్యాట్‌లో ఉంది అని అన్నారు . దీనికి ఏ మాత్రం వ్యాట్‌తో సంబంధం లేదు .
సా.5.40

అదే విధంగా మొలాసిస్ అనేది ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల పరిధిలో వుందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. తరువాత ప్రజలను చైతన్యపరుస్తామని అన్నారు కదా, త్రాగేవారి సంఖ్యను తగ్గిస్తామని అన్నారు కదా అని మాట్లాడారు. ఈ బడ్జెట్‌లో రు.10 కోట్లను దాని కోసమే కేటాయించడం జరిగింది. వుయ్ ఆర్ కమిటెడ్ సర్. దశల వారీగా తగ్గించడానికి వుయ్ ఆర్ కమిటెడ్. ఇది కేవలం చట్టానికి చేసే సవరణకు సంబంధించిన బిల్ కాబట్టి, దీని సబ్జెక్ట్ లిమిటెడ్ కాబట్టి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు కాబట్టి దయచేసి సభ్యులందరినీ దీనిని ఆమోదించవలసిందిగా తమద్వారా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ : సర్, మేము రేటు ఎందుకు పెంచారని అడిగితే, మంత్రిగారు సమాధానం చెబుతూ రేటును తగ్గించండి అని అడిగితే కొంతమంది నేరస్థులను పరోక్షంగా సహకరించినట్లవుతుందని అంటున్నారు. భారత దేశంలో ఉరి శిక్షలు వున్నాయి. అయినా ప్రతి రోజూ హత్యలు ఈ దేశంలో జరుగుతూనే వున్నాయి. సివియారిటీ ఆఫ్ ది పనిష్మెంట్ అంత ఇంపార్టెంట్ కాదు, సర్టెనిటీ ఆఫ్ ది పనిష్మెంట్ కావాలి. దానికి కావలసింది మీ బిల్ కాదు, మీ విల్ అనేది మేము చెప్పదలచుకున్నాము. అదే మా సుబ్బారాయుడు గారు కూడా చెప్పారు కాని నేరస్తులకు మద్దతు ఇవ్వడం కాదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మీరు కట్టడి చేయవచ్చు.

మన పొరుగు రాష్ట్రమైన కర్నాటక నుంచి నీరు తెచ్చుకోలేకపోతున్నాము కాని సారాను మాత్రం విచ్చలవిడిగా తెచ్చుకుంటున్నాము. దానిని మీరు కట్టడి చేయండని అంటున్నాము. ఆ చిత్తశుద్ధిని ప్రదర్శించమని కోరుతున్నాము. సర్, మన రాష్ట్ర హై కోర్టు 2 మొట్టికాయలు వేసింది మన ప్రభుత్వాన్ని. సింగిల్ జడ్జ్ కోర్టు వేసింది, డివిజన్ బెంచ్ వేసింది. ఈ రాష్ట్ర హైకోర్టు ఎంతో స్పష్టంగా తన జడ్జ్మెంట్‌ను ఇస్తూ వ్యాఖ్యానించింది. దాని మీద ప్రభుత్వం స్పష్టంగా తమ వైఖరిని చెప్పాలని కోరుతున్నాను. ' ఈ చట్ట సభలలో వున్న శాసన సభ్యులందరూ కూడా పార్టీలకు అతీతంగా ఈ జడ్జ్మెంట్ మీద చర్చించాలనే ఉద్దేశ్యంతోనే మేము ఈ జడ్జ్మెంట్‌ను ఇస్తున్నాము ' to impress upon the legislators cutting across the party lines అని కామెంట్ చేసింది. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ జడ్జ్మెంట్ నేపధ్యంలో మీరు ఎక్సైజ్ పాలసీని చర్చకు పెడతారా ?

రెండోది, కోట్లాది రూపాయలు ప్రభుత్వం దగ్గర చిక్కుబడి పోయాయి. రు.5000 డిపాజిట్ కట్టి లైసెన్స్ ఫీజు క ట్టుకోవాలని అన్నారు. రు.1.00 లక్ష నుంచి రు.3.00 లక్షలకు డిపాజిట్‌ను పెంచారు. మరి కోర్టు తీర్పు నేపధ్యంలో తిరిగి వారికి డిపాజిట్ వాపసు ఇస్తున్నారా ? ఇస్తే, ఊరికేనే ఇస్తారా, లేకపోతే వడ్డీతో ఇస్తున్నారా అనేది స్పష్టంగా చెప్పండి.

SRI KOMIREDDY RAMULU: Sir, while supporting fully these three Bills I seek a very small clarification from the Minister. In the Statement of Objects and Reasons of LA Bill No. 15 of 2004 it is stated like this: 'In order to have an impact on the licensee or offender whose case is decided on merits by levying heavy compounding fee, it is proposed to enhance the compounding fee to an amount not exceeding rupees one lakh so as to prohibit the recurrence of the crime.' వ్రాసేటపుడు ఎక్కడైనా పొరపాటు అయిందా అనేది చూడాలి. డెటరెంట్ పనిష్మెంట్ అన్నారు. ఇటువంటివి మళ్లీ జరగకుండా చూస్తామని అన్నారు. కాని amount of fine not exceeding one lakh rupees. అంటే, ఇందాక గోవింద నాయక్ గారు చెప్పినట్లు ఒక లంబాడీ

అతనికి లక్ష రూపాయలు పైనాల్టీ వేయవచ్చు, ఇన్‌ఫ్లూయన్షియల్ పర్సన్ వచ్చినపుడు అతనికి కేవలం ఒక్క రూపాయి వేయవచ్చు, రు.10 వేయవచ్చు, రు.20 వేయవచ్చు. కాబట్టి ఇక్కడ టెర్మినాలజీలో పొరపాటు జరిగిందని మనవి చేస్తున్నాను.

ఇందులో యూనిఫార్మిటీ రాదు కాబట్టి, మీరు ఎట్లాసూ డెటరెంట్ పనిష్‌మెంట్ ఇచ్చేటపుడు, మళ్లీ మళ్లీ ఇటువంటివి జరగకుండా చూస్తామని అంటున్నారు కాబట్టి మీరు వాడిన టెర్మినాలజీలో Again I will repeat. It is proposed to enhance the compounding fee to an amount not exceeding Rs. 1 lakh. అని వున్నది. కాని not below one lakh అంటే యూనిఫార్మిటీ వస్తుంది. ఏదైనా ఆఫీసర్స్ డిస్క్రెషన్‌కు వదిలివేస్తే, అది కేవలం పెద్దవారికి ఉపయోగపడుతుంది కాని, ఒక లంబాడీ వాడికో, ఎరుకల వ్యక్తికో ఉపయోగపడదు కాబట్టి కలెక్టరు కాని, ఎక్సైజు అధికారులు కాని ధనవంతుల ఫేవర్‌లో తమ డిస్క్రెషన్‌ను యూజ్ చేస్తారు కాబట్టి నాట్ ఎక్సీడింగ్ వన్ లాక్ అనేది తీసేసి, నాట్ బిలో వన్ లాక్ అనేది పెడితే సరిపోతుంది. లేనట్లయితే కరప్టెడ్ ఆఫీసర్స్ వారికి కావలసిన మొత్తాన్ని లంచంగా తీసుకుని, వారి వద్ద నుంచి ఒక్క రూపాయే ఫైన్‌గా వసూలు చేయవచ్చు. అప్పుడు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది కాబట్టి ఈ అమెండ్‌మెంట్‌లో నాట్ ఎక్సీడింగ్ వన్ లాక్ అన్న దగ్గర నాట్ బిలో వన్ లాక్ అనేది పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.గోవిందనాయక్ : అధ్యక్షా, ఇందులో ఉద్దేశ్య పూర్వకంగా కల్లు తెచ్చుకుని అమ్ముకునేవారు ఒకరు కాగా, స్వయంగా కాచుకుని త్రాగేవారు ఒకరు వున్నారు. మీరు ఇద్దరికీ ఒకటే పనిష్‌మెంట్ పెడితే ఎట్లా ? కల్లు అమ్మేవారిని పట్టుకోండి కాని, గిరిజనులు స్వయంగా కాచుకుని త్రాగుతారు. గిరిజనులకు కల్లు త్రాగడం తప్ప వారికి వేరే ఎంటర్‌టైన్‌మెంట్ లేదు కాబట్టి గిరిజనులకు ఈ సవరణలో చూపుతున్న ఈ పర్టిక్యులర్ క్లాజు నుంచి ఎగ్జెంప్షన్ ఇవ్వండి.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో నాటు సారా తయారీకి రెండు రకాలైన ముడి సరుకులను ఉపయోగిస్తారు. ఒకటి నల్లబెల్లం, రెండు అమ్మోనియా. ఈ ముడిసరుకులు లేకుండా చేస్తే, నాటుసారా తయారు చేయడానికి అవకాశమే లేదు. కాని మీరు నల్లబెల్లాన్ని తయారు చేసే వారిని ఒదిలేసారు, నల్లబెల్లాన్ని నీరుగా మార్చి, బెల్లం ఊటగా మార్చినట్లయితే వారిని శిక్షిస్తున్నారు. పెద్దవారిని ఒదిలేసి, చిన్న వారిని శిక్షిస్తున్నారు. ఎక్సైజు పోలీసులు అమాయకులైన ప్రజల మీద నేరాలు మోపుతున్నారు, కేసులు బనాయిస్తున్నారు. ఎవరైతే నాటు సారా తయారు చేస్తున్నారో, వారి మీద కేసులు పెట్టడం లేదు.

ఈ పరిస్థితులలో ఇప్పుడు మనం చేస్తున్న ఈ చట్టం అమాయకులను శిక్షించడానికి ఉపయోగపడుతుంది తప్ప, నిజమైన నేరస్తులను శిక్షించడానికి ఉపకరించదు. వారికి అన్ని విధాలుగా అంగబలం, అర్థబలం వుంటాయి కాబట్టి వారు కల్తీ కల్లు, కల్తీ సారా తయారు చేసే పరిస్థితి వుంది. వారికి తప్పించుకునే పలుకుబడీ, డబ్బూ వున్నాయి. కాబట్టి సారా త్రాగడానికి, లేక వారి అవసరాల కోసం, ఉపయోగాల కోసం కొద్ది మొత్తాలలో వాడే రైతులను మినహాయించాలి, వారి మీద కేసులను పెట్టకూడదు. తయారీదారుడైన వాడి మీద కేసులు నమోదు చేస్తే సరిపోతుంది.

రెండో విషయం ఏమిటంటే, మా గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీ లేక వాడకం రెండు రకాలుగా వుంటుంది. ఒకటి సాంప్రదాయం, రెండోది పేదరికం. ఒక అమ్మాయికి జరిగే పెళ్లి చూపులకు వెళ్లాలంటే అక్కడి పెద్దలకు కల్లు పొయ్యాలి. బ్రాందీ, విస్కీ వంటి ఖరీదైన పానీయాలను పోసే ఆర్థిక స్తోమతు వారికి లేదు. అందుచేత, మద్యం లేక సారా అనేది వారి సాంప్రదాయాలలో భాగమైపోయింది. చుట్టపు చూపుగా ఎవరైనా వచ్చినా, పెద్దలు వచ్చినా, ఎటువంటి మంచి, చెడ్డా కార్యక్రమాలు జరిగినా, మా గిరిజన సాంప్రదాయాల ప్రకారం సారా అనేది వుండాలి.

ఈ పరిస్థితులలో సారాను తయారు చేసే ముడి సరుకును లేకుండా చేస్తే, సారా కంట్రోల్ అవతుంది. చుట్టం వచ్చినపుడు సారా తేవడానికి వెళ్లి అక్కడ నుంచి డైరెక్ట్‌గా జైలుకి వెళ్లిన వారున్నారు. రెండోది పేదరికం. ఏ మార్గం లేక, తినడానికి తిండి లేని పరిస్థితులలో ఈ నాటు సారా వ్యాపారం చేసే వారున్నారు.

**సా.5.50**

అందుచేత ఇటువంటి పేద వారి విషయంలో ప్రభుత్వం పరిశీలన చేయాలి. సారా తయారీదార్లపై మాత్రమే కేసు నమోదు చేయాలి. వారికే శిక్ష పడాలి. వారికే వర్తింప చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: పెనాల్టీ విషయంలో వారు ఒక లక్షరూపాయలులని అన్నారు. ఎంత అవుతుందో తెలియదు. మా అనుమానం ఏమంటే, మంత్రిగారి నుండి క్లారిటి వస్తే మాట్లాడదామనుకున్నాను. మాట్లాడలేదు. నాటుసారా, దొంగసారాకి ఏమి లైసెన్స్ ఉంటుంది? సొసైటీలకు సంబంధించి కల్తీ ఉంటుందని చెబితే ఆలోచన ఉంటే ఉంది, అది వ్యక్తుల మీద వేస్తారా? గీత కార్మికుడికి ఏదో నెపంతో ఒక లక్ష రూపాయలతో సొసైటీ రద్దు చేస్తారు. బ్రాందీ షాప్ కల్తీ ఉంటుంది. ఈ లైసెన్స్‌కి సంబంధించి క్లారిటి లేదు. కల్తీకి సంబంధించి గీత కార్మికుల విషయంలో ఉండవు, సొసైటీలకు సంబంధించి ఉండవుఅని ఏమైనా హామీ ఇవ్వగలరా?

శ్రీ కె. సుబ్బారాయుడు: వ్యవసాయం పోర్ట్‌ఫోలియోగా పెట్టుకొని ఈ రోజు బిల్లులు పెట్టడం, అందులోనూ ప్రజాస్వామ్యం మీద భారం వేయడం మంచిది కాదు. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, బిల్లులో లీటర్ బీర్ రు.5 నుండి రు.15కి పెంచారు. ఇండియన మేడ్ లిక్కర్ రు.80 నుండి రు.120కి పెంచారు. మంత్రిగారు వివరణ ఇస్తూ, ఈ రోజు వెంటనే పెరగడానికి అవకాశం లేదు, దీనిని తేవడానికి ముందుగానే పెట్టడం జరిగిందని చెప్పారు. మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే, ముఖ్యంగా ఎన్నికల ముందు ఫేజ్డ్ మ్యానర్‌లో పూర్తిగా సారాయి విధానాన్ని రద్దు పరుస్తామని చెప్పారు. ప్రజల ముందు పెట్టారు. ఆరు మాసాలు, ఆ తరువాత అని ప్రజలు అనుకున్నారు, మేము అనుకున్నాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఫేజ్డ్ మ్యానర్‌లో సారాయిని పూర్తిగా నిషేధం పెట్టినప్పుడు భవిష్యత్తు ఆలోచించి దానిని లీటరు రు.5 నుండి రు.15 కి పెట్టిన పరిస్థితి ఎందుకు వచ్చింది. అదే ఇండియన్ మేడ్ లిక్కర్ అయితే, రు.80 నుండి రు.120కి ఎందుకు పెంచారు. దానికి మంత్రిగారు క్లారిటి ఇవ్వాలి. ఈ రోజు మనందరి దగ్గర రు.2,000 కట్టించుకున్నారు. కోర్టులో జడ్జిమెంట్ వేరుగా వచ్చింది. దాని మీద సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మిత్రులు కేశవ్‌గారు మాట్లాడుతూ, విల్ ఉంటే బిల్లు అవసరం లేదని అన్నారు. విల్ ఉంది కాబట్టి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. కేసులు చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. అందువల్ల ఈ రోజు ఈ బిల్లు తీసుకువచ్చి ఈ నేరాలను అరికట్టాలనే తప్ప మరొకటి కాదు. ఇంకేమీ ప్రభుత్వానికి లేదు. అదే విధంగా, ఈ రోజు మాగ్జిమం ఒక లక్ష రూపాయలని అంటున్నారు. పేదవారి మీద భారం పడే ప్రమాదం ఉందని రాములుగారు అన్నారు. దీనికి రూల్స్ ఫ్రేమ్ అయ్యాయి. కాంపౌండింగ్‌లో క్లియర్‌గా డిఫెండ్ చేయబడింది. ఎవరికి ఏ పరిస్థితిలో ఎలా వెళ్లాలనేది ఉదాహరణకి ఇలిసిట్ ట్యాపింగ్ ఆఫ్ ట్రీ అన్నప్పుడు ఒక్క రూపాయి మాత్రమే. ఈ రికార్డ్స్, డాక్యుమెంట్స్ సరిగ్గా మెయిన్‌టైన్ చేయడానికి రు.5, రు.10 ఉంటుంది. వారి మీద లక్ష రూపాయలు వేసే పరిస్థితి ఖచ్చితంగా ఉండదు. ఎవరయితే, బ్రాందీ, బీరు షాప్స్ పెట్టుకొని నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ పెట్టి ప్రభుత్వ ఖజానాకి గండికొడతారో వారి మీద లక్ష రూపాయలు వేయడానికి ఉంది. అక్రమాలకు పాల్పడేవారిని ఎవరూ అడ్డుకుంటారని అనుకోవడం లేదు. చిన్న చిన్నవారి మీద ప్రభుత్వం ఎంతో లిబరల్‌గా ఉంది. ఫ్రీ ట్యాక్స్ విషయం చెప్పవలసిన అవసరం లేదు. రాజారావుగారు మాట్లాడుతూ, అమాయకులు బలి అవుతున్నారేమోనని అన్నారు. సారాకి పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. సాధారణంగా సారాకి పర్మిషన్ సాధ్యం కాదు. ట్రెడిషనల్‌గా కల్లు చేసుకొని త్రాగడానికి అడ్డం లేదు.

కల్లుకు అభ్యంతరం లేదు. సారాయి తయారు చేసుకోవడం ఖచ్చితంగా నిషేధించడం జరిగింది. ఇందాకే కొందరు అన్నారు. సారా ఎక్కడకు పోయినా దొరుకుతుందని అన్నారు. దానిని కంట్రోలు చేయడానికి ముడి సరుకులు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ వాష్, మొలాసిస్ మొదలైనవి లేకుండా చేయాలనేదే మా ఉద్దేశ్యం. దీనిని అంచెలంచెలుగా తగ్గిస్తామని అన్నారని సుబ్బారాయుడుగారన్నారు. అవును, సాధ్యం కాని దానికి నిచ్చెన వేయలేము. వారు చేతులు కాల్చుకుని కూర్చున్నారు. గత చరిత్ర వారికి అనుభవం చెప్పింది. అంతకు ముందు విధానానే పెడుతున్నాము. ఇంతకు ముందు మేము పెట్టిన విధానానికే వస్తున్నాము. ఏది ఏమయినా, ఈ సంవత్సరం రు.10 కోట్లు ఈ త్రాగుడు మాన్పించడానికి ఆ ప్రయత్నం చేయడానికి పెట్టడం జరిగింది. కేషవ్‌గారు అడిగింది సందర్భం కాకపోయినా, చెప్పాలి, వారు మా జిల్లావారు కాబట్టి చెప్పకపోతే బాధ పడతారు. హైకోర్ట్ జడ్జ్‌మెంట్ వచ్చింది, ఏమయ్యిందని అన్నారు. కాదనడం లేదు. దాని కోసం ముఖ్యమంత్రిగారు వెంటనే సమీక్ష చేశారు. దీని మీద ఏమి చేయాలో అనేదానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమంటే, ఇప్పుడు ప్రస్తుతం ఉన్న షాప్స్ ఎవరు నడుపుతున్నారో వారికి మరొక మూడు నెలలు లైసెన్స్ ఎక్స్‌టెండ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త విధానంలో షాప్స్ కోసం డిమాండ్ డ్రాఫ్టులు ఎవరయితే కట్టారో అవన్నీ కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఎన్‌క్యాష్ చేయలేదు. అవన్నీ కూడా రిటర్న్ చేయాలని నిర్ణయం తీసుకుంది. వారు రు.5,000 డిపాజిట్ చేశారు. ఆ డబ్బు మాత్రమే ప్రభుత్వం దగ్గర ఉంది. అది కూడా వారికి రిటర్న్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మిగిలింది ప్రభుత్వం ఏమి చేయాలో దాని గురించి ఇంకా లోతుగా పోలేదు. వారు ఇచ్చిన జడ్జ్‌మెంట్ పూర్వాపరాలు అన్నీ జాగ్రత్తగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ మూడు బిల్లులకు సంబంధించి సభ్యులందరిని కోరుతున్నాను. వారికి ఎటువంటి అనుమానం అవసరం లేదు. కేవలం ఈ నేర ప్రవృత్తి తగ్గించడానికి స్ట్రీమ్‌లైన్ చేయడానికితప్ప మరొకటి కాదు. దయచేసి ఈ బిల్లును పాస్ చేయాలని తమ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

**సా.6.00**

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, 'టాడీ' సొసైటీలకు సంబంధించి నేను చెప్పాను. వాటి విషయమై మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :-అధ్యక్షా, రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, చేసే వారు ఎవరైతే ఉన్నారో వారికే ఇది వర్తిస్తుంది. కానీ, మిగిలిన వారు చేస్తే... ఐదు, పది, వంద రూపాయల వరకు ఫైన్ వేసేటటువంటి రూల్స్ ఉన్నాయి. టాడీ వరకు అది జరుగుతున్నది. ఈ విషయమై అప్రెహెన్షన్ ఉండాల్సిన అవసరం లేదు. ఏవరైతే దీన్ని ముఖ్య అంశంగా పెట్టుకొని, ముఠాగా పెట్టుకొనే వారు ఉన్నారు. వారికి మాత్రం ఇది అట్రాక్ట్ అవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- మంత్రి గారు రూల్స్ చెప్పారు. Rules are incorporated long back. బిల్ మాత్రం ఈ రోజు పెడుతున్నారు. ఒక సొసైటీ అడల్ట్రేషన్ చేస్తే, ఆ వ్యక్తిని జైలుకి పంపుతారు. కానీ, ఆ సొసైటీలను రద్దు చేస్తున్నారు. నా అప్రెహెన్షన్ ఏమంటే, kindly include one clause. You can tell that " it may not apply to Toddy Societies." పెట్టండి. లేకపోతే, మీకు తెలియంది ఏమి ఉంది. ఇప్పుడు గీత కార్మికులను దోచుకొని తింటున్నారు. ప్రభుత్వం కాకపోవచ్చు. వారి అప్రెహెన్షన్ వారికి ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) :- అధ్యక్షా, మా సభ్యులు చాలా విషయాలు సవివరంగా చెప్పారు. వీరి సిన్సియారిటీ, చిత్తశుద్ధి స్పష్టంగా అర్థమౌతోంది. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత, ఫేజ్డ్ మ్యానర్‌లో ప్రొహిబిషన్ పెడతామని చెప్పారు. కానీ పెట్టలేదు. దానికి బదులుగా ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై బడ్జెటు డిస్కషన్ వచ్చినప్పుడు మాట్లాడతాను. మీరు పెనాల్టీని ఒక లక్ష రూపాయలకు పెంచుతున్నారు. ఇప్పుడు ఉన్న గీత కార్మికుల సొసైటీలను క్యాన్సిల్ చేసి, వాటి స్థానంలో బ్రాండీ షాపులను పెంచాలన్నదే వీరి ఆలోచనగా స్పష్టంగా కనిపిస్తోంది. అందులో భాగంగానే ఆక్షన్ మొదలు పెట్టారు. చిన్న చిన్న

సొసైటీలు, నూరు రూపాయలు, 50 రూపాయలు సంపాదించే వ్యక్తులపై కూడా ఫైన్ వేసే పవర్స్ మీరు ఇస్తున్నారు. ఇది ఒక వేళచేస్తే, చాలా సొసైటీలను రద్దు చేసి, బ్రాండీ ద్వారా ఆదాయం పెంచుకోవాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. We want a clear assurance from the Minister stating that this may not apply to Toddy Societies. మంత్రిగార్ని కోరేదేమంటే, అలా ఇవ్వడం కాదు. ఏ విధంగా అంగీకరిస్తారు. యాక్టులో పెడతారు. రూల్స్ ఫ్రేమ్ చేసేప్పుడు, దీనిని స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయాల్సి ఉంది. అది చేస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు, కామ్రేడ్ నర్సింహయ్య గార్లు అప్రహెన్షన్ ఫీల్ అవుతున్నారు. భయపడాల్సిన పనిలేదు. టాడి షాప్స్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని చెపుతున్నారు. ఈ సంవత్సరం 500 షాప్స్‌కి తక్కువ కాకుండా I am going on record కొత్తగా ఇవ్వడం జరుతోంది. ఎక్కడెక్కడ అవకాశం ఉంటే, అక్కడక్కడ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ట్రీస్ పై ఉన్న ట్యాక్స్‌ని కుడా బాగా తగ్గించడం జరిగింది. ఈ చట్టం పరిధిలోకి, నాన్ డ్యూటీ పెయిడ్ బ్రాండీ షాప్స్, బార్లు, స్పూరియస్ లిక్కర్ లు వస్తాయి. As far as toddy is concerned, గతంలో ఏదైతే చట్టం ఉందో అదే ఉంటుంది. ఇది, దీనిపైన రుద్ది ఏదో చెస్తామని అనుకోవద్దు. అలా చెయ్యాల్సిన అవసరం కూడా మాకు లేదు. దీనిని ప్రొటెక్ట్ చేయడానికి, రూల్‌లో incorporate చేయడం జరుగుతుంది. దీని ద్వారా, గీత కార్మికులపై ప్రభావం ఏమాత్రం పడదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN : The question is :

" that the Andhra Pradesh Excise ( Amendment) Bill, 2004" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE - 2**

CHAIRMAN : The question is :

" That Clause-2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2 was added to the Bill.

**CLAUSE - 1**

SRI N.RAGHUVEERA REDDY: (Deputising the Chief Minister) Sir, I beg to move

" That in sub-clause (1) of Clause-1 for 2004 substitute 2005"

CHAIRMAN: Motion moved. The question is:

" That in sub-clause (1) of Clause-1 for 2004 substitute 2005"

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: Now, the question is :

" Clause-1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1, as amended, was added to the Bill.

**ENACTING FORMULA**

SRI N.RAGHUVEERA REDDY: (Deputising the Chief Minister) Sir, I beg to move:

" That in the Enacting Formula for Fifty-fifth substitute Fifty-six"

CHAIRMAN: Motion moved. The question is:

" That in the Enacting Formula for Fifty-fifth substitute Fifty-six"

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: Now, the question is:

" That the Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula, as amended, was added to the Bill.

SRI N RAGHUVEERA REDDY : Sir, on behalf of the Chief Minster, I beg to move :

" That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2004" be passed.

CHAIRMAN: Motion moved. Now, the question is:

" That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2004" be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) బిల్లు

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2005" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

**Clauses-2, 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: Now, the question is:

" That Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N RAGHUVEERA REDDY : Sir, on behalf of the Chief Minister, I beg to move :

" That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2005" be passed.

CHAIRMAN: Motion moved. Now, the question is:

" That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2005" be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (మూడవ సవరణ) బిల్లు

(ఆమోదించబడినవి)

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CHAIRMAN: Now, the question is :

" That Clauses-2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2,1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N RAGHUVEERA REDDY : Sir, on behalf of the Chief Minister, I beg to move :

" That the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005" be passed.

CHAIRMAN: Motion moved. Now, the question is :

" That the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005" be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

**సా. 6.10**

డా. ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న సవరణ . ఇంతకు ముందు నేను కొత్త షాప్స్ 500 అని చెప్పాను. అవి అప్లికేషన్స్ రిసీవ్ చేసుకున్నవి. న్యూ షాప్స్ 179 . దయచేసి సభ్యులు గమనించాలి.

## చట్టబద్ధ తీర్మానము
## 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సును (ఎ.పి.ఆర్డినెన్స్ నెం.2/2005) వ్యతిరేకిస్తూ

SRI M A GAFOOR (Kurnool) : Sir, with your permission, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2005 (AP Ordinance No. 2 of 2005) promulgated by the Governor on 31st January, 2005.

CHAIRMAN : Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు
## 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI KANNA LAXMINARAYANA : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2005 be taken into Consideration. "

MR. SPEAKER : Motion moved. Now, discussion on the bill.

శ్రీ పి. కేశవ్ : ఇది ఆల్ రెడీ ఆర్డినెన్సు ఇష్యూ చేశారు. ఇప్పుడు ప్రభుత్వం బిల్లుగా తీసుకు వస్తున్నది. అయితే నేను బిల్లు మీద క్లుప్తంగా మాట్లాడదలచుకున్నాను. అయితే రెండు, మూడు కోపరేటివ్ ఇష్యూ మీద పోవాలను కుంటున్నాను. ఈ బడ్జెటు సమావేశం సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్‌కు ఒక దశ దిశలతో ఉన్నటువంటి తెలుగు దేశం స్టాండ్ స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే ఈ బిల్లుకు స్పష్టంగా ఒక ఉద్దేశ్యం ఉంది. ఒక దిశ మాత్రం ఉందని అర్థమవుతున్నది. ఈ బిల్లు పూర్తిగా సహకార సంస్థలు ఏవైతే ఉన్నాయో వాటిని తమ గుత్తాధిపత్యంలోకి తెచ్చుకోవడం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమమని మేము చెప్పదలచుకున్నాం . కానీ లక్ష్మీ నారాయణ గారు వారు సహకార శాఖ మంత్రి అయినప్పటి నుంచీ వారికి సహకారం ఏమోగానీ సహనం మాత్రం తగ్గింది. కారం పెరిగింది. అదే స్ఫూర్తి ఈ బిల్లులో వారు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే ఇది చాలా దుర్మార్గమైనటువంటి బిల్లు . సహకార స్ఫూర్తికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నటువంటి బిల్లు ఇది. ప్రభుత్వం ఎందుకు ఇంత హడావిడిగా ఆర్డినెన్సును ప్రవేశపెట్టిందో, లేక దురాలోచన చేసిందో నాకు అర్థం కావడం లేదు. దీని క్లాజులోకి వెళ్లేముందు బ్రీఫ్‌గా రెండు మూడు మాటలను నేను చెప్పాలనుకుంటున్నాను. సహకార సంఘాల వ్యవస్థ అన్నది ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి రాలేదు. రాష్ట్రంలో రైతులు అందరూ స్వంతంగా వాళ్ల ఇళ్లలో ఏర్పాటు చేసుకున్నది. స్వాతంత్ర్యం రాక పూర్వమే సహకార సంఘ వ్యవస్థ భారత దేశంలో ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో గుడ్లవల్లేరు గ్రామంలో ఫస్ట్ సహకార స్ఫూర్తితో కొంత మంది రైతులు ఈ విధంగా సమైక్య సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ రోజు నుంచి రైతులు వారికి ఉన్న సమస్యలను తీర్చుకునేందుకు ఈ సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ వ్యవస్థను ముందుకు తీసుకుపోవడం జరిగింది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 1983 వ సంవత్సరం వరకూ సహకార సంఘాల వ్యవస్థను చూస్తే దాదాపు రూ. 150 కోట్లు టర్నోవర్ కలిగి ఉంది. చిన్న రిక్వెస్ట్ కన్‌సర్న్డ్ మినిస్టరు తప్ప మీరు ఎవరికి ఇచ్చినా నేను కూర్చుంటాను. మినిస్టరు గారికి రిప్లై చెప్పే అవకాశం ఉన్నది. వారు కూడా మధ్యలో డిస్ట్రబ్ చేసే పరిస్థితికి పోతే ఎలా? ఇది సరైన పద్ధతి కాదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, రీసెంట్‌గా ఈ డిమాండు మీద చర్చ జరిగింది. వాళ్ల పార్టీ తరఫున ఇద్దరు మాట్లాడారు. ఇది బిల్లు దీని మీద డిమాండులో మాట్లాడినట్లు మా ట్లాడటం సరి కాదు. ఇది చర్చకాదు. ఇది యాక్టు. దీనికి సవరణ తీసుకు రావడం జరిగింది. దానికి సంబంధించి పార్టీ తరఫున మీ ఉద్దేశ్యాలు చెప్పాలి. డిమాండు మీద మొన్న చర్చ జరిగింది అయిపోయింది డిమాండ్ పాస్ అయింది. మళ్లీ డిమాండు మీద చర్చ చేసినట్లుగా సహకార వ్యవస్థకు సంబంధించిన పూర్వాపరాలను గూర్చి వారు మాట్లాడుతున్నారు. రోశయ్య గారు చెబుతూ ఉంటారు. మన నలుపు మనకి కనపడదని. అది మళ్లీ చెప్పవలసి ఉంటుంది. సవరణ గురించి మీరు చెప్పండి. అందులో ఉన్న ఇబ్బందులేమిటో చెప్పండి. సహకార వ్యవస్థలో స్ఫూర్తి తగ్గిందనో మరోటో చెప్పండి. ఎందుకంటే పది రూపాయలకు సభ్యత్వం చేసుకుని బోగస్ సభ్యులను పెట్టుకుని గ్రామంలో మామూలుగా ఓటర్స్ లిస్టులో ఉండేటువంటి జనాభా కన్నా ఎక్కువ మంది ఓటర్స్ పేర్లను అందులో చేర్చి మీరు ఎన్నికలు నడిపారు. ఈ రోజు సహకార వ్యవస్థ పూర్తిగా రైతులకు సంబంధించింది. ఇందులో రైతు సభ్యుడుగా ఉంటాడని, ఆ వ్యవస్థకు చట్టం తెస్తే, దాని మీద బిల్లులో సవరణ తెస్తే, వారు సహకార స్ఫూర్తి పోయింది, నిర్వీర్యం అయిపోయింది అంటూ ఉపన్యాసం చేస్తే ఎలా?

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, నేను ఏం చెప్పాను? కన్నా లక్ష్మీ నారాయణ గారు సహకార మంత్రిగా అయినప్పటి నుంచీ వారిలో సహనం తగ్గింది. కారం పెరిగింది అన్నాను. నిజంగా నేను వేరే ఏమీ మాట్లాడలేదు. నేను బిల్లు మీద మాట్లాడటం మొదలు పెట్టగానే వారు లేచారు. ఇంతకన్నా దానికి నిదర్శనం ఏం కావాలి? నేనడిగేదొకటే. ఈ బిల్లు సహకార స్ఫూర్తికి విరుద్ధమని నేను చెప్పదలచుకున్నా.ను. అయితే సహకార స్ఫూర్తి ఎక్కడ నుంచి వచ్చిందో ముందుగా చెప్పకుండా ఎలాపోతాం? సహకార సంఘ వ్యవస్థ ప్రజలకి సంబంధించింది. ప్రభుత్వం దయాదాక్షిణ్యాల మీద అది ఆధారపడి లేదు. దీనిని రైతులు సొంతంగా పెట్టుకున్నారు. అటువంటి దాని గురించి ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు పోవాలి. స్వతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 1983 వ సంవత్సరం వరకూ రూ 150 కోట్లు సహకార సంఘాల యొక్క టర్నోవర్ ఉంది . ఎన్.టి. రామారావు గారు ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత సింగిల్ విండో సిస్టం తెచ్చారు. కొంతమంది వ్యక్తుల గుత్తాధిపత్యం కింద సహకార సంఘాలు మళ్లీ ఆ దిశగా పోతున్నాయి. కాబట్టి చరిత్ర చెప్పవలసి వస్తున్నది. కొంత మంది వ్యక్తుల గుత్తాధిపత్యంనుండి, వారి ఇళ్లల్లో, వారి వాకిళ్లల్లో, వారి వరండాల్లో ఉన్న ఈ సహకార సంఘాలను ప్రజల మధ్యకు తీసుకు వచ్చిన ఘనత ఈ తెలుగు దేశం పార్టీదే. దాని తర్వాత చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత రూ. 5 వేల టర్నోవర్ పెట్టారు. ఆ దశ నుంచి ఈ ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా మళ్లీ సహకార సంఘాలను ఎక్కడికి తెస్తున్నది? మళ్లీ కొందరి వ్యక్తుల గుత్తాధిపత్య దిశలోకి ఈ బిల్లు పోతున్నది. అందువల్ల స్పష్టంగా మళ్లీ చెబుతున్నా. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా, కేంద్ర ప్రభుత్వం అయినా, లేక పత్రికలు అయినా ప్రజాస్వామ్య వ్యవస్థ అయినా సహకారం మీద ఒకటే మాట మాట్లాడుతున్నారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క, కేంద్ర ప్రభుత్వం యొక్క కానీ కర్రపెత్తనం ఉండకూడదు. వారి అజమాయిషీలో ఉండకూడదు. ఈ రోజు అందరూ మాట్లాడిన మాటలు అలా ఉన్నాయి. మరి ఈ రోజు బిల్లు ఏ దిశగా పోతున్నది? అది తిరోగమన దిశగా పోతున్నది. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పరోక్షంగా కర్ర పెత్తనం అందించే దిశగా పోతున్నది. మరి అలాంటి దాని గురించి మాట్లాడ వద్దు అంటే ఎలా? అందుబాటులో ఉన్న సహకార వ్యవస్థ నుంచి హరిశ్చంద్రుని అప్పులా ఎప్పటికీ, ఎన్నటికీ తీరని అప్పులు రైతుల పరిస్థితి. మనం ఈ సహకార వ్యవస్థను ఇంప్రూవ్ చేయవలసిన పరిస్థితిలో మళ్లీ దానిలో పాలిటిక్స్‌ను చొప్పించి రైతాంగానికి నష్టం జరిగే పరిస్థితిలో ఉన్నాయని మీకు చెప్పదలచుకున్నాను. ఈ రోజు కోపరేటివ్ వ్యవస్థపై మీకు చిత్త శుద్ధి ఉంటే 9 శాతం ఇంట్రస్ట్ లేక పోతే మీరు ఇస్తామన్న పావలా వడ్డీ చేశారు అది చేయండి సంతోషం . రాజకీయంగా పూర్తిగా రాజకీయ దిశగా మీరు ఈ బిల్లును తీసుకు పోరాదని , ఆ బిల్లు ఆ విధంగా ఉందని తెలియజేస్తున్నాను. డిఫర్మేషన్ ఇచ్చిన తర్వాత వారు తీసుకున్న అప్పు రూ. 10 వేలు ఉంటే దానికి వడ్డీ లెక్కలు వేస్తే రూ. 27 వేలు అయి కట్టవలసిన పరిస్థితి వచ్చే దిశగా ఉంది. దానిపై రైతులకు వెసులు బిటు కలిగించే దిశగా ఆలోచన చేయాలి. ఆ వ్యవస్థమ నిర్వీర్యం చేసి, వ్యవస్థను పూర్తిగా రాజకీయమయం చేయడం, పూర్తిగా మళ్లీ గుత్తాధిపత్యం చేసేటువంటి దిశలో బిల్లు పోతోందని చెబుతున్నాను.

ఎందుకంటే ఈ బిల్లులో ఏ క్లాజు చూసినా ఒకటే కనిపిస్తున్నది. మొదటి క్లాజు నుంచి చివరి వరకూ ఏమి కనిపిస్తోందంటే రాష్ట్ర ప్రభుత్వం గానీ, పాలక పక్షం తమ పెత్తనం నిలుపుకునే ప్రయత్నాలలో ఉన్నాయి.
సా.6.20

ఇక్కడ ఫస్టు బిల్లు ఏమి చెబుతుంది.... a majority of not less than two-thirds of the total members." చెబుతున్నారు. ఈ క్లాజ్‌లో మాట్లాడుతూ ఏమిచెబుతున్నారు. " a majority of not less than two-thirds of the total members." అటువంటి దానిని తీసుకొచ్చి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఎమెండు చేస్తుంది. " a majority of not less than two-thirds of members present and voting." పది మంది వుంటే 2/3rd మెజారిటి అనేది మొట్టమొదటి చట్టంలో ఉన్నది. ఉన్నటువంటి స్ఫూర్తిని ఈ రోజు ఏమి చేశారు? హాజరైన మెంబర్సులో 2/3rd మెంబర్సు అంటే ఏమి ఉద్దేశ్యం ఇది ఎవరు ధనవంతులో, బలవంతులో, ఇతరత్రా ప్రలోభాలకుగురిచేయగలడో అటువంటి వాళ్లు సభ్యులను హైజాక్ చేసుకొనిపోయి కిడ్నాప్ చేసుకొనిపోయి దౌర్జన్యాలకు గురి చేసి వాళ్లని రాకుండా అడ్డుకుంటే అవున్న వాళ్లలో మెజారిటి పెడితే ఎట్లా సర్? ఇది

చాలా సీరియస్ బిల్లు, టోటల్ బిల్లు అనే టటువంటిది ఎట్టిపరిస్థితులలో తొలగించరాదు. తొలిగిస్తే దీని పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి ఒకవైపు క్రిమిలైజేషన్ పొలిటిక్స్ గురించి మాట్లాడుతున్నాము. క్రిమిలైజేషన్ పొలిటిక్స్ తగ్గించాలని అంటూనే ఇట్లాంటి చట్టంలో మనం ఏమి ప్రొవిజన్ పెడుతున్నాము. హాజరైన వాళ్లలో మెజారిటి అంటే ముగ్గురు హాజరై ఇద్దరు చెబితే అటువైపు పోయే పరిస్థితి. మిగిలిన 7మంది కిడ్నాపులో వుంటారు. లేకపోతే ఎంఎల్ఏ, మంత్రిగారు ఇంటిలో ఉండే పరిస్థితి ఉంటాయి. మళ్లీ మీరు పునరాలోచించుకోండి. కాబట్టి ఇది సరైన నిర్ణయం కాదు. ఈక్లాజ్ ఎమెండు చేయాలనే ఆలోచన వద్దు. పూర్తిగా రైతులు కష్టపడి పాలకవర్గంలో ఉండి మనం మంచి చేయాలనే అటువంటి వాళ్లని ఫైనల్‌గా ఎలక్టు అయిపోగానే, మళ్లీ కిడ్నాపులకు గురిచేస్తారు.

మెంబరు షిప్ గురించి రాశారు దీంట్లో ఎవరెవరు మెంబర్సు అవుతారో చూస్తే ల్యాండ్ హోల్డింగ్ ఉన్న వాళ్లు మెంబర్సు అవుతారు అని చెప్పారు. సంతోషం, ఒక్కొక్క ప్రభుత్వానికి ఒక్కొక ఆలోచన వుంటుంది. మేము కేవలం ల్యాండ్ హోల్డింగ్‌కు పరిమితం చేయాలని అంటున్నాము. మళ్లీ దాంట్లో సబ్ క్లాజ్ తీసుకొచ్చారు. టెనెన్సీ ఏమిటి అనేది స్పష్టత ఇవ్వలేదు. రిజిష్టర్డు టెనెన్సీ అంటే డిఫైన్ చేయలేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో మాకు అవగాహన వున్నది రిజిష్టర్డు టెనెన్సీ అనేది ఎక్కడ లేదు. ఎక్స్‌ప్టు దేవాలయాలకు సంబంధించిన భూములకు టెనెన్సీ ఉన్నారు. ఏ రైతు కూడా ఒక రైతుకు గుత్తకు ఇచ్చే రకంగా ఇచ్చినా ఏ మాత్రం ఎక్కడా రాసుకున్న సందర్భాలు కాని, పరిస్థితులు కాని ఈ రాష్ట్రంలో లేవు. ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమంటే మాకు అనుకూలమైనటువంటి వాళ్లకు సభ్యత్వం కల్పించాలని ప్రొవిజన్ ఉంటుంది. కాబట్టి దానిని క్లియర్‌గా డిఫైన్ చేయవలసిన అవసరం వున్నది. అట్లానే సభ్యులను నామినేట్ షేసేది పెట్టారు. బిల్లులో మళ్లీ పైన చెప్పిన క్లాజ్ ఎగెనెస్టు 5, 10 రుపాయలు మెంబర్‌షిప్ ఇచ్చారు కాబట్టి తొలగిస్తు న్నాము, కేవలం స్టేట్ హోల్డర్సును మాత్రమే అందులో పెడుతున్నాము అంటున్నారు. స్టేట్ హోల్డర్సు ఎవరు ఇవి రైతులకు సంబంధించిన సహకార పరపతి సంఘాలు మళ్లీ దీంట్లో తీసుకొచ్చి వచ్చేసి ప్రభుత్వం తదితర మహిళలను నామినేట్ చేస్తాము లేకపోతే రైతు మిత్రా గ్రూపులను తీసుకుంటాము అంటున్నారు. వాళ్లందరికి కూడా రిజర్వేషన్సు ఉన్నాయి. పాలకవర్గంలోనే మహిళలకు, ఎస్.సిలకు, మైనారిటీస్‌కు రిజర్వేషన్సు కల్పించారు. నామినేషన్ అనేటటువంటిది సరైనా సాంప్రదాయం కాదు. స్టేట్ హోల్డర్సు పరిమితి చేసే దిశగా మీరుఆలోచించాలి. ఇంటర్నల్ కాన్‌ప్లిక్టు ఉన్నాయి క్లాజ్ మధ్యలోనే, దానిని మీరు స్టేట్ హోల్డర్సు పరిమితి చేస్తేనే మంచిదని చెబుతున్నాను. ఆ ఎమెండుమెంటు తీసుకురావడం కోసం ఇన్ని నగిషీలు చెక్కి, దానిని ఎక్కడో మధ్యలో దాచినట్లుగా మాకు కనిపిస్తుంది వారు క్లాజ్ 10, డి (2) సబ్ సెక్షన్‌లో ఉన్నటువంటి వర్డ్సు మారుస్తున్నారు అంటే గతంలో టెక్నికల్‌గా ఎట్లా ఉన్నాయో మీరు కూడా చేశారు. జనరల్ మెంబర్సు మొత్తం మీద అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్న వారు మెంబర్సు ఈ రోజు ప్రభుత్వం ఏమి తీసుకొనివస్తుంది, మెంబర్సు అందరిన కలిపి డైరక్టర్సును ఎన్నికోవాలి, డైరక్టర్సు అందరు మళ్లీ ప్రెసిడెంటును ఎన్నికోవాలి, ఎందుకు పరోక్ష ఎన్నిక, ఆ ఎన్నికైన ప్రెసిడెంటు ప్రొద్దున లేచిన దగ్గర నుంచి డైరక్టర్ల బాగోగులు చూసుకోవడానికి ఈ డైరక్టర్లు సుఖాసౌకర్యాలు చూసుకోడానికి సరిపోతుంది. సంఘం యొక్క అభివృద్ధి గురించి సంఘం జనరల్ బాడీ సభ్యుల గురించి ఆలోచించే పరిస్థితి లేదు. ఆ డైరక్టర్ల యొక్క దయాదాక్షిణ్యాల మీద ప్రెసిడెంటు మనుగడ ఉంటే ఆ సంఘం ఏమి బాగుపడుతుంది. మేము చెప్పేది ఏమంటే మసిపూసి మారెడుకాయ చేసే ప్రయత్నం చేయవద్దు అండీ. ఇక్కడ మెయిన్ సెక్యూరిటి టెన్యూర్ అనేటటువంటిది ఉన్నది. అది ఇన్‌డైరక్టుగా ఎలక్షన్‌పై పడుతుంది చాలా అభద్రతగురైయ్యేటటువంటి పరిస్థితి వుంటుంది. వారు పాలకవర్గం కాని జనరల్‌బాడీ నిర్ణయాలు తీసుకురాలేదు. ఎంతసేపు ఎలక్టు అయిన ఈ 5 మందిని సంతోషపెడితే బాగుంటుంది అనే పరిస్థితి వుంటుంది. లేకపోతే పై నుంచి ఒత్తిడులకు తొలబగ్గే పరిస్థితి వుంటుంది. దీంట్లో మళ్లీ స్థానిక రాజకీయాలు అన్ని వస్తాయి, కులం వస్తుంది, బలం వస్తుంది రకరకాల ప్రలోభాలకు గురి అయ్యే టటువంటి పరిస్థితి వుంటుది. మళ్లీ దాంట్లో ధనవంతుడు వుంటే ఆయన మళ్లీ నలుగురు తీసుకొని హైజాక్ చేసి అతను ప్రెసిడెంటు అయ్యే పరిస్థితి వుంటుంది. సామాన్యుడు ఎవరుకూడా మళ్లీ అధ్యక్ష్య పదవిని అందుకోలేనటువంటి పరిస్థితి ఈ బిల్లు కల్పిస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వం చేసిన బిల్లు ఒక సామాన్యుడు నామినేషన్ వేస్తే అతను ప్రెసిడెంటు అయ్యే పరిస్థితి ఉంది. ఇన్‌డైరక్టు ఎలక్షన్సు ద్వారా కొంతమందికి మాత్రమే పరిమితి చేసి డబ్బు న్న

వాళ్లకు దీనిని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి మేము ఎమెండుమెంటు కూడా ఇవ్వడం జరిగింది. దీనిని తప్పకుండా మేము అడుగుతున్నాను. ఎన్నిక మాత్రం డైరక్టుగా ఉండాలి లేకపోతే ఇది సహకార స్ఫూర్తికే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని చెబుతున్నాను. ఇది మేము చెప్పింది కాదు. ఈ రోజు కేంద్రంలో మీ ప్రభుత్వం వున్నది. చిదంబరంగారు , వైద్యనాథన్ కమిటి వారు స్పష్టంగా క్యాటగ్యారికల్‌గా ఒకటి చెప్పారు. ఇన్ ప్రిన్సిపల్ నేను యాక్సెప్టు చేస్తున్నాను. ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందచేస్తాము. ఏ వ్యవస్థలో అయితే నష్టాలలో వారు కూరుకుపోయినటువంటి సహకార పరపతి సంఘాలకు డబ్బు అందిస్తాము. వైద్యనాథన్ కమిటి చెప్పిన ముఖ్యమైన ఇస్యూ ఏమి? సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా చట్టంలో మార్పులు తీసుకురావాలి అన్నారు. మళ్లీ మనపైన ఇన్ డైరక్టుగా ఇంటర్‌ఫియరెన్సు చేస్తున్నారు. సహకార సంఘాల సమాఖ్య స్ఫూర్తికి దెబ్బ తీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు కర్రపెత్తనం ఉండరాదు అనేటటువంటిది వారు స్పష్టంగా చెప్పారు. ముఖ్యంగా కార్యనిర్వహణాధికారిని ప్రభుత్వం నియమించదని, జిల్లా సహకార బ్యాంకులు, సి.ఇ.ఒ.లను నియమించే అధికారం కేవలం ఆర్‌బిఐకే ఉండాలని కూడా వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం సహకార సంస్థలలో ఉండకూడదు. వాటిని అటానమస్‌గా ఉండనిస్తేనే మరింత బలోపేతం అవుతాయి. ఆ నష్టాలను అన్నిటిని కూడా పూడ్చుకుంటాము, మీరు ముందుకు వచ్చి మాతో ఎంయుఒ చేయండి చెబుతూ వున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కూడా బహుశ వాళ్లకి రుచించలేదు అనుకుంటాను. ఎందుకంటే కన్నాలక్ష్మీనారాయణ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాక్స్ చట్టానికి మేమే ఆలోచన రూపకల్పన చేశాము, స్పిరిట్ ఇచ్చాము అన్నారు. మళ్లీ ఇక్కడకు వచ్చేటప్పటికి వారి పెత్తనం పోతుంది అనే ఉద్దేశంతో ప్రభుత్వం చట్టాలలో మార్పు చేస్తున్నారు. ఇది సరైనది కాదు.
సా.6.30

అదేవిధంగా నామినేషన్ చేయటానికి కొన్ని పద్ధతులు పెట్టారు. స్టేట్‌హోల్డర్స్‌ను పరిమితం చేయండని స్పష్టంగా చెబుతున్నాము. సెలక్షన్ గ్రూప్ క్రైటీరియాక్రింద పెట్టారు. ఉదాహరణకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఎలక్ట్ చేసుకోవాలంటే మనం ఏమి చేస్తామంటే ఎవరికి బాగా పని సామర్ధ్యం ఉన్నది, ఎవరైతే బాగా చేశారో వారికి ఇవ్వాలనే ఆలోచన చేస్తాము. గత చట్టంలో ఒకటి ఉండేది. 12 నెలల కాలంలో వారి పెర్ఫార్మెన్స్ ఏవిధంగా ఉండేది, వారి సేవింగ్స్ ఎంత ఉన్నాయనేది చూసేవారు. ఈ రోజు ఆ రెండు క్లాజులకు తిలోదకాలిస్తే ఎట్లా?

(అంతరాయం)

నేను బిల్లు మీదే మాట్లాడుతున్నాను. బిల్లులో ఉండే క్లాజెస్ మీదనే మాట్లాడుతున్నాను. నేను ఎక్కడా డీవియేట్ కాలేదు, except quoting Vaidyanathan Committee. వారి స్ఫూర్తికి విరుద్దంగా ఉంది కాబట్టి వారికి నచ్చుటంలేదనేది అర్ధం అవుతోంది. దానికి నేను ఏమీ చేయలేను. వారికి ఇష్టం వచ్చేటువంటివారిని నామినేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఒక ప్రాతిపదిక పెట్టాలి కదా? డ్వాక్రాగ్రూపులనో, రైతులసంఘాలనో ఏర్పాటుచేసుకోమంటున్నారు. బాగా పనితీరు ఉందనో, బాగా సేవింగ్స్ చేశారనో ఏదో ఒక ప్రాతిపదిక లేకుండా ఇష్టం వచ్చినవారిని, వారి అనుచరులను చేర్చుకునే ప్రయత్నం చేశారు. ఎక్కడైనా నిధుల మిగులు ఉంటే ఆ నిధులను బ్యాంక్‌లలో జమచేసే అవకాశం కల్పిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమైనది? మనం ఈమధ్య కాలంలో ఎన్నో చూశాము.

మరొక విషయం ఏమంటే ఈ బిల్లులో ఎక్కడా అధ్యక్షుడిపైన నో కాన్ఫిడెన్స్ మోషన్ ప్రస్తావనే లేదు. ఒరిజినల్ యాక్ట్‌లో ఏమి ఉందనేది మంత్రిగారు సభకు తెలియచేస్తే సంతోషం. ఈ బిల్లు యథావిధిగా పాస్ అయితే అసలు ఈ సహకారసంస్థలలోనే కాన్ఫిడెన్స్ లేకుండాపోయే పరిస్థితి వస్తుంది. ఎలక్ట్ అయిన రోజునుండి నేను ఎప్పుడు దిగిపోతాను, నన్ను ఎప్పుడు దించుతారు అని ప్రొద్దుటనుండి రాత్రివరకు తన సీటును కాపాడుకునే ప్రయత్నమే చేస్తారు. కాబట్టి ఈ బిల్లును యథావిధిగా ఆమోదించటానికి తెలుగుదేశంపార్టీ సిద్ధంగాలేదు. ఈ బిల్లును యధావిధిగా ఆమోదిస్తే ఏ రైతు ప్రభుత్వమని మీరు

చెబుతున్నారో ఆ రైతుకు పూర్తిగా నష్టం జరిగే అవకాశం ఉన్నది. పూర్తిగా రాజకీయం జరిగే పరిస్థితి ఉన్నది. కన్నా లక్ష్మీనారాయణగారిని మరీమరీ కోరుతున్నాను. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి రిఫర్‌చేయండి. అక్కడ డీటెయిల్డ్‌గా డిస్కస్‌చేసి ఆ తరువాత పాస్‌చేసుకోవాలని కోరుతున్నాను. ఇంకొంచెం సహనం ఉండాలని కోరుతున్నాను. చాలామంది చెబుతున్నారు. ఇప్పుడే నాకు సమాధానం చెప్పటానికి కూడా వారు సిద్ధపడ్డారు. ఇది సహకార స్ఫూర్తికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్దమని మేము స్పష్టంగా చెబుతున్నాము. మీ పార్టీ పెత్తనం పెంచటానికి ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని ఈ సహకారసంస్థలలో మీరు జోక్యం చేసుకునే దిశగా పోవటాన్ని మేము నిరసిస్తున్నాము. మేము ఎట్టి పరిస్థితుల్లో దీనిని యథావిధిగా ఆమోదించటానికి సిద్ధంగాలేము. దయచేసి సెలెక్ట్ కమిటీకి నివేదించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, రాష్ట్రంలో సహకార ఉద్యమ శ్రేయస్సు దృష్ట్యా సహకారసంఘాల పనితీరును మరింతగా మెరుగుపరచటానికిగాను ఈనాడు గౌరవ సహకారశాఖామాత్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల చట్టం, 1964కు సవరణతెస్తూ ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల సవరణ చట్టం, 2005ను ప్రవేశపెట్టారు. దీనిని నేను మనస్ఫూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను. ఈ చట్టంలో ఈనాడు ఏవైతే సవరణలు మన ముందు ఉంచటం జరిగిందో ఆ సవరణలు వాస్తవానికి ఆనాడు సభ సమావేశంలో లేకపోవటంవలన జనవరి 31, 2005 నాడు గవర్నర్‌గారిద్వారా ఒక ఆర్డినెన్స్ తీసుకురావటం, దాని స్థానంలో ఇప్పుడు చట్టం తీసుకురావటం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకార ఉద్యమం చాలా బలోపేతంగా ఉన్నది. ఎవరూ దీనిని కాదనటంలేదు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ కేశవ్‌గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఆ బడ్జెట్‌కు దశ, దిశ లేదని చెప్పటం జరిగింది. ఇప్పటికైనా తెలుసుకోమని వారిని నేను కోరుతున్నాను. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ దిశ హరితాంధ్రప్రదేశ్, దశ ఈ ఆంధ్రప్రదేశ్‌కు మహర్దశ. అదే ఈ ప్రభుత్వంయొక్క లక్ష్యం అనే మాట నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ కోఆపరేటివ్ చట్టంద్వారా కోఆపరేటివ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, గత ప్రభుత్వం మాదిరిగా ఎన్నికలను వాయిదావేస్తూ పోవాలనే ఉద్దేశ్యం లేదని మీకు మనవిచేస్తున్నాను. కోఆపరేటివ్ వ్యవస్థలోని సింగిల్ విండోలో పనిచేసిన అనుభవంతో నేను చెబుతున్నాను. సింగిల్ విండోకు 1995 జులైలో ఎన్నికలు జరిగాయి. నేను సింగిల్ విండోకు అధ్యక్షునిగా పనిచేశాను. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవటం, తదనంతరం సింగిల్ విండో ఎన్నికల్లో పోటీచేయటం జరిగింది. దాని తరువాత ఎన్నికలు జరగలేదు. మూడు సంవత్సరాలకు ఎన్నికయ్యాము. ఆ తరువాత ఇదే శాసనసభలో చట్టంచేసి 5 సంవత్సరాలకు పొడిగించారు. 5 సంవత్సరాల కాలపరిమితి అయిపోయిన తరువాత ప్రతి 6 మాసాలకు ఒకసారి పొడిగిస్తూపోయారు తప్ప ఈనాటివరకు ఎన్నికలు జరపలేదు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలనే ఒక సదుద్దేశ్యంతో ఈ చట్టాన్ని, ఈ సవరణను సభముందు పెట్టటం జరిగింది.

దీంట్లో ఉండే ముఖ్యమైన విషయాలు కొన్ని ప్రస్తావించదలచాను. ఈనాడు సభ్యునికి, అదేమాదిరిగా అసోసియేటెడ్ సభ్యునికి ఈ సంఘాలలో ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. అదేమాదిరిగా ఈ చట్టంలో సమీప బంధువులకు కూడా తగిన గుర్తింపులు ఇవ్వటం జరుగుతోంది. గతంలో మూడింట రెండొంతుల మెజారిటి సభ్యులు తప్పకుండా ఉండాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత చట్టంలో సమావేశానికి హాజరైన సభ్యులలో మూడింట రెండొంతుల మెజారిటి ఉంటే చాలు. దాని ప్రకారమే మనం కావలసిన నిర్ణయం చేసుకోవచ్చు. సభ్యులు ఎంతమంది ఉన్నారో అంతమంది జనరల్‌బాడీకి అటెండ్ కావాలనే నిర్ణయం లేదు. ఎవరైతే మనస్ఫూర్తిగా ఈ సంఘం మరింత అభివృద్ధి చెందాలని, ముందుకుపోవాలనే భావంతో ఈ సమావేశాల్లో పాల్గొంటారో వారిలో 2/3 మెజారిటి ఉంటే చాలు. గతంలో ఎవరైతే రైతుగా ఉన్నాడో, ఎవరికైతే రిజిస్ట్రేషన్ హక్కులు ఉన్నాయో వారికి మాత్రమే అవకాశం ఉండేది. కాని ఈరోజు టెనెంట్ ఫార్మర్‌కు, పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న రైతుకు కూడా భాగస్వామ్యం కల్పించటం చాలా హర్షించదగిన విషయం. మనం ఈనాడు మహిళాస్ఫూర్తిని చూస్తున్నాము. సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్, రైతుమిత్ర గ్రూప్స్, స్వచ్ఛంద సేవాసంస్థలు, నాన్‌గవర్నమెంట ల్ ఆర్గనైజేషన్స్ వారందరినీ ఈరోజు అసోసియేటెడ్

సభ్యులుగా చేర్చుకోవాలనే ప్రతిపాద చేయటం జరిగింది. ఇది చాలా చక్కని సూచన. వారందరినీ సంఘాలలో ఇన్‌వాల్వ్ చేయగలిగితే ఈ సంఘాలయొక్క పనితీరును మెరుగుపరచటానికి అవకాశం ఉంటుంది.
సా.6.40

అదేవిధంగా గతంలో అయితే మెంబర్‌షిప్ తీసుకున్న తరువాత ఒక సంవత్సరం వరకు సభ్యునిగా వుండే సందర్భంలోనే ఓటు హక్కు వుండేది. కాని ఎన్నికలు జరపాలనే సదుద్దేశంతో ప్రస్తుతం కొత్త మెంబర్‌షిప్ తీసుకున్న తరువాత కేవలం నెల రోజుల సీనియారిటీ వుంటేనే ఓటింగ్ రైట్ కల్పిస్తూ సవరణ చట్టం తీసుకు రావడం హర్షించదగ్గ విషయమని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు సహకార సంఘ డైరెక్టర్‌గా ఎన్నుకోవలసిన మెంబర్స్ కొంతమందికి అవకాశం రావచ్చు రాకపోవచ్చు. అందుకనే ఇందులో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ గాని, రైతు మిత్ర బృందాలు కాని, నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ నుండి కాని ఇద్దరు లేడీ మెంబర్స్‌ను నామినేట్ చేయడానికి అవకాశం కల్పించేవిధంగా సవరణ తీసుకురావడం మనస్ఫూర్తిగా అభినందించవలసిన విషయం . అదేవిధంగా మైనారిటీ కమ్యూనిటీ నుండి ఒక సభ్యునికి ఇందులో భాగస్వామ్యం కల్పించి వారి ఇబ్బందులను సకాలంలో తెలుసుకొని పాలనలో వారిని కూడా భాగస్వాములను చేయాలనే ఆలోచన చాలా మంచిదని సవినయంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా గతంలో రైతులందరూ ఓటు వేయడానికి అధ్యక్షుణ్ణి డైరెక్ట్‌గా ఎన్నికల ద్వారా ఎన్నుకునే అవకాశముండేది. ఆ కాలాన్ని ముందు మూడు సంవత్సరాలకు, తరువాత ఐదు సంవత్సరాలకు పొడిగించడం వల్ల అధ్యక్షుడు ఐదు సంవత్సరాల పాటు ఏకపక్షంగా పోతే ఇబ్బందులు వస్తాయన్న ఉద్దేశంతో అతనిపై కంట్రోల్ వుండడానికి వీలుగా ఇన్‌డైరెక్ట్ ఎన్నికను పెడుతూ సవరణ తీసుకురావడం జరిగింది. అదేవిధంగా మెంబర్‌షిప్ ఎన్‌రోల్‌మెంట్ విషయంలో గతంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులలో మూడింట రెండు వంతుల మంది ఒప్పుకుంటేనే కొత్త మెంబర్‌షిప్ ఇవ్వడానికి కాని, మిగతా అధికారాలు పొందడానికి కాని అవకాశముండేది. కాని ఈ రోజు కేవలం పాలకవర్గం నిర్ణయం తీసుకుంటే కొత్త మెంబర్‌షిప్ ఇవ్వడానికి కల్పిస్తూ సవరణ పొందుపరచడం అందరూ సంతోషంగా ఆమోదించవలసిన విషయమని సవినయంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు కరువు కాలంలో రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో కట్టకపోవడం వల్ల చాలావరకు జిల్లా సహకార బ్యాంకులకు సెక్షన్ 11-డి అట్రాక్ట్ అయి దాదాపుగా ఆ బ్యాంకులన్నీ దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది. సహకార సంఘాలు ఏవైతే వాళ్ల డబ్బులు గతంలో జాతీయ బ్యాంకులు, షెడ్యూల్డ్ బ్యాంకులలోనే డిపాజిట్ చేయాలని వున్న ఆదేశాల స్థానంలో ఇప్పుడు సహకార బ్యాంకులలో డిపాజిట్ చేయాలని సవరణ తీసుకురావడం హర్షించదగ్గ పరిణామం. దాని వల్ల కోఆపరేటివ్ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడడానికి అవకాశముంటుంది. అదేవిధంగా సహకార సంఘాల విలీనం, విభజన మున్నగు నిర్ణయాలపై సహకార ట్రిబ్యునల్‌కు అపీల్ చేసుకునే సౌకర్యం తొలగించబడింది. కాబట్టి దీనిని మనందరం మనస్ఫూర్తిగా సపోర్ట్ చేయవలసిన అవసరముందని సవినయంగా మనవి చేస్తున్నాను. నేను కోరేది ఏమిటంటే గత ప్రభుత్వం దాదాపుగా 1995లో ఎన్నికలు జరిపింది. ఇప్పుడు మనం 2005లో వున్నాము. అంటే పది సంవత్సరాలుగా ఎన్నికలు జరపలేకపోయాము. రైతాంగానికి సుపరిపాలన కావాలని, ఈ సహకార ఉద్యమం బలోపేతం కావాలని సవరణ ద్వారా తీసుకొచ్చిన ఈ చట్టం వీలైనంత తొందరగా పాస్ అయిన తరువాత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపిస్తే ఆ సంఘాలలో రైతులను భాగస్వాములను చేస్తే వారికి కావలసిన విధి, నిర్ణయాలను వారే తీసుకొని ఆ సుపరిపాలనను వారే చేసుకునే అవకాశముంటుంది. కాబట్టి గౌరవ సహకార శాఖామాత్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ప్రవేశపెట్టిన ఈ సహకార సంఘాల సవరణ చట్టం, 2005ను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.ముకుంద రెడ్డి (పెద్దపల్లి)ః అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964లో ప్రతిపాదించినటువంటి సవరణల బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా ఈ బిల్లులో ప్రవేశపెట్టిన ఒకటి, రెండు విషయాలపై ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాము. వీటిని పరిశీలించాలని, తగిన న్యాయం చేయాలని వారిని మేము కోరుతున్నాము. ముఖ్యంగా ప్రధాన చట్టంలోని 19వ పరిచ్ఛేదానికి ఏదైతే సవరణ పేర్కొన్నారో యజమాని కాని కౌలుదారు కాని సభ్యునిగా నమోదు చేసుకునే

అవకాశం కల్పిస్తామని చెప్పారు. కాని ఈ కౌలుదారుల ముసుగులో బినామీ సభ్యులు రాకుండా, అలాంటి వారు ఈ సొసైటీలలో ప్రవేశించకుండా, వారు ప్రవేశించి పెత్తందార్లుగా మారి పెత్తనం చెలాయించేందుకు అవకాశం లేకుండా చాలా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలను సింగిల్ విండోస్‌గా చేసి రైతులకు కావలసిన అన్ని ఇన్‌పుట్స్ అంటే విత్తనాల నుండి మొదలుకొని క్రిమిసంహారక మందులు, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపరచడానికి అన్ని చర్యలూ తీసుకుంటామని మభ్య పెట్టి నిజమైన రైతులు రెండు వందల మంది సభ్యులుగా వుంటే ఐదారు వందల మందిని వ్యవసాయంతో సంబంధం లేని వారిని సభ్యులుగా చేర్చి రాజకీయ అధికారం కోసం ప్రయత్నం చేశారు. ఇప్పుడు ఆ విధంగా కాకుండా అంటే కౌలుదారుల పేరుతో బినామీ సభ్యులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా నాన్ వయబుల్ సొసైటీలను వయబుల్ సొసైటీలలో విలీనం చేస్తూ మండలానికొకటి చొప్పున ఏర్పాటు చేయాలని స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చినప్పుడు భౌగోళికంగా పెద్దగా వున్న సొసైటీల విషయంలో నాన్ వయబుల్ సొసైటీలనువయబుల్ సొసైటీలతో విలీనం చేసినప్పుడు జంప్ చేసి అంటే కంటేజియస్‌గా లేకుండా దానిని అవతల సొసైటీతోకలపడం బాగులేదని తెలియజేస్తూ దీనిని మంత్రి గారుదృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ఇప్పటి వరకు విలీనం చేసిన సొసైటీలకు సంబంధించిన వివరాల కాపీలను గౌ.సభ్యులకు అందజేస్తే అందులో మార్పులు చేర్పులు సూచిస్తే అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో వయబుల్ ఒక్కటే కాకుండా భౌగోళికపరమైన, పాలనా పరమైన అంశాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ సొసైటీల దగ్గరకు రైతులు రావడానికి, పోవడానికి అదేవిధంగా అప్పులు తీసుకొనడానికి అన్ని విషయాలలోనూ సౌకర్యవంతంగా వుండేటట్లు వాటిని డెవలప్ చేయాలని వారికి మనవి చేస్తూ మరొకసారి ఈ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కట్టా వెంకట నరసయ్య: అధ్యక్షా, 1964 సంవత్సరం తరువాత సహకార రంగం ఎన్నో రకాలుగా మార్పులు చెందుతూ వచ్చింది. ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో ఎన్నో విధానాలు ప్రవేశపెట్టారు. ఇప్పుడు దాదాపు 40 సంవత్సరాల తరువాత వచ్చిన కొత్త రూపం రైతులందరికీ అవసరమైన వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి తెచ్చామనే విషయాన్ని ఈ బిల్లు ద్వారా చెప్పడం సహేతుకం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ బిల్లులో మార్పుల వల్లనే మొత్తం సహకార రంగాన్ని పటిష్టపరచి, వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడానికి అవకాశం వస్తుందని చెప్పడానికి ఏమిటి ఆధారమని ఇంతకుముందు మాట్లాడిన వారు చెప్పారు. ఇంతకుముందు మాట్లాడిన వారు గ్రామీణ ప్రాంతాలలోని రైతులందరినీ సహకార సంఘాల పరిధిలోకి తెచ్చి వారికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు అందించడానికి, వారి వ్యవసాయాన్ని మెరుగుపరచే అవకాశాలకుతోడు ఈ రకమైన సహకార సంఘాల సహాయంతో మరింత మెరుగైన పద్ధతులలో వ్యవసాయం చేసే ఉద్దేశంతో పెట్టిన అంశం అసలు ఎగరగొట్టబడింది. ఆ రకమైన అందుబాటే కాదు అసలు సొసైటీలను రద్దుపరచే పరిస్థితి వచ్చిన విషయాన్ని మనం చూస్తే ఈ బిల్లులు తెచ్చిన ప్రతి సందర్భంలో ఏదో రకమైన నష్టమే తప్ప లాభదాయకమైన పరిస్థితులు లేవు. ఇంతకుముందు సహకార రంగాన్ని పటిష్టపరచడానికి ఏర్పాటు చేయబడిన కమీషన్లు ఏ రకమైన సూచనలు చెబితే మనం ఈ మార్పులు చేస్తున్నామో ఆ సూచనలు మనం అమలుపరచిన తరువాతనే ఇంత తీవ్రమైన నష్టదశకు వచ్చామా అన్న విషయాలను ఒకసారి ఆలోచించవలసిన అవసరమున్నది.

వ్యవసాయ రంగానికి, సహకార రంగానికి సంబంధించి జయతీ ఘోష్ కమీషన్ ఇచ్చిన సూచనల వల్ల ఏ రకమైన లాభాలు వున్నాయన్న విషయాన్ని ఈ మొత్తం పరిస్థితిని మనం ఒకసారి ఆలోచిస్తే ఏ విధమైన లాభం లేకపోగా ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఒక ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికలంటే, మరో ప్రభుత్వం వచ్చాక పరోక్ష ఎన్నికలంటూ వేల, లక్షల సంఖ్యలో సభ్యులను చేర్పించే పద్ధతుల్లో వ్యత్యాసాలే తప్ప లాభదాయకమైన పని చేయడమనే అంశం ఒకటి కూడా నాకు కనపడలేదు.
సా 6.50

డిమాండ్స్‌లో మాట్లాడినా, బిల్లుల మీద మాట్లాడినా సహకార రంగం వ్యవసాయ రంగానికి సహకరిస్తుందనే విషయం కనబడడం లేదు. దాదాపు 8వేల మంది ఉద్యోగస్తులు ఉద్యోగాల నుంచి తొలగించబడిన తర్వాత , 2500 సొసైటీలను వయబిలిటి లేదనే పేరుతో రద్దు చేసిన తర్వాత, ఈ కార్యకలాపాలను కేవలం మండల కేంద్రానికే పరిమితం చేసే పరిస్థితి వచ్చిన తర్వాత వేలాది మంది రైతులు మండల కేంద్రంలో వున్న సొసైటీకి వచ్చి ఏ రకమైన సహకారాన్ని పొందగలరు? లోన్లే కాకుండా విత్తనాలు, ఎరువులు తదితర వాటి విషయంలో రైతులకు సహకారం అందించి ఆదుకునే ఈ సహకారం రంగం వారికి దూరం అయ్యే పరిస్థితి మరింత వుంది. ప్రభుత్వం మారిన తర్వాతైనా వ్యవసాయ రంగానికి తోడుగా సహకార రంగాన్ని బలోపేతం చేసి రైతాంగాన్ని ఆదుకుంటారనుకుంటే దాన్ని మరింత నిర్వీర్యం చేసే పరిస్థితి నేడు వుంది.

అధ్యక్షా, సహకార సంఘ అధ్యక్షున్ని ప్రత్యక్షంగా ఎన్నుకోబడే పద్ధతికి స్వస్తి చెప్పి పరోక్ష ఎన్నికలను పెట్టడం సరైనది కాదు. నష్టాలలో వున్న సంఘాలను వయబిలిటీ కాదనే పేరుతో రద్దుపరచడమంటే సహకార వ్యవస్థను రైతులకు దూరం చేయడమే . ఇప్పటికే లక్షలాది మంది సామాన్య రైతులకు లోన్లు దొరకడం లేదు. ఇవి కొంతమందికే ఎక్కువగా ఉపయోగపడే పరిస్థితి గతంలో వుండేది. రాజకీయపరమైన ప్రభావం సహకారం రంగంలో వుందని భావించిన వారందరూ చెబుతున్నారు, రాజకీయ ప్రభావం, అధికార పెత్తనం సహకార రంగం నుంచి తొలగించాలని నిపుణులు ఇస్తున్న సలహాలను ప్రక్కన బెట్టి ఈ రకమైన బిల్లుల ద్వారా చట్టాలు తీసుకొచ్చి , ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు నష్టాలలో వున్న సంస్థలను కుదించుకుంటూ, తగ్గించుకుంటూ పోవడం, ఉద్యోగస్తులను తగ్గించడమన్నది సరైనది కాదు. ఈ సొసైటీలను రద్దు చేయడానికి, వయబిలిటీ లేకపోవడానికి కారణమేమిటి? ఏ రకమైన నిపుణుల సలహాలతో ఇటువంటి నిర్ణయానికి వస్తున్నారన్నది చెప్పాలి. దీనికి కారణం – అప్పులు తీసుకున్న పెద్దపెద్ద వాళ్ల నుంచి తిరిగి వసూలు చేయకపోవడమన్నది స్పష్టంగా అందరికీ తెలుసు . ఆవిధంగా వారి నుంచి వసూలు చేయకుండా నష్టాల పేరుతో సొసైటీలను రద్దు చేయడం, ఉద్యోగస్తులను ఉద్యోగాలనుంచి తీసేసి , దూర ప్రాంతాలకు ఈ సొసైటీలను తీసుకపోయి ఏర్పాటు చేయడం సబబు కాదు. ఈ విధంగా చేస్తూ ఇప్పుడు వుండే నామమాత్ర సహకారం కూడా లేకుండా చేయడమన్నది న్యాయం కాదు. అందుకని వయబిలిటీ లేదనే పేరుతో రద్దు చేసే సొసైటీల విషయం పునరాలోచించాలి. సంఘాధ్యక్షునికి ప్రత్యక్ష ఎన్నికలకు బదులు పరోక్ష ఎన్నికలు పెట్టడం సరైనది కాదు. బకాయిదారులెవరైతే ఉన్నారో వారి నుంచి ఇచ్చిన లోన్లను వసూలు చేసి ఆ సంఘాలను పరిరక్షించాలి. రైతులకు వ్యవసాయ పని ముట్లు, వ్యవసాయాధారమైన విషయాలలో సహకారం అందించే స్థాయికి ఈ సొసైటీలను తీసుకురావాలి, అంతేగాని వయబిలిటీ పేరుతో వాటిని రద్దు చేయడం న్యాయం కాదు. ఈ బిల్లు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు ఏమీ లేవు . ఇటువంటి పద్ధతులు అవలంబించడం మంచిది కాదు. సొసైటీలను రద్దు చేయడం, పెద్ద వాళ్ల నుంచి బకాయిలు వసూలు చేయకపోవడం, ఉద్యోగస్తులను ఉద్యోగాల నుంచి తొలగించడం సరైనది కాదు, ఈవిధంగా చేయడం వల్ల వ్యవసాయ రంగానికి సహకార రంగం నష్టదాయకంగా వుంటుందని మనవి చేస్తూ తప్పకుండా ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని) : అధ్యక్షా, ఈరోజు గౌరవ సహకార శాఖా మాత్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో వున్న రైతాంగ సోదరులు ఎదురుచూస్తున్న ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 సవరణ బిల్లును ప్రవేశపెట్టిన నేపథ్యంలో , నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఇంతకు ముందే పెద్దలు చిన్నారెడ్డిగారు చెప్పారు,పది సంవత్సరాల నుంచి తెలుగుదేశం ప్రభుత్వం ఈ సహకార వ్యవస్థ రైతు సోదరులకు అందించే మేలును మరచిపోవడం జరిగింది. కాని ఈనాడు ప్రభుత్వం ఈ సహకార వ్యవస్థ ద్వారా రైతులు ఆశించే మేలు జరగాలని, రాష్ట్ర సహకార వ్యవస్థ దేశంలోనే ముందుండాలని, అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా వుండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని రైతాంగానికి అందుబాటులో వుండే విధంగా చూడాలని చేస్తున్న ప్రయత్నం ఇది. తొమ్మిది నెలలు గడచిపోయింది. ఎలక్షన్ మేనిఫెస్టోలో మా పార్టీ చెప్పిన ప్రతి సబ్జెక్టును ఫుల్‌ఫిల్ చేస్తున్నాం . ఆనాడు ఎలక్షన్స్ కంటె ముందే చెప్పాం సహకార

సంఘాలకు ఎలక్షన్స్ తప్పకుండా పెడతామని. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సవరణ బిల్లును ఈనాడు తీసుకొస్తున్నారు, దీన్ని చూసి ఆంధ్ర రాష్ట్రంలో వుండే రైతు సోదరులందరూ హర్షిస్తున్నారు.

అధ్యక్షా, ఈనాడు ఒక పటిష్టమైన విధానంలో ముందుకు పోతున్న ఈ ప్రభుత్వాన్ని మామిత్రులు కేశవ్‌గారు విమర్శిస్తున్నారు. Constructive criticism చేస్తారని అనుకున్నాం, కాని ఆవిధంగా Constructive criticism చేయకుండా, పది సంవత్సరాల నుంచి ఎలక్షన్స్ గురించి మరచిపోయి, కేవలం వారు పెత్తనం చెలాయించేందుకు, రాజకీయ లబ్ధి పొందడానికి మూడు సంవత్సరాల పదవీ కాలం గడచిన తర్వాత రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చి పదవీ కాలం పొడిగించి, దాని తదుపరి ఆరు నెలలకొకసారి ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోయి పది సంవత్సరాలు గడిపారు. అటువంటి వాళ్లు ఏ నైతిక విలువలతో రైతాంగ సోదరులను కాపాడుతామని చెబుతున్నారో ఒకసారి హృదయం మీద, గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పాలని కోరుతున్నాను. బిల్లులో ప్రధానాంశాల గురించి పన్నెండు సవరణలు తీసుకొస్తున్నారు. మిత్రులు కేశవ్‌గారిని అడుగుతున్నాను, మీరేనాడైనా టెనెంట్ ఫార్మర్ గురించి ఆలోచన చేశారా? కాని ఈనాడు ఈ ప్రభుత్వం టెనెంట్ ఫార్మర్ గురించి ఆలోచన చేసింది. మీరు constructive criticism చేసినా, constructive ideas ఇచ్చినా వాటిని ఈ ప్రభుత్వం స్వీకరిస్తుంది. వారి పరిపాలనలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేశారు. ఆనాడు వాళ్లు ఎలక్షన్స్ ఎందుకు పెట్టలేదో మేము చెబుతాం, ఎలక్షన్స్ పెడితే ఎక్కడ ఓడిపోతామోననే భయం, ప్రజల తీర్పు ఏ విధంగా ఉంటుందోననే అనుమానం వారికుండేది. వారు ఇంతకు ముందు ఎన్‌టిఆర్ గారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో గురించి చెప్పారు. పెద్దలు ఎన్‌టిఆర్‌గారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో పద్ధతిని రెవ్యూ చేసి ఆ సిస్టంను పటిష్టం చేయాలనే ఆలోచన ఆయనకు వుండేది. కాని ఎన్‌టిఆర్ గారి ఆలోచనకు విరుద్ధంగా వీళ్లు వ్యవహరించారు, ఈనాడు సహకార సంస్థ నిర్వీర్యం కావడానికి కారణం వీళ్లే అని చెప్పక తప్పదు. కోఆపరేటివ్ సంఘాలకు ఎన్నికలు పెట్టకుండా పూర్తి స్థాయిలో వాటిని దివాళా తీయించి, ఆవిధంగా దివాళా తీసిన సంస్థలను వీళ్లు ఒక పవర్ షెల్టర్‌గా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

రా.7.00

వారి పార్టీకి సంబంధించిన వ్యక్తులకు అధికారాన్ని కట్టపెట్టి, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా వారు నిర్వహించడం జరిగిందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అనంతరం సంస్థలను వృద్ధిలోకి తీసుకురావాలని, డెవలప్ చేయాలని ఆలోచన ఆనాటి ప్రభుత్వానికి లేదు. అందుకే ఈ పరిస్థితి వచ్చింది. ఆనాడే అడిగాను. ఇక్కడ కూర్చున్న సహకార శాఖామాత్యులు చిలకం రామచంద్రరావుగారు చాలా మంచి వారు. చాలా మంచి మనస్సు కలిగిన వారు. వారి ద్వారా అన్నీ అబద్ధాలు చెప్పించే వారు. ఆనాడు, ఎందుకు ఎన్నికలు పెట్టడం లేదంటే, అబ్దుల్ కరీం కమిటీ రికమండేషన్సు గురించి, కేంద్రంలో కపూర్ కమిటీ రికమండేషన్సు గురించి వెయిట్ చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఆ విధంగా కాలం వెళ్లబుచ్చడం జరిగింది. 22 కోపరేటివ్ బ్యాంక్స్‌లో 19 కోపరేటివ్ బ్యాంక్సు పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లింది. అంటే ఆనాడు పూర్తి భద్రత ప్రభుత్వానికి ఉన్న దానిలో సెక్షన్ 11 క్రింద నిర్ణయించబడ్డాయి. ఈ ప్రభుత్వం ఇంత మంచి నిర్ణయాలను తీసుకుంటుంటే క్రిటిసిజమ్ చేయడం వారికి అలవాటు అ యి పోయింది. మా మిత్రులు కేశవ్‌గారు సెక్షన్ 12 సబ్ క్లాజ్-3 క్రింద చాలా వరకు మార్చారు. ఏదైతే ఉందో, ఒక మంచి ఉద్దేశ్యంతో ఈనాడు ప్రభుత్వ జనరల్ బాడీ మీటింగులో ప్రాక్టికల్‌గా చూసిన వారు మీటింగ్ పెట్టినప్పుడు పూర్తి స్థాయిలో అక్కడున్న రైతాంగం సోదరుల సభ్యులు అటెండ్ కావడం లేదు. విధాన నిర్ణయాలలో ఇబ్బంది అవుతుంది. దీనిని అధిగమించాలంటే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేసి 'majority of not less than two thirds of the Members present and voting' అనే ఒక క్లాజ్ ఇంటర్‌డ్యూస్ చేయడం జరిగింది. దీనిని ప్రత్యక్షంగా, ప్రాక్టికల్‌గా దృష్టిలో పెట్టుకొని ఈనాడు ప్రభుత్వం నిర్ణయం చేసింది. పరోక్ష ఎన్నిక గురించి కూడా చెప్పాలి. ఈ రోజు ఐదు సంవత్సరాలున్న టర్మ్ పీరియడ్‌లో ఎన్నుకోబడ్డ ప్రెసిడెంట్ డిక్టేటోరియల్ టెండెన్సీ రాకుండా చేయాలంటే, ప్రజాస్వామ్యంగా ఉండాలంటే, జవాబుదారీతనంగా ఉండాలంటే డెఫినెట్లీ పరోక్ష ఎన్నిక పద్ధతులు మేలైన పద్ధతని ఆలోచన చేసి ఇది సంకల్పం చేసింది. పేటెంట్

సర్వెంట్ ఇంటర్‌వెన్సెస్ చేయకూడదనే తరుణంలో చెప్పారు. వైద్యనాధన్ కమిటీలో పూర్తి స్థాయిలో ఆలోచన చేస్తే పెట్రల్ అటానమీ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. పెట్రల్ అటానమీ మీద చాలా వరకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. దానిని దృష్టిలొ పెట్టుకొని విధి నిర్ణయాలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ గురించి మహిళా సోదరిమణులకు మైనారిటీకి సంబంధించిన వారికి అవకాశం కల్పించాలి. ఓటింగ్ రైట్ లేకుండా చేయాలని ఒక మంచి సదుద్దేశంతో ఈ విధాన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈనాడు సహకార సంస్థలను అన్నింటిని బలపరిచే ఈ కార్యక్రమాలు సవరింపులు గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగిన దానిని ప్రతిపక్ష సభ్యులు పూర్తి స్థాయిలో బలపరుస్తారని మీద్వారా ఆశిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డిఃఅధ్యక్షా, ఈ సహకార బిల్లును సంపూర్ణంగా మద్దతు ఇస్తూ, బిసిఎస్ యొక్క మేనేజింగ్ కమిటీలో ఇద్దరు మహిళలకు, ఒక మైనారిటీకి అవకాశం కల్పించడం చాలా హర్షణీయం అయినప్పటికీ ఒక చిన్న సవరణ ప్రభుత్వానికి తెలుపుతున్నాను. వారికి ఓటు హక్కు లేకుండా అవకాశం కల్పించారు. వారికి ఓటుహక్కు కల్పిస్తే మంచి అవకాశం కల్పించినట్టు అవుతుంది. గత ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాలు ఎన్నికలు లేకుండా చేసి డిక్టేటర్‌షిప్, ఏకచత్రాధిపత్యంగా సహకార సంఘాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి రైతులను రోడ్డున పడేసింది. గతంలో రు.10లు ఉన్న మెంబర్ షిప్‌ను తెలుగుదేశం పార్టీ 2001లో రు.300 వరకు పెంచింది. అది చాలా భారమైనటువంటిది. ఈ ఫీజును రు.100లకు తగ్గించాలని కోరుతున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గాలికి పోయే ప్రతి ఒక్కరిని, రోడ్డున పోయే వారిని మెంబర్ షిప్ ఇచ్చి ఒక కోటి నలబై నలక్షల మందిని జాయిన్ చేశారు. వాస్తవంగా టెనెన్సీ ఫార్మర్స్‌కు అవకాశం ఇచ్చి దాదాపుగా 40 లక్షల నుండి 50 లక్షల మందికి రియల్ ఓటింగ్ వస్తుంది. ఇప్పుడైనా రైతులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఒక కోటి మంది బోగస్ సభ్యులను చేర్పించారు. ఇక్కడ జె– సెక్షన్‌లో సబ్ సెక్షన్‌లో సభ్యుడు అనగా ఒక సంఘం యొక్క సభ్యుడని అర్థము. ఇందులో సహకార సభ్యుడు చేరి ఉంటుంది. దీనిలో చిన్న క్లారిఫికేషన్ సంఘం యొక్క సభ్యుడని అర్థం . వీరికి అసోసియేట్ మెంబర్స్, డీమ్డ్ మెంబర్స్ అని, వితవుట్ ఫీజ్, విత్ మెంబర్‌షిప్ అనేది క్లారిఫికేషన్ ఇవ్వాలి. గత పది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ఏ విధమైన ఆడిట్ లేదు. తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ జరిపిస్తే సహకార సంఘాలకు అన్నిటికి బాగుంటుంది. ఈ బిల్లును సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, 1964 సహకార సంఘాల చట్టాన్ని అనుసరించి దానికి కొన్ని సవరణలు మంత్రివర్యులు ప్రవేశ పెట్టారు. దీనిని లోతుగా అధ్యయనం చేస్తే ఒకనాటి సహకారం అనే ఆలోచనా విధానానికి ఈనాడు సహకారం ఆలోచనా విధానానికి భూమికి ఆకాశానికి ఉన్న తేడా కనపడుతుంది. సహకారం అంటే చేయి చేయి కలిపి ఒకరు సంఘం కొరకు, సంఘం ఒకరి కొరకు అనే మంచి సహకారం ఆలోచనా విధానాన్ని కొనసాగించే పరిస్థితి ఉండేది. ఈ రోజు సహకారం అంటే స్వాకారం వైపు ప్రయాణం సాగిస్తున్నారు. ఈనాడు సహకార వ్యవస్థ ఎటు పయనం అనేది మనం అంతా చర్చించాలి. నా కంటే ముందు మాట్లాడిన అనేక మంది రాజకీయ పార్టీల శాసన సభ్యులు అందరూ తమ తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ సహకారం చట్టంలో మార్పులను ప్రవేశపెట్టిన వాటిని పరిశీలిస్తే, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆలోచించే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్పు చేసి ప్రవేశపెడుతున్నట్టు నేను అభిప్రాయపడుతున్నాను. 1995లో ఎన్నికలు జరిపి సింగిల్ విండోస్‌కు ఎన్నికలు జరిపి ఇప్పటివరకు ఎన్నికలు జరపక పోవడం అంటే రాజకీయ నీలి నీడలో సహకార సంఘ వ్యవస్థ పూర్తిగా చతికిల పడిపోయిందని చెప్పడం అతిశయోక్తి కాదు.

రా 7.10

సంఘాల విలీనం,సంఘాల విభజన, సంఘాల ఉప విధులకు సవరణ విషయాన్ని చూస్తుంటే ఈ సింగిల్ విండోల పరిస్థితి పోయి, మండలానికి ఒకటో, రెండో తీసుకువచ్చేటటువంటి పరిస్థితి, దీనికి మూలమైనటువంటి పరిస్థితి కనబడుతుంది. ఇప్పటి దాకా గత ప్రభుత్వం వీటిని గాలికి వదిలి వేయబడ్డది అని చెబుతున్నప్పటికీ ఈ ప్రభుత్వంలో కూడా దీనికి సంబంధించి ఏమి చేస్తున్నారనే దాని మీద చర్చ చేసి, దీనికి ఒక స్వరూపం తీసుకువచ్చి, దీనిలో మార్పులు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుండేది. మిత్రులలో కొంతమంది చెప్పారు. భౌగోళికంగా చూస్తే ఒక మండలములో రెండు, మూడు సొసైటీలకు అవకాశం వుంది. ఇవాళ మండలానికి ఒకటి, రెండు తీసుకువస్తే దీనితో విలీనం పేరుతో ఈ బిల్లుకి చాలా అన్యాయంగా వుంది. దీని ద్వారా అందుబాటులో వున్న దానిని మరింత అందుబాటులోకి తీసుకుపోవాలనే లక్ష్యంతో చేస్తే అందుబాటులోకి కాదుకదా, దూరం తీసుకుపోయినటువంటి పరిస్థితి వస్తుంది. రైతాంగానికి అందుబాటులో లేని పరిస్థితి వుంది. కాబట్టి దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తే మంచిదని చెప్పి ఈ సందర్భముగా తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. సంఘములో సభ్యులను తీసుకొనే దానికి సంబంధించి మేనేజింగ్ కమిటీయే సర్వస్వం అనేది కాకుండా అర్హులైన వారు వున్నా, ఒక్కొక్క సందర్భములో వారిని మేనేజింగ్ కమిటీ తిరస్కరిస్తే కూడా అప్పీలు చేసుకొని తద్వారా మెంబర్ షిప్ పొందేటటువంటి అవకాశం అర్హులైన వారికి వుండవలసిన అవసరం వుంది. దానిని కూడా పరిగణనలోనికి తీసుకుంటే బాగుంటుందని చెప్పి తమ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఈ రోజున మన సహకార సంఘాలలో వుండే డబ్బు తక్కువ. ఇందులోని డబ్బును తీసుకువెళ్లి జాతీయ బ్యాంకులు, షెడ్యూలు బ్యాంకులలోనే కాకుండా సహకార బ్యాంకులలో కూడా పెట్టవచ్చు, ఇందులో పొందుపరచవచ్చు అనేది ఏదైనా వుందా? మనకు అనుబంధముగా వున్న సంఘాలలోనే ఈ డబ్బును వుంచడం సమంజసముగా వుంటుంది. ఈ రోజున రాష్ట్రములోని అర్బన్ బ్యాంకుల పరిస్థితి ఏ విధంగా వుందో, చార్మినార్ బ్యాంకు, వాసవి బ్యాంకు, ప్రుడెన్షియల్ బ్యాంకులు ఎట్లా దివాలా తీశాయనేది మనకందరికీ తెలిసినదే. అందువలన దానికి సంబంధించి ఇది కేవలం సహకార సంఘాల పరిధిలో వున్న చట్టములోనే వున్నాయని, ఈ చట్టమును సవరణ చేస్తే బాగుంటుందని, జాతీయం అని లేకుండా షెడ్యూల్డు బ్యాంకులు అనేటటువంటివి వుండకూడదనేది నేను అభిప్రాయ పడుతున్నాను. అలాగే ఈ సంఘపు అధ్యక్ష పదవికి పరోక్ష ఎన్నిక అంటే మనం ఎటువైపున వెళుతున్నాము. ప్రత్యక్ష ఎన్నిక నుండి మరలా పరోక్ష ఎన్నికల వైపు అనగా వెనుకకు పోతున్నాము. మండల పరిషత్‌లలో ఏమి జరుగుతూ వుందో మనం చూస్తూనే వున్నాము. యంపిటిసి.,లను తీసుకొని వెళ్లి, గ్రూపులుగా కట్టుకొని లేదా నో కాన్ఫిడెన్స్ పెట్టి తీసివేస్తున్న వంటిది వున్నది. మరలా గత సాంప్రదాయాలను మనం కొనసాగిస్తే, గత పరిస్థితుల గురించి మనం మరలా ఒకసారి పునరాలోచిస్తామా అనే దాని గురించి మనం ఒకసారి చర్చిస్తామా, లేదా? ప్రత్యక్ష ఎన్నిక వుండడం సబబుగా వుంటుంది. ఆ సంస్థ సక్రమంగా నడవడానికి వీలుంటుంది. అందువలన వీటన్నింటిని కూడా లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరం వుంది. ఇలాంటి దశలో జనరల్ బాడీ సమావేశములకు సంబంధించి కనీసం ప్రతి ఆరు మాసాలకు తప్పనిసరి అనే నిబంధన చేరిస్తే బాగుంటుంది. ఎందుకంటే అసలు సహకార సంఘాల జనరల్ బాడీ సమావేశములు సరిగా జరగడం లేదు. ఎప్పుడో ఒకసారి జరిగే పరిస్థితి వుంది. సభ్యులకు మా సంఘం అనే భావన కలిగించాలంటే ఈ సర్వసభ్య సమావేశములు జరపడం, జరగక పోవడం ఒక నిబంధన ప్రకారం లోబడి వుండడం, మూడు మాసాలకు ఒక మీటింగ్ జరగకపోతే ఏ విధంగా జిల్లాపరిషత్ అధ్యక్షుడు పదవిని కోల్పోతాడో, లేకుంటే సర్పంచి పదవిని కోల్పోతాడో కాబట్టి దీనికి సంబంధించి కూడా సర్వసభ్య సమావేశం తప్పనిసరిగా జరపాలనేటటువంటి నిబంధన వుంటే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. అదే విధంగా కౌలుదారీకి సంబంధించి కూడా ఇక్కడ నిజంగా ఇందులో కౌలుదారులను సభ్యులుగా చేర్చుకుంటామన్నారు. కౌలుదారుకు నిర్వచనం ఎవరు ఇవ్వాలి? కౌలుదారు గుర్తింపు ఎవరు ఇస్తారు? ఏ రకమైన పద్ధతులలో కౌలుదారును మెంబర్‌షిప్‌గా తీసుకుంటారు? కౌలుకు ఎవరైతే భూమిని ఇస్తారో, వారు ఈ రోజున కౌలుకు భూమిని ఇస్తున్నానని చెప్పి రాసి ఇవ్వడు. అటువంటి దశలో ఎవరి ద్వారా ధృవీకరణ పొంది కౌలుదారుకు ఇస్తారనేది కూడా అనుమానాలకు దారి తీస్తున్న పరిస్థితి వుంది.

అందువల్ల ఇటువంటి అనేక అనుమానాలకు వీలున్న ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించి తద్వారా సుదీర్ఘముగా చర్చ జరిగిన తరువాత ఆమోదిస్తే మంచిదని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజున మంత్రిగారు ప్రవేశ పెట్టిన సహకార సంఘాల బిల్లుకు సంబంధించి చాలా విషయాలలో నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. నేను భారతీయ జనతా పార్టీకి అధ్యక్షుడిని. నేను బిజెపి.,కి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీగా, ఆల్ ఇండియా ప్రెసిడెంట్‌గా 1994 నుండి 2004 వరకు పది సంవత్సరములు పని చేశాను. ఆ సందర్భముగా నేను అనేక జిల్లాలను పర్యటించాను. నేను ప్రధానంగా గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలలో తిరిగాను. అనేక గ్రామాలలో తిరిగాను. గ్రామాలలో తిరిగినప్పుడు అక్కడ వున్న యువకులు మీటింగ్‌లు నిర్వహిస్తుంటే ఏమి చేస్తున్నారని వారిని నేను అడిగాను. ఆ గ్రామంలో వున్న యూత్ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ అని వారు చెప్పగా, ఏమి చేస్తారని వారిని నేను అడిగాను. ఆ గ్రామంలో ఒక బ్యాంకును ఏర్పాటు చేసుకొని, అక్కడ మహిళా లీడర్స్ వుండేవారు. వారిని యూత్ మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ అని అనేవారు. వారు బ్యాంకులను ఏ విధంగా రన్ చేస్తున్నారో, ఏ విధంగా అక్కడి యువకులు కోఆపరేటివ్ మువ్‌మెంట్‌ను రన్ చేస్తున్నారు అని నేను ఎంక్వయిరీ చేశాను. గుజరాత్‌లో చాలా అద్భుతంగా, చాలా ఆదర్శంగా కోఆపరేటివ్ వ్యవస్థను తీసుకున్నారు. ఈ రోజున గుజరాత్, మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాలలో నేషనల్ బ్యాంకుల గురించి వారు పట్టించుకోరు. షెడ్యూల్డు బ్యాంకులలో ఎవరైతే వున్నారో, ఆ బ్యాంకులను ఎవరూ పట్టించుకోరు. ఇంకొక గ్రామంలో వుండే బ్యాంకు ఆ గ్రామానికి వచ్చే అవకాశం కూడా చాలా తక్కువగా వుంటుంది. ఆ రకంగా కొన్ని రాష్ట్రాలలో గాని, మన దగ్గర గాని కోఆపరేటివ్ వ్యవస్థ నిర్వీర్యమవుతుంది. మరొకప్రక్క కోఆపరేటివ్ వ్యవస్థ వేళ్లూనుకొని గ్రామ, గ్రామాన చాలా పాజిటివ్‌గా వుంది. ఆ రకంగా మన రాష్ట్రములో కూడా తీసుకురావలసిన అవసరము వుందని నేను చెబుతున్నాను. ఈ రోజున మన గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగాన్ని ఆదుకోవాలంటే, చేతి వృత్తుల వారిని ఆదుకోవాలంటే ఈ కోఆపరేటివ్ వ్యవస్థ బ్రతికి బట్ట కట్టాలి. దాని కోసం ఏమి చేయాలనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దాని కొరకు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఈ బిల్లు అనేక రకాల అనుమానాలకు, అనేక డిస్ప్యూట్స్‌కు ప్రొవిజన్ కల్పిస్తుంది. ఆల్ ఇండియా రిపోర్టు ఇచ్చారు. మన స్టేట్‌లో పెట్టిన రిపోర్టు ఇచ్చారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవలసిన అవసరం వుందా, లేదా? మనం ఈ బిల్లు పైన రాజకీయ పార్టీల అభిప్రాయం, మేధావుల అభిప్రాయం, కోఆపరేటివ్ మువ్‌మెంట్‌లో పనిచేస్తున్న వారి అభిప్రాయం తీసుకోవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈ రోజున మీరు పరోక్ష ఎన్నికలు పెట్టారు. అసెంబ్లీ ఎలక్షన్స్‌కే చిన్న,చిన్న రాష్ట్రాలు క్యాంపులు పెట్టేటటువంటి పరిస్థితి వుంది. సర్పంచ్ ఎన్నికకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమలులోకి వచ్చిన తరువాత, సర్పంచ్ ఎన్నికలు ఎంత బాగా జరుగుతున్నాయో మనకందరికీ తెలుసు. మిగతా విషయాలలో ఎంత బాగా పనిచేస్తున్నారు అనేది పక్కకు పెట్టండి. ఎన్నికలకు ముందు ఆ సర్పంచ్, మెంబర్స్‌ని తీసుకువెళ్లి ఏ రకంగా డబ్బులు మారాయో, ఏ రకంగా గొడవలు అయ్యాయో మనం చాలా చూశాము. ఈ రోజున కోఆపరేటివ్ ఎలక్షన్స్ మరలా ఇండైరెక్ట్‌గా పెట్టడంతో, డబ్బులు వున్న వారు అక్కడ కూర్చోడానికి అవకాశం వుంది. రాజకీయ పలుకుబడి వున్న వారు గెలవడానికి అవకాశం వుంది. డబ్బులను పంపిణీ చేసేవారు కొనసాగడానికి అవకాశం వుంది. వీటన్నింటి గురించి పునరాలోచన చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఛైర్మన్ : కిషన్ రెడ్డి గారూ, తొందరగా పూర్తి చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను కొన్ని ప్రతిపాదనలను పెట్టడం జరిగింది. కోఆపరేటివ్ ఎలక్షన్స్‌లో ఎవరైతే ఎన్నికలలో నిలబడతారో, ఆ గ్రామంలో వున్న వారందరికీ కూడా అతనే డబ్బులు కట్టి సంఘములో సభ్యులుగా చేర్పించే అవకాశం వుంది. అందుకని ఇందులో కొన్ని ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. ఎడిషన్స్, డిలేషన్స్‌లో కొన్ని ఎమెండ్‌మెంట్స్ ఇచ్చారు. కాబట్టి దయచేసి ఈ విషయాలకు సంబంధించి గాని, ఎలక్షన్స్‌కు సంబంధించి ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ విషయంలో తొందరపాటు తగదు. ఈ బిల్లుకు సంబంధించి మరలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తీసుకొని,

బిల్లును మరలా పునఃప్రవేశపెట్టవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజున కోఆపరేటివ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతానికి చాలా ఉపయోగముగా వున్నది. కాబట్టి ఇక్కడ పనిచేసే వేలాదిమంది ఉద్యోగుల పరిస్థితి ఏమిటి? వారిని ఏమి చేయబోతున్నారు? వారిని వేరే డిపార్టుమెంట్‌కు మళ్లిస్తారా? ఏ రకంగా వారి సేవలను ఉపయోగించుకుంటారనే విషయం పైన కూడా ప్రభుత్వం క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది కాని అదేమీ చెప్పలేదు. ఈ రోజున అక్కడ పనిచేసే ఉద్యోగులు ఏమవుతారో చెప్పలేదు. డైరెక్ట్ ఎలక్షన్స్‌కు సంబంధించి ఏమవుతుందో చెప్పలేదు. ఈ రోజున క్యాంపులు పెట్టే అవకాశం వుందా, లేదా? కోఆపరేటివ్ మువ్‌మెంట్‌లో మీరు తీసుకువస్తున్న ప్రతిపాదనల కారణంగా ఇప్పటికే నిర్వీర్యమైపోతున్న కోఆపరేటివ్ వ్యవస్థ మరింత అస్థిరత్వం అయ్యే అవకాశం వుంటుంది. అనేక రకాల కారణాల వలన ఈ వ్యవస్థ మన రాష్ట్రములో ఇప్పటికే కొనవూపిరితో వుంది. కాంగ్రెస్ పార్టీయే కారణం, లేక తెలుగు దేశం పార్టీయే కారణమని నేను అనడం లేదు. మన రాజకీయ వ్యవస్థలో వున్న లొసుగుల కారణంగా దాని ఇంపాక్ట్ ఈ రోజున కోఆపరేటివ్ మువ్‌మెంట్ పైన వున్నది. ఈ కోఆపరేటివ్ వ్యవస్థను మనం ప్రత్యేకంగా చూడకుండా, దానిని మన రాజకీయ పార్టీలకు అనుగుణంగా ఉపయోగించుకుంటున్న కారణంగా ఈ వ్యవస్థ అంతా కూడా కుప్పకూలిపోయింది.

రా. 7.20

అధ్యక్షా, దానిని నిలబెట్టవలసిన అవసరం ఉంది. బాగు చెయ్యవలసిన అవసరం ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లుని ఉపసంహరించుకొని ప్రభుత్వం పునరాలోచన చేసి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు కోరిన విధంగా దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలని, ప్రెస్టీజ్‌కి పోవద్దని చెబుతున్నాను. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన వ్యవస్థ కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి కోపరేటీవ్‌కి సంబంధించినది కాబట్టి దయచేసి ప్రెస్టీజ్‌కి పోవద్దని, ఈ బిల్లుని సెలక్ట్ కమిటీకి పంపించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, 2004లో ప్రజలందరి అభిమానంతో, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి రైతుల యొక్క అభీష్టం మేరకు రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్నికలలో ఏదైతే వ్యవసాయమే మా ప్రాధాన్యత అని రాజశేఖర రెడ్డి గారు చెప్పారో, దాని దిశగా తను ముఖ్యమంత్రి అయినప్పటి నుండి కూడా అనేక రకాలైనటువంటి సంస్కరణలు వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్నటువంటి దానిని మనం చూస్తున్నాము. అందులో భాగంగానే వ్యవసాయ రంగంలో ప్రధానమైనటువంటి పరపతి వ్యవస్థను గత ప్రభుత్వం పూర్తిగా రాజకీయం చేసి నిర్వీర్యం చేసినటువంటి సంధర్భంలో దీనిని పటిష్టపరచాలనే ఉద్దేశ్యంతో తాను అధికారంలోకి రావడంతో ఒక క్యాబినెట్ సబ్ కమిటీని దీని మీద ఏర్పాటు చేసి త్వరలోనే దీనికి ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతో క్యాబినెట్ సబ్ కమిటీని వెయ్యడం జరిగిందిని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ ఇంతకు ముందు వాళ్లు అధికారంలో ఉండగా పి.వి.ఎ. రామారావు గారి కమిటీ అని ఒక దానిని వేసారు. ఆయన కూడా ఒక రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టుని దృష్టిలో పెట్టుకొని అలాగే ఎన్నో రైతు సంఘాలను, పెద్దలను అనేక మంది సలహాలను తీసుకొని, క్యాబినెట్ సబ్ కమిటీ చర్చించిన మీదట సహకార రంగాన్ని ఏ విధంగా పటిష్టపరచాలి, ఏ విధంగా ఎన్నికలు ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో చాలా మందితో మాట్లాడిన తరువాత దీనికి 1964 యాక్ట్ విధంగా ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతో ఈరోజున ఈ సభ ముందుకు ఈ చట్ట సవరణలు తీసుకొచ్చిన మాట మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియపరుస్తున్నాను. నేను ఇంతకు ముందు ఒకసారి మాట్లాడుతూ చెప్పాను, తెలుగుదేశం నైజాం. రాత్రి పూట ఒక వ్యక్తిని చంపి తెల్లవారు పొద్దున అందరి కన్నా ముందు దండ తెచ్చి వేసి మొసలి కన్నీరు కార్చిన సిద్ధాంతం తెలుగుదేశం పార్టీది. ఈ సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి ఎన్నికలు లేకుండా పట్టించుకోకుండా భారతదేశంలో 1994లో భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్న సహకార రంగాన్ని పదవ స్థానానికి తీసుకెళ్లి, ఎక్కడా లేని విధంగా ఆస్సెట్స్ ఇంబ్యాలెన్సెస్ రోజురోజుకు వందల వేల కోట్లకు చేరుతుంటే కళ్లు మూసుకొని పట్టించుకోకుండా ఈరోజున సహకార రంగం గురించి, రైతు

గురించి  గాని ఏ విధంగా మాట్లాడుతున్నారని అడుగుతున్నాను.  సహకం రంగం గురించి, సహకార స్ఫూర్తి గురించి ఏ  పార్టీ వారు మాట్లాడినా ఫరవా లేదు కాని తెలుగు దేశం పార్టీ నుండి మాట్లాడితే  దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంటుంది తప్ప, వాళ్లు చేస్తున్నది ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను.  రాష్ట్రంలో ఉన్నటువంటి  29 స్పిన్నింగ్ మిల్స్‌ని కాని, షుగర్ మిల్స్‌ని కాని అమ్మేసారు.  ఆ చరిత్ర వాళ్లకే  ఉంది.  సహకార స్ఫూర్తి గురించి మాట్లాడుతున్నారంటే ఇంకేమి చెప్పాలి? 11 డిసిసిబిలను సెక్షన్ 11 క్రింద ఇస్తే పట్టించుకోకుండా  వాళ్ల నాయకుడు చంద్రబాబు నాయుడు గారు నష్టాలలో ..

(ఇంటరప్షన్స్)

మూసెయ్యాలని   నిర్ణయం తీసుకున్నారా లేదా చెప్పమనండి.  ఈ రకంగా మేము అధికారంలోకి వచ్చినతరువాత సెక్షన్ 11 క్రింద ఉన్నటువంటి జనరల్ ఫండ్స్‌ని  217 కోట్ల రూపాయలు, షేర్ క్యాపిటల్ సపోర్ట్ ఇచ్చి వాటికి  రీ ఫైనాన్స్ ఫెసిలిటీ కల్పించిన ఘనత రాజశేఖర రెడ్డి గారికి  దక్కిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, సహకార రంగాన్ని పటిష్టపరిచి రైతుకి  ఈ రంగం ద్వారా  మంచి సేవలు  అందించాలనేటువంటి  ఒక మంచి ఉద్దేశ్యంతో  ఈ వ్యవస్థలో మార్పులు తీసుకురావడంరి ఒక ప్రయత్నమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.  1985లో ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రీస్ట్రక్చర్ జరిగింది.  6400 సొసైటీలను 4564కి అప్పుడు ఒకసారి కుదించారు. అది వాళ్లున్నప్పుడు చేసిన నిర్ణయం.  మేము ఇంతకాలం క్యాబినెట్ సబ్‌కమిటీ ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత ...  జనరల్‌గా  అదే అభిప్రాయం.  మాకేమి సరదా కాదు.  ఈ వ్యవస్థను కుదించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని నేను ఇంతకు ముందు చెప్పాను.  ప్రస్తుత పరిస్థితులలో  ఈ రంగం ద్వారా రైతుకు సరైన సేవ చెయ్యాలి, ఈ సహకార రంగం రైతే ప్రధానమైనటువంటి ఉద్దేశ్యంతో  కోటి నలభై లక్షల సభ్యత్వం ఉన్నటువంటి సొసైటీలలో రైతుకే సభ్యత్వం ఇవ్వాలని, దానిని బట్టి ఈ ప్రభుత్వ ప్రాధాన్యత, ఈ రంగానికి, రైతుకి  ఎంతవరకు ముడిపెట్టిందో ప్రభుత్వం చిత్తశుద్ధి గురించి ఆలోచించాలని ఒక్కసారి అడుగుతున్నాను.  వాళ్ల టైంలో ఈ రంగాన్ని నిర్వీర్యం చేసారు కాబట్టి ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో కొన్ని సలహాలిస్తారని నేను అనుకున్నాను. కాని సలహాల కన్నా మిత్రులు కేశవ్ గారు వ్యవస్థ గురించి ఉపోద్ఘాతం  చెప్పినటువంటి పరిస్థితి ఉంది.  ఇవ్వాళ అమెండ్‌మెంట్ పరంగా  తీసుకుంటే  అంతకము ముందు చట్టంలో సభ్యుడు... వాళ్లు ఎన్నో చెబుతున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ నుండి కొంత రైతు మిత్ర గ్రూప్స్ నుండి కొంత ఎంత కాలం నుండో చెబుతున్నారు. గ్రామాలలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లో, రైతు మిత్ర గ్రూప్స్‌లో  సహకార వ్యవస్థలో  మెంబర్ షిప్ ఇచ్చే పరిస్థితి లేదు.  దానిని ఈరోజున చట్టపరంగా  వాళ్లకు అసోసియేట్ మెంబర్‌షిప్ సహకార వ్యవస్థలో ఇవ్వడంలో తప్పు ఏమిటన అడుగుతున్నాను.  సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్  ఎన్నో చేసాము, రైతు మిత్ర గ్రూప్స్‌ని మేము ఫార్మ్ చేసామని వాళ్లు చెబుతున్నారు. ఇన్ని చెప్పినప్పుడు  సహకార రంగంలో  సభ్యత్వం ఇచ్చినందు వ ల్ల నష్టం ఏమిటని గౌరవసభ్యులను అడుగుతున్నాను.  ఇంతకు ముందు చట్టంలో రిలేటీవ్ అనే దానికి అర్థం లేదు.  ఈ రోజున క్లియర్ డెఫినిషన్ ఇచ్చాము who is relative  అనే దాని మీద.  దాని గురించి ఎవరైన  ఎలక్టెడ్ బాడీ వాళ్ల ఇష్టం వచ్చినట్లు ఎంప్లాయిస్‌ని నామినేట్ చేసుకునే వాళ్లు. వాళ్ల బందువులని కాని , స్నేహితులను అపాయింట్ చేసుకునే పరిస్థితి ఉంది. ఈరోజున ఎలక్టెడ్ బాడీలో ఉన్న ఏ మెంబర్ కూడా వాళ్ల బందువుని ఎంప్లాయిగా చేర్చుకోడానికి వీలు లేదని చట్టంలో పెట్టాము.  పెట్టడమే కాదు చట్టంలో బంధువు అనే దానికి డెఫినిషన్ ఇచ్చాము.  ఫాథర్, మథర్, డాటర్, సిస్టర్, హస్బెండ్, వైఫ్,  సన్, సన్ ఇన్ లా, డాటర్ ఇన్ లా,  ఫాథర్  ఇన్ లా, మథర్ ఇన్ లా, బ్రథర్ ఇన్ లా, సిస్టర్ ఇన్ లా  నెవ్యూ, నీస్ కి కూడా ఎవరు కూడా ఎలెక్టెడ్  బాడీలో ఉన్నటువంటి సభ్యుడికి  ఈ రకంగా బంధువులు ఎవ్వరు కూడా ఎంప్లాయిస్‌గా  ఆ సొసైటీలో ఉండడానికి వీలు లేదని చట్ట సవరణ ద్వారా  చట్టంలో కల్పించాము.

రా.7.30

దానికి తప్పేమిటి అని అడుగుతున్నాను. అలాగే అధ్యక్షా, రీస్ట్రక్చరింగ్ గురించి మేము ఎలక్టు అయినప్పటి నుండి కూడా చెపుతున్నాము. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మనమే కాదు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో రీస్ట్రక్చరింగ్ గురించి ఆలోచిస్తున్నారు. ఈమధ్య కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారి నాయకత్వంలో అన్ని రాష్ట్రాల కోఆపరేటివ్ మినిస్టర్ల మీటింగ్ జరిగితే, అక్కడ ఉన్న ట్రెండ్ ఎలా ఉందంటే, అన్ని రాష్ట్రాల వారు మార్పులు తీసుకొని రావాలనే ఆలోచనలోనే ఉన్నారు. కాకపోతే మనం ఒక స్టెప్ ముందు ఉన్నాము. ఎందుకంటే వాళ్లు పోతూ పోతూ ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఆధారంగా చేసుకుని ఈ తొమ్మిది నెలలు exercise చేసి రీస్ట్రక్చరింగ్ ప్యాట్రన్ తయారుచేయడం అయింది. రైతుకు సరైన సేవ ఎలా దొరుకుతుంది? దీంట్లో సాధ్యమైనంతవరకు , సరే రాజకీయ జోక్యం ఉందా లేదా అని అంటే, ఇంత పెద్ద వ్యవస్థలో వాళ్లకు తెలుసు, మాకు తెలుసు ఏ రాజకీయ జోక్యం, ఏ రాజకీయ లబ్ది కోసం, మూడు సంవత్సరాలు ఎన్నికైన బాడీలను అయిదు సంవత్సరాలకు పెంచారు, అయిదు సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు చేశారో తెలుసు. మీరు అన్ని చేసి ఈవేళ మేము ఈరోజు రాజకీయ జోక్యం వైపుపోతున్నామని చెపుతున్నారు. అలాగే వుమెన్ మెంబర్స్‌ను చేర్చుకునే విషయమై క్రిటిసైజ్ చేశారు. మేము కనుక వాళ్లకు ఓటింగ్ హక్కు ఇచ్చి ఉండి, మమ్మల్ని క్రిటిసైజ్ చేసి ఉండి ఉంటే, నేను అప్రిసియేట్ చేసి ఉండేవాడిని. మీరు ఆ విధంగా చేయలేదు. నేను ఇప్పుడు చెప్పినట్లుగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్, రైతు మిత్ర గ్రూపులకు చెందిన సభ్యులకు సొసైటీల్లో అసోసియేట్ మెంబర్‌షిప్ ఇస్తున్నప్పుడు, వారి రిప్రజెంటేషన్ బాడీల్లో లేకుండా ఉండటం ఎంతవరకు న్యాయం అని అడుగుతున్నాను. మనం వారిని నామినేట్ చేసినపుడు, వారికి ఓటింగ్ హక్కు కల్పిస్తే, మేము ఏదో దురుద్దేశ్యంతోనే, రాజకీయ లబ్ది కోసమో, సొసైటీలను capture చేయడానికో, రాజకీయ పట్టు కోసమో మీరు వాళ్లను సభ్యులుగా చేర్చుకుంటున్నారని అని చెప్పి ఉండే నేను ఒప్పుకునే వాడిని.....

(డా.ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

మీ గత చరిత్ర ఎందుకు? మీరు పది సంవత్సరాల పాటు ఎన్నికలు జరపలేదు. కాబట్టి చరిత్ర గురించి ఎందుకు చెప్పుతారు? సహకార వ్యవస్థను తీసుకుని వెళ్లి, గోదావరిలో కల్పిన ఘన చరిత్ర మీకు ఉంది.

అధ్యక్షా, తరువాత డైరక్టు ఎలక్షన్, ఇన్‌డైరక్టు ఎలక్షన్ గురించి అడిగారు. డైరక్ట్ ఎలక్షన్ మనం చూస్తున్నాము. ఇంతకు ముందు ఇన్‌డైరక్టు ఎలక్షన్ ఉన్నప్పుడు, సహకార వ్యవస్థ చాలా పటిష్టంగా ఉండేది. ఎప్పుడైతే, డైరక్టు ఎలక్షన్ మొదలు పెట్టారో, ఈ సహకార వ్యవస్థ అంతా అవినీతిమయమైన చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ఆలోచించాము. డైరక్టు లేదా ఇన్‌డైరక్టు ఎలక్షన్ పెట్టినంత మాత్రాన ప్రభుత్వానికి వచ్చిన లబ్ది ఏమీ లేదు. వ్యవస్థ పటిష్టంగా నడపాలంటే ఇన్‌డైరక్టు ఎలక్షన్ విధానం ఉండాలి. ఇన్‌డైరక్టు ఎలక్షన్ ఉన్నప్పుడు వ్యవస్థ ఎలా ఉంది, డైరక్టు ఎలక్షన్ పెట్టినపుడు వ్యవస్థల ఎలా ఉంది అనే విషయాలను కూడా దృష్టిలో పెట్టుకుంటే, అయిదు సంవత్సరాలకు ఎలక్టు అయిన అభ్యర్థి ఏ భయం లేకుండా తన ఇష్టానుసారం యథేచ్ఛగా వ్యవహారాలు నడుపుతున్నా, వారిని అడిగే అధికారం లేక, నిర్భయంగా, నిర్భీతిగా అక్కడ అవినీతి పనులకు పాల్పడే అవకాశం ఉంటుందని కొంత మంది సభ్యుల నుండి వచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని, ఎలక్టెడ్ బాడీ మీద ఖచ్చితంగా చెక్ ఉండాలని, ఆ విధంగా చెక్ ఉన్నప్పుడే ఆ సొసైటీ కరెక్టుగా పనిచేస్తుందనే ఉద్దేశ్యంతో ఇన్‌డైరక్టు ఎలక్షన్ పెట్టడం జరిగిందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొకటి కూడా చెప్పాలి. జనరల్ బాడీ మీటింగ్‌ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఖచ్చితంగా నిర్వహించాలి. అది ఆల్‌రెడీ యాక్ట్‌లో ఉంది. కాకపోతే క్యాబినెట్ సబ్ కమిటీకి వచ్చిన సలహా ఏమిటంటే, జనరల్ బాడీ మీటింగ్‌కు తప్పకుండా మెజార్టీ సభ్యులు హాజరు కావాలని చట్టంలో ఉంది, అలా మొత్తం సభ్యులు సమావేశానికి హాజరు కావడం కష్టమవుతున్నది, కాబట్టి మెజార్టీ అనే విషయంలో మార్పు తీసుకుని రావాలని చెప్పారు. ఇక్కడ అసెంబ్లీలోనూ, పార్లమెంట్‌లోనూ మన కోరం గురించి మనకు ఉన్న

నిబంధనలు మీకు తెలుసు. అటువంటప్పుడు సొసైటీల జనరల్ బాడీ మీటింగుల్లో పూర్తి మెజార్టీ ఉండాలని చెప్పడం కోరడం ఏ విధంగా భావ్యమని మీ ద్వారా గౌ.సభ్యులను అడుగుతున్నాను. ఈ విషయం గురించి అనేక చోట్ల నుండి రిక్వెస్టు వచ్చింది. అనేక సంఘాల నుండి కూడా వచ్చింది. పూర్తి సభ్యులు జనరల్ బాడీ మీటింగ్‌కు తీసుకుని రావడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అవుతున్నది, దాని వల్ల అసలు మీటింగులే జరగడం లేదు అని చెప్పిన విషయాలను కూడా దృష్టిలో పెట్టుకుని, ఈ రంగాన్ని పటిష్టపరచాలనే ఉద్దేశ్యంతోనే ఇప్పుడు తీసుకుని వచ్చినటువంటి ఈ మార్పులు.

1995 యాక్టు దీనికి రిలవెంట్ కాకపోయినా, వైద్యనాథం కమిటీ కొంత రిలవెన్స్ ఉన్నది. మన రాష్ట్రంలో చాలా మందికి తెలియకపోవచ్చు. 1995 యాక్ట్ రూపకల్పనకు కృషి చేసింది నేనే అని చెప్పుకోవడానికి వెనకాడను. నేను అప్పట్లో కోఆపరేటివ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు దాని కోసం exercise చేశాను. జూబ్లీహాల్‌లో మూడు రోజులపాటు వర్క్‌షాప్ నిర్వహించి, భారతదేశంలో సహకార రంగంలో ఉన్న నిపుణులను తీసుకుని వచ్చి, చర్చించిన అంశాలే 1995 యాక్టుకు రూపకల్పన అని మాత్రం నేను చెప్పగలను. రాజకీయ జోక్యాన్ని నిరూపించేందుకు గాను ఒక వంద మిస్‌అప్రాప్రియేషన్ కేసులను ఎగ్జాంపుల్‌గా తీసుకున్నాము. దాంట్లో ఎలక్టెడ్ బాడీస్ మిస్‌అప్రాప్రియేషన్, అఫీషియల్స్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పుడు జరిగిన మిస్‌అప్రాప్రియేషన్ కేసులు తీసుకుంటే, దాంట్లో ఎలక్టెడ్ బాడీ మిస్‌అప్రాప్రియేషన్ కేసుల్లో మనకు తేలింది 99 శాతం బుక్ అడ్జస్టుమెంట్స్., కాని పర్సన్స్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పుడు కేసులు చూస్తే, పూర్తిగా hundred per cent misappropriation కేసులే. ఆ రోజున ఉన్న బ్యూరోక్రాట్స్‌ను ఒప్పించడానికి మేము పడ్డ స్ట్రగల్ మాకు తెలుసు. అందుకు జయప్రకాష్ నారాయణ, ఇప్పటి ఛీఫ్ సెక్రటరీలే అందుకు సాక్ష్యం. జయప్రకాష్‌నారాయణగారు ఆరోజున ఒక మాట కూడా అన్నారు, ఎప్పుడూ అశోక్‌గజపతిరాజుగారు అదంతా తమ ఘనత అని చెప్పుకుంటారు, కనీసం దీనికి అయినా మీ ముద్ర పడే విధంగా చూడమని. మీరు కావాలంటే రికార్డ్సు చూడండి. మేము 1994 లో exercise చేసిన తరువాత, incidentally or accidentally, 1995 లో యాక్టు అయ్యేటప్పటికీ దేవేందర్‌గౌడ్ వాళ్లు వచ్చారు. కాని మేము చాలా స్ట్రాంగ్ సపోర్టు ఇచ్చే ప్రయత్నం చేశాము. నేను మళ్లీ కోఆపరేటివ్ మినిస్టర్ అయిన తరువాత ఆ యాక్టుకు సంబంధించి ఫైలు కోసం నల్గురు మనుష్యులను పెట్టి వెతికించినా ఫైలు దొరకడం లేదు. అటువంటి పరిస్థితి ఉంది. మేము ఎంతో స్పిరిట్‌తో రూపొందించిన 1995 చట్టంలో ఈ పది సంవత్సరాల పాటు దాంట్లో ఉన్న ఎన్నో లొసుగులను చూశాము. ఆ యాక్ట్ ముసుగులో ఒక దోపిడీ వ్యవస్థ ఈ రాష్ట్రంలో ఏర్పడింది. సి.పి.ఐ. ఫ్లోర్ లీడర్ వెంకటరెడ్డిగారే అందుకు నిదర్శనం. వారు ఫేస్ చేస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది. వైద్యనాథం కమిటీ అని చెప్పారు. కాని దానికి పెద్ద బ్యాక్‌గ్రౌండ్ ఉంది. దీని వెనక ఎవరు ఉన్నారో తెలుసు. మిత్రులు శ్రీధర్‌బాబుగారు చెప్పారు.
రా. 7.40

అధ్యక్షా, ఇది ఫెడరల్ వ్యవస్థ అనేది మిత్రులు శ్రీధర్ బాబు గారు చెప్పారు. భారతదేశంలో ఫెడరల్ వ్యవస్థ నడుస్తుంది. ఫెడరల్ వ్యవస్థలో కోపరేటీవ్ is a State subject. దాంట్లో వైద్యనాథన్ కమిటీ కూడా చెప్పింది ఈ వ్యవస్థ మొత్తాన్ని పూర్తిగా వదులుకోమని, వదులుకున్నామా అని నేను అడుగుతున్నాను. ఈరోజున మిల్క్ డైరీస్‌లో, ప్రుడెన్షియల్ బ్యాంక్స్‌లో ఎవరు పడితే వాళ్లు దాంట్లోకి వచ్చి కబంద హస్తాలలో ఇరుక్కుపోయి, భ్రష్టు పట్టించారు. ఇందులో దోపిడీ వ్యవస్థ నడుస్తుంది. ట్రస్టులు పెడుతున్నారు, కంపెనీలు చేస్తున్నారు, ఈ విధంగా దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. వీటిని దృష్టిలో పెట్టుకొని ...

(ఇంటరప్షన్స్)

ఆ రోజున దొంగకు తాళాలిచ్చినట్లు అయ్యింది. ఎంక్వయిరీ చేసే అధికారం రిజిస్ట్రార్‌కి ఉంది. ఎంక్వయిరీ చేసి మళ్లీ తీసుకొని వెళ్లి ఆ కమిటీకి అప్పజెప్పాలి ఎంక్వయిరీ రిపోర్ట్‌ని. ఎవరైతే దొంగతనం చేశారో అతనికే అప్పజెప్పాలి రిపోర్ట్, జనరల్

బాడీ పెట్టుకోమని. జనరల్ బాడీ పెట్టుకొని నేను ఎంత తిన్నా కూడా నేను చాలా నీతివంతుడిని అని ఒక సర్టిఫికేట్ తీసుకుంటే there ends the matter. దీనిని సమర్థిస్తామా అని నేను అడుగుతున్నాను. ఈ రకమైన పరిస్థితులలో రాష్ట్రంలో వైద్యనాథన్ కమిటీ కూడా ఆ దిశగా తీసుకొని వెళ్తున్నారు. దాంట్లో ఇంకొకటి కూడా చెప్పారు. ఎవరైనా సొసైటీలలో డిపాజిట్ చేసి, సభ్యుడు కావచ్చని చెప్పారు. ఏ దిశగా తీసుకెళ్తున్నారు ఈ వ్యవస్థను? ఇంత పెద్ద ఆర్గనైజేషన్‌ని పెట్టుబడి దారుల చేతుల్లో పెడతామా అని నేను అడుగుతున్నాను? ఈ రకమైన పరిస్థితులలో ప్రిపేర్ అయ్యాము, యస్ కేంద్రప్రభుత్వంలో మా ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా ఈ వ్యవస్థలో రైతుకు దానివల్ల మేలు జరిగేది లేదు.భారతదేశంలో 1995 యాక్ట్ మొట్టమొదటిసారి చేసిన వాళ్లం మనం. దాంట్లో కూడా కొన్ని లొసుగుల వల్ల, దానిని అడ్డంపెట్టుకొని ఒక దోపిడీ వ్యవస్థ ఈ రాష్ట్రంలో జరుగుతుంది. దానిని రెక్టిఫై చెయ్యాలని మనం చెబుతూ కూడా ... మళ్లీ వాళ్లేదో నాలుగొందలు కోట్లు ఐదు వందల కోట్లు ఇస్తారని ఆ దిశగా పరుగెట్టడం లేదు. దీనిని సీరియస్ కన్సర్న్‌గా తీసుకొని ఈ రాష్ట్రప్రభుత్వం ద్వారా రైతుకు సేవలు అందించాలని ఒక ముఖ్య ఉద్దేశ్యంతో త్వరలోనే ఎన్నికలకు వెళ్లాలి, చట్టాన్ని సవరించుకొని, పటిష్టమైన చట్టం చేసి ఈ సహకార వ్యవస్థ ద్వారా , ఈ రంగం ద్వారా రైతుకు సరైన సేవలు అందించాలని ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. దీనిని సెలక్ట్ కమిటీకి పంపించవలసిన అవసరం లేదని, దీనిని స్ట్రెయిట్ అవే పాస్ చెయ్యవలసిందిగా మీ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేటైజేషన్ గురించి చెప్పారు. ఏదో మేము ఉన్నప్పుడు ప్రైవేటైజ్ చేశామని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత గుంటూరు జిల్లాలో ఉన్న స్పిన్నింగ్ మిల్‌ని ప్రైవేటైజ్ చేసింది మీరా, మేమా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎవరు ప్రైవేట్ వాళ్లకు అమ్మేయడం జరిగింది? అంతకు ముందు ..

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మేము ఏమి చెయ్యలేదని మంత్రి గారు మాట్లాడడం సరైన పద్ధతి కాదు. మీ ప్రభుత్వం వచ్చినతరువాత ఎడ్లపాడు స్పిన్నింగ్ మిల్లును ప్రైవేట్ వాళ్లకు అమ్మిన మాట వాస్తవమా కాదా? ఆయన మాటల్లోనే కాంట్రడిక్టరీ ఉంది. దానిని బట్టి అర్థమవుతుంది వారి పరిస్థితి ఏమిటని! ఒక వైపు వాళ్లు చెబుతున్నారు చట్టం మీరు చేసినా, మోడల్ యాక్ట్ గురించి నేను చాలా శ్రమ పడ్డాను, మూడు రోజులు కూర్చున్నాను, వంద కేసులు చూసాను, నేను అంతా తయారు చేసాను అని ఒక వైపు నుండి చెబుతున్నారు. మీరు కాదు, చట్టం మీరు వచ్చినప్పుడు తెచ్చినా, దాని వెనుక ఉంది నేనే, రికార్డ్ చూసుకోండని ఆయన చెబుతున్నారు. ఫైల్ లేదని ఆయనే చెబుతున్నారు. ఇంకొక వైపు ఈ చట్టం వచ్చిన తరువాత ఎంక్వయిరీ చేసినా కూడా తిరిగి వాళ్లకే ఇవ్వాలని, లొసుగులున్నాయని ఆయనే చెబుతున్నారు. మంచి అంతా ఆయన కావాలనుకుంటారు, చెడు అంతా మా మీద వేసే ప్రయత్నం ఏమిటి? దాని స్పిరిట్ ఉన్నప్పుడు ....

(మైక్ కట్ చేసారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఒక్క నిమిషం నరేంద్ర కుమార్ గారు!

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మాదే స్పిరిట్ అంటారు, ఈ చట్టం రావడానికి కారణం మేమే అని చెబుతున్నారు. మేము ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాము ఇదేదో వాళ్ల చేతిల్లోకి వీళ్ల చేతిల్లోకి పోతుందని మళ్లీ ఆయనే మాట్లాడుతారు. ఏమిటిది? మంత్రి గారు ఇంకొక మాట చెప్పారు. డైరెక్ట్ ఎలక్షన్స్ ఎందుకు పెట్టలేదంటే, డైరెక్ట్ ఎలక్షన్స్ అంటేరెస్పాన్సిబిలిటీ ఉండదు, బాధ్యత ఉండదు, రకరకాల వాటికి పాల్పడతారని. ఏ వ్యవస్థలో, ఏ పదవిలో ఉన్నా దేనికైనా టెన్యూర్ అనేది

పదవీకాలం అనేది ప్రతిదాంట్లో స్పెసిఫై చేశారు. ఒక వేళ సొసైటీకి ఉన్న ప్రెసిడెంట్ తప్పు చేస్తే రీకాల్ చేసే అధికారం జనరల్ బాడీకి ఇవ్వండి. డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టి ..

(ఇంటరప్షన్స్)

యాక్ట్‌లో మార్పులు తీసుకొస్తామన్నారు, మంత్రి గారు సలహాలివ్వడం లేదంటున్నారు. మేము సలహాలు ఇస్తున్నాము. డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టమని మంత్రి గారిని కోరుతున్నాను. ఏ ప్రెసిడెంట్ అయిన తప్పు చేస్తే రీకాల్ చేసే అధికారం జనరల్ బాడీకి ఉంటే బాగుంటుందని మా అభిప్రాయం. ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టి మన చేత్తుల్లో తిప్పుకోవడం సరైనది కాదు. మంత్రి గారు ఇంకొక మాట చెప్పారు. మీరు ఎలక్షన్స్ పెట్టలేదని అంటున్నారు. ఇంబ్యాలెన్సెస్ గురించి మాట్లాడుతున్నారు. ఇంబ్యాలెన్స్ అనేటువంటి వాటికి చాలా రకాల కారణాలుంటాయి. అదే విధంగా డిపాజిట్స్, లోనింగ్ పెంచడం లో ఎవరు ఎంత పెంచారో చెబితే మంత్రి గారు బాగుండేది. డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టండని మేము స్పెసిఫిక్‌గా చెబుతున్నాము. యం.ఎల్.ఏలు గా మనం ఎలక్ట్ అయ్యామంటే 5 సంవత్సరాలు పదవిలో ఉంటాము. కాబట్టి ఇష్టం వచ్చినట్లు చెయ్యొచ్చని అనుకుంటే ఎట్లా? టెన్యూర్ అనేది ప్రతి దానికి ఉండాలి. కాబట్టి టెన్యూర్ అనేది పెట్టండి. డెరెక్ట్ ఎలక్షన్ పెట్టండి. రీకాల్ చేసే అధికారం ప్రతి ఒక్కరికి ఉంది. జెడ్.పి.టి.సికి ఉంది , ప్రతి ఒక్కరికీ ఉంది. వాళ్లు ఏదో తప్పులు చేస్తారు కాబట్టి మేము మారుస్తామంటే ఎట్లా ? ప్రభుత్వం ఆలోచన స్పష్టంగా తెలుస్తుంది. దీనికే కాదు, రేపు రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్‌కి ....

(మైక్ కట్ చేసారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సహకార వ్యవస్థ అనేది....

శ్రీ డి. నరేంద్రకుమార్ : రెగ్యులేట్ చేసే అధికారం జనరల్ బాడీకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మంత్రి గారు యాక్ట్‌లో రిలేటీవ్స్ అంటే ఏమిటో స్పెసిఫై చేశారు. టెనెంట్ గురించి యాక్ట్‌లో ఎందుకు స్పెసిఫై చెయ్యలేదు? టెనెంట్‌కి వేగ్‌గా ఒక మాట అని వదిలేసారు. అదే రిలేటీవ్‌కి మంత్రి గారు చదివి వినిపించారు. టెనెంట్ కూడా స్పెసిఫై చెయ్యండని నేను డిమాండ్ చేస్తున్నాను. మేము మంచిది తీసుకొచ్చామనుకుంటే ఎట్లా? టెనెంట్ అంటే ఎవరు, ఎవరిని టెనెంట్‌గా గుర్తిస్తారు అనేది మెన్షన్ చెయ్యాలని అడుగుతున్నాను. చివరిగా, దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలి, దీని మీద చర్చ జరగాలి, అందరి రాజకీయ పక్షాల అభిప్రాయాలు తీసుకోవాలి.

శ్రీ ఎం.ఏ. గఫూర్: అధ్యక్షా, బిల్లుకు సంబధించినంతవరకు మా అభిప్రాయాలు ఇంతకుముందు చెప్పాము. ప్రాథమిక సహకార సంఘాలకు సంబంధించినంతవరకు ఉండే జబ్బు ఒకటి మంత్రి గారు చెప్పే మందు ఇంకొకటి. ఈ మందుతో ఆ జబ్బు పోదు సార్. నష్టాలలో ఉన్నటువంటి సొసైటీస్‌ని అమాల్గమేట్ చేసి లాభలలోకి ఎట్లా తీసుకొస్తారో, ఏమి చేస్తారో నాకు తెలియదు. లోతైన పరిశీలన జరపకుండా, మీరు కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో అధికారులు ఏదైతే రిపోర్ట్ తయారుచేసారో ఆ రిపోర్ట్‌ని పునాదిగా పెట్టుకొని మీ ఆలోచనలు అటువైపు తిరుగుతున్నాయి. మీ ఆలోచనలు పాత ఆలోచనల కొనసాగింపుగా ఉండడానికి వీలు లేదు.

రా.7.50

మీ నుండి ప్రజలు కోరుకున్నది మాత్రం ఇది కాదు. ఇది రైతులకు ఉపయోగపడేది కాదు. ఆలోచించమని కోరుతున్నాను.

మెంబర్‌షిప్‌కు సంబంధించినంతవరకు, మీరు సభ్యులు, అనుబంధ సభ్యులు అనిపెట్టారు. అనుబంధ సభ్యులను మళ్లీ కొన్ని తరగతులుగా వర్గీకరించారు. రైతు కూలీల వరకు డెఫినెషన్ పెట్టారు. దానిని బలపరుస్తున్నాము. దానికి అభ్యంతరం లేదు. కాని అట్లాగే వ్యవసాయ కార్మికులుంటారు. గ్రామీణ ప్రాంతాలో చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి వంటి చేతి వృత్తుల వారు ఉంటారు. వారికి సొసైటీల్లో మెంబర్‌షిప్ ఉంటే తప్పేమిటి? వారికి కూడా ఇవ్వండి. వారిని ఏ రూపంలో పెడతారో ఆలోచన చేయండి. రైతుల కోసం చేస్తున్నారు. అదే విధంగా వ్యవసాయ కార్మికులను అనుబంధ సభ్యులుగా చేసుకోవచ్చు. ఆ విధంగా విస్తృతమైనటువంటి ప్రాతిపదిక ి ఉంటే తప్పేమిటి? రీస్ట్రక్చరింగ్ పద్ధతిలో ఆలోచిస్తున్నారు. అది సరైంది కాదు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే, మైనార్టీ మెంబర్లను పెట్టామని గర్వంగా చెప్పుకుంటున్నారు. నాకు అర్థం కావడం లేదు, మైనార్టీ మెంబర్లు ఏమి చేస్తారండీ? వాళ్లకు ఓటింగ్ హక్కు లేదు. కేవలం మైనార్టీ మెంబర్లకు కూడా సభ్యత్వం ఇచ్చామని చెప్పుకునే పద్ధతిలో ప్రభుత్వం ఆలోచించడం తప్పు. వాళ్లకు ఏ విధంగానూ ఇది ఉపయోగపడదు. కాబట్టి మైనార్టీ మెంబర్లకు ఓటు హక్కు కల్పిస్తారా? ఇప్పుడు మండలానికి ఒక సొసైటీ చేస్తామంటున్నారు. ఇప్పుడు మా దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారం, మొత్తం రాష్ట్రంలో 4478 సొసైటీలు ఉంటే, అందులో సుమారు 1500 తప్ప, 2500 నుండి 3000 సొసైటీలు మూతపడబోతున్నాయి. అది వాస్తవమా కాదా? ఉన్న 4478 సొసైటీల్లో మూడు వేల సొసైటీలు మూత పడితే, మీరు సహకార ఉద్యమ స్ఫూర్తిని ఏ విధంగా ముందుకు తీసుకునిపోతారు? సహకార రంగం యొక్క ఫలం ఏమి దక్కుతుంది రైతులకు. దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి మండలానికి ఒకటి అంటే రైతులకు భారమే తప్ప ఉపయోగం లేనట్లుగా కనపడుతున్నది. ఎందుకంటే నష్టాలు వస్తున్నాయని అంటున్నారు. నష్టాలు వస్తున్నాయి కాబట్టి రీస్ట్రక్చరింగ్‌కు పోతామంటున్నారు. నష్టాలకు కారణం ఏమిటని చూస్తే, మీరు రైతు సంఘాలతో మాట్లాడమంటున్నారు. ఇంకా ఎవరెవరితోనో మాట్లాడామంటున్నారు. కాని ఏ రైతు సంఘం కూడా సొసైటీలను మూసివేయమని చెప్పినట్లుగా మేము ఎక్కడా వినలేదు, చూడలేదు. రైతు సంఘాలు ఆ విధంగా చెప్పవు. అందుకే మేము ఏమి చెపుతున్నామంటే, ఇందులో లోతైన భావాలు ఇమిడి ఉన్నాయి. వీటి గురించి మనం మరింత లోతుగా చర్చించాలి. ఎందుకంటే ఒకప్పుడు మన రాష్ట్రం సహకారోద్యమంలో ముఖ్యమైన పాత్రను పోషించింది. ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సహకారోద్యమం దెబ్బతిన్నది. అందులో సందేహం లేదు. అయితే మీరు కూడా అదే పద్ధతిలో సహకార వ్యవస్థ లేకుండా చేయలనే ఉద్దేశ్యం కనపడుతున్నది. అది మంచిది కాదు. బ్యూరోక్రాట్స్ మీద ఆధారపడేటటువంటి పద్ధతులను అవలంభించకండి.

ఇప్పుడు నాబార్డు ఉంది. నాబార్డు అన్నింటికి అనేక రకాల ఫండ్స్ ఇస్తున్నది. అందులో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తోంది. కాబట్టి మీరు అవసరమైతే, నాబార్డుతో టై అప్ చేసుకోండి. ఉన్న నిధులతో మనం ఇంకా ఈ వ్యవస్థను ఎలా బాగా చేయగలమో ఆలోచించండి. ఎందుకంటే మేము సలహా ఇస్తున్నాము. ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు సంబంధించి రైతులకు సీడ్స్ అందించమంటున్నారు. పెస్టిసైడ్స్ దొరకడం లేదు. ఆల్‌రెడీ విపరీతమైన రేట్లకు పోతున్నాయి. అట్లాగే సకాలంలో ఫెర్టిలైజర్స్ దొరకడం లేదు. దాని మీద ఈమధ్యనే శాసనసభలో కూడా చాలా చర్చ జరిగింది. కాబట్టి ఈ సంఘాలను ఆ రూపంలో కన్వర్ట్ చేయండి. బాధ్యతలు అప్పగించండి. వాటి యొక్క యాక్టివిటీస్ పెంచండి. తద్వారా అవి కూడా వయబుల్ అయ్యే అవకాశాలున్నాయి. మరి అటువంటి ఆలోచన లేకుండా మొత్తానికే సంఘాలను మూసివేయాలనే పద్ధతిలో ఆలోచిస్తే ఎట్లా న్యాయం జరుగుతుంది? ఇప్పుడు మా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం అది నిజమా కాదా మంత్రిగారు చెప్పాలి. ఒక కోటి నలభై లక్షల మంది సభ్యులు ఈ సొసైటీల్లో ఉన్నారు. ఈ చట్టం కనుక పాస్ అయితే, ఒక కోటి నలభై లక్షలు పోయి, కేవలం 40 లక్షల మంది మాత్రమే సభ్యులుగా మిగులుతారు. అంటే కోటి మందిని సహకార రంగం నుండి తొలగించడం ఈ చట్టం యొక్క ఉద్దేశ్యంగా కనపడుతున్నది. .....

(అంతరాయం )

40 లక్షల మందికి పరిమితం చేయబోతున్నారు. కోటి మందిని ఈ సంఘాల నుండి మీరు బయటకు పంపుతున్నారు. ఇది న్యాయమేనా? ఇది ప్రజాస్వామ్యమేనా?

(అంతరాయం )

బోగస్ అని మీరు ఎట్లా చెపుతారు? బోగస్ అని ఎవరు తేలుస్తారు? బోగసా కాదా చర్చకు పెట్టండి. చర్చిద్దాము, మాకేమి అభ్యంతరం లేదు. అయితే సంఘాలను విస్తృతపరచండి. ఇప్పుడు 4478 సొసైటీల్లో మూడు వేల సొసైటీలు మూతపడుతున్న మాట వాస్తవమా కాదా?

ముఖ్యమైంది సార్, మేము చాలా ఆందోళన పడుతున్నాము. రాష్ట్రంలో ఈనాడు 11,500 మంది ఉద్యోగస్థులున్నారు ఈ సొసైటీల్లో. ఇందులో 5 వేల మంది Half - a - Million Job అనే స్కీమ్ కింద, ఇప్పుడు ఎవరి పేరుతో అయితే ప్రభుత్వాన్ని ఇక్కడ ఏలుతున్నారో, ఆ ఇందిరా గాంధీ ప్రవేశపెట్టి, అందులో 5000 మంది ఉద్యోగస్థులను పెట్టారు. అయితే ఈనాడు ఇందిరా రాజ్యం అని చెప్పుకునే మీరు ఇప్పుడు ఈ రీస్ట్రక్చరింగ్ వల్ల అయిదు వేల మందిని బయటకు పంపబోతున్నారు. ఇందిరా రాజ్యంలో ఇందిరా గాంధీ చేసిన పనులను రద్దు చేయడం న్యాయమా? ఎందుకంటే మా దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ ప్రకారం 8 వేల మంది ఉద్యోగస్థులను బయటకు పంపాలని ప్లాన్ తయారయింది. అంటే 8 వేల కుటుంబాలను నాశనం చేయడం న్యాయమేనా? దానిని ఆలోచించాలని ప్రభుత్వానికి చెపుతున్నాను. ఇంతకు ముందే సభ్యులు అడిగిన దానికి మంత్రిగారు చెప్పారు. ఇంకా మేము తుది నిర్ణయం తీసుకోలేదు, ఇంకా చర్చిస్తున్నాము అని. మేము ఏమి చెపుతున్నామంటే, మీరు ఆల్రెడీ ఒక నిర్ణయం తీసేసుకున్నారు, శాసనసభలో దానిని చెప్పడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆల్రెడీ మీరు నిర్ణయం తీసుకున్నారు. ఇది చాలా ప్రమాదకరమైనది. కాబట్టి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించి, మరింత లోతుగా చర్చించే అవకాశం కల్పించండి. మీకూ ఎటూ అధికారం, మెజార్టీ ఉంది కాబట్టి, ఆ తరువాత సభలో ప్రవేశపెట్టి, పాస్ చేసుకుంటారు.

శ్రీ ఎ. గోవింద నాయక్ : అధ్యక్షా, సహకార సంఘాల సవరణ బిల్లును నేను మనఃస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అయితే ఈ సందర్భంగా ఒక చిన్న సజెషన్. మీరు త్వరలోనే సహకార సంఘాలకు ఎన్నికలు పెట్టబోతున్నారు కాబట్టి, 2001 జనాభా లెక్కలు బట్టి రిజర్వేషన్ పాటించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, it is a constitutional obligation Sir. ITDA పరిధిలో ఉండే ఏజెన్సీ ఏరియాలో ఉన్న సంఘాలన్నింటికి స్థానిక గిరిజనులకు కేటాయించవలసి ఉంటుంది. దానిని ఇప్పటి వరకు పాటించ లేదు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా ఏజెన్సీ ఏరియాలో ఉన్న సంఘాలన్నింటిని ట్రైబల్స్‌కు కేటాయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లుతున్నాను. Thank you, very much.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : అధ్యక్షా, గౌ.సభ్యులు నరేంద్రగారు మాట్లాడుతూ, యడ్లపాడు స్పిన్నింగు మిల్లు గురించి అడిగారు. Government is a continuous process. అందులో భాగంగా వారు ఆ మిల్లును దివాళా తీయించి, మూతేసి, ఇప్పుడు తిరిగి మాట్లాడటం శోచనీయం .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

1995 యాక్ట్‌లోని మంచినంతా మీరు తీసుకుని, చెడు అంతా మా నెత్తిన వేస్తున్నారు అని అన్నారు. ఎవరి నెత్తిన చెడు వేయడం లేదు..........

(అంతరాయం )

కూర్చోండి, మీరు మా ట్లాడుతున్నప్పుడు మేము వింటూ ఉన్నాము.

రా.8.00

1995 యాక్టులో మంచి మీరు తీసుకున్నారు, చెడునేమో మా నెత్తిన వేశారు అని అన్నారు. చెడుని ఎవరి నెత్తినా వేయలేదు. స్వాతంత్ర్యం వచ్చాక కానిస్టిట్యూషన్ని ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా అనేకసార్లు మార్చుకున్నాం. ఈ పది సంవత్సరాలలో దానిలో ఉన్న ఎక్స్‌పీరియన్స్ దృష్ట్యా ఆ రోజున ఏ స్పిరిట్‌తో దీనిని పెట్టామో ఆ స్పిరిట్ దెబ్బతింటోందని, దాని ముసుగులో దోపిడీ వ్యవస్థ నడుస్తోందని, కాబట్టి దీనిని ఆలోచించవలసిన అవసరం ఉందని, అంతేగాని ఇది ఎవరి నెత్తిన వేసిన పరిస్థితి కాదు. ఆ రోజున ఆ వ్యవస్థ నడుస్తోందని, దానిని ఆలోచించవలసిన అవసరంం ఉందని అన్నారు. ఈ రోజున వైద్యనాథన్ కమిటీ అదే లైనులో పోతే , మన రాష్ట్రంలో ఇంత ఎక్స్‌పీరియన్స్ పెట్టుకుని వెడతామా అని అంటే అది చెప్పానే కాని ఎవరి నెత్తిన వేసే పరిస్థితి కాదు.

సహకార వ్యవస్థ అనేది డబుల్ ఎడ్జ్‌డ్ వెపన్. పాలక వర్గం చిత్తశుద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఈ మధ్యే చూశాము. భారత దేశంలోని ములకనూరు కో ఆపరేటివ్ వ్యవస్థ it is the best example in the State. ఈ రాష్ట్రంలో ములకనూరు కోపరేటివ్ వ్యవస్థను మారు మూల ప్రాంతాలకు తీసుకువేళ్లేలా చూస్తామని నేను సహకార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పోయి చూసి వచ్చాను. వెంకటరెడ్డి గారు దానికి సాక్ష్యం. 95 యాక్టుగా కన్వర్ట్ అయాక కొంతమంది హైదరాబాదు నుంచి వెళ్లిన పెద్దల కబంధ హస్తాలలో చట్టాన్ని అడ్డం పెట్టుకుని ములకనూరు కోపరేటివ్ వ్యవస్థను దిగజార్చారు. 95 యాక్టులో ఎలా బలి అయిపోతున్నారో వెంకట రెడ్డిగారే సాక్ష్యం . ఆ కేసులను దృష్టిలో ఉంచుకుని మనం చెడుని చూస్తున్నాం . దానిని సరిదిద్దవలసిన అవసరం, ఆవశ్యకత ఈ చట్ట సభకు వుందని మనవి చేస్తున్నాను. డైరెక్టు ఎలెక్షన్స్ ఉన్నప్పుడు, ఇన్‌డైరెక్టు ఎలక్షన్స్ ఉన్నప్పుడు సహకార వ్యవస్థ ఎలా ఉండేదో స్టడీ చేశాం . ఇన్‌డైరెక్టు ఎలక్షను జరిగినపుడు కోపరేటివ్ వ్యవస్థ ఒక రెస్పాన్సిబిలిటీ తో నడచింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఇన్‌డైరెక్టు ఎలక్షన్ పెట్టాలనే ఆలోచన చేశామని ఈ సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

టెనెంట్‌కి డెఫినేషన్ ఇవ్వలేదని అన్నారు. కాని చాలా చోట్ల వచ్చింది. కౌలు దారి చట్టం మన రాష్ట్రంలో రావాలని అనేక పోరాటాలు నడుపుతున్న సందర్భంలో కౌలుదారులకు అన్యాయం జరగకూడదని, సొసైటీలో సభ్యుడిగా వుండాలనే ఉద్దేశ్యంతోనే స్పిరిట్ ఆఫ్‌ది టెనెంట్ ఫార్మర్ తీసుకున్నాము. దీనికి ఎవరేనా ముందుకు వచ్చి కౌలుకి అతను సిర్టిఫికేట్ ఇచ్చి ఓనరు కనుక మనం ప్రిస్క్రైబ్ చేసిన ఫారం ఇచ్చేలా చూడాలి. మీరు కూడా సలహాలు ఇస్తే తీసుకుంటాము. ప్రిస్క్రైబ్డ్ ఫారం పెట్టి ఓనర్ సంతకం పెట్టి నేను ఫలానా కౌలుదారుకి ఇచ్చానని , దానికి పంచాయత్ సెక్రటరీ సర్టిఫై చేయాలనే ఆలోచన మీ అందరితో మాట్లాడినపుడు వచ్చింది. లేదా టెనెంట్ ఫార్మర్‌కి ఇంకా ఏమయినా పెడితే బాగుంటుందని మీరు చెబితే దానిని తీసుకోడానికి కూడా నాకు అభ్యంతరం లేదు.

రెండవది రీస్ట్రక్చరింగ్ అనేది గఫూరు గారు చెప్పారు. మొదటి నుంచి కమ్యూనిస్టు పార్టీ స్టాండ్ చెబుతూనే ఉన్నారు. నేను కూడా చెపుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితులలో ఇది తప్పే పరిస్థితి కాదు. ఇప్పుడున్న దాని వయబుల్, నాన్ వయబుల్, రీస్ట్రక్చరింగ్ వైద్యనాథన్ కమిటీలో ఇచ్చారు. ఆ కమిటీలో వయబుల్ సొసైటీలను నాన్ వయబుల్ సొసైటీలలో కలపమని ఆయన ఇచ్చారు. కాని చాలా చోట్ల సహకార స్ఫూర్తి, ఎక్స్‌పీరియన్స్ ఉన్నవాళ్లు చెప్పిందేమిటంటే ఈ నాన్ వయబుల్ సొసైటీస్‌ని వయబుల్ సొసైటీలో కలిపినందువలన వయబుల్ సొసైటీస్ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. అందువల్ల నాన్ వయబుల్ సొసైటీస్‌ని వయబుల్ సొసైటీలలో కలపవద్దని రాష్ట్రం నలుమూలలనుంచి విజ్ఞప్తులు అందినందువల్ల వయబుల్ సొసైటీలను కంటిన్యూ చేస్తూ, నాన్ వయబుల్ సొసైటీస్‌ని మాత్రమే మెర్జ్ చేద్దామని అనుకున్నాం . సభ్యులు చెప్పినట్లు వయబుల్ సొసైటీస్ కొన్ని చోట్ల ఒక పక్కన ఉంటే, నాన్ వయబుల్ సొసైటీస్ అటు ఇటు వుంటే మధ్యలో ఉన్న వయబుల్ సొసైటీలకు వచ్చే ప్రాక్టికల్

డిఫికల్టీస్ మన దృష్టికి వచ్చిన మాట వాస్తవం . దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడైతే భౌగోళికంగా కరెక్టుగా రావడం లేదో, ఎక్కడ మధ్యలో వయబుల్ సొసైటీస్ ఉండి, అటూ ఇటూ నాన్ వయబుల్ సొసైటీస్‌ని మెర్జి చేసినందువల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారో దాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని కొంత ఫ్లెక్సిబిలిటీ ఇవ్వాలని ఆలోచన ప్రభుత్వంలో ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇది తీసుకోవడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గోవింద నాయక్ గారు చెప్పేరు. ఈ కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ తప్పేట్లు లేదు. కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఏదైతే ఉందో అది తప్పే పరిస్థితి లేదని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే మనకి ఎన్నికలు లేట్ జరిగాయి. రాష్ట్రంలో త్వరగా ఎన్నికలకు వెళ్లాలని అనుకున్నాం .

( ప్రతిపక్షాల నుంచి అంతరాయం )

నాకేం అభ్యంతరం లేదు. అందరూ యునానిమస్‌గా నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ రైట్ ఉండాలని సభలో అందరి ఉద్దేశ్యం అయితే నాకేమీ అభ్యంతరం లేదు. గఫూర్ గారు చెప్పినట్లు నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ కావాలని మీ అందరూ అనుకుంటే ఎమెండుమెంటుకి నాకేం అభ్యంతరం లేదు అధ్యక్షా!

కిషన్ రెడ్డి గారు గుజరాత్‌లో మహారాష్ట్రలో సహకార రంగం చాలా పటిష్టంగా ఉందని అన్నారు. మరి ఏం చేద్దాం, మన రాష్ట్రంలో సహకార రంగం నిర్వీర్యం అయిపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంతకన్నా బెటర్ ఆలోచన లేదనే ఉద్దేశ్యంతోనే అనేక కోణాలలో చర్చించి ఈ రకంగా నిర్ణయం తీసుకున్నాం . ఇప్పటికే ఎన్నికలు చాలా ఆలస్యం అయిపోయాయి. గౌ.సభ్యులకు తెలియజేసేది మనం ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నాం . కాబట్టి త్వరగా దీనిని పాస్ చేసుకుని ఎన్నికలకు అవకాశం కల్పించవలసిందిగా దీనిని పాస్ చేయవలసిందిగా గౌ. సభ్యులను కోరుతున్నాను.

CHAIRMAN: The statutory resolution is before the House. The question is:

"That this House disapproves the Andhra Pradesh Cooperative Societies (Amendment) Ordinance, 2005 (A.P.Ordinance No.2 of 2005), promulgated by the Governor on 31st January, 2005."

(Pause)

The motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2005 be taken intof consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**<u>CLAUSE -2</u>**

SRI KANNA LAKSHMINARAYANA: Sir, I beg to move:

" That in sub-clause (2) of clause 2 in (i-iv) in between the words "Son-in-law" and " daughter-in-law" the word "daughter' should be inserted."

CHAIRMAN: Amendment moved. The question is:

" That in sub-clause (2) of clause 2 in (i-iv) in between the words "Son-in-law" and " daughter-in-law" the word "daughter' should be inserted."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: Now the question is:

"That Clause-2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2, as amended, was added to the Bill.

**Clauses 3 to 5**

CHAIRMAN: The question is:

" That Clauses 3 to 5 do stand part of the Bill."

**(Pause)**

The motion was adopted and Clauses 3 to 5 were added to the Bill.

**Clause - 6**

SRI Y.RAMAKRISHNUDU: Sir, I beg to move:

" That in the proviso to Clause 6(i) for "tenant" substitute "registered tenant."

CHAIRMAN: Amendment moved. The question is:

" That in the proviso to Clause 6(i) for "tenant" substitute "registered tenant."

**(Pause)**

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 6 was added to the Bill.

**Clauses 7 and 8**

CHAIRMAN:Now, the question is :

" That Clauses 7 and 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 7 and 8 were added to the Bill.

**Clause-9.**

SRI G KISHAN REDDY : I beg to move:

"That in Clause 9(ii) for "(c) is a member of the society for a continuous period as may be prescribed " substitute "(c) is a member of the society for a continuous period of 12 months."

CHAIRMAN:Amendment moved. The question is:

"That in Clause 9(ii) for "(c) is a member of the society for a continuous period as may be prescribed " substitute "(c) is a member of the society for a continuous period of 12 months."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 9 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 9 was added to the Bill.

**Clause 10**

SRI Y.RAMAKRISHNUDU: Sir, I beg to move:

" That in Clause 10(ii) "subject to the provisions of section 21-A, be elected by the members of the committee" substitute "subject to the provisions of section 21-A, be elected by the members of the General Body for enabling the direct election of the President ".

CHAIRMAN: Amendment moved. The question is:

" That in Clause 10(ii) "subject to the provisions of section 21-A, be elected by the members of the committee" substitute "subject to the provisions of section 21-A, be elected by the members of the General Body for enabling the direct election of the President ".

(Pause)

The motion was negatived and the amendment was lost.

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

" That in Clause 10(ii) for "subject to the provisions of section 21-A, be elected by the members of the committee" substitute "subject to the provisions of section 21-A, the President of the society be elected directly ".

CHAIRMAN: Amendment moved. The question is:

" That in Clause 10(ii) for "subject to the provisions of section 21-A, be elected by the members of the committee" substitute "subject to the provisions of section 21-A, the President of the society be elected directly ".

(Pause)

The motion was negatived and the amendment was lost.

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

"That in Clause 10 after (ii) add the following:

" (iii) The elections for co-operative societies and Sugar Factories be conducted with in the stripulated period."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: Tfhe questioin is:

" That clause 10 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and clause 10 was added to the Bill.

**CLAUSES-11 TO 16, CLAUSE-1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: The question is:

"That Clauses-11 to 16, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill"

**(Pause)**

The motion was adopted and Clauses 11 to 16, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KANNA LAKSHMINARAYANA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2005 be passed."

SRI NOMULA NARSIMHAIAH: Sir, we are demanding division.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం . సార్ మొండిగా ఈ ప్రభుత్వం బిల్లును పాస్ చేసుకు పోవాలని చూస్తున్నారు. We are demanding division.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇంత కాలానికైనా టిడిపి కాస్త ఆలోచిస్తోంది. ఎందుకంటే బిల్లు రోజు వారూ వీరూ ఒక వైపు వచ్చారు. వాళ్లు కూడా పునరాలోచన చేశాక ప్రభుత్వం సెలక్టు కమిటీకి పంపడానికి ఏమిటి ఇబ్బంది సార్? ఏమైనా చేయండి. ప్రధాన ప్రతి పక్షం కూడా ఒక ఆలోచనకు వచ్చింది. జయంత్ ఘోష్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామంటున్నారు. వెనుకబడిన ప్రాంతాలలోని సొసైటీలను మూసి వేశాక బెల్లం లేకుండా బూరెలు చేసి పెడతారా? బ్యాంకుల్ని ఫైనాన్సు చేయమని చెబితే ఎట్లా చేస్తారు? అందుకని we are pressing for division.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ రైట్ కావాలన్నారు. వాళ్ల పార్టీ స్టాండ్ చెప్పమనండి. Take the mood of the House into consideration, Sir.

`శ్రీ చాడ వెంకట రెడ్డి : నామినేటెడ్ మెంబర్లకు ఓటింగ్ రైటు అంటే అప్రజాస్వామిక పద్ధతి అవుతుంది.

**రా . 8 . 10**

నామినేటెడ్ సభ్యులకు వోటుహక్కు ఉండకూడదు . ఈ చట్టం సెలక్ట్ కమిటీకి పంపాలని కోరాము . ప్రధానప్రతిపక్షం కూడా ఒక మెట్టు దిగివచ్చి ఇంతకుందు ఈ రకమైన ఆలోచన చేసినవారు కూడా ఈ రకమైన ఆలోచనలో పడ్డారు కాబట్టి తప్పనసరిగా సెలక్ట్ కమిటీకి పంపాలి లేకపోతే డివిజన్ పెట్టాలని మాపార్టీ వైపు నుండి కోరుతున్నాము .

శ్రీ పి శశిధర రెడ్డి ః వోటుహక్కు ఉండాలని, మేము కూడా డివిజన్ ఉండాలని కోరుతున్నాము . మహిళలకు, మైనారిటీలకు వోటుహక్కు లేకపోతే ఎట్లా ?

ఛైర్మన్ ః కూర్చోండి ఐపోయింది . దయచేసి సభ్యులు ఎవరి సీట్లో వారు కూర్చోవాలని కోరుతున్నాను . Now, the Division vote will be taken.

(The House then divided thus)

Ayes : 87

Noes : 36

Neutrals : Nil

The motion was adopted and the bill was passed.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**(The House then adjourned at 8-23 PM to meet again at 8-30 AM on Wednesday, the 23rd of March 2005)**